

పత్రిక
15-12-6



మునిమాపు వేళ

ఫోటో: దిక్కాల గురునాథరావు, (వాల్తేరు).

గ మ ని క

సంచికపైన వేసిన తేదీకి, 'మార్కెట్'లో విడుదలచేసే తేదీకి మధ్య వ్యవధి మరీ ఎక్కువగా ఉండరాదనే ఉద్దేశంతోనే ఆంధ్ర సచిత్రవార పత్రిక ప్రచురణ దినం బుధవారానికి బదులు శుక్రవారానికి మార్చాము.

పాఠకులు దీనిని గమనించ ప్రార్థన.

సినీ విహారం

"ఈ వారం సినీ విహారం' శీర్షికలోని సినీ విహారాలు చాలా బాగున్నాయి. ఈ సినీ విహారి మధుమూర్తి, యింతకుమునుపు 'కినిమా' పత్రిక ఎడిటర్‌గా పనిచేసిన మధుమూర్తి ఒకరేనా ? అనే సందేహం మా స్నేహితులకు మిగిలిపోయింది—దయచేసి మా యీ సందేహాన్ని తీరుస్తారను కుంటా.

ఒకరే.

సి. యువరాజ్ సింగ్ (పాకాల)

* * *

8—12—61 సంచిక ముఖచిత్రం శ్రీ అక్కినేని నాగేశ్వరరావును వేసినారు. అది ఏ చిత్రములోనిదో తెలుప ప్రార్థన.

పిరిసెట్టి నాగేశ్వరరావు (తెనాలి)

అన్నపూర్ణావారి 'ఇద్దరు మిత్రులు' చిత్రంలోనిది

* * *

కథ కాని కథ

1—12—61 తేది పత్రికలో "కథకాని కథ" శీర్షికలో "పెద్ద చికాకు" ఎన్నిసార్లు చదివినా అర్థం బోధపడుటలేదు. మీకు తెలిస్తే పత్రిక ద్వారా తెలియపరచిన నేను మీకు కృతజ్ఞుడను.

పెండ్యాల రాధాకృష్ణ (కాకినాడ)

మళ్ళీ చదవమని కోరుతాము.

* * *

కార్టూనులు

నటనలో ఎవరికీ ఏ విధంగాను తీసిపోని యువ నటుడు రమణమూర్తి సరియైన చేతుల్లో పడిన వాడు హిట్టయి చాలా 'పొడుగే' అవడం కాకుండా, నటనలో సరికొత్త పోకడలుపోయి తెలుగు తెరకే వన్నె తెస్తాడని నమ్ముతూవున్నమాకు ఆ సుదినం చాలా దగ్గరలోనేవుందని ఆంధ్రుల అభిమాన పత్రిక శ్రీ బాపుగారి కార్టూన్ ద్వారా ఆశీర్వచనం పలికుంటాం.

టి. శివరామారావు (విజయవాడ)

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో బాపుగారి కార్టూనులు నన్నెంతో ఆనందపరచాయి. మరియు ఎన్నడు చూడని పి. ఫల్లయ్యగారిని ఆంధ్ర సచిత్ర వారపత్రికలో బాపూగారి వలన చూచినాము. బాపూగారికి నా అభివందనలు తెలియజేయగలరు.

ఎస్. మోహన్‌రావు (జడచర్ల)

చదువుల్రావు

నాకు తెలియక అడుగుతానుకానీ, మన "చదువుల్రావు"గారు ఎప్పుడూ ఒక చొక్కాయే తొడు

ఉత్తరాలు

క్కుంటారేమి ? వీటన్నిటిలోనూ జీతం కట్టడం కోసం ఆడవేషంవేసికోడం నాకు చాల బావుంది.

జి. జానకి రామమూర్తి (బొంబాయి)

సందేహం

జూల్స్‌వెర్నె వ్రాసిన భూగర్భంలోనికి సాహసయాత్రలో 41 వ పేజి 3 వ కాలంలో "మా పెదనాన్న అడుగు సరిగ్గా ఒక గజం ఉంటుంది" అని వున్నది. గజం ఉండటం నేను ఎక్కడా వినలేదు. అది మీ అచ్చు పొరపాటేనా, నిజంగా గజం అడుగుకల వారున్నారా ? లేకరచయితగారు వ్రాయాలనే వ్రాశారా ఏమిటో నా సందేహము తీర్చండి

కె. కృష్ణారావు, (గుంటూరు)

కథలు

వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారు వ్రాసిన "కోరిక తీరినవేళ" అను కథలోజగన్నాధంగారి నంబరు ట్రెయినింగ్ పరీక్షల ఫలితాలలో ఫస్టుక్లాసు జాబితాలో సూర్యం చూసినట్లు వ్రాయబడినది. కాని ట్రెయినింగ్ పరీక్షాఫలితాలు ప్రకటించునపుడు పేపరులో క్లాసులు చూపరు. సర్టిఫికేట్లలో మాత్రము చూపుదురు.

వి. జేమ్స్ ఆరయ్య (గిద్దలూరు)

* * *

"కలత నిదుర" కథ ఎంతో బాగున్నది.

—ఎ. వి. రంగయ్య (గుంతకల్లు)

* * *

బొంబాయి ఆంధ్ర మహాసభవారు జరిపిన పోటీలో మొదటి బహుమతి పొందిన కథ "నమ్మకస్థుడు" నమ్మలేనంత బాగుంది

యన్. డానియల్ (ఖమ్మంమెట్టు)

* * *

వానంతిగారు వ్రాసిన "ఆదర్శజీవులు" చదివిన తర్వాత యీ కథ వానంతిగారి స్వీయ చరిత్ర ఔనేమోయని సందేహము గలుగుచున్నది.

ఎం. విమలారెడ్డి (జల్లాపురము)

* * *

అనుబంధం—ఆంతర్యం కథ చదువుతున్నంతసేపు చివరికి ఏమవుతుందో అనే ఆతృత కలిగింది. శ్రీ ఆదివిష్ణుగారికి నా ధన్యవాదాలు.

శమ్మి (యమ్మిగనూరు)

* * *

సంయుక్త రచన (వివశువు) 'రాషమెన్' అనే జపాను చిత్రాన్ని గుర్తుకి తెస్తోంది. కాని ఇంతవరకూ సరస్వతిని గురించి మధుమూర్తి, ప్రసాద్ అభిప్రాయాల కంటె మిగిలిన వివరాలు అధికంగా తెలుస్తున్నాయి ! ఏమైనా రచయితల వ్యూహకు ధన్యవాదాలు అర్పించవలసిందే.

రాజేశ్వరరావు (మద్రాసు)

* * *

"వివశువు" మొదటి రచయిత రాసిన భాగం చాలా చాలా బాగుంది. సంయుక్త రచనలు అరుదు అయినా కొత్త కాదు. ఇంతకుపూర్వం ఒక పత్రిక ఇలాంటి సంయుక్త రచననే ప్రకటించింది. అయితే "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" సంయుక్త రచనలని తర్వాత కూడా బహుళ ప్రచారంలోకి తీసుకవస్తుందని ఆశిస్తున్నా.

ఎప్పటికప్పుడు పాఠకలోకంతో కొత్తదనం కలిగించడాన్కి ప్రయత్నిస్తున్న మీ పత్రికకి శుభాకాంక్ష లందజేస్తూ క్రింది సూచన నిస్తున్నా, మీరు పాటించినా, పాటించకపోయినా;

రసవత్తరమైన కథలో కొంతభాగం ప్రచురించండి. దాని ముగింపును పాఠకులు వారివారి మనస్తత్వాల కనుగుణంగా రాసి పంపిస్తారు. తగిన "ముగింపు" ని తర్వాత వారంలో ప్రకటించవచ్చు. బహుమతులు కూడా......

చంద్ర బి. ఎ. (ఏలూరు)

* * *

'వివశువు' అనే మాట సరియైనది కాదని నా అభిప్రాయం.

సి. పి. రాజ్యలక్ష్మి (గుంటూరు)

* * *

ఒక సందేహం. "వాళ్ళు ఇద్దరు" కథలో చివరకు ఏమవుతుంది? నాను శ్యాముని పెండ్లి చేసుకుంటాడా ?

రామమోహన్ (రాంచీ)

మీ సందేహం మేము తీర్చలేము

* * *

బహుమతి కథలు

దీపావళిసంచికలో ప్రచురింపబడిన బహుమతి కథలను ఎన్నుకున్నదెవరో తెలుపగోరుతాను

సి. ఎస్. రామన్ (నర్సాపురం)

* * *

కార్టూనులు

పత్రికలో రానురాను కార్టూనులు మరీ అసభ్యకరంగా ఉంటున్నాయి. ఈమధ్య ఒక సంచికలో "గరిటె విరిగిపోయింది" అని యున్న కార్టూను మన మగవాళ్ళకు చాలా అవమానకరముగా ఉన్నది. ఈ రోజుల్లో అలా గరిటచే దెబ్బలు తినే మొగవాళ్ళు కూడా ఉన్నారా ?

మూర్తి (విజయవాడ)

బాలసాహితి

బాలసాహితి కథ "పట్టుదుప్పటి" చాలా రమణీయముగా ఉన్నది.

ఎం. మురళీమోహన్ (గుంటూరు)

★

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

ముఖచిత్రం : రాజసులోచన

విషయానుక్రమణిక

శుక్రవారం : 15-12-61

ప్లవ సం॥ మార్గశీర్ష శు॥ అష్టమి

సంపుటము : 54 సంచిక : 15

స్థాపితము:
1908

*

ముఖ్యసంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై

సంవత్సర చందా : 13-0-0 రు.

*


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★


లోకంపోకడ



[illegible] వల్ల మా ఆవిడకు కొత్తగా తీరుబడి లేకుండా ఉంది!



చైనా
భారత
భూభాగం
తాజా భోజనం
భారత భూభాగం మీద పాకిస్తాన్ దురాక్రమణలు పెచ్చుమీరుతున్నాయి
— వార్త



అర్జెంటీనా అధ్యక్షుడు డా॥ ఫ్రాండిజి ఇటీవల ఢిల్లీ వచ్చినప్పుడు మహాత్ముని సమాధిమీద పుష్పగుచ్ఛం ఉంచగా

ప్రతిపక్షంతో పనిలేని ప్రజాస్వామిక సిద్ధాంతం: మధ్యతరగతి ప్రజలకు విరోధులెవరు?

శ్రీ కృ

ప్రతిరాజకీయపక్షం, పార్లమెంటులోని ఆ పక్షాల సభ్యులు ఎన్నికలకు ఆయత్తం అవుతున్నారు ఈ సందర్భంలో కాంగ్రెసు సంస్థ చేసిన ఘన కార్య మొకటే ఉన్నది కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ, తమపార్టీ ఆధ్వర్యంలో వెలువడుతున్న 'ఎకనామిక్ రివ్యూ' పత్రికలో ప్రజాస్వామ్యాన్ని గూర్చి ఒక నూతన సిద్ధాంతాతం ప్రతిపాదిస్తూ వ్యాసం వ్రాశారు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విధిగా రెండు బలమైన పార్టీలు ఉండాలని పాశ్చాత్య దేశాలలోనే కానివ్వండి, మరేదేశంలోనైనా కానివ్వండి విశ్వసిస్తే విశ్వసించవచ్చు! కాని మన దేశంలో మాత్రం ప్రతిపక్షమే అనవసరం!

కాంగ్రెసు కార్యదర్శి ఈ విధమైన వాదానికి ఉపక్రమించటం సహజమే అయినా, కాంగ్రెసు విధానాలు మధ్యతరగతి ప్రజలకు ఏవిధమైన ప్రయోజనం కలిగించలేక పోయాయని ఆ పత్రికలోనే మరొకచోట అంగీకరించటంతో ఆవాదంలో పసలేదని తేలి పోయింది "అందరిలోను అధికంగా బాధపడుతున్న వారు మధ్యతరగతి ప్రజలే" నంటూ ఆచార్య పి సి జైయిన్ వ్రాసిన వ్యాసానికి సమాధానంగా వేసిన ఒక వ్యాసంలో శ్రీ జైయిన్ ను నానా దుర్భాషలు ఆడి, "మధ్యతరగతి ప్రజలు" అంటే ఎవరో ఆయన నిర్వచించి చెప్ప లేదని తప్పు పట్టారు.

ఇందుకు సమాధానం శ్రీ రాయ్ లూయిస్, ఆంగస్ మాండే సంయుక్తంగా రచించిన 'ది ఇంగ్లీష్ మిడిల్ క్లాసెస్' అన్న గ్రంథంలో లభిస్తుంది

"మధ్య తరగతి ప్రజలు అంటే ఎవరో క్లుప్తంగా సంతృప్తి కరమైన నిర్వచనం ఇంతవరకు ఎవరూ చెప్ప లేక పోయారు కాని అలాంటి నిర్వచనం ఇవ్వలేక పోయినా "మధ్యతరగతి ప్రజలు" అన్నప్పుడు ఆ మాటల అర్థం ఏమిటో మనకు తెలుసు" అని వారు తమ ఈ గ్రంథంలో పేర్కొన్నారు

'ఎకనామిక్ రివ్యూ' పత్రికలో ఆ వ్యాసరచయిత చేసిన పని ఇదే కాంగ్రెసు మంత్రులు దాదాపుగా అందరూ మధ్య తరగతికి చెందిన వారే కనుక మంత్రిపదవులు పోయిన మరునాడు వీరంతా ఆకాశాన్ని అంటుతున్న ధరవరలను తెగనాడుతూ కంఠాలు చించుకోటం ఖాయం

అయితే ఈ పత్రిక (ఎకనామిక్ రివ్యూ) సంపాదకునకు మాత్రం 'మధ్య తరగతి ప్రజలు' ఎవరో తెలుసు వ్యాస రచయిత తమ భావాలను దిగువ ప్రశ్నోత్తరాల రూపంలో వెల్లడించారు

"ప్రశ్న మధ్యతరగతి ప్రజలకు సమస్యలుగా పరిణమించిన అధిక ధరలు, గృహవసతి, విద్య, ఆరోగ్యం మొదలైన వాటిని ఎందుకు నిర్లక్ష్యం చేయవలసి వచ్చింది? వాటి సమస్యలు పరిష్కరించకుండా రైతులకు, కార్మికులకు విశేషమైన సదుపాయాలన్నీ కల్పించటంలో అంతర్య మేమిటి? వారు అల్ప సంఖ్యాక వర్గం అవటం, వీరు అధిక సంఖ్యాక వర్గంగా ఓట్లబలం చూపగలిగి ఉండటమా ఇందుకు కారణమా?

సమాధానం : ద్వితీయ ప్రపంచ యుద్ధం సమాప్తం అయింది లగాయతూ, మధ్యతరగతి వారు, నిర్ణీత ఆదాయాలు వచ్చేవర్గంవారు ఆర్థికంగాను, సమాజికంగాను ఎన్నో కష్టనష్టాల కోర్చి పని చేస్తున్న మాట నిజమే ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి 1 వస్తూత్పత్తిని పంపకాన్ని, మారకాన్ని, నిర్వహిస్తున్న వారి చెప్పు చేతలలోనే దేశఆర్థిక వ్యవస్థ ఇంకా ఉండటం. 2 సమాజఅవసరాలు ప్రభుత్వ ఆశయాలనుబట్టిగాని వినియోగ దారుని ఇష్టానిష్టాలను బట్టిగాని ధర వరలు మారవనీ, అవి చాలావరకు గిరాకీ, సరఫరా సిద్ధాంతాన్ని బట్టి నిర్ణయ మవుతాయనీ అంగీకరిస్తే, ఈ విషయం సులభంగా బోధ పడుతుంది. రెండు కారణాలవల్ల సరకులకు గిరాకీ పెరుగుతోంది (ఎ) జనాభా పెరుగుదల, (బి) అన్ని వర్గాల వారికి కొనుగోలు శక్తి అధికం కావటం వస్తూత్పత్తి కూడాపెరిగింది కాని, గిరాకీకితగినంతగా పెరగలేదు.

మరొక విషయం వెనుకటి ఆర్థిక వ్యవస్థలో

62-వ పేజీ చూడండి

కథ కాని కథ

'పురానే' జవాబు

(మొదటి బహుమతి రు. 10 లు)

ఇది నేను ఎం. కాం. మొదటి సంవత్సరం చదువుతున్న రోజులలో జరిగింది. ఆ రోజు ఇన్‌కమ్‌టాక్స్ క్లాసు జరుగుతున్నది. మా ప్రిన్సిపాల్ క్లాసు అది. క్లాసంతా నిండుగా, నిశ్శబ్దంగా వున్నది. మా ప్రిన్సిపాల్ క్లాసులో లెక్చర్ మధ్యలో ఆపివేశాడు. మేమంతా ఎందుకు ఆపివేశాడా అనుకున్నాము! అంతకు రెండురోజుల క్రితం చేసుకురమ్మన్న లెఖ్ఖ చూపెట్టమన్నాడు. చాలమంది గుండెలలో రాయిపడ్డట్లయింది. అంతకు క్రితంరోజునే పాకిస్తాను – ఇండియా మూడవ టెస్టుమ్యాచ్ నాగపూర్‌లో ఆఖరయినది. చాలమంది ఆ గొడవలో వుండి లెఖ్ఖ చెయ్యలేదు. ప్రిన్సిపాల్ వరుసగా అడగటం మొదలుపెట్టాడు. చెయ్యని వారిని మందలిస్తూ 'పురానే' అనే విద్యార్థి దగ్గరకు వచ్చాడు. అందరినీ అడిగినట్లే అతనిని కూడా చేశావా అని అడిగాడు. అతను చేశానన్నాడు. సరే చేసింది చదువ సాగాడు. ప్రిన్సిపాల్ కు యెందుకో అనుమానం వచ్చి, అతనిని వొకచోట ఆపి, ఆఐటమ్‌ను అక్కడ యెందుకు కూడావని అడిగాడు. అతనికి యేమి చెప్పాలో తోచక ఆలోచిస్తున్నాడు. వరుసగా చదవ సాగాడు. ఇంతలో ప్రిన్సిపాల్ కోపంగా "ఈ లెఖ్ఖ నువ్వు స్వంతగా చేశావా! లేక కాపీ కొట్టావా" అని అడిగాడు.

అతను వెంటనే "నాకు గుర్తు" లేదన్నాడు. మాకు కడుపుబ్బ నవ్వువచ్చింది. మా ప్రిన్సిపాల్‌కు యేమనాలో అర్థంకాక అయినా నవ్వాడు.

ఆర్. ఎల్. కాంతారావు (నాగపూరు).

* * *

"బీ బీ" కేన్సిల్

(రెండవ బహుమతి రు. 5 లు)

కాంపోజిట్ క్లాసులో రహమాన్ బీబీ అనే సాయిబుల అమ్మాయి అందరికంటే తెలివిగా ఉండేది. అందుచేత ఎవరిని యే లెక్క అడిగినా తాను లేచి తక్కువ ఆన్సర్ చెప్పేది. మాష్టరేమో ప్రతిలెక్క ఆడపిల్లలు చెప్తుంటే మీరు చూస్తూ కూర్చుంటారా? అనేవాడు. మాకేం తోచేది కాదు. ఒక రోజు ఆల్జిబ్రా క్లాసు జోరుగా సాగుతోంది. మాష్టరు లెక్క బోర్డుమీద వేసి "టీచ్" చేస్తున్నారు. ఆ లెక్క పూర్తి కావచ్చింది. "యింకా యేమైనా కేన్సిల్ అవుతాయా". అని అడిగారు. వెంటనే నేను లేచి "(+B−B) బీబీ కేన్సిల్ సార్" అని రెండర్థాలు వచ్చేటట్లు చెప్పాను అందరూ గొల్లుమన్నారు.

పి. నాగేశ్వరరావు, (కొవ్వూరు).

* * *

నాన్నకోపం

(రెండవ బహుమతి రు. 5 లు)

ఒక రోజు మా తమ్ముడు నాన్న గారి ఆఫీసు రూములోకివెళ్లి నాన్న గారి పెన్ను, తెల్ల కాగితాలు పాడుచేశాడు. నాన్న గారికి చాలా కోపం వచ్చింది. 'ఒరే రాస్కెల్' అని వాడిని తిట్టి, నాతో 'ఇలా తీసుకురా' వాడిని అన్నారు. వాడు వెంటనే ఇంట్లోకివెళ్లి మా నాన్న గారికి స్కేలు తెచ్చి ఇచ్చాడు. "ఇదెందుకురా తెచ్చావు"? అని కోపంతో మా నాన్న గారు అడిగారు. మా తమ్ముడు మీరు "ఒరే రా, స్కేలు ఇలా తీసుకురా" అన్నారు కదండీ" అని అన్నాడు. దీనితో మా నాన్న గారి కోపం కాస్తాపోయి నవ్వు వచ్చింది. ఇలా వాడు నాన్న గారి కోపాన్ని పోగొట్టాడు. తన దెబ్బలనూ తప్పించుకున్నాడు.

సి. శోభలత (గుంటూరు)

* * *

వేత్రహస్తులు

(రెండవ బహుమతి రు. 5 లు)

మా తెలుగు మాష్టారు నారదగానము అను పాఠము చెబుతున్నారు.

"ఆ పూల తోటనుండి లక్ష్మీదేవి వచ్చిందో లేదో ఆ సభలోని వారంతా లక్ష్మీదేవిని చూచుటకై లేచితిరో లేదో వేత్రహస్తులు ఎక్కడినుండియోవచ్చి వారిని చావమోదిరి. వేత్రహస్తులంటే చేతియందు బెత్తము కల వార"ని వ్రాసుకొమ్మని మమ్మలను హెచ్చరించినారు. ఇంతలో వెనుక బెంచీలోని ఒక అబ్బాయిలేచి "బ్రాకెట్టులో "మాష్టారు" అని వ్రాసుకోండి" అన్నాడు. క్లాసంతా ఒక్కసారి నవ్వారు. మా మాష్టారు తనచేతిలోని బెత్తము చూచుకొని లోలోన నవ్వుకొన్నారు. కాని ఆ అబ్బాయిని ఈ వేత్రహస్తులవారు కొట్టడం మానలేదు.

అంగర చిరంజీవిరావు (నిడదవోలు)



ఆ వ్యక్తి నడివయసువాడు. కొండమీద గుడిలో దేవుణ్ణి దర్శించుకుని, చేతిలో పూజారి ఇచ్చిన ప్రసాదంతో నడిచివచ్చి పై మెట్టు మీద ఒక చల్లని చెట్టు నీడను చూసుకుని కూర్చున్నాడు. ప్రొద్దుటినుంచీ ఎండ నిప్పులు చెరుగుతూ తన ప్రతాపం వెలిగించింది. వెచ్చని గాలి సుళ్లు తిరుగుతూ వీచి అన్ని ప్రాణులచేతా 'ఉస' రనిపించింది. ఇప్పటికి దూరం నుంచి సముద్రపుగాలి కొద్దిగా తెరలు తెరలుగా వీస్తున్నది. ఉదయం నుంచి ఉక్కతో వెచ్చని గాలితో నీరసించిపోయిన ప్రాణికోటికి, కొద్దిపాటి తేమతో కూడిన ఆ గాలి ప్రాణం పోస్తున్నట్టుగా ఉంది. కొండక్రింద ఉన్నది చిన్న పల్లెటూరు. చుట్టూ కుంకుడు చెట్లతోనూ, వెదురు పొదలతోనూ, మామిడితోటలతోనూ చుట్టబడిఉండి ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉంటుంది.

ఆ వ్యక్తి చిన్నతనమంతా ఆ వూరిలోనే గడిచింది. ఎక్కడో చదువుకుని, మరెక్కడో ఉద్యోగం చేస్తూ స్వగ్రామంమీద, పిత్రార్జితమైన ఇంటిమీదా మమకారం వదులుకోలేక, ఇప్పటికి, అపురూపంగా లభించే సెలవు సంపాదించుకుని ఎన్నో ఏళ్ల తర్వాత అక్కడికి రాగలిగాడు. అతని చిన్నతనంలో గుడికి యీ మెట్లు లేవు. జనమంతా ఆబాలగోపాలమూ కొండ ఎక్కి వెళ్లి దేవుణ్ణి చూడవలసి వచ్చేది. కొండమీద వెలసి ఉన్న భగవంతుడు, కొండెక్కగలిగిన వోపికా, సాహసమూ ఉన్నవారికి తప్ప మిగిలినవారికి దుర్లభుడై ఉండేవాడు .... ఇప్పుడీ మెట్లవల్ల ఎంతో కష్టం తప్పింది. అతడు తేలికగా రోజూ మెట్లెక్కి వచ్చి దేవుణ్ణి దర్శించుకుని సాయంకాలంపూట ఆ మెట్లమీద చీకటిపడేదాకా కూర్చుంటున్నాడు కూడా.

ఉదయం నుంచి ఉడికిపోయిన శరీరానికి చల్లని గాలి తగలగానే ప్రాణం లేచి వచ్చినట్టయింది. నిర్మేఘంగా ఉన్న ఆకాశంలో ఠీవిగా ఎగురుతున్న ఖగరాజు వైపూ, కొండక్రింద నిశ్శబ్దంగా ఉన్న వూరివైపూ, చూస్తూ కూర్చున్నా డతడు. ఒక చిన్న పిట్ట చిత్రంగా అరిచి అతని దృష్టి నాకర్షించింది. అతడు ముగ్ధుడై చూశాడు. తాను కూర్చునివున్న మెట్టుమీద, తన ప్రక్కన నుంచుని ఉంది ఒక రంగు రంగుల బుల్లిపిట్ట రాగాలు

౭౬ వ పేజీ చూడండి

ఈవారం సినీవిహారం

మధుమూర్తి

ఒకేరోజున మూడు చిత్రాలా?

సంక్రాంతి సమీపిస్తున్నకొలదీ తెలుగుచిత్రాల సంక్రాంతి విడుదల గురించి, ఆ తేదీల పోటీ గురించి వింత వింత వార్తలు, విడ్డూరమైన వ్యాఖ్యలు వినబడుతున్నాయి సాధారణంగా తెలుగు చిత్రం వారంలో శుక్రువారంనాడే విడుదల అవుతూండటం ఒక సంప్రదాయమైపోయింది అలాంటి శుక్రవారాలు జనవరినెలలో నాలుగు మాత్రమే వస్తున్నవి అంటే ఒక వారం గడువులో ఒక్కొక్కచిత్రం విడుదలకావటానికి నాలుగుతేదీలు అనువుగా కనుపిస్తున్నాయి ప్రస్తుతం చిత్రనిర్మాణ కార్యక్రమాల జోరును పరిశీలిస్తూంటే నాలుగు చిత్రాలను కొత్త సంవత్సరం కొత్తనెలకు అంకితంచేయబడ నున్నాయని స్పష్టమవుతోంది అంతవరకూ కొంతవరకూ వారం గడువు చిత్రపరిశ్రమకు ఆరోగ్యప్రదంగా ఉన్నట్లు స్ఫురించక పోదు

ఐతే ఈసారి వార్తలు పతాకస్థాయిని అందుకుంటున్నవేమోనని చెప్పకతప్పదు ఒకేరోజున మూడు చిత్రాలు విడుదలకావచ్చుననే అనధికార వార్తలు చిత్రరంగంలో చెదురుగా, బెదురు లేకుండా ప్రసారమవుతున్నాయి ఈ కొత్త పోర్పాటే రూపంపొందినట్లయితే తెలుగు చలనచిత్రచరిత్రలో ప్రథమఘట్టం పుట్టినట్లే అవుతుంది.

ఇంతవరకూ తమిళచిత్రరంగంలోనే ఒకే రోజున, ముఖ్యంగా, ఏ దీపావళి, సంక్రాంతి, ఉగాది, విజయదశమి లాంటి పర్వాలలోనో, నాలుగైదు చిత్రాలు పోటీపడి, విడుదలై కోడిపుంజుల్లా కొట్లాడి మరునాటికి కుత్తుకలను సగర్వంగా ఎగరవేయటానికో, ఇగరవేయటానికో సంసిద్ధం కావడం ఆచారమైపోయింది ఈ పోటీలోని అనారోగ్యం ఇంకా తెలుగు చలనచిత్రపరిశ్రమని అంటుకోలేదనే ఇంతవరకూ సంతోషిస్తున్నాము.

మంచి చిత్రాలను ఆదరించగలిగే అవకాశం, ఆర్థికశక్తి మన ప్రేక్షకులకు ముఖ్యంగా సంక్రాంతి పర్వదినాల్లో ఉంటుందనీ, అందుచేత ఎన్ని చిత్రాలను విడుదలచేసినప్పటికీ ఒకదానికొకటి పోటీ కాదనే ఆత్మబలం నిర్మాతలకు ఉండవచ్చు అది నిజమే కాని, తనకు బాగా నచ్చిన చిత్రాన్నే ప్రేక్షకుడు పర్వదినం అందించిన ఓపికతో, డబ్బులతో పలుసార్లు చూడటానికి ఉద్యుక్తుడవుతూంటాడనే సత్యాన్నికూడా నిర్మాతలు మర్చిపోరనుకుంటాము

ఈమధ్య తెలుగుచిత్రాల నిర్మాణసంఖ్య తగ్గుముఖం పట్టింది, విడుదలైన చిత్రాలలో విజయం పొందిన చిత్రాల సంఖ్య తగ్గిపోతోంది ఇంక ప్రేక్షకుల తీర్పు, చిత్రాల మంచి చెడులను మొదటిచూపులోనే పసిగట్టేస్తున్నవారి నిశ్చయబలంముందు నిర్మాతల జాతకబలం నిలబడలేకపోతున్నదనే అంశాన్ని చరిత్ర అందిస్తున్నది చిత్రనిర్మాతలు ఈ సత్యాన్ని విస్మరించరనే నమ్ముతున్నాము


ఇక స్టూడియోవిహారానికి వెడదాము

నారాయణరెడ్డి కవనంలోని నాజూకు

అది ఎన్ ఏ టి సంస్థ నిర్మిస్తున్న "గులేబకావళి కథ" చిత్రానికి చెందిన ఒక సెట్టు ఏవో ఊహాలోకాలలోని తీరులను స్ఫురింపజేస్తున్నాయి ఆ సెట్‌పై నిలబడిన అలంకారాలు

బకావళిలో యవ్వనం అంచులుదాటి ప్రవహిస్తోంది, ప్రేమలోపడింది విజయను చూసి మనస్సు నిచ్చేసింది తొలి అనుభూతిలోని ప్రథమ అధ్యాయం వలపులతలపులు, కలలో కలవరింపులు కన్యగా ఆమె తన ప్రేమపరంగా ఆలోచించే తియ్యని భావాలన్నీ ఒక పాటలో కమ్మగా ఇరుక్కున్నాయి వాటి తియ్యదనం కంటికికూడా అందేవిధంగా ఆ పాటలోని భావాలు చిత్రరూపంతో ప్రతిబింబిస్తున్నాయి

49—వ పేజీ చూడండి



సుఖీభవవారి "భీకారిరాముడు"లో రాజసులోచన



అన్నపూర్ణావారి 'ఇద్దరు మిత్రులు'లో ఇ. వి. సరోజ, నాగేశ్వరరావు.

తెర వెనుక తారలు_1

వెండి తెరకూ, తారకూ వెలుగులూ జిలుగులూ అందించే వ్యక్తి కామెరామన్. అంచేత అతనిని సాంకేతిక నిపుణులలో తారవంటి వాడు అనవచ్చును.

ఈ చిత్రపరిశ్రమలోని వ్యక్తులందరికీ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఎక్కడో మెట్టి మరెక్కడో స్థిరపడిపోవడం ఆచారమైపోయింది. చలన చిత్రనిర్మాణ కేంద్రాలు దేశంలో చెప్పుకో దగినవి నాలుగుమూలలా నాలుగు పెద్ద పట్ట ణాల్లోనూ ఉండడం చేత దేశం నలుమూలల నుంచీ ఆ నగరాలకే వచ్చి అదృష్టాన్ని అన్వేషి స్తూండడం కూడా చాలామందికి అలవాటై పోయింది.

తెలుగు చలనచిత్రపరిశ్రమకు ప్రధాన కేంద్రం పట్టణం చెన్నపురి కావటంవల్ల ఈ నగరంలో స్టూడియోలు నానాజాతి సమితులుగా కనిపి స్తూంటాయి.

ఈ నగరం చిత్రపరిశ్రమలో కామెరామెన్‌లలో భీష్మాచార్యుడు వంటివాడు ఆది ఎమ్. ఇరానీ. ఆయన స్వదేశం పర్షియా. వలస దేశం భారతం. పుట్టిపెరిగిన చోటు బొంబాయి. స్థిరనివాసం ఏర్పాటు చెన్నపురి.

ఆయన 1904 జులై 22 న పుట్టాడు. పన్నెండో ఏటనే పలకాపుస్తకాలతోబాటు బాక్స్‌కామెరాను కూడా పట్టుకున్నాడు. అంటే 1916నుంచి, బొమ్మలు తీయడంలో శ్రద్ధ చూపించిన బాలుడయ్యాడు. అప్పటికి సినిమాలకు మాట రాదు. ఈ అబ్బాయికీ మాట రాకపోయినా బొమ్మలు తీయటంలో నేర్పరి కాగలిగాడు. ఆయన అన్నగారైన రుస్తుమ్ ఇరానీ ఒక సైలెంట్ చిత్రానికి ఛాయాగ్రాహకుడుగా పని చేస్తుండేవారు. ఆయన 1924 లో తమ్ముణ్ణి అసిస్టెంట్‌గా తీసుకున్నాడు. రెండేళ్లలో ఆదీ ఇరానీ స్వంతంగా కామెరామన్ పదవికి రాగలిగాడు.

నిశ్శబ్దచిత్రాలను చూసినా, వాటిని తీసిన కామెరాలను చూసినా మనకిప్పుడు నవ్వొస్తుంది. అప్పటి కామెరాలన్నీ చేత్తో తిప్పితే దాని ఫిలిమును తిప్పేవారు. ఇప్పటి వలె విద్యుచ్ఛక్తి మోటార్లు లేవు. అంతే కాదు; లైట్స్ కూడా ఉండేవి కావు. అంతా సూర్య భగవానుని తేజస్సులో బొమ్మ తీయబడేది. సూర్యోదయం నుంచి సూర్యాస్త మయం వరకూ షూట్ చేస్తే 10 రోజులలో 10 వేల అడుగుల బొమ్మతో ఒక చిత్రం తయారై పోయేది. అలాగ నెలకి మూడు చిత్రాలు నిర్మించ బడుతుండేవి.

ఆది ఇరానీ కామెరామన్‌గా పనిచేసిన తొలి సైలెంట్ చిత్రం పేరు "అల్లాకా ప్యారా". దానికి కె. పి. భావే అనే ఆయన దర్శకుడు. మాస్టర్ విఠల్ హీరో; నిర్మాత అర్దేషిర్ ఎమ్. ఇరానీ ఈయనకు పినతండ్రి; ఈమహానుభావుడే తొలి టాకీ చిత్రం "ఆలం అరా" ను తయారు చేశాడు. తొలి టాకీకి ఈ ఆదీ కామరా మెన్‌గా పనిచేశాడు. అది 1932.

1933 లో ఆదీ ఇరానీ మెజస్టిక్ మువిటోన్ వారు తయారు చేసిన "కాలానాగ్" అనే హిందీ చిత్రానికి కామెరామెన్‌గాను, దర్శకుడుగానూ పనిచేశాడు.

టాకీ పుట్టుకతో కామెరా రూపాలు మారి పోయాయి. కామెరామెన్ బాధ్యతలు పెరిగినవి. షూటింగ్ విధానంలో మార్పు వచ్చింది. ధ్వని కూడా చిత్రానికి చేరటంతో స్టూడియోలతో ఫ్లోర్లన్నీ అన్ని వైపులా మూసిన గదులు కావలసి వచ్చింది. సూర్యరశ్మినుంచి కృత్రిమ కాంతిని జనించ చేయవలసివచ్చింది. ఆ రోజుల్లో ఇప్పటి వలె వేర్వేరుగా కాకుండా, ధ్వనిని కూడా కెమెరాతో నడిచే ఫిలిం మీదనే అప్పటికప్పుడే రికార్డు చేస్తూండేవారు. దానికే సింగిల్ సిస్టమ్ అనిపేరు.

తొలి టాకీ తరువాత "దౌలత్‌కా నషా" అనే చిత్రం కూడా ఇంపీరియల్ కంపెనీ తయారు చేసింది. తరువాత 1937 లో ఆ కంపెనీ మూసి వేయబడింది. ఇరానీని కోయంబత్తూరులో నెలసిన సెంట్రల్ స్టూడియోలో "తుకారాం" తమిళ చిత్రానికి కామెరా మన్‌గా తీసుకువచ్చారు. అక్కడే ఆయన "రంభప్రేమ" అనే చిత్రానికి కూడా పనిచేసి తిరిగి బొంబాయికి వెళ్ళి సాగర్ మూవీటోన్ సంస్థలో చేరాడు. అక్కడ ఆయన మహబూబ్, దేవకీ బోస్ వంటి ఉత్తమ చిత్ర దర్శకులతో కలిసి కామెరామన్‌గా వారి చిత్రాలు "అలీబాబా, నలభై దొంగలు", "మేఘదూత్" చిత్రాలకు పనిచేశాడు. అదిగాక, ఎన్నో మరాఠీ, గుజరాతీ చిత్రాలకు కూడా కామెరాను నడిపి ప్రశంసల నందుకున్నాడు.

1939 ఉదయించేసరికి దక్షిణభారతంలోని కొంత మంది ఫిలింపరిశ్రమ అంటే ఉత్సాహం పెరిగి, చెన్న పట్నంలో స్టూడియోలు లేని కొరతను తీర్చటానికి నడుం కట్టారు. శ్రీ మేయప్పన్ సారథ్యంతో ప్రగతి స్టూడియో ఇక్కడ పుట్టింది. వారు సాంకేతిక నిపుణు లందర్నీ బొంబాయినుంచే రప్పించు కోవలసి వచ్చింది. వారి తొలి చిత్రం "భూకైలాస్" (తెలుగు, కన్నడం) కు ఆదీ ఇరానీని కామెరామన్‌గా రప్పిం చారు; ఆ చిత్రంతో ఇతర చిత్రనిర్మాతలను కూడా ఆయన మెప్పించడంవల్ల జెమినీ స్టూడియో అధిపతులు వారి సంస్థలోకి ఆయన్ని తీసుకున్నారు. 1940 లో ఇరానీజెమినీ ప్రాంగణంలో అడుగు పెట్టి కంటికి ఇంపుగా నేటికీ కనుపించే "మదన కామరాజు" "భక్త నారద" "బాలనాగమ్మ" (సగం వరకు) చిత్రాలకు వెలుగు నీడలను చేకూర్చారు.

1942 లో మదరాసు నగరం జపాన్ బాంబుల భయానికి గురిఅయింది. నగరం ఖాళీ అయి నప్పుడు ఈయన కోయంబత్తూరు వెళ్లి, అక్క డున్న సెంట్రల్ స్టూడియోలో కామరామెన్‌గా చేరి, పక్షిరాజా చిత్రం "శివ కవి" కి పనిచేశాడు. "హరిదాస్" అనే చిత్రానికి కామెరామెన్‌గా సగం చిత్రం వరకూ పని చేసిన పిమ్మట ఇరానీ తిరిగి బొంబాయి వెళ్లిపోయి, మూడేళ్లపాటు 1944 నుంచి 1948 వరకు విశ్రాంతి తీసు కున్నాడు. బొంబాయిలో పుత్రికకు వివాహం జరిపిన పిమ్మట ఆయన 1950 లో చెన్నపురి రాగానే, ఆయనను వాహిని స్టూడియో అధిపతులు కామెరామన్‌గా నియమించారు. ఇక్కడనుంచి ఆయన ఎక్కువగా తెలుగు చిత్రాల కామరామెన్‌గా పేరు సంపాదించాడు.

"మల్లీశ్వరి" ఆయన తొలి తెలుగు చిత్రం. అప్పటికే ఆయన కొడుకు మల్లీ ఇరానీ కూడా చేతికి అందివచ్చాడు. అతడు కూడా తండ్రి అడుగుజాడలలోనే వడివ దలివాడు. కామెరా

-54వ పేజీ చూడండి



శ్రీ ఆదీ ఎం. ఇరానీ.

హరి వంశము

హారీత శివశర్మ

సాందీపనిపర్వం - 40

అంతలో వర్షాకాలము వచ్చినది. అంతవరకు శ్రీకృష్ణదేవుని శరీరమువలె నీలముగా నున్నఆకాశము అంతలో మేఘములచేత నావృతమ్మై నల్లబడినది. ఒకప్పుడు శకృత్తుగా, మరియొకప్పుడు అవకృత్తుగా వర్షపుజల్లులు పడుచున్నవి. ఆ శ్రమస్థ కుటీరముల చూరులను జారి వాననీరు [illegible]గా, ధారలుగా పడుచుండగా వామాక్షి చూ[illegible] అంచులక్రింద నిలబడి ఆ నీళ్లను చేతితో పట్టుకొనుచు ఆడుకొనుచున్నది. శౌండ్రకుడు ఆ[illegible] హరిణమునకు వైద్యముచేయించి పంపించి[illegible]. అది ఇప్పుడు పూర్వమువలె పరుగులు పెట్టలేకపోవుచున్నది. వామాక్షి దానిని విడియుండుట లేదు. అదియు నిప్పుడు వామాక్షితో వర్షాక్రీడలతో నుత్సాహమును చూపించుచున్నది. శ్రీకృష్ణబలరామాదులు చదువుకొనుచున్నచో నా హరిణము వారి దగ్గరపోదు. భోజనములుచేయువేళ వారి దరిచేరుట దాని కలవాటైనది. శ్రీకృష్ణదేవుడు దానితో నప్పుడు మాటలాడును. బుజ్జగించును. ఇష్టి దర్భపోగులను, గరికలను తెచ్చి దగ్గర నుంచుకొని, దానిని తినిపించును. దానితో నాడుకొనును. అట్టివేళలతో వామాక్షియు వారితో నాడుకొనజూచును. కాని దానికి ఇప్పుడు సుదాముని చూచిన ఎక్కడలేని సిగ్గును అగుచున్నది. అతడు ఎచ్చట కనుపించినను అది తుర్రుమని పారిపోవును. మరి సుదాము డెప్పుడును శ్రీకృష్ణదేవుని విడిచి ఉండుటలేదు. అందువలన దానికి శ్రీకృష్ణుని 'అన్నా !' అని పలుకరించుటయు నీ నడుమ పడుటలేదు. అది ఆచార్యాణితో చాటుగా చెప్పికొనును. ఆమె నవ్వును.

"ఓసి ! నీకు వానిని చూచిన సిగ్గేలనే ! నీకు వాడు కాబోవు భర్త. మా చిట్టితల్లికి బంగారమువంటి వరుని కుదిర్చినానమ్మా ! ఇది వానిని చూచి ఊరికే సిగ్గుపడును. వాడేమో ఏమియును తెలియనివాడు. సంసారమును దిద్దుకొనవలసినది ఇది. అది సిగ్గుపడిన యెట్లు" అని మహానందుడుండగా, వామాక్షితల్లి యుండగా ఆచార్యాణి యనును. అందరు నవ్వుకొందురు. అదియును నవ్వును. నవ్వుచు సిగ్గుపడును.

వానలు ముదురుచున్నవి. మేఘములు దట్టమై మహాపురుషుని పుణ్యములనుపోలి ఆకాశమునందంతట పిండులుకట్టి సంచరించుచున్నవి. అమృత వర్షధారాదానములచేత లోకములను తర్పితము చేయుచున్నవి. గంగకు స్నానమునకు పోయినప్పుడు శ్రీకృష్ణదేవు డా వర్షపుచినుకులు గంగనీళ్లలో పడి చిలుపచిలుప చక్రములను సృష్టించుచుండుటను చూచి హసించును. ఈ వానలతో గంగశరీరము మచ్చలుపడుమువలె ఉన్నది అనును. బలాకములు ఆకాశమున పిండులుగా పోవుచో, ఆకాశము ఉత్తరీయమును జార్చినదయ్యా అనును సాందీపని మెల్లన హసించి "ఏమి ! యదువృధుక! కవిత్వము అల్లుచున్నావు" అనును. అందరును నవ్వుకొందురు.

వర్షపుజడిలో పాఠములు జడను వహించినవి. సాందీపని ఇప్పుడేమో కథలు చెప్పి శిష్యులను సంతృప్తిపరచుచుండెను. శిష్యులును సంతోషించుచుండిరి. ఒక్కొక్క దినమున వర్షము దట్టముగా పడుచో ఆచార్యాణి శిష్యులను భిక్షలకు పోనిచ్చుటలేదు. ఆశ్రమములోననే భోజనము పెట్టుచున్నది. శిష్యులు తల్లి యిడిన అన్నమునకువలె తిని సంతోషించుచున్నారు. "తల్లి ! నీవు అన్నపూర్ణవు" అని శ్రీకృష్ణు డన్నప్పుడు, ఆమె సంతోషబాష్పము లురటయు కలదు.

ఒక్క దినమున వాన కొంచెము తెరపి ఇచ్చినది. ఆచార్యాణి నాడు అగ్నిగృహములోనికి పోయి చూడగా సమిధలు నిండుకొనుచున్నట్లు తేలినది. ఆమె సుదాముని రహస్యముగా పిలిచి "సుదామా! మరచిపోయినానురా ! ముందుగా చెప్పలేదు. సమిధలు నిండుకొనుచున్నవి" అనినది.

"తల్లి ! భయమెందుకు ? మేము లేమా ! అడవులకు పోయి తెచ్చెదము" అనినాడు సుదాముడు.

"తండ్రి ! నాకు ఏమో భయముగుచున్నదిరా ! ఇప్పుడు వానలేక తెరపిగా ఉన్నదనుకొనుము. మరల రాదని ఎచ్చట నున్నది" అన్నది ఆచార్యాణి.

సుదాముడు శ్రీకృష్ణునితో ఆచార్యాణి ఈ దుఃఖమునుగూర్చి చెప్పినాడు. శ్రీకృష్ణుడు ఆచార్యాణిని దరిసి, నమస్కృతి యొనర్చి "తల్లీ!" అని సంబోధించినాడు.

"ఏమి ! తండ్రి!"

"తల్లి ! నేడు కొంచెము తెరపిగా నున్నది. మేము అడవులకు పోయి సమిధలను తెచ్చెదము. మరియు నీదినమున అనధ్యయనము. ఇక్కడ ఉన్నట్లు తిరిగి వచ్చెదము."

ఆచార్యాణి ముందు మాటాడలేదు. తరువాత నూర్పు తీసుకొన్నది. శ్రీకృష్ణునితో నిట్లు లన్నది

"తండ్రి ! ఇది నా తప్పు. వర్షాకాలమునకు ముందే నేను చూచుకొనవలసినది. చూచుకొనలేదు. ఇది మీ గురువులకు తెలిసినదో ఆయన నన్ను చంపుదురు. శిష్యులను అకాలములో బాధించుట కదా ఇది. నేను ఇరుకునపడినాను."

"అమ్మ ! ఇంతలో వచ్చిన భయమేమి ? నేను అడవులలో పెరిగినవాడను. నాకు ఆ భయము లేదు. నాతో నున్నవారికిని భయము లేదు. మీరు ఆశీర్వదింపుడు. అట్లు వెళ్లి, ఇట్లు వచ్చెదము."

"తండ్రి ! ఇది ఆచార్యులకు తెలియరాదు సుమా !"

"నేను మీ బిడ్డను."

ఆమెకన్నులలో ఆనందమో, ఆనందముతోడి విషాదమో అంతలో తోచి అంతలో మాయమైనది. ఆమె శ్రీకృష్ణుని మెత్తని బలవంతమును కాదనలేక సరియే నన్నది. సరియేనని ఆశీర్వదించినది.

శ్రీకృష్ణుడును, బలరాముడును, తక్కుంగల శిష్యులును పయనమై పోయినారు. అప్పుడాచార్య సాందీపని ఇంటిలో లేడు. ఆయన వచ్చువేళకు మరల నాకాశము మూసికొనివచ్చినది. ఘుమఘుమారావసంకుల ఘోర జీమూతపటల సంఛన్నాభ్రభాగముగా, చటుల ఝంఝానిలోత్కట సముద్భూత నానాజంతుసంతానముగా, చండ దిగ్వేదండతుండ నిభాఖండ వారిధారాపూర్ణ వసుధముగా, విద్యోత మానోగ్ర ఖద్యోత కిరణ జిద్విద్యుచ్ఛటావిభవముగా వచ్చినది. వాతవర్ష సమాహారముగా వచ్చినది. స్తనయిత్నుప్రభోష గర్జగా వచ్చినది. సూర్యుడు అస్తమించినాడో, లేదో తెలియుక జగము తల్లడిల్లునట్లుగా వచ్చినది. మేఘములు, మేఘములతోడివర్షములు తెచ్చిన చీకట్లు దట్టముకాగా సూర్యు డస్తంగతు డైనాడన్న అనుమానమేగాని, ఏది ఎట్టులైనదియు తెలియుట లేదు. భూరినీరంధ్ర నిబిడాంధకారము నలుదిక్కులను ఆవరించి ఇది వస్తువు, ఇది కాదు అని తెలియని స్థితిగూఢ వచ్చుట లేకుండ పోయినది. ఇది నిమ్నము, ఇది కూలము అని ఎరుగుటకు వీలులేని స్థితి ఏర్పడిపోయినది. ఇది బయలు, ఇది గొంది, ఇది మిర్రు, ఇది పల్లము, ఇవి రహిత సహిత స్థలములు అని ఏర్పరుపరాకపోవుట ఏర్పడినది. ఆచార్యాణి మేఘములు క్రమ్ముగా, వాన జడిగా కురియుగా, అభ్రములు మెరయుగా, మిన్నులు ఉరముగా భయపడినది. వలవల విలపించినది ఊర్పు తీసుకొన్నది. అంతలో మరియు దుఃఖించినది. "మహానంద ! ఏల పిల్లలను సమిధలకై పంపినానురా ! నా జన్మ ఏమి జన్మ ! నేను ఏమి తల్లిని" అని వాపోయినది. మహానందు డేమియు మాటాడలేదు. మెల్లన హసించినాడు. ఆమెకు

52-వ పేజీ చూడండి

ఆంధ్ర కాంగ్రెస్‌లో ఐకమత్యానికి మరో అవాంతరం: నదీజలాల సమస్యపై అర్థకవ్యాఖ్యానిష్టుల ఆవేశం

కౌండిన్య

కేంద్ర ఎన్నికల సంఘంచే ఇంచుమించు ఏకగ్రీవంగా ఆమోదింపబడుతుందనుకున్న ఆంధ్ర కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఆమోదింపబడలేదు. ఒక్క రోజులో తేలిపోవలసినది ఐదు రోజులు పట్టింది. అయినా లోక్‌సభకు 34 పేర్లు, శాసనసభకు 230 పేర్లు మాత్రమే నిర్ధారణ అయ్యాయి. లోక్‌సభకు ఇంకా 9 పేర్లు, శాసనసభకు 70 పేర్లు తేలవలసి ఉంది. పరిస్థితి ఇలా తారుమారవడానికి చాలామటుకు సంజీవరెడ్డి, కొంతమటుకు నాయకత్రయమనబడే అల్లూరి, పళ్లంరాజు, బ్రహ్మానందరెడ్డిగారలు కారణం.

అభ్యర్థుల నిర్ణయానికి ముందు, మధుర ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగినపుడు, ఆ సమావేశంలో అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి ఆంధ్ర కాంగ్రెసులో ఏకమత్యం, నాయకత్రయంలో సామరస్యం ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయమని స్తుతించారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం అభ్యర్థుల జాబితా ఖరారుచేసిన తరువాత—ఈ మధ్యనే—తెలంగాణా పర్యటనకు వచ్చినపుడు అభ్యర్థుల జాబితా, బేషుగ్గా ఉందని, అట్టే మార్పులు లేకుండా అధిష్ఠానవర్గం ఆమోదించడం ఖాయం అని చెప్పారు. ముఖ్యమంత్రి ఆక్షేపణల సంగతి ప్రస్తావించి, ఊరికే ఆక్షేపణలు తెలిపి లాభం లేదని, బలమైన కారణాలు చూపించి నచ్చచెప్పాల్సిఉంటుందని ఎద్దేవాగా మాట్లాడారు. అటువంటి శ్రీ సంజీవరెడ్డి, ఇప్పుడు నాయకత్రయం ఏకగ్రీవంగా నిర్ణయించి సిఫార్సుచేసిన పేర్లలో చాలా మారాలని పేచీపెట్టి, ఆ మార్పులకు బలమైన కారణాలు చూపాల్సిన అవస్థలో తామే పడ్డారు.

అఖిలభారతకాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి ఇలా రాష్ట్ర స్థాయికి దిగజారి, రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయాలను మార్చాలని కోరడం సబబా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడైనా, ఆయన ఆలోచనలు, ప్రవర్తన రాష్ట్రపరిధిని దాటిపోలేదు. అదిగాక ప్రతిదీ తన ఎరుకలో జరగాలని, ఆ జరిగేది తనకు సమ్మతంగా ఉండాలనీ, లేకపోతే అంతా అరాచకం పాలవుతుందని వారి భయం. అందుకే ఆయన కల్పించుకోడం తప్పడంలేదు. అలా కల్పించుకోడం తప్పు అనడంలేదు. కాని అది అధిష్ఠానవర్గం పరిశీలన స్థాయిలో కల్పించుకొన్న దవడంచేత ఆంధ్ర నాయకత్వాన్ని, వారిలో కుదిరినదన్న ఐకమత్యాన్ని నలుగురి యెదుట నగుబాట్లపాలు చేసినట్లయిందనే బాధ.

నాయకత్రయంవారు అభ్యర్థులను నిర్ణయించి జాబితా కేంద్రానికి పంపేలోగా శ్రీ సంజీవరెడ్డి చాలాసార్లు హైదరాబాదు విచ్చేశారు. బ్రహ్మానందరెడ్డితోపాటు, అల్లూరి, పళ్లంరాజులు కూడా తనకు సన్నిహితులైనారు. అటువంటప్పుడు, వారిని కలుసుకొని జాబితాలో తనకు ఆక్షేపణలుగా ఉన్న పేర్లేమిటో తెలిపి సామరస్యంగా ఇక్కడే ముందు తేల్చుకొంటే సరిపోయేదిగదా? అలాకాక పైస్థాయిలోనే ఎందుకు కల్పించుకున్నారు అంటే అందుకు రెండు కారణాలు కన్పిస్తున్నాయి. ఒకటి: ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, కేంద్ర ఎన్నికల సంఘానికి తన అధిక్షేపణలు చెప్పుకోడానికి ఢిల్లీకి వెళ్లబోయే ముందు, పళ్లంరాజు, అల్లూరి ఆయన ఇంటికి వెళ్లి అధిక్షేపణల విషయం చర్చించి, చాలామటుకు వాటితో ఏకీభవించారన్న వదంతులు పొక్కడంతో, ఆ ఉభయులు శ్రీ సంజీవయ్యకు ఆప్తులవుతున్నారన్న అనుమానం. రెండు: ఎవరి ఆక్షేపణలనైతే కేంద్రఎన్నికలసంఘం అట్టే పరిశీలించకుండా తేలికగా కొట్టివేస్తుందనుకున్నారో ఆ ముఖ్యమంత్రి ఆక్షేపణలను కుణ్ణంగా పరిశీలించడమే కాక, వాటిల్లో చాలామటుకు ధేబర్ సంఘానికి సమంజసంగా కన్పించడం. ఇట్లా వాతావరణం ముఖ్యమంత్రికి అనుకూలంగా మారడం చూచి, ఏకగ్రీవమైన జాబితా అయినప్పటికి తిరగతోడాల్సిందేనని సంజీవరెడ్డి పట్టుదల చూపి ఉంటారు. ఇంతకు మినహా వేరే కారణం కన్పించదు. నాయకత్రయంలోని అల్లూరి, పళ్లంరాజు గారలు, ముగ్గురూ ఏకమై తమసిఫార్సులు (అంటే రాష్ట్ర ఎన్నికల సంఘసిఫార్సులు) సహేతుకమైనవి, మార్పు తగదు అని గట్టిగా వాదించి ఉన్నట్లయితే, ఇటు సంజీవయ్య ఆక్షేపణలను తీవ్రంగా పరిశీలించడానికిగాని, అటు సంజీవరెడ్డి కొత్త పేచీ పెట్టడానికిగాని అవకాశం ఉండేది కాదేమో! దీన్నిబట్టి నాయకత్రయంవారికి, తాము చేసిన సిఫార్సులపైనే అంత నమ్మకం లేనట్లు కన్పిస్తోంది. అదీగాక, అటు సంజీవరెడ్డిని ఇటు సంజీవయ్యను తృప్తిపరచాలన్న ఆదుర్దా కూడా కన్పిస్తోంది.

సంజీవయ్య తెలిపిన 22 ఆక్షేపణలలో—ఇప్పటికి ప్రకటించిన పేర్లను బట్టి చూస్తే 10 ఆక్షేపణలకు ఒప్పుకోలేదని, రెండు మాత్రం అంగీకరించారని, ఇంకో పది పరిశీలనలో ఉన్నవని తెలుస్తోంది. ఖచ్చితంగా కాకపోయినా, కొంచెం అటు యిటు పరిస్థితి ఇది. ఇక సంజీవరెడ్డి తెలిపిన ఆక్షేపణలలో దాదాపు 8 తూర్పు గోదావరి జిల్లాలో, 3 పశ్చిమ గోదావరి జిల్లాలో న్ల, కృష్ణా జిల్లాలో 3, గుంటూరు జిల్లాలో 3. ఈ రకంగా సర్కారుజిల్లాలలో 20 స్థానాల వరకు మార్పులు సూచించారు. వారు సూచించినపేర్లను కేంద్రఎన్నికల సంఘం ఆమోదిస్తే, చాలాచోట్ల కాంగ్రెస్ ఎన్నికలలో దెబ్బ తినకతప్పదని అనిపిస్తోంది.

ఇప్పుడీ వ్యవహారమంతా ప్రస్తుతం హైదరాబాదులో ముఖ్యమంత్రి నాయకత్రయం మధ్య నలుగుతోంది. ఈపని (ముఖ్యమంత్రిని కూడా కలుపుకుని నిర్ణయాలు చేయడం) ఆదిలోనే చేసి ఉంటే, ఇప్పుడీ గొడవ ఉండేదికాదు. చేతులు కాలిన తరువాత ఆకులకు వెతుక్కోడం మనకు అలవాటు. ఇప్పుడైనా, శ్రీ సంజీవరెడ్డి ఈ నలుగురి మధ్య సామరస్యం కుదిరేందుకు తోడ్పడి, వారి నిర్ణయాలకు బద్ధులై ఉంటే, ఎన్నికల ముందు కుదిరిన ఐకమత్యం ఎన్నికలయ్యేదాకా నిలుస్తుంది. లేదా ఆంధ్ర కాంగ్రెస్ ముక్కలు చింపిన విస్తరిమాదిరి అవుతుంది.

* * *

నదీజలాల సమస్య, గుల్హాతి సంఘం ధోరణి. ఈసారి కూడా శాసనసభలో చర్చకు వచ్చాయి. చర్చలో పాల్గొన్న 21 మంది సభ్యుల విమర్శలలో గాని, వారు చేసినసూచనలలో గాని, వీటిపై ప్రభుత్వం తరపున శ్రీ అల్లూరి యిచ్చిన సమాధానంలోగాని కొత్త ఏమీ లేదు. ఒక సమస్యపై సమంజస మనుకున్న ఒక వైఖరిని ఖచ్చితంగా నిర్ణయించుకున్నప్పుడు ఎన్నిసార్లు మాట్లాడవలసి వచ్చినా, ఆ వైఖరిని అంటిపెట్టుకునే మాట్లాడాలి కాబట్టి, ఏవో కొత్త సంగతులు చెబుతారని ఆశించడం కూడా పొరపాటు. అదిగాక, ఇదే శాసనసభ కడసారి సమావేశమవడంచేత, తాము పదవులు దిగిపోబోయేముందు, శాసనసభ్యులు, మంత్రులు మరోసారి పర్యాయం, నదీజలాల వివా

—51వ పేజీ చూడండి



పేంక్రియస్ రసము

గతవారం పేంక్రియస్ రసమును గురించి కొన్ని వివరములు తెలుసుకున్నాము. ఇప్పుడు మరికొన్ని వివరములు తెలుసుకుందాము.

జఠరాశయం రోగగ్రస్తమైనప్పుడు, జఠరాశయమునే తీసివేసి చిన్న పేగును ఈసొఫేగస్ క్రింది భాగంతో కుట్టివేయవచ్చును. అప్పుడు కూడా జీర్ణక్రమం ఆగిపోదు. కాని పేంక్రియస్ తీసివేస్తే జీర్ణమే జరగదు. అసలు పేంక్రియస్‌ను కొయ్యటానికి వీలులేదు. దానికి అపాయం కలిగినవాడు ఆ రసం ఉదరంలో ప్రవేశించి అక్కడ అవయవము లన్నింటినీ జీర్ణించివేస్తుంది. ఇల్లా ఆహారవస్తువులను జీర్ణంచేసే జఠర రసమూ పేంక్రియస్ రసమూ జఠరాశయమునూ పేగులనూ మాత్రం ఎందుకు జీర్ణం చేయవు ? అనే సందేహం సహజంగానే కలుగుతుంది. కాని అల్లా జరగకుండా జఠరాశయమును ప్రేగులను కాపాడే పదార్థములను జీర్ణాశయం మ్యూకస్ పొరలో ఉండే కొన్ని గ్రంథులు స్యందించుతూ ఉంటవి. ఈ రక్షక ద్రవ్యములు కొన్ని పరిస్థితులలో తక్కువగా తయారవుతవి. అప్పుడు జఠరాశయం యొక్క, డుయోడినం యొక్క, మ్యూకస్ పొర దెబ్బతిని అక్కడ అల్సర్లు యేర్పడడానికి అవకాశం కలుగుతుంది. ఆ సంగతి తరవాత చర్చిస్తాను.

జఠరరసంలో పెప్సిన్, హైడ్రోక్లోరిక్ ఏసిడ్ ఉందని తెలుసుకున్నాము. పేంక్రియస్ రసంలో ఇందుకు వ్యతిరేకంగా సోడియం బైకార్బనేట్ అనే క్షారగుణం గల రసాయనిక వస్తువు విరివిగా ఉంటుంది. పేంక్రియస్ కార్యక్రమాన్ని వేగస్ అనే నరమువల్ల స్వచ్ఛంద నరాశయంలో ఒక భాగమైన సింపతెటిక్ నరములలో సీలియక్ గేంగ్లయాన్ నుంచి వచ్చే నరములవల్ల జరుగుతుందని యిది వరకే తెలుసుకున్నాము. వేగస్ నరంవల్ల పేంక్రియస్ ఉద్రిక్తమై విరివిగా రసమును తయారు చేస్తుంది. సింపతెటిక్ నరములు, ఉద్రేకింపజేసే పదార్థమును, నిరోధించే పదార్థమును కూడా తయారుచేస్తవి. ఇందువల్ల ఒక అవయవమును ఉద్రేకింపజేసే, నరమే మరొకచోట, నిరోధమునూ కలిగిస్తూ ఉంటుంది. ఈ నరములు కూడా పేంక్రియస్‌ను అధికంగా స్యందింపజేయడానికి, ఎండిపోడానికీ ఉపయోగపడతవి. ఈ నరముల ద్వారా వచ్చే ఉద్రేకముతో కాక, డుయోడినం మ్యూకస్ పొర "సెక్రిటిన్" అనే పదార్థమును ఉత్పత్తి చేస్తుంది. ఈ పదార్థం రక్తనాళముల ద్వారా, పేంక్రియస్‌లోకి పోయినప్పుడు, దాని రసం అధికంగా ఉత్పత్తి అవుతుంది. అల్లాగే, లివరులో నుండి పసరు కూడా అధికంగా ఉత్పత్తి అయి డుయోడినంలోకి వస్తుంది. ఈవిధంగా మనం తీసుకునే ఆహారంలో (1) ప్రోటీను (2) శర్కరా ద్రవ్యములు, (3) తైల ద్రవ్యములు అనే మూడు పదార్థములలో కొవ్వు పదార్థం అధికంగా ఉన్నప్పుడూ, డుయోడినంలోకి పసరూ ద్రావకం ప్రవేశించినప్పుడూ, పేంక్రియస్ రసం అధికంగా తయారవుతుంది. జీర్ణ కార్యక్రమంలో పాల్గొనే అవయవము లన్నింటినీ ఒకే నరం ద్వారా ఉద్రేకించడం, ఉపశమించడంవల్ల ఈ సమన్వయం సాధ్యమగుతున్నది.

పేంక్రియస్‌రసం, విధులు: పేంక్రియస్ రసంలో ప్రొటీనులను జీర్ణించే "ట్రిప్సిన్" అనే, 'ఎంజయము' తైల ద్రవ్యములను జీర్ణించే "లైపేస్"అనే 'ఎంజయము' శర్కరా ద్రవ్యములను జీర్ణించే "ఎమైలేజ్ " అనే 'ఎంజయము' ఉన్నవి.

జఠరరసంలో ఉన్న పెప్సిన్ ప్రభావంతో, ప్రొటీనులు, పెప్టోనులు అనే పదార్థములుగా మారతవి. ఇది ప్రొటీనుల అర్ధ జీర్ణస్థితి. జఠరాశయం సరిగా ప్రొటీనులను జీర్ణం చేయలేనప్పుడు, కృత్రిమంగా వీటిని జీర్ణించి ఆవిధమైన ఆహారమును ఇవ్వడం జరిగేది. లిక్విడ్ "పెప్టోనాయిడ్స్", "బెంజర్స్ ఫుడ్" ఇటువంటివే. కాని యిప్పుడు యీ ఎంజయముల రసాయనిక స్వరూపమును కనుక్కొని కృత్రిమంగా మందుల కంపెనీలు తయారుచేసి సరఫరా చేస్తున్నవి. అందువల్ల యీ అర్ధజీర్ణాహారములు యిప్పుడు మాయమై పోయినవి. జఠరాశయంలో జీర్ణశక్తి తగ్గితే, యీ ఎంజయములను వేరుగానే ఆహారానంతరమో, ఆహారంతోనో తీసుకోడం పరిపాటి అయినది.

పెప్టోనులు, పేంక్రియస్ రసంలో ఉండే ట్రిప్సిన్ అనే ఎంజయము ప్రభావం వలన రసాయనిక వికృతి పొంది 'ఎమైనో ఏసిడ్' అనే, రసాయనిక వస్తువుగా మారిపోతవి. ఎమైనో ఏసిడ్‌లు చాలా రకములైనవి. అన్ని ప్రొటీనులు ఒకే రసాయనిక స్వరూపం కలవి కావు. వాటి రసాయనిక స్వభావం ఒకటయినా, వాటిలో అణువుల కూడిక వేరుగా ఉంటుంది. ఇళ్లన్నీ నివాసానికై ఏర్పడ్డవయినా వాటి ప్లానులు మారినట్లే ప్రొటీనులలో అణువుల కూడలి మారుతూ ఉంటుంది. ఎంజయములు అన్నీ రసాయనికంగా ప్రొటీనులేనని, రసాయనిక శాస్త్రజ్ఞులు కనుక్కున్నారు. ఏమైనో ఏసిడ్ స్థితికి వచ్చినప్పుడు కాని చిన్న ప్రేగు ప్రొటీనులను ఆహరించుకొని రక్తంలోకి పంపలేదు. ఆ స్థితిలో గాని శరీరం, దానిని దహించి శక్తి ఉత్పత్తి చేయడమో, లేక దానిని ఉపయోగించుకుని, నశించిన ధాతువులను పునర్నిర్మింతడమో చేయలేదు.

పేంక్రియస్‌లో ఉన్న "లైపేస్" (Lipase) అనే ఎంజయము, కొవ్వు పదార్థములను తైల ద్రవ్యములనూ విరిచి, గ్లిసరిన్ అనే వస్తువునూ ఫేటీ యాసిడ్ (Fattyacid) అనే వస్తువునూ తయారు చేస్తుంది.

పైన చెప్పిన ట్రిప్సిన్ గాని, లైపేజ్ గాని ఆ స్వరూపంతో పేంక్రియస్‌లోనే తయారుకావు. వాటి మాతృ వస్తువులను మాత్రమే పేంక్రియస్ తయారు చేస్తుంది. డుయోడినంలోను చిన్న పేగులో తయారయ్యే మరొక పదార్థం ప్రభావంవల్ల గాని ట్రిప్సిన్ తయారుకాదు. అల్లాగే డుయోడినంలో ప్రవేశించిన పసరులో ఉన్న కొన్ని లవణముల ప్రభావంవల్ల గాని లైపేజ్ ఉత్పత్తికాదు. పసరు లైపేజ్ తయారుకావడానికీ కొవ్వు పదార్థములు నవనీతం కావడానికీ కూడా ఉపయోగ పడుతుంది.


కాని శర్కరా ద్రవ్యములను మార్చే ఎమైలేజ్ పేంక్రియస్‌లో మరే యితర వస్తువుల ప్రభావం లేకుండానే తయారవుతోంది. పిండి పదార్థం యీ ఎమైలేజ్ ప్రభావంతో పంచదార అయిపోతుంది. పంచదార నుండి మాల్టోజ్ అనే శర్కరా విశేషం తయారవుతుంది. ఈ మాల్టోజు, మాల్టేజ్ (Maltase) అనే ఎంజయము ప్రభావంతో గ్లూకోజుగా మారిపోతుంది. రెండు గ్లూకోజు కణములు కలిస్తే ఒక చక్కెర కణం అవుతుంది. శర్కర ద్రవ్యములలోనూ, తైల ద్రవ్యములలోనూ కూడా ఉండే రసాయనిక మూల ద్రవ్యములు మూడే (1) కార్బను, (2) హైడ్రోజను, (3) ఆక్సిజను. వీటిలో నైట్రోజన్ కలిస్తే ప్రోటీను అవుతుంది.

6 కార్బను, 12 హైడ్రోజను, 6 ఆక్సిజను= గ్లూకోస్ కణం. ఆరుకార్బనుఅణువులు, 12 హైడ్రోజను అణువులు, ఆరు ఆక్సిజన్ అణువులు కలిస్తే ఒక గ్లూకోస్ కణం తయారవుతుంది.

6 కార్బను, 12 హైడ్రోజన్, 5 ఆక్సిజన్ కొవ్వు కణం గ్లూకోజ్ కణంలో నుంచి ఒక ఆక్సి

52-వ పేజీ చూడండి

చదువుల్రావు


ఇది శ్రీకృష్ణదేవరాయలు విగ్రహముండి
కాలేజీ ఎగ్జిబిషన్ లో
మిస్టర్ రావుగారూ తెలియక పోతే తెలియనట్లు ఊరుకోండి ఇదే "శాతవాహనుడి విగ్రహం శ్రీ కృష్ణదేవరాయలుదేమోకాదు.
క్షమించండి, భారతంలోని ఆ పేరు గబుక్కున జ్ఞాపకం రాక పోవడం వలన అలా అనేశాను పొరబాటున
సత్యమూర్తి



దేవిక

లూజుగా బుట్టచేతులు, మెడకు కాలరు, నడుముకు బెల్టుపెట్టి ముందు ఫ్రాకు కుట్టండి. బజారులో వెడల్పు తక్కువగా వుండే తెల్లని లేసులు అమ్ముతారు. అటువంటి దొకటి తీసుకుని చేతులకు, ఫ్రాకుమీది భాగంలో ముందరి వేపు బొమ్మలో మాదిరిగా అతకాలి.



కవి సార్వభౌముడు

నోరి నరసింహ శాస్త్రి

జరిగిన కథ

సర్వజ్ఞ చక్రవర్తి బిరుదాంచితుడగు కొండవీటి ప్రభువు పెదకోమటి వేమారెడ్డి శ్రీనాథభట్టును కవిసార్వభౌమ బిరుదు పట్టముతో అలంకరించి, సర్వవిద్యానిలయమైన శ్రీ విద్యానగరమునకు విద్యావిజయప్రస్థానము చేయవలసిందని అర్థిస్తాడు. కార్యసిద్ధికై దైవజ్ఞులుసూచించిన పౌష్టిక క్రియలు ఆచరించి శ్రీనాథుడు యాత్రకు సంసిద్ధుడవుతాడు. సింగన ప్రధానితోను, వామనభట్ట బాణునితోను ముచ్చటించి, డిండిముని శాస్త్ర పాటవము, లోపాలు తెలుసుకుంటాడు. వేమభూపాలుడు ఆయనకు ఉచితమైన వీడ్కోలు ఇచ్చి పంపుతాడు. విద్యానగరం చేరినతరువాత శ్రీనాథుడు ముమ్మకవి ఆతిథ్యం స్వీకరిస్తాడు. డిండిమభట్టును జయించేందుకే శ్రీనాథుడు వచ్చాడన్నవార్త వ్యాపిస్తుంది. డిండిమునకు ఆవిషయం శిష్యుల ద్వారా తెలిసి, శ్రీనాథుని బెదరగొట్టడానికి, లింగనసోమయాజి క్రతువు చూచేమిషతో యజ్ఞశాలకు వడతాడు.

ఈమధ్య నక్కడ కొండవీటి విడిదిలోనను, తుంగభద్రాతీరమునను కూశ్మాండహోమములు, క్షేత్రోపవాసములు తీర్థవిధులు మొదలగు కర్మకలాపము లైపోయినవి. పూర్ణిమనాడందరు శ్రీ శ్రీ విరూపాక్షేశ్వరస్వామికి ఉదయవేళ నభిషేకాదులు, సాయంవేళ సహస్రనామార్చనాదులు వైభవముగా నిర్వర్తించిరి. శ్రీనాథుడు అర్హులను, సువర్ణ తాంబూలములతో సంభావించెను.

ఆ యాలయ సమీపముననే శ్రీ శృంగేరీ విరూపాక్ష శ్రీ పీఠాధిపతులగు శ్రీ శంకరానంద భారతీస్వాముల ఆశ్రమమున్నది. వారు శ్రీ విద్యారణ్యుల శిష్యుల ప్రశిష్యులు. వారిని ముందే శ్రీనాథుడు దర్శించి, వారికి పాదపూజచేయు భాగ్యము ప్రసాదింప నర్థించెను. వారును "మేము సన్యాసులముగదా! మీబోటి గృహస్థ శిష్యుల భిక్షతోడనే ఈ ఉపాధిని పోషించుకొందుము. అభ్యంతరమేమున్నది" అని సెలవిచ్చిరి.

ఫాల్గుణ బహుళ విదియనాడు శ్రీ గురుపాదపూజ నిర్ణీతమైనది. శ్రీనాథు డా యుత్సవమునకు శ్రీ విద్యానగరములోని విద్వాంసులను పెద్దలను చాతుర్వర్ణ్య శిష్యబృందమును ఆహ్వానింపదలచినందున, అంతమందికి విడిదిలో చోటు చాలదని స్వామివారి యాశ్రమముననే జరుపుటకు అనుజ్ఞ గ్రహించెను.

ఆనాడు వేలకొలదిమంది చాతుర్వర్ణ్య శిష్యులకు పంచభక్ష్య పరమాన్నములతో విందు చేయుటకు శ్రీనాథుని పక్షమున స్థానాపతి శ్రీ పీఠాశ్రమమున సన్నాహములు చేయించెను. విద్వాంసులకు రాజపురుషులకు శ్రేష్ఠులకు శ్రేణీపతులకు ఆహ్వానములు వెళ్ళినవి. అనుకొన్నట్లుగానే శ్రీ పీఠాధిపతుల తీర్థప్రసాదములు పొందుటకు పెద్దలనక పిన్నలనక గొప్పవారనక కొద్దివారనక అసంఖ్యాకముగా వచ్చిరి. బ్రాహ్మణులే వేయిమందికి దాటిరి.

పూజామంటపమున సువర్ణసింహాసనముపై శ్రీ పీఠాధీశ్వరు లాసీనులైరి. శ్రీపీఠ విద్వాంసుడగు చంద్రభూషక్రియాశక్తి వారిసమీపమున కుశాసనాసీనుడై యుండెను. సుబ్రహ్మణ్యశ్రౌతి బ్రహ్మగా వ్యవహరించెను. శ్రీదేవితోగూడి శ్రీనాథుడు భక్తితో శ్రీపాదపూజ కావించెను. ఆ మంటపమునకు క్రింద దుగ్గన, పోతనలు భక్తియుక్తులై పూజాద్రవ్యము అందించుచుండిరి. విద్వద్వరేణ్యులును, మహామాత్యులును మంటపముక్రింద పరివేష్టించియుండిరి.

అష్టోత్తర శతోత్తర సహస్ర సంఖ్యాకమగు సువర్ణపుష్పములతో మహావైభవముగా నిర్వర్తించుట చూచి శ్రీవిద్యానగర మహామాత్యులే విభ్రాంతులైరి.

పూజామండపము ధవళ దుకూలములతోడను, శ్వేతపుష్పాదికములతోడను అలంకృతమై కైలాసశిఖరమువలె శోభిల్లెను. పూజాసమయమున శ్రీ గురువులు బ్రహ్మనిష్ఠులై, సమాధిస్థితిలో నుండి మూర్తిమంతుడైన సాంబసదాశివుడుగా తోచెను. ఒక పార్శ్వమున కూర్చుండియున్న

46-వ పేజీ చూడండి



వనితా వాణి

పేర్లూ-పిలవడాలు

"పేర్లు—పిలవడాలు" వ్యాసం చాలావరకు నూతన దంపతులకే ఉపయోగపడుతుందని కలగ బాలా త్రిపురసుందరిగారు అన్నారు. నిజానికి అందరికీ ఉపయోగపడుతుంది అని అంటే చాలా బాగుండేదేమో.

జి. సరోజినీదేవి (దగ్గుమిల్లి)

* * *

బాలా త్రిపురసుందరిగారు వ్రాసిన "పేర్లూ—పిలవడాలు" చదివాము. మాకు తెలిసిన ఒకాయన ఇంటికివచ్చి తలుపుకొట్టి "ఏయ్‌తలుపు" అని తలుపు కొట్టారు. "వస్తున్నా" అంటూ భార్య తలుపు తీస్తుంది. ఆవిడ పేరు ఏవిటోకాని అందరు ఆమె పేరు తలుపులు అని అనుకుంటారు. ఇంకొకాయన భార్యను "ఎయ్బ" అని పిలుస్తారు. ఈ వ్యాసము చదివాక కొంతమంది ఇటువంటి పిలుపులు తగ్గించవచ్చును. బాలగారు వనితల పిలుపులు గురించి ఎక్కువగా వ్రాయలేదు. ఆడవాళ్ళు కూడ భర్తలను పేరుపెట్టి పిలుస్తున్నారు. బావలను, మామలను చేసుకున్నవారు, బావ, మామ అని కొందరు పిలుస్తారు. అలా పిలవటము గౌరవము కాదనుకుంటాము.

టి. గిరిజ, శైలజ (రాజమండ్రి)

* * *

ఈమధ్య కొందరు భార్యలను ఫ్యాషనుగా అసలు పేరుతోనే పిలుస్తున్నారు. ఒసె, ఏమేవ్ అని దాసిదానిలా పిలిచేవారు పాతవాళ్ళు. మావారు షార్టుకట్‌తోనే పిలవడం ఆరంభించారు. నాపేరు ఉదయకుమారి. మావారు ఉదయ అని పిలుస్తారు. అది విని మా అమ్మ ఆశ్చర్యపడుతుంది. ఈనాటి దంపతులకు చాల అవసరమైన వ్యాసము. చాల బాగుంది.

పి. ఉదయ (గార్ల)

* * *

భర్తలు, భార్యలను ఎలా పిలవాలో వ్రాశారు. కాని భార్యలు భర్తలను ఎలా పిలవాలో వ్రాయవలెనని కోరుతున్నాము. మాకు తెలిసిన ఆవిడ భర్తని మిస్టర్ అని పిలుస్తుంది. అలాగే పిలవాలా? మీకు తెలిస్తే పత్రిక ద్వారా తెలియపరచాలని కోరుతున్నాము.

పి. రంగనాయకి (బందరు)

* * *

బాలా త్రిపురసుందరిగారి "పేర్లు—పిలవడాలు" వ్యాసం చదివాను. చదివింతర్వాత, ఆవిడ పరిష్కరించదలచుకొన్నది ఆవిడ తలకు మించినదనేమోననిపించింది. ఎంచేతంటే నూటికి తొంభై మంది భర్తలు భార్యలను 'ఏమేవ్' అనో, 'ఒసేవ్' అనో పిలుస్తారు. ఆ సంబోధనల్లో ఆవిడన్నట్లు, మొరటుదనంగాని, అధికారగర్వంగాని ఎంతమాత్రం లేదు. ఇకపోతే, 'ఏయ్', 'ఇదుగో'ల మాటంటారా వాటి విషయంలో బాగానే వ్రాశారు.

ప్రతీపేరుకీ 'షార్ట్‌కట్' ఒకటుంటుందని వ్రాశారు వారు. ఆవిడ 'వెంకటసుబ్బమ్మ' అన్నపేరు ఎలా మారుస్తారో తెలుసుకోవచ్చా!! పేరుపెట్టి పిలవడంవల్ల ఏన్నో ప్రయోజనాలున్నాయని, స్వానుభవాన్ని ఏకరువు పెట్టేరు! పేరుపెట్టి పిలవనంతలో ఏ భార్యకూ, భర్తమీద అనురాగం తగ్గదు.

మరో సంగతి—వారికి తెలియదు కాబోలు. నాకు తెలిసిన కొందరు భార్యలను—మీరు నమ్మినా సరే, నమ్మకపోయినాసరే సుమండీ—'అమ్మడూ', 'బాబూ', 'మిస్టర్', 'ముద్దూ' అనీ పిలుస్తారు. వాటి మాటేమిటి? ఇంకో సంగతి. దాసీలను 'ఒసేవ్' అంటే ఇక్కడ దుమ్మెత్తిపోస్తారు.

యం. వసంత (విశాఖపట్నం)

* * *

"పేర్లూ—పిలవడాలూ" అన్న వ్యాసంలో మగవారిని దుయ్యబట్టడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పిలవడంలో కొంతయినా గౌరవం చూపిస్తూ పేరుపెట్టి పిలవాలన్న ఉద్దేశాన్ని ప్రతివారూ అంగీకరించవలసిన విషయమే. పేరుపెట్టి పిలవనంతమాత్రాన తేలికభావం మగవారిలో వుందనుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తోందనక తప్పదు. పేర్లూ—పిలవడాలూ—పిలిపించుకోవడాలూ వారి వారి మనస్తత్వాన్నిబట్టి మారుతూంటాయని నా అభిప్రాయం. ఇందు నిమిత్తం యింతగా పరిశీలించి యిలాటి వ్యాసం అందించారంటే అంత శ్రమ అనవసరమేమో ననిపిస్తుంది.

కె. ఆర్. బాల (హైదరాబాదు)

* * *

జయదేవుడు తన ఒక శ్లోకమున ఏడెనిమిది మార్లు తన భార్య పద్మావతి పేరు వాడినందున ఆనాడు ఆయనకేదో కీడు మూడనున్నదని భార్య మందలించినటులే ఆయనకైనదని చదువుతున్న హైందవ వనిత, పేరెట్టి భర్తచే పిలిపించుకొనకోరదు—భార్యాభర్తల సమత్వము తెలుపు విధమున స్నేహితుని సంబోధించినట్లు 'ఏమోయి' అనిన సభ్యతగా మృదువుగా వుండుననిపించుచున్నది. ఏషార్టుకట్‌తోనైననుపిలుచుటచే అటువంటి పేరేగల యింటనున్న మరొకస్త్రీ పరధాన్యంగా ఉండి పలుకుటయు జరుగుతున్నది.

చేరాల అశోకకుమారి (గుంటూరు)

* * *

బాల త్రిపురసుందరిగారు వ్రాసిన వ్యాసం బాగుంది. భర్త భార్యను పేరుతోపిల్చిన భార్యకు ఎంత ఆనందం కలుగుతుందో! ఉదాహరణకు నన్ను మావారు "లల్లి" అనో, లేక "లలితా" అనో పిల్చినప్పుడు నాకెంతో ఆనందంగావుంటుంది. అదిగాక నల్గురిలో ఎంతో గర్వంగాకూడా వుంటుంది.

లలితా పరమేశ్వరి (గద్వాల)

* * *

కలగ బాలా త్రిపురసుందరిగారి "పేర్లూ—పిలవడాలు" అను వ్యాసము బాగున్నది. కాని ఆమె ఎక్కువగా మగవారి గురించే వ్రాసినారు. "ఏయ్ నిన్నే" అని పిలిచే భార్యలు లేకపోలేదు. కొందరు భార్యలు భర్తలను ఏమండీ అని పిలవకపోవటము అటుంచి తాళికట్టిన భర్త అను గౌరవము కూడ చూపరు. ఇటువంటి సంఘటనలు నా కళ్లారా నేను చూసినాను.

ఎం సుభద్రా బలరామదుర్గరాజా (చెరుకుమిల్లి)

* * *

"పేర్లు—పిలవడాలూ" వ్యాసం చక్కగావుంది. "ఏమేవ్—ఒసే—ఇదిగో—నిన్నే" వగైరా సంబోధనలవలన భార్య వట్టి దాసి అయిపోతుందనిగాని, లేక మగవారిలో అధికారగర్వం ఉట్టిపడుతుందనిగాని, అనుకోలేము. కాని ఆ సంబోధనలో నిండుతనంలేక, ఏదో వెలితిగా వున్నట్లు అనిపిస్తుంది.

మా పొరుగింటాయన తన భార్యను ఎప్పుడు "ఒసే" అని పిలుస్తుంటారు. అధికారం మాట అటుంచి, ఆమె నోరు ఎత్తిందంటె ఆయనేకాదు, మాయింట్లో మా శ్రీవారు కూడా హడలిపోతుంటారు. కొందరు భర్తలు భార్యలను 'ఒరేయ్' అని పిలవడం కూడ కద్దు. ఎవరు ఎలా పిలిచిన, పిలవకపోయిన నన్ను మా శ్రీవారు పిలిచేతీరు అదే. మొదట్లో కొంత బాధపడ్డాను. తరువాత అలవాటుపడ్డాను; ఈ వ్యాసం చదివిన తరువాత ఆ పిలుపు కటువుగా వినపడింది. "అరేయ్—ఒరేయ్" అని పిలవకపోతే పేరుపెట్టి పిలవలేరా? అన్నాను. వెంటనే "బాలా త్రిపురసుందరిగారి సలహా పాటించి 'కమ్ము' అని పిలుస్తుంటాలే" అన్నారు. అకస్మాత్తు మార్పు నాకు ఆశ్చర్యం కలిగింది. నవ్వుకున్నాము. అదో నిండు; అదో ఆనందం.

ఇప్పుడో క్రొత్త సమస్య. మాబాబు 'అమ్మ' అని పిలవడం మాని 'కమ్ము' అని పిలుస్తున్నాడు.

కుప్పిలి కమల (తాడి)

* * *

భర్త అనురాగముతో భార్యను పేరుతో పిలుస్తే ఎంత కోపముతోఉన్నా, దానిని మరచిపోతుందనీ, భార్యకు భర్తపై ఒక విధమైన గౌరవభావం కలుగుతుందనీ, నా స్నేహితురాలు చెబుతూఉండేది.

బాలాగారు వ్రాసిన తరువాత అది నిజమేనని తోస్తున్నది.

యర్రమనేని నాగేంద్రమ్మ (తాడికొండ)

పు వ్వు లు

పురుషులలోనేకాక, స్త్రీలలో కూడా కొంతమంది పువ్వులను చెట్లమీదేచూచిఆనందిస్తారుగాని త్రెంచుట కంగీకరించరు కాని తలలో తురుముకున్నప్పుడు కలిగినంత ఉల్లాసం చెట్లమీద చూచినప్పుడుండదనే నా భావన. పూల మొక్కల పెంపకం అలవరచు కోవడం ప్రతివారికీ ఎంతయినా మంచిది.

లక్ష్మి వెంట్రప్రగడ (శ్రీకాకుళం)

* * *

పువ్వులను చూడగానే ఎవరికైనా కోయాలని అనిపిస్తుంది. అందులో స్త్రీలకు మరీను.

వోలేటి సావిత్రి (రాయగడ)

* * *

మనదేశంలో కూడా తలలో పువ్వులు పెట్టు కోవడం తప్పని అనేవాళ్లు ఉన్నారని వీరి వ్యాసంలో చదివి, చాలా ఆశ్చర్యపోయాను. వెంటనే జ్ఞాపకం వచ్చింది. మాయింటి ఎదురుఉన్న ఉత్తర హిందూ స్థానపు ఆవిడ పువ్వులు పెట్టుకోదని. వారు అలం కరణలో ఎంత అధునాతనంగా కనిపించినా ఎప్పుడు పూవులు పెట్టుకోవడం చూడలేదు. ఈ వ్యాసం చదివిన వెంటనే ఆమెకు ఈ వ్యాసం గురించి చెప్పి మీరైవు తలలో పువ్వులు పెట్టుకోవడం తప్పా? అందుకనేనా మీరు ఎప్పుడు పువ్వులుపెట్టుకోరు? అని అడిగాను. ఆవిడ నవ్వుతూ నిజమే. మేము ఆంధ్రలో ఇంతకాలంనుండి ఉంటున్నా, ఆంధ్ర వనితలను చూస్తున్నా పువ్వులు పెట్టుకోవడానికి జంకుగానే ఉంటోంది అన్నారు.

కృష్ణ (రాజమండ్రి)

* * *

నాకు పువ్వులంటే ఎంత ఇష్టమో చెప్పలేను. వేసవికాలం వచ్చేసరికి మాయింటినిండా పువ్వులే. మా ఇంటికి వచ్చిన వారందరూ ఎంత శ్రద్ధమ్మా మొక్కలమీద అంటూవుంటారు—గులాబీలను, కన కాంబరాలను వాటిని చూసి. ఈ వ్యాసం చదివేసరికి చెప్పలేని ఆనందం కలిగింది నాకు. ఒకసారి మా తోటని చూసుకున్నా వెళ్ళి.

సావిత్రి (కాకినాడ)

* * *

పువ్వులు వ్యాసము చాలా బాగుంది ఉత్తర ప్రదేశ్ వాళ్ళకు, పూలకుగల అనుబంధమును చక్కగా విరూపించారు. వేసవిలో తెల్లని చీర, వెన్నెలలో మల్లెలు మనకు (మనస్సు) ఎంత ఆహ్లాదాన్ని గలి గిస్తాయ్? మరువరాని మాటలు. రచయితకు వంద నములు.

ఎం. రాధ (ఏలూరు)

* * *

సాధింపులు - బెదరింపులు

భార్యతో వేగ్గలేక, సన్యాసుల్లో కలుస్తానన్న భర్త బెదరింపులకు భార్య చెప్పినట్లు వింటుం దంటే సమంజసంగా లేదు. ఎందుకంటే భార్యతో వేగ్గలేక సన్యాసుల్లో కలుస్తానంటే నీ యిష్ట మొచ్చినచోటుకు వెళ్ళు. నేను నా పుట్టింటికి పోతాను అనే భార్యలు కూడా యీ రోజుల్లో వున్నా రని గుర్తించ ప్రార్థన.

పి. సరోజ (పిల్లాడ)

* * *

నిజంగా నేడు సమాజములో జరిగే విషయాన్ని చక్కగా విశదీకరించారు. ఈ సాధింపులు ఎక్కువగా అత్తలకు, కోడళ్ళకు వస్తుంటవి.

చేరాల వేంకట రమణమ్మ (పసుమర్రు)

* * *

"సాధింపులు—బెదిరింపులు" అన్నవ్యాసమ్ల చక్కగా ఉంది. వివిధ సమయాలలో ఈ అస్త్రాలను ఎల్లా ఉపయోగిస్తారో చక్కగా వివరించారు. ఈ సంద ర్భంలో నాకు తెలుసున్న ఒక పిన్నిగారు జ్ఞాపకం వస్తున్నారు. ఆవిడ, భర్తను, వెనుకటి విషయాలు జ్ఞప్తికితెచ్చి, లేక జరుగనున్న విషయాలుగూర్చి సాధి స్తూఉంటుంది. పిల్లలను కూడా ఏదో ఒక వంకపెట్టి సాధిస్తుంది. పనివాళ్ళ విషయం చెప్పనక్కరలేదు. ఇంట్లోవారు, వీధిలోవారు ఆమెను తప్పించుకొని తిరగాలని చూస్తుంటారంటే అతిశయోక్తిలేదను కొంటాను. ఈ వ్యాసం చదివైనా అటువంటివారు కొంచము దారిలోకి వస్తారని ఆశిస్తున్నాము

పి. కమల (సిమ్లా)

* * *

డి. విమలగారికి మా ధన్యవాదాలు. అత్తలు కోడళ్ళను ఏలాగ హింసిస్తారో విశదీకరించారు. కానీ, కొంత మంది కోడళ్ళు భర్తను కీలుబొమ్మ చేసుకొని అత్తని హింసించేవారు కూడా ఉన్నారండీ? మీ వ్యాసము చాలా బాగుగా వ్రాసినందులకు సంతోషం.

ఎ. ఇందిర (వజ్జావారిపాలెం) ★

ఎప్పుడూ ఇంతే— 111 శంకర్





విజయవాడ రైల్వేస్టేషన్‌లో . మేస్త్రీలతో పోర్టర్ల గోష్ఠి

ఎర్రకండువా, నల్లచొక్కా హుందాతనం మాటున రైల్వేపోర్టర్ జీవనయాత్ర

సీ. రాజగోపాలరావు

"రైల్వేపోర్టర్ ఉద్యోగం" లభ్యంకావడం అదృష్టం అంటాడు వీధిలోని కూలీ. అక్కడ చేసేది కూలి పనే అయినా సినిమా తారలు, నాయకులు మొదలైనవారు పోర్టర్‌కు కళ్లముందు కనిపిస్తారని అతని ఉబలాటం. పైగా తన మాసిపోయిన, చినిగిపోయిన, కండువాను మించిన 'హుందాతనాన్ని' పోర్టర్ ఎర్రకండువా, నల్ల చొక్కాలతో చూస్తాడు.

"వీధిలో కూలివానికన్నా మాకు ఎక్కువ ఒరిగిందేమీ లేదు. కాని కొంత మందయినా మమ్మల్ని చూసి అసూయ చెందుతున్నారంటే అదే గర్వంగా ఉంది" అంటాడు రైల్వే పోర్టరు తనకథ చెబుతూ.

రైళ్లలో పెరుగుతున్న రద్దీకి ఓ హద్దు అంటూ లేకపోతోందే గాని దేశంలో ఒక ప్రధాన కూడలి అయిన విజయవాడ స్టేషనులో నేడు ఒక్కొక్క పోర్టరుకు దొరుకుతున్నది రోజుకు రెండు రూపాయలు మించి లేదు. కొన్ని సందర్భాలలో ఓ అర్థ రూపాయి తగ్గుతుందికూడ. "కొద్ది సామాను, ఎక్కువ సౌఖ్యం" అనే రైల్వేశాఖవారి నినాదానికి ప్రయాణీకులనుంచి మంచి "రెస్పాన్స్" ఉన్నదన్నమాట. దీనికి తోడు స్టేషనులో పార్సిల్ విభాగాన్ని దూరంగా పెట్టివేయడం ఒకటి. ఇంత రద్దీ లేకపోయినా ఐదేళ్ల క్రితం మనిషికి రోజుకు మూడు రూపాయల వరకు లభ్య మయ్యేదట. ఈ తగ్గుదలకు అన్నిటి కన్నా ముఖ్యమైన కారణం రవాణాలకు లారీ సర్వీసులను నడపడం. రైళ్లలో సరకులు వేస్తే ఎప్పటికి చేరతాయో, అసలు చేరతాయో చేరవో, చేరితే ఏస్థితిలో ఉంటాయో అనే అనుమానాలు ప్రజలలో బాగా వ్యాపించాయి. ఇందువల్ల కొంత ఖర్చు ఎక్కువయినా లారీలో రవాణా చేసుకొంటున్నారు. ఈ అనుమానాలను రూపు మాపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

విజయవాడ స్టేషనులో 240 మంది పోర్టర్లు ఉన్నారు. వీరిలో సగం మంది ఉదయం $8\frac{1}{2}$ నుంచి రాత్రి $8\frac{1}{2}$ వరకును, తక్కిన సగం మంది రాత్రి $8\frac{1}{2}$ నుంచి ఉదయం $8\frac{1}{2}$ వరకు పని

చేస్తారు వీరి చేత జాగ్రత్తగా పని చేయించే బాధ్యత మేస్త్రీది ఒట్టుకు ఇద్దరు—పెద్ద చిన్న—మేస్త్రీ లుంటారు ప్రతివారు తన ఆదాయాన్ని మేస్త్రీకి ఇవ్వాలి—ఎవరైనా సంతోషంగా ఇవ్వం దయినాసరే డ్యూటీ అయిపోగానే మొత్తాన్ని అందరికీ సమంగా పంచుతారు ఏ పోర్టర్ అయినా ఆదాయంలో తప్పు చెపితే 30 రూపాయలు జరిమానా, ఒక నెల రోజులు 'సస్పెన్షన్' శిక్ష వేస్తారు ఒక మారు 20 మంది పోర్టర్లు కలిసి ఒకరి సామానును రైల్లో పెట్టారట అందరికీ కలిపి ఆయన పదిరూపాయలు ఇచ్చాడు—ఒక పోర్టర్‌కు కాని ఆసొమ్మును మేస్త్రీకి యివ్వడం మరచిపోయాడట ఆపోర్టర్ అప్పుడాతని నెల రోజులు సస్పెండ్ చేసి పనిలోకి రానీయ లేదట అబద్ధాలు చెప్పే పోర్టర్లపై కొంతమంది పోర్టర్లు నిఘా వేసే ఉంచుతారట వారు ప్రయాణీకుని కలిసికొని పోర్టర్‌కు ఎంత ఇచ్చిందీ, ఆయన ఎక్కడనూ తెలిసికొంటారు పోర్టరు అబద్ధంచెపితే కొంతమంది కలిసి ఆ ప్రయాణీకుని ఊరువెళ్ళి వచ్చి మరీ శిక్ష విధిస్తారట ఈతేడా అర్థణాలయినా సరే ఢిల్లీదాకా వెళ్ళి వస్తారు లేకపోతే క్రమశిక్షణ ఉండదని ప్లాట్‌ఫారంపై దొరికే ప్రతిపన్నువునూ పోర్టరు మేస్త్రీకి ఇవ్వాలి దొరికిన గుండుసూది ఇవ్వలేదని ఓ పోర్టరును రెండు రోజులు సస్పెండ్ చేశారట ఈ నియమాలు బాగున్నాయే కాని నిజం చెప్పాలంటే పోర్టర్లలో సరియైన క్రమశిక్షణ లేదని ఆబట్టలోనివారే అంటున్నారు. పని చేయక పోయినా, నలుగురితోనూ ఏదో ఒకటి వస్తుంది' అని వీలయినంతవరకు దూరంగా ఉండాలని ప్రయత్నించేవా రున్నారట మరికొంత మందికి ప్రయాణీకులతో పేచీ పెట్టుకోవడం 'సరదా'! ప్లాట్‌ఫారం పై ఎక్కడ పడితే అక్కడ ఉమ్మివేయడం మరికొందరి 'హాబీ'!

ప్రయాణీకులవల్ల పోర్టర్లకు అప్పుడప్పుడు చిక్కులు కలుగకపోవు గాని యిది 5% మించి ఉండదని పోర్టర్ల అంచనా డ్యూటీ సరిగా చేయకపోతె పోర్టర్‌పై ఫిర్యాదు చేయవచ్చుకాని పోర్టర్ తాను చూసి నవ్వాడని తన స్థానాన్ని అయినా గుర్తించకుండా పార్లమెంటు సభ్యులొంద్రడు స్వతం ఫిర్యాదు చేయడం మనకె సిగ్గుచేటు

ప్రతి పోర్టర్‌కూ సాధారణంగా సాలీనా 2 చొక్కాలు, 2 కండువాలు ప్రభుత్వం ఇస్తుంది బ్రిటిష్ ప్రభుత్వహయాంలో యివి ఉచితంగానే ఇచ్చేవారట కాని స్వాతంత్ర్యం వచ్చాక బట్టలకు నెలకు ఒక రూపాయి వసూలు చేస్తున్నారట

"యూనియన్ ఏర్పడి ఏడుసంవత్సరాలు అయిందికాని దీనివల్ల మంచీ లేదు, చెడూలేదు" అన్నా డొక పోర్టరు నెలకు దీనికి సావలా చెల్లించాలి యూనియన్‌కు ఒక్క విజయవాడలోనే సాలీనా ఆదాయం రూ 700 కు పైగా ఉంది కాని వీరు చేసే ఖర్చులు ఏమిటో మామూలుగా పోర్టర్‌కు తెలియదు స్టేషనులో బరువు మోస్తూండగా పెద్ద దెబ్బతగిలి పని చేయలేనివారికి ఏమైనా సహాయం చెస్తారా అంటే అలాంటి దేమీ లేదుట

స్టేషనులో పోర్టర్లు కాక పై కూలీ కుర్ర వాళ్ళు వంద మందికి పైగా ఉంటారట వీళ్ళు రోజుకు రూ 2 అయినా సంపాదిస్తారట—బెర్తులు వేయడం వంటి పనులద్వారా, వీరివల్ల పోర్టర్లకు కొంత దెబ్బ తగులుతోంది వీరిని తొలగించేందుకు రైల్వే పోలీసులు, ఇతర ఉద్యోగులు ఎందుకు పూను కోనరో మరి! యూనియన్ అడుగుతున్నా ఫలితం అంతమాత్రమేనట

ఎక్కడయినా నెలకు రూ 60 లు దొరికితే వెళ్లిపోయేందుకు, పోర్టర్లలోని యువకులు చాలావరకు సిద్ధంగా ఉన్నారు స్టేషనులోని సరదా వల్ల, సినీతారలు, నాయకులు తేలికగా కళ్లముందు కనిపించడంవల్ల కొంతమంది యీ పోర్టర్ పనిని వదలలేకపోతున్నారట. ★



మోస్తేగాని తెలియదు బరువు !



పోర్టర్ల పనులు అజమాయిషీ చేస్తున్న మేస్త్రీ.

'వివశువు' మొదటి రెండుభాగాలు క్రితం సంచికలలో ప్రచురించాము. చివరిభాగం శ్రీ సింగరాజు రామచంద్రమూర్తి వ్రాసినది ఈ సంచికలో ప్రచురిస్తున్నాము.

వివశువు



సింగరాజు రామచంద్రమూర్తి

"నమస్కారం" అంటూ చేతులుజోడించింది సరస్వతి. రాజేంద్ర నవ్వుతూ "చదువుకున్నవారు "షేక్‌హాండ్" ఇస్తారని ఎడంచేతిని కోటు జేబులోనే ఉంచాను. ఇప్పు డిక తప్పదన్నమాట!" అని చేతులు కలిపి నమస్కారం చేశాడు.

సువర్చలకి బావ వేసిన విట్కు చాలా బావున్నట్టుంది—పకపక నవ్వేసి "సరస్వతి, మీరు చదివారో లేదో గాని మా నాన్నగారు చెప్పారండి ఒక ఇన్సిడెంటు. సిలోన్‌లో హైకమీషనర్‌గా ఉన్నాయన ఒక పార్టీ చేశాడుట. పార్టీ అంతా అయాక ఆయన ఆయనభార్యా వచ్చినవా రందరికీ షేక్ హాండ్స్ ఇచ్చారుట. అంతమందితో అలా చేతులు ఊపేసరికి ఆవిడకి జబ్బ దగ్గర ఒక ఎముక ఫ్రాక్చర్ అయిందిట." అప్పటినుంచి ఆవిడ ప్రతివారికి నమస్కారం పెట్టడం ప్రారంభించిందిట" అని మళ్ళీ నవ్వింది.

"ఏడిసినట్టుంది—సరిగా చేతకాకపోతే సరి! సహృదయంతో చేయి అలా పట్టుకున్నప్పుడు ఒక రకమయిన ఆత్మీయత వస్తుంది. అంతేకాని మైలు దూరంగా నిలబడి నమస్కారం అంటే సరిపోతుందా? అసలు ఫారిన్ కల్చరుని గురించి ఆలోచిస్తే ప్రతిదాంట్లోనూ ఇంటెలిజన్స్, బ్రిలియన్స్ కనబడుతుందండి సరస్వతిగారూ! అంతవరకు ఎందుకు — మన ఇండియాలోని ఒక మతం తీసుకోండి—చెప్పులు విప్పి ఒకరి నొకరు ఆప్యాయంగా కౌగలించుకుంటారు. ...."

సరస్వతి ఇవేమీ వినిపించుకునే స్థితిలో లేదు. కేవలం సభ్యత కోసం వింటున్నట్టు నటిస్తున్నా మనస్సంతా అల్లకల్లోలంగా ఉంది ఆమెకి.

ఇంతలో హడావుడిగా సూర్యారావుగారు వచ్చి—

"ఏమిటోయ్, ఆవిడ్ని అలా నిలబెట్టేసే మాట్లాడుతున్నావ్? .... అమ్మాయ్ సరస్వతీ, మనవా డున్నాడు చూశావూ, మాట్లాడటం మొదలెట్టాడా అలా సరుక్కుంటూ పోవడమే కాని ఎక్కడాపాలో తెలియదు. అందులోనూ ఆ 'ఫారిన్' విషయాలు ఎత్తావంటే అక్కడ ఎన్నాళ్ళున్నాడో మళ్ళీ అన్ని రోజులూ చెప్పందే వదలడు— ఏరా అంతేనా? .... ఆఁ .... అన్నట్టు ఇంతకీ నేను వెతుకుతున్నది ఏమిటి చెప్మా" అన్నా రాయన పాలోచనగా.


"కళ్ళజోడా!" అడిగింది సువర్చల నవ్వు దాపుకుంటూ.

"ఆఁ .... చూశావా?"

"నీ చేతిలో పట్టుకున్నావుకద నాన్నా" ఫక్కున నవ్వేసింది.

ఆయన గబుక్కున దాన్ని చూసుకుని "అయితే దీనికోసం కాదన్నమాట మరేమిటబ్బా .... ఆఁ

42-వ పేజీ చూడండి



జరిగిన కథ

హోంబర్గ్ నివాసి ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్ ఖనిజ శాస్త్రంలో గొప్ప పండితుడు. ఆయన తమ్ముడి కొడుకు ఆక్సెల్ ఆయన పరిశోధనా వ్యాసంగంలో తోడ్పడేవాడు. ఒకరోజున లిడెన్‌బ్రోక్‌కు ఐస్‌లాండిక్ భాషలో ఉన్న ప్రాచీన గ్రంథం లభిస్తుంది. ఆ పుస్తకం చదువుతూండగా అందులో నుంచి ఒక చిన్న పత్రం జారి కింద పడుతుంది. దానిమీద రూనిక్ లిపిలో ఏమో వ్రాసి ఉంటుంది. లిడెన్‌బ్రోక్ నిద్రాహారాలు మాని అందులో ఉన్న రహస్యాన్ని ఛేదించడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు. హఠాత్తుగా ఆక్సెల్ ఆ రహస్యం తెలుసుకొని భయవిహ్వలుడవుతాడు.

ఎలాగో ఆ పత్రాన్ని తీసివేసేటనే పడేశాను.

ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు ఏదో దీర్ఘాలోచనలో ఉన్నారు. ఒక్క క్షణం విశ్రాంతి దొరకనివాడైపోయాడు. బయట నడుస్తున్నంతసేపూ ఈ సమస్యనే అనుశీలనచేసి, పృథక్కరణచేసి తన భావనాశక్తినంతా ప్రయోగించి ఉంటాడు. ఏదో సమాధానం తడితే పరీక్షించటానికి తిరిగివచ్చి ఉంటాడు.

కుర్చీలో కూర్చుని కలంతో ఏవో లెక్కలు చెయ్యటం ప్రారంభించాడు.

వణుకుతున్న ఆయన వేలిని చూస్తూ ఉండిపోయాను. నాకూ వణుకు పుట్టుకొచ్చింది—అకారణంగానే అయినా! ఎందుకంటే నాకొక్కడికే సరియైన సమాధానం తెలుసు. మరేవిధంగా ప్రయత్నించి చూసినా ఫలం దక్కదు.

ఆయన అక్షరాల వెలాగో సరియైన క్రమంలో వ్రాసి రహస్యం తెలుసుకుంటాడా అని ఆలోచించి చూశాను. కాని గణితశాస్త్ర ప్రకారం ఇది సాధించేందుకు కనీసం మూట మున్నైమూడు అంకెలున్న సంఖ్య వ్రాస్తేగాని, నిజమయిన వాక్యంరాదు! ఇంత పెద్ద మొత్తం అసలు ఎవరూ లెక్కపెట్టలేరు. గంటలు గడిచిపోతున్నాయి. రాత్రి అయిపోయింది.

వీధిలో శబ్దాలు తగ్గిపోయాయి. పనిలో మునిగిపోయిఉన్న మా పెదనాన్న మార్థా తలుపు సగం తెరిచి చూడటం కూడా గమనించలేదు. ఆమె గొంతుక కూడా ఆయనకు వినిపించి ఉండదు.


"అయ్యగారు రాత్రికి భోజనం చెయ్యరా?" అని అడిగింది.

సమాధానమే రాకపోయేసరికి పాపం మార్థా వెళ్ళిపోయింది. నాకు నిద్ర ముంచుకు వస్తోంది. కొంతసేపు కుస్తీ పట్టినా ఆఖరుకి ఆపుకోలేక అక్కడ సోఫాలోనే నిద్రపోయాను. మా పెదనాన్న ఏదో వ్రాసి కొట్టేస్తూనే ఉన్నాడు.

మర్నాడు ప్రొద్దున మెలకువ వచ్చింది. ఆయన ఇంకా నిర్విరామంగా పని చేసుకుంటూనే ఉన్నాడు. కళ్ళు ఎఱ్ఱబడిపోయాయి. పాలిపోయాడు. వేళ్ళతో సవరించిన జుట్టు చిందరవందర అయిపోయింది. ప్రయాసతో చెంపలు నల్లబడిఉన్నాయి.

ఆయనమీద నిజంగా జాలి కలిగింది. ఈ శిక్షకు అర్హుడేనని ఒకవైపు అనిపించినా, మరొకవైపు అయ్యో పాపం అనిపించింది. పనిలో మునిగిపోయి అసలు కోపం తెచ్చుకోవడం కూడా మరిచిపోయాడు.

37-వ పేజీ చూడండి


సంతకం అక్కరలేని కవి ఆరుద్ర
అంత్యప్రాసతో ఆయన వ్రాలుముద్ర
ఆరుద్ర 'పాంథశాలపాట' శూల
వడిగా వరవడి దిద్దింది తెలుగు సినిమాల
అది 'ప్రాసాంతకం' అన్నది గిట్టని వాళ్ళ కట్టుడు 'పన్ను'
దానికి విగ్రహం, తాత్పర్యం అడగద్దు నన్ను
మాటలు పన్ వడంలో గడసరి
పాటలు పేనడంలో పొడుగరి
జీవితం అంత అద్భుతంగా ఉపమించడంలో నేర్పరి
పొయట్రిక్కు ప్రయోగించడం -సరేసరి
అర్జంటు రచనలలో కూడా మరి
అరమెరుపైనా తప్పని సరి

డాక్టర్ రాజు

బొమ్మల కథ

దేవిక 3



విశాఖ

తూర్పు పడమరలు

ఈ సంవత్సరం ప్రారంభంలో ఎలిజబెత్తు మహారాణి మన దేశానికి వచ్చినపుడు మనవారు ఘనమైన స్వాగతాన్ని యిచ్చారు. ఆ సందర్భంలో అనేకవిధములైన నృత్య గీతాది వేడుకలు జరిపారు. బొంబాయి నగరంలో రాణికోసరమని ప్రత్యేకంగా ఒక ఫేషను షో ప్రదర్శించబడింది. అందమైన యువతులు అనేక విధాలుగా అలంకరించుకొని ఈనాటి మనదేశపు వస్త్రాలంకరణలు మహారాణికి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న వారి ఛాయా చిత్రాలు పత్రికలలో వేశారు. ఈ సందర్భంలో ఒక్కొక్కవిధమయిన అలంకరణ నిశితంగా పరిశీలించే అవకాశం కల్గింది.

మనవారు కాశీ జరీ పట్టుని చీరగా ధరించారు. అదే బట్టని కత్తిరించి కుట్టించుకొని కొంతమంది ఆంగ్లోయిండియనులు కాక్ టెయిలు డ్రెస్సుగా ధరించారు. అందులో ఒక బంగారం రంగు ఈవెనింగు డ్రెస్సు చాలా బాగుండింది. దానిమీద మన దేశపు మణిపురి నృత్యానికి ధరించే పరికిణీ ప్రభావం కన్పడింది. క్రింద అంతా మణిపురి నాట్యానికి ధరించే పరికిణీలాగా ఉంది కానీ అదిగౌను. సల్వారమీద వేసుకునే కమీజ్ లాగా ఉంది. నెమలిపింఛం రంగు పట్టు కమీజ్ వేసుకుంది. బంగారు రంగు ఎత్తు మడమల జోడు, బంగారవు చెవుల పోగులు—దీన్ని చూసిన నా మనస్సు ఇలాగే తూర్పు పడమరల వస్త్రాలంకరణలలో ఏమైనా పోలిక లుంటాయా అనే ఆలోచనలో మునిగింది.

పాశ్చాత్య వనితలు మగవారి షరాయిల లాంటివే జీన్సుని వేసుకుంటారు. మన ఉత్తర హిందూస్థానంలో పైజామాలు వేసుకుంటారు. నిశితంగా ఆలోచిస్తే రెండూ ఒకేవిధ మయినవి. పైజామా కాలునంతనీ కప్పుతుంది. జీన్స్ కొంచెం భాగాన్ని మాత్రమే కప్పకుండా ఉంది అంటే పొట్టిగా ఉంటుంది. హిందూ స్త్రీలు కమీజ్ అనే పమిట వేసుకుంటారు. అది పాశ్చాత్యులలో లేదు.

ఆఫీసులలో పనిచేసేవారు, మామూలుగా ఇంట్లో ఉండేవారు కూడా స్కర్టులు అని వేసుకుంటారు. స్కూలుకెళ్లే ఆడపిల్లలు స్కర్టులు వేసుకుంటూ మనం కట్టుకునే పరికిణీనే వాళ్ళు పొట్టిగా వేసుకుంటారని చెప్పవచ్చు. మనం పరికిణీ పాదాల దాకా కుట్టించుకుంటాము. వారు పొట్టిగా కుట్టించుకుంటారు. వారు స్కర్టుమీద స్లీవ్‌లెస్ గాని, చేతు లున్నవి గాని బ్లౌజులు వేసుకుంటారు. మనం కూడా పరికిణీ మీద బ్లౌజ వేసుకుంటాము. ప్రస్తుతం స్లీవ్‌లెస్ బ్లౌజులు పెద్ద వేలంవెర్రిగా తయారయినాయి కదా!

మన లంబాడీల పరికిణీకి జిప్సీ పరికిణీకీ తేడా లేదు. మన లంబాడీ పరికిణీ మీద అద్దాల కుట్లు, సింధి కుట్లు ఎలాగా కుట్టుకుంటారో వాళ్ల జిప్సీలు కూడా స్కర్టులమీద చేతికుట్లులు అందంగా కట్టుకుంటారు. మన నాగాజాతివారి అలంకరణకి రెడ్ ఇండియనులు చేసుకునే అలంకరణకి పోలికలు కన్పడుతాయి.

మన పురాణుల నాయికలులో కొంతమంది అలంకరణా విశేషాలు, అప్సరసల వస్త్రాలంకరణలకి పాశ్చాత్యులు పార్టీలకి ప్రత్యేక అలంకరణలకి చాలా పోలికలు కనపడుతాయి.

మన కందరికీ ఇష్టమయిన శకుంతల, కణ్వాశ్రమంలో ఉన్నప్పుడు అలంకరణ వర్ణనలు జ్ఞాపకం తెచ్చుకోండి. లేదా ఏదైనా చిత్రంలో చూసి ఉంటారుగా. దుష్యంతునకు శకుంతల ఉత్తరము వ్రాయుట అనే చిత్రం మన అభిమానపాత్రమయినదిగా. అందులో శకుంతల పుష్పాలంకరణ హవాయి అందాల వనితలని జ్ఞాపకానికి తీసుకువస్తుంది. హవాయి వనితలు పూలతోటే అలంకరించుకుంటారు.

ఇలాగే చూడగా చూడగా అనేక పోలికలు ఉంటూ ఉంటాయి. మన హిందూవనిత నిండుగా పమిట కట్టుకుని మర్యాదలో తల వంచుకుంటే పాశ్చాత్యులలో మర్యాద అయిన వనిత బుజాలమీద నుంచి నక్కతోలు, ఖరీదైన షాల్సునో నిండుగా కప్పుకుంటుంది. మనం అనుకున్నట్లు పాశ్చాత్య స్త్రీ లందరూ వెర్రివెర్రి వేషాలు వెయ్యరు. వాళ్ల ఆచార వ్యవహారాలు వేరు. కానీ వారికీ నీతి నియమం, మర్యాద, మన్నన ఉన్నాయి.

అయినా కానీ నా మట్టుకి నాకు మన హైందవ స్త్రీ వస్త్రాలంకరణ నచ్చుతుంది. సల్వార్ కమీజ్ లో కంటే కూడా చక్కటి పట్టుచీర కట్టుకుని నిండుగా పమిట బుజాలమీద నుంచి కప్పుకుని నుదుట పెద్ద కుంకుమబొట్టు పెట్టుకున్న స్త్రీని చూసినప్పుడల్లా నా మనస్సు మర్యాదతో పూర్తిగా నిండిపోతుంది. ★

కుమారి నాగిని

పేకాట

చెల్లాయ్! . . . .కలవరిస్తున్నావుగా. . . . . . అదిగో నీ ఫ్రెండ్ . . . వచ్చింది." అన్నయ్య గొంతువిని ఆత్రుతతో బయటికి వచ్చాను. చేతి సంచితో మాత్రం దిగుతున్న పద్మనుచూసి నా కళ్ళు ఆనందంతో మెరిశాయి. "ఏం. . . .పద్మా... ఇన్ని ఉత్తరాలకా రావటం. . . .పోన్లే. ఇప్పటికైనా గుర్తొచ్చినందుకు సంతోషం!" ఆనందాన్ని కప్పిపుచ్చి. . . .పైకి అన్నాను.

"అదేమిటే . . .రానంతసేపూ కలవరించి, తీరా వచ్చిన తరువాత కోపమెందుకు. . . .రావమ్మా..... పద్మా. రమ్మనగానే రాలేదనే దానికోపం" అంటూ అమ్మ లోపల కాహ్వానించింది పద్మని. సమాధానంగా చిరునవ్వు నవ్వుతూ లోపలి కడుగుపెట్టింది పద్మ. ఆ చిరునవ్వులో వెనుకటి చలాకీతనం, కొంటెతనం లేదు. అప్పటిలా. . . .అమాయకంగాలేదు పద్మ. గంభీరంగా క్రొత్తగా కనిపించింది నాకు. భావగర్భితమైన దాని నవ్వు వెనుక ఎన్నో అగాధాలు కన్పించాయి నాకు.

రాత్రి భోజనానంతరం డాబామీద వెన్నెల్లో పడుకున్నాము నేను పద్మ. మే మిద్దరం బాల్యంనుంచీ ప్రాణస్నేహితులం. అట్లాగే...వాళ్ళ నాన్నగారు...మా నాన్నగారు. వివాహం కాకముందు మా అమ్మగారు, వాళ్ళ అమ్మగారు కూడ ఒకేచోట పెరిగారట. ఇదీ వాళ్ళకూ మాకూ వున్న అనుబంధం. ఉద్యోగరీత్యా మాకు బదిలీ కావటంవల్ల పెద్దలు విడిపోయినా మా స్నేహం తగ్గలేదు. శలవుల్లోనైనా . . . . . మా ఇంటి దగ్గర ఇద్దరం కలుసుకుని ఆనందంగా గడిపేవాళ్ళం. ఎన్నో కాలేజి సంగతులు చెపుతుందని ఆశించిన నాకు దాని మౌనం, వేడి కన్నీరు, ఆశాభంగాన్ని, ఆందోళన కలిగించాయి. అసలు సంగతేమిటని లాలనగా అడిగాను, ఆదుర్దా అణుచుకుంటూ.

"ఏం చెప్పను నాగినీ. . . .ఇక్కడున్నానన్నమాటే కాని, నా మనస్సంతా ఇంట్లోనేవుంది. నీకు కోపమొస్తుందని యాంత్రికంగా వచ్చేనేకాని, అక్కడ నేను లేకపోతే...పరిస్థితులు ఎంత విషమిస్తాయోనని భయంగా ఉంది నాగినీ" అంటూ భోరున ఏడ్చింది పద్మ. నవ్వుల పంటగా, కన్నుల పండుగ్గా వుండే వాళ్ళింటి పరిస్థితి తెలిసిన నాకు, దాని మాటల్లోని ఆంతర్యం అర్థం కాలేదు. "నీ కర్థంకాదు నాగినీ మా ఇంటి పరిస్థితి ఇదివరకులా లేదు.ఒకసారివస్తే ప్రత్యక్ష నరకం అంటే ఏమిటో బోధపడుతుంది. నాన్నగారు పేకాటకు పూర్తిగా దాసులైపోయారు. రాత్రిలేదు పగలులేదు. ప్రొద్దునే హాస్పిటల్‌కి వెడతారా, మధ్యాహ్నం కొంపమునిగినట్లు అన్నం తిని వెళ్ళిపోతారు పేకాటకి. ఇంకంతే. . . . .రాత్రి భోజనానికే. ఉడికీ ఉడకని అన్నం, రెండు మెతుకులు తిని క్లబ్బుకి వెళ్ళటం. ఇంక తెల్లవారిన తరువాతే. . . .తిరిగ్గా, కాఫీ, టిఫిన్ సేవించిరావటం. ఇదీ వరస. రాత్రి తెల్లవార్లూ అమ్మా,నేనూ నిద్రలేకఅట్లాగే ఏడుస్తూ గడిపేవాళ్ళం. పాపం! బాధ్యతలు తెలియని పసివాళ్ళు మటుకు అమాయకంగా నిద్రపోయేవాళ్ళు. క్రమక్రమంగా బ్యాంకులో డబ్బు హరించుకుపోయింది. అమ్మ వంటిమీద నగలు మాయమయ్యాయి. ఇల్లు గుల్ల అయింది. ప్రాక్టీస్ మూలపడింది. డబ్బు రావటం లేదన్నకోపం, పేకాటలో డబ్బు నాశనమైపోతోందన్న చిరాకు మామీద చూపించేవారు. ఇంట్లో ఒక్క సామానులేదు. బాధ్యతెరిగిన అమ్మ సహించలేక పేకాట మానేయమని ఏడ్చింది. బతిమాలింది కాళ్ళమీద పడింది. కాని ఆయన హృదయం పాషాణమైపోయింది నాగినీ. అమ్మను గొడ్డును బాదినట్లు బాది. . . . .'నా యిష్టం. నా డబ్బు నా ఇష్టమొచ్చినట్లు తగలేసుకుంటాను. తాగుతాను. నువ్వు నీ పిల్లలు కట్టకట్టుకు చావండి అంటూ వెళ్ళిపోయారు. ఇది మా ఇంట్లో నిత్యకృత్యమైపోయింది. ఈ బాధలు భరించలేక అమ్మ ఆత్మహత్యకు కూడ పూను

37-వ పేజీ చూడండి



ఆంధ్రసచిత్ర వారపత్రిక
వారఫలాలు

దైవజ్ఞ పొతూరి శ్రీరామమూర్తి

15-12-1961 శుక్రవారము మొదలు
21-12-1961 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం గ్రహస్థితి మీ అదృష్టాన్ని తెలుపుతున్నది. నష్టం వస్తుందని అనుకుంటున్న వ్యాపారాలలో తలవనితలంపుగా మంచి మార్పులు వస్తవి. ఆదాయము, కీర్తి లభిస్తవి. దూరమందు ఉన్న బంధువులవద్దనుంచి అనుకూలవార్తలు వింటారు. విద్యా, వినోద విషయాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో మీ మాట చలామణి అవుతుంది. వ్యవహారాలలో మిమ్ములను ఎదుర్కొని నష్టకష్టాలు కలిగించేవారు ఉంటారు. అయితే దైవానుగ్రహంవల్ల మీ స్థితికి లోపం రాదు. ఒకరి మాటను నమ్ముకుని ఏ క్రొత్త వ్యవహారంలోనూ ప్రవేశించతగిన సమయం కాదు శుభ సంతోషాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి వారాంతంలో పిచులతో కలహాలు వస్తవి. మీ బాధ్యతలను మరచిపోవటంవల్ల సమయంలో చికాకు పడతారు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఎవరు ఏ విషయం చెప్పినా అది మళ్లీ మరొకరి చెవిలో పడకుండా జాగ్రత్త పడవలసిన సమయం. మీకు సంబంధంలేని వ్యవహారాలలో మాటపడవలసి వస్తుంది. స్వంత వృత్తి వ్యాపారాదులలో తాత్కాలికంగా, మందంగా ఉన్నట్లు తోచినా, మనశ్శాంతి, గౌరవము లభిస్తవి. స్నేహితులవల్ల మేలు కలుగుతుంది. కుటుంబ విషయాలలో ఉత్సాహము, సుఖము లభిస్తవి. ఎప్పుడో జరిగిపోయిన విషయాలను కదలించి కలహించేవారు

> **గ్రహస్థితి**
>
> కర్కాటకంలో రాహువు, వృశ్చికంలో శుక్రుడు, వృశ్చిక ధనస్సులలో సూర్య అంగారక బుధులు, మకరంలో గురు శని కేతువులు మీన మేష వృషభ మిథునాలలో చంద్రుడు.

ఉంటారు. మీరు నిబ్బరంగా ఉండండి. ఈవారం ధనాదాయం మీరు ఊహించినంతగా పెరిగే అవకాశాలు లేవు. క్రొత్తవారితో స్నేహ సంబంధాలు ఏర్పడి వారివల్ల ముందు ముందు ఉపకారం పొందగలుగుతారు. దైవ కార్యాలయందు ఆసక్తి కలుగుతుంది. మీమాట తొందరవల్ల దండగ ఖర్చులు పైన వేసుకొనవలసి రావచ్చు 20, 21 తేదులలో వినోద విలాసాలు, శుభవార్తలు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఒక సమయంలో ఉన్న ధైర్యం మరొక సమయంలో ఉండదు. ఏ సందర్భంలో ఎక్కడ పొరపాటు చేస్తామోనని ఆందోళన పడుతూ ఉంటారు. వృత్తిలో రకరకాల మనుష్యులతో సంబంధం కలుగుతుంది. ఆదాయం మాట ఎలా ఉన్నా హోదా మాత్రం బాగుంటుంది. మిమ్ములను మాటలతో సంతోషపరచి పని చేయించుకొనేవారు ఉంటారు. ఇతరులకు సహాయం చేయుటం వంటి బాధ్యతలు అధికం కావటంవల్ల స్వవిషయంలో శ్రద్ధ వహించలేకపోతారు. కుటుంబంలోనివారికి అనారోగ్యాలు కనిపిస్తూ ఉంటవి. ఇతరులవద్ద నుంచి ఎదురు చూస్తున్న ధనం సకాలంలో అందుతుంది. వ్యవహార పరిష్కారాలకు అనుకూలమైన సమయం కాదు. 15, 16 తేదులలో విలువగల వస్తువులు కొంటారు. ధర్మకార్యాలు, శుభవార్త.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

కీర్తి ప్రతిష్టలు పెరుగగల సమయం. ఇతరుల బెదరింపులను లెక్కచేయకుండా న్యాయమార్గంలో ముందుకు పోగలుగుతారు. క్రొత్త మనుష్యులతో కలిసి చేసే వ్యాపారాలవంటి పనులలో డబ్బు పెట్టుబడి పెట్టవలసి వస్తుంది. ఆడంబరం లేకుండా కార్యక్రమాలు సాగించటం మంచిది. ప్రయాణాలు చేస్తారు. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. వ్యవహార రంగంలో సుభంగా జరుగవలసిన పనులు తెమలక మధ్యలో చిక్కుపడే స్థితికి రావచ్చు. మెళకువతో సరిచేసుకొనటం అవసరం. బంధువర్గంలో మిమ్ములను గురించి మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. ఏవిషయంలోనైనా మధ్యవారిమీద ఆధారపడకుండా యధార్థం తెలుసుకుంటూ మీ పనులను సాగించటం అవసరం. 17, 18 తేదులలో రాజకీయాలలో అనుకూలత, శుభకార్యాలు, బంధువుల రాక.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

శక్తి సామర్థ్యాలకు తోడు సమయానుకూలత చాలా అవసరం అనే విషయాన్ని తెలుసుకోగలుగుతారు. బాహ్యవిషయాలలో మీమాట బాగా చలామణి అవుతుంది. అధికారులతో అభిప్రాయ భేదాలు వచ్చినా తిరిగి సంతృప్తిపరచ గలుగుతారు. అయితే మీ చుట్టూ ఉండే మనుష్యులలో అక్కడక్కడ వ్యతిరేక భావం కనుపిస్తూ ఉంటుంది. అందువల్ల ప్రత్యక్షంగా ఏవిధమైన అపకారము జరగదు, ఋణబాధలు తీరిపోతవి. ఎవరికి చెప్పవల

సిన పద్ధతిలో వారికి నచ్చచెప్పి చిక్కు వ్యవహారాలను ఒకదారికి తీసుకుని రాగలుగుతారు. ప్రస్తుతం దేహశ్రమ అధికంగా ఉంటుంది ధన వ్యయంతో కూడిన కార్యక్రమాలు ఆరంభించలేము అని అనుకుంటూ అకస్మాత్తుగా అందులో ప్రవేశిస్తారు.

* * * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఒకవిధంగా మంచికాలమనే చెప్పవచ్చు. ఎప్పటి కప్పుడు చేతిలో నిలవలేకపోయినా సమృద్ధిగా ఆదాయం వచ్చి ఖర్చు అవుతూ ఉంటుంది సుఖము, సంతోషము లభిస్తవి లోగడ ఎప్పుడో చేయవలయు ననుకొన్న పనులు ఈ సమయంలో నెరవేరుతవి. సంఘకార్యాలలో ప్రస్తుతం ఉత్సాహం తక్కువ. ప్రయాణాలు చేదామనుకుని నిలుపుకొనవలసి రావచ్చు. బంధుమిత్రుల శుభ కార్యాలలో పాల్గొంటారు. మనస్సుకు చీకు చింతలు లేకుండా నెమ్మదిగా ఉంటుంది. పండితుల స్నేహం, సాహిత్యరంగంలో మీ కృషికి ప్రోత్సాహము లభించగల సమయం. కుటుంబంలో కూడా మీ సంకల్పానికి అడ్డు ఉండదు. మన స్సంతోషము, కార్య అనుకూలత ఉంటవి వారం రెండవ భాగంలో శుభవార్తలు తెలుస్తవి. 19, 20 లలో సభాగౌరవం, ఇష్టవస్తు ప్రాప్తి వృత్తిలో యోగదాయకం.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారం దేహసౌఖ్యం అంతగా ఉండకపోవచ్చు. వృత్తిలో ఉత్సాహము, పట్టుదల తగ్గవు. ఎదటివారి మాటను గౌరవిస్తూ పదిమందికి మీయందు ఆదరాభిమానాలు కలిగేటట్లు చేసుకోగలుగుతారు. మీ మాటకు, మీరు చేయు పనులకు సంఘంలో విశిష్టస్థానం లభిస్తుంది. డబ్బుకు సంబంధించిన సమస్యలు సులభంగా తీరిపోయి మనశ్శాంతి లభిస్తుంది. మీరు ఇతరులకు చేసే సహాయం కొన్ని సమయాలలో దుర్వినియోగం జరిగినట్లు తెలియటంవల్ల ఉద్రేకం కలుగవచ్చు. పనుల బాధ్యత పెరగటంవల్ల ఆలోచనలు కూడా ఎక్కువ అవుతవి. దైవకార్యాలు తలచిన విధంగా చేయగలుగుతారు. బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. ధనాదాయం మామూలుగా ఉంటుంది. సంచారంతో కూడిన పనులు.

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మీ కృషికి తోడు గ్రహబలం కూడా కలిసివచ్చే కాలం. కష్టపడినందుకు సమృద్ధిగా ఫలితం పొందగలుగుతారు. వృత్తిలో తరచూ మాట పట్టింపులు వస్తూ ఉంటవి. ఉత్తరదిక్కునుంచి లాభవార్తలు తెలుస్తవి. డబ్బుకు సంబంధించిన లావాదేవీలలో పొరపాట్లు రాకుండా చూచుకొనండి. కుటుంబంలోనివారికి వారం ఆరంభంలో అనారోగ్యంచేసి నెమ్మదిస్తుంది. పెద్ద మనుష్యుల తరఫున మాట్లాడుతూ మీచేత వృథాగా శ్రమ చేయించుకొనటానికి చూచేవారు వుంటారు. జాగ్రత్తగా ఉండండి. ధనాదాయం గతవారం కన్నా బాగుంటుంది. వస్త్రాలు, ఆభరణాలు మొదలైనవి కొనటానికి ప్రయత్నిస్తారు. కాని, ప్రస్తుతానికి ఆటంకాలు వస్తవి బంధువుల రాకపోకలు అధికం. ఈ సమయంలో తెలిసే వార్తలు మిమ్ములను సందిగ్ధావస్థలో పెట్టవచ్చు. 20, 21 లలో విద్యావంతుల స్నేహం, ధనలాభం, కార్యసిద్ధి.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పా.)

మీ శక్తిని మీరు తెలుసుకోగలుగుతారు. స్నేహితులు ఏమని అనుకుంటారోనని సంకోచం లేకుండా మీ కార్యక్రమాలను సాగించగలుగుతారు. ఆర్థిక చిక్కులనుంచి బయట పడగల అవకాశాలున్నవి. మీ కోరికను అనుసరించి పనిచేయగల మనుష్యులు లభిస్తారు. అయితే పాత స్నేహితుల వల్ల మీ వ్యవహారాలు చక్కబడుతవని అనుకోవద్దు. చిన్న చిన్న విషయాలలో మాట పట్టింపులు వస్తూఉంటవి. ప్రయాణాలు చేస్తారు. శుభ పుణ్య కార్యాలలో అభ్యంతరాలు రాగల సూచన లున్నవి. ధనసహాయం చేస్తామన్నవారు సమయంలో తప్పుకుంటారు. అయితే వృత్తిలో అభివృద్ధి లభిస్తుంది. 16, 17 లలో సంఘ గౌరవం, కార్యసిద్ధి.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఏ విషయాన్ని గురించి ముందుగా యోచించటానికి అవకాశం లభించదు. ఏదో ఒక పని చేస్తున్నట్లే ఉంటారు. దానివల్ల చెప్పుకోతగిన ఉపయోగమున్నట్లు ఉండదు. ఎదురుచూస్తున్న వార్తలు నిరుపయోగంగా తయారు అవుతవి. వృథా త్రిప్పట, ఖర్చులు మాత్రం తప్పవు. తోటివారు మిమ్ములను గురించి గొప్పగా చెప్పుకుంటూ ఉంటారు. ఏది ఎలా ఉన్నా డబ్బు అవసరం అధికం అవుతుంది. పెద్ద మనుష్యులతో సంప్రదించే ప్రయత్నాలు ప్రస్తుతానికి విరమించుకోవలసి వస్తుంది. ఎదురుగా కనుపిస్తూ అందుకొనటానికి అవకాశంలేని పరిస్థితిలో పడతారు. 18, 19 లలో ఆందోళన, పిల్లలకు అనారోగ్యం.

* * *

ఈ వారము ధరలు

బంగారు ధర ఈవారం మొదటి భాగంలో కన్నా, రెండవ భాగంలో పెరుగుతుంది. వెండి ధర తేజీలోనే ఉంటుంది. పసుపు ధర కొద్దిగా తగ్గే అవకాశా లున్నవి. నూవుల ధర క్రమముగా పెరుగుతుంది. నూవుల నూనె ధర నిలకడగా ఉంటుంది. వేరుశనగపప్పు ధర ఈవారం ఆరంభంలో పెరుగుదలలోఉంటుంది. కాని, క్రమక్రమంగా వారాంతానికి తగ్గే అవకాశా లున్నవి. మిర్చి ధర పెరుగుతుంది. నూలు ధర గిరాకీలో ఉంటుంది.

కుంభం .

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


అదృష్టవంతమైన సమయం. మీకు తెలియకుండానే మీ పనులు సకాలంలో జరిగిపోతూ ఉంటవి. ఎప్పుడూ పదిమందిలో మీ విలువను కాపాడుకొంటూ ఆర్థికంగా పైకి రాగల అవకాశాలున్నవి. ఉపయోగకరమైన పనులలో డబ్బు వినియోగిస్తారు. రాజకీయాలలో ఆరంభంలో కనుపించిన శ్రమ తొలగిపోయి మీ అంతస్తు బాగా పెరుగుతుంది. కుటుంబ విషయాలలో తలవని తలంపుగా బాధ్యతలు పెరగవచ్చు. ఎవరికో ఒకరికి అనారోగ్యం చేస్తూ ఉంటుంది. సాధారణమైన పనులు కూడా చురుకుగా చేయలేకపోవచ్చు. బాహ్య విషయాలలో మాత్రం చాలా బాగుంటుంది. అధికార వృద్ధి.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

వేదాంతం మాట్లాడుతూ కూర్చుంటే పనులు జరుగవు. శక్తిలోపం లేకుండా కృషిచేయటం అవసరం. న్యాయం, ఓర్పు వీటివల్ల పదిమందిలో నిలబడగలుగుతారు. ఆప్తులకు దూరంకావలసిన పరిస్థితి రావచ్చు. మిమ్ములను ధన విషయంలో చిక్కు పెడదా మనుకున్నవారు తామే కష్టపడటం జరుగుతుంది. శుభ సంతోషాలలో పాల్గొంటారు. కాని, మనశ్శాంతి మాత్రం అంతగా ఉండదు. గొప్పవారితో తిరగటంవల్ల ఫలితం ఉంటుందని అనుకోవద్దు. అయితే హోదా మాత్రం పెరుగుతుంది. 19, 20 తేదులలో సంతానం సుఖము. ఇష్టవస్తు ప్రాప్తి, బంధు దర్శనము. ★



నవ్వనీతి

అపకారికి నపకారము
విపరీతము గాదు సేయ విచారింపంగా
నుపకారికి నపకారము
నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ.

కె. వి. నరసింహారావు (విజయనగరం)

* * *

నామకరణం

గురువు:-ఓయీ శిష్యా! నీ కొక సుపుత్రుండు జన్మించెనని వది దినంబుల క్రిందట నుడివితివిగదా, ఆ పుత్రరత్నమునకు ఏ నామం బెట్టితిరి?

శిష్యుడు:--స్వామీ! షరా మామూలే గదటండీ, మధ్య ఎఱ్ఱ నామం ఇరువైపులా తెల్ల నామం బెట్టితిమి.

పెనుగొండ నరసింహమూర్తి (అనంతపురం)

* * *

అగ్గిపెట్టె కవిత

అగ్గిపెట్టె చూడు అందమైయుండు
పెట్టె తెరిచి చూడు పుల్లలుండు
పుల్ల గీచి చూడ భగ్గున మండురా
విశ్వదాభిరామ వినురవేమ.

ప్రాణేశరావు (మహబూబ్‌నగరం).

* * *

దేహభక్తి

దేహమును ప్రేమించుమన్నా
మంచి అన్నమె దంచుమన్నా
పెట్టి చాకిరి కట్టిపెట్టోయ్
గట్టిపని తలపెట్టకోయ్,
ఈసురో మని మనసులుంటే
దేహమే గతి బాగుపడునోయ్
తిండి అరిగితె కండ గలదోయ్
తిండి తినువాడేను మనిషోయ్,

* * *

కొంత క్షవరం కొంత మాడుకు
మంగలాడికి తోడుపడవోయ్
గడ్డమంటె గడ్డి కాదోయ్
గడ్డమంటె గడ్డమేనోయ్

ఎస్. ఎస్. మూర్తి (హైదరాబాద్)

* * *

అభ్యర్థన

అయ్యా! ఎడిటరుగారూ
కయ్యంబే నాదు కవిత"-(నిజము)
వివరింపంగా
కయ్యానికి నా పేరును
చయ్యన అందులో వ్రాసి-(పంపి)
ఇస్తిని మీకు.

వి. యస్. శాస్త్రి (బీర్ మిర్తిపూర్).

* * *

నాటకరాజం

ఆంధ్ర కళాసమితివారు రాబోయే అమావాస్యరోజు స్థానిక "అహంకార్" థియేటరులో ప్రదర్శించబోయే "ఘోటకశ్రీ" గారి నాటకం "అడవిగాచిన వెన్నెల"లో ఈ క్రింది కళాకారులు పాల్గొంటారు.

పాషాణ ప్రయోగానికి సరికాబడి "గానగార్ధభ" బిరుదాన్నందుకొన్న సంగీతరావుగారు.


అడియన్నుచేత ఛీ అనిపించుకొన్న "నటఘోర" బిరుదాంకిత నిరంజన్‌రావుగారు.

తన నాట్యంతో జనులిముషాలలోపల హాళ్లు ఖాళీచేయించగల మేటినటి "నంగనాచి"

ఇంకా మేటినటులెందరో పాల్గొంటారు. మీరందరూ విచ్చేసి నాటకాన్ని తిలకించి నటులను ఉచితరీతిగా సత్కరించవలసిందిగా ప్రార్థన

కె. రామకృష్ణ (బత్తి).

★







మధ్యాహ్నం రెండేసరికల్లాంచి జనం బళ్ళ
మీద, సైకిళ్లమీద బిట్లుబిట్లుగా వడివడి ఆ
తిరణాలకు వస్తున్నారు. నూజివీడు నించి,
దాద నుంచి స్పెషల్ బస్సులు వేశారు. వా
జనాన్ని కుక్కి కుక్కి తీసుకొస్తున్నారు.
సైకిలుమీద ముగ్గురు, నలుగురు కుర్రాళ్ళ
కేకలు, ఈలలు వేసుకుంటూ, పాటలు
కుంటూ ఉషారుగా వస్తున్నారు.

దొరలు ఇచ్చింది, దండాలేసి పొగుడి
పందాయిలవాళ్ళ ఇచ్చింది—అంతా కల్పి
వేల పైచిలుకు డబ్బు పోగుపడిందట. ఈ
ఆ డబ్బంతా ఖర్చుచేసి, శోభనాచలస్వామి క
పెద్ద పెట్టున చేయబోతున్నారు. అందుకే
యేదు వంటలు—అవి బాగా వండి, వర
చేతుల్లో వాళ్ళ డబ్బు ఆడుతున్నాయేమో, క
చూడ్డానికి పల్లెలనుంచి జనం విపరీతంగ
వ్వారు.

వెంకటేశం, చంద్రాయి, ముత్తెంవాళ్ళ
అప్పదార్పింది ఆకిరిపల్లి వచ్చేసరికి ఎండ
బడి మునిగిపోయింది. చెర్లో కాళ్ళూ చే
కడుక్కుని, ఇళ్ళకాడ్నుంచి తెచ్చుకున్న అన్నం
విప్పుకుని అన్నాలు తింటం మొదలెట
చంద్రాయి, ముత్తెంవాళ్ళ గబగబ తిని,
పోతున్నాం రో వెంకటేశా !' అని కే
కుంటూ పూర్లోకి పోయారు.

దూరంగా కనిపిస్తున్న గుట్టమీద కొట్ట
జనాన్ని చూపించి, 'ఎందుకు మావ, వా
చీకట్లోగా అట్టా గెబ్బుకుంటున్నారు.' అని
గింది వెంకటేశం పెళ్ళాం లచ్చిమి. '
చూడ్డానికే వెర్రిమోహమా! తిరణాల జన
గెబ్బుక్కి పామిక ఓంకాయిలు కొట్టుర
వరే, పాపి, వాళ్ళంతా ముందెళ్లిపోయా
అంటూ వెంకటేశం పూర్లోకి దారితీశాడు.

ఇద్దరూ చిన్న కాలువ దాటి
వచ్చారు. యువకుల దప్పుళ్ళ, సినిమా పా
బ్యాండు మేళాలు, ఈలలు, అరుపులు, కేక పూ
మహా సందడిగా ఉంది. బజారంతా తి
జనంతో కిక్కిరిసిపోయింది. బొమ్మలక
ఇత్తడిసామాను దుకాణాలు, మిఠాయి
ణాలు, టీ హోటళ్ల పాకలు, రంకుల రా
సర్కసు కంపెనీ, లాటరీలు, భజనలు,
పాములు, వేషాలు, మోటరు సైకిలు ఫీ
పిట్టం సర్కసు, దేశా సినిమా, నూజివీడు
వివర్మెంటువారి చేతివస్తు ప్రదర్శనశా

పేటన్నిటితో ఆకిరిపేళ్ళి చేతులుచాచి, తిరణాల జనాన్ని 'రారండోయ్' అంటూ ఆహ్వానిస్తుందా అన్నట్లు ఉంది. ఎక్కడ చూచినా జనమే! ఎటు చూచినా వేడుకే! ఏవయిపు చూచినా ఉత్సాహమే! ఎవరి మొగంలో చూచినా ఆనందమే!

స్థానిక పాఠశాల స్కౌటు కుర్రాళ్ళు జనంలో తిర్గుతూ, ఎక్కడా అల్లర్లు జరక్కుండా చూస్తూ జనాన్ని సర్దుతున్నారు. ఎర్ర బట్టలు, లాఠీలు వూపుకుంటూ జనంలో విలాసంగా తిర్గుతున్నాయి.

చీకటి పడింది. దుకాణాల్లో ఎలక్ట్రిక్ దీపాలు, గ్యాసులైట్లు వెలిగాయి. గట్టుమీద జనం కూడ కిందకు దిగివచ్చారు. తిరణాల కోలాహలం పెచ్చు పెరుగుతుంది. విజయవాడ నుండి వచ్చే బస్సుల్లో కాలేజి కుర్రాళ్ళు చాలమంది దిగారు. దిగటమే జట్లుగా కల్సి, బ్లాక్ డెవలప్‌మెంటువారి ప్రదర్శన శాలలోకి జొరబడి, అక్కడున్న 'ఒక వన్నెటి అమ్మాయిని, 'అదేమిటి, ఇదేమిటి' అని ప్రశ్నలు అడుగుతూ కంగారు పెట్టుతున్నారు.

లచ్చిమి, వెంకటేశం బజారంతా కదిపొర్లన్నా అటూ యిటూ తిర్గారు. వెంకటేశం, లచ్చిమికి గాజు లేయించాడు. తలలో పెట్టుకునే రంగు కాగితాల పూలు అమ్ముతుంటే కొనిపెట్టాడు. తనకు కావాలని వంకాయిబుర్ర ఒకటి కొనుక్కుంది. ఐస్‌ఫ్రూట్ కొనిపెట్టించుకుని కొస్త తిని, 'శోలమ్మో, పళ్ళు జివ్వున లాగుతున్నాయి మావో!' అని కింద పారేసింది. కర్బూజపు కాయలు, మంచం మిఠాయి కొనిపెట్టాడు. వెంకటేశాన్ని నల్ల కళ్ళజోడు కొనుక్కోమంది. అత డొద్దన్నా, 'పెట్టుకో మావ, బలేగుంటవు' అని బలవంతం చేసింది. అరణాలన్నర పెట్టి ఒక నల్ల కళ్ళజోడు కొనుక్కుని పెట్టుకున్నాడు. ఇద్దరూ కలసి ఉయ్యాలతొట్టెలో కూర్చుని రంకులరాటం తిర్గారు. విసురుగా తిర్గుతున్నప్పుడు లచ్చిమికి భయంవేసి వెంకటేశాన్ని గట్టిగా కావులించుకుంది.

అక్కడ్నుంచి వస్తుంటే ఒక గళ్ళ బుష్‌కోటు కాలేజి కుర్రాడు జనంలో లచ్చిమికి డాష్ కొట్టాడు. తలలోంచి కిందపడ్డ కాగితం పూలును తీసుకుంటుంటే, ఇంకోడు వంకాయ బుర్రను మొగం దగ్గరకు తెచ్చి కిర్రుమనిపించాడు.

చెరుకుగడ కొట్లకాడ చంద్రాయి కనిపించి 'దర్ బస్టాప్‌గుండులో రూపాయున్నర దొబ్బారురా అన్న, నీకాడ ఒక అర్ధరూపాయి ఉంటే ఇవ్వరా, టీనీళ్ళు తాగటానికి కూడా లేవు' అని చెప్పి, అర్ధరూపాయి తీసుకుపోయాడు.

అక్కడ్నుంచి టీపాకలు దగ్గరి కొచ్చారు. లోపల రెండు గ్యాస్‌లైట్లు గుస్‌మని మోతలతో వెలుగుతున్నాయి. బల్లలమీద కూర్చుని జనం తెగతింటున్నారు. సప్లయి చేసేవాళ్ళు పొలికేకలు పెట్టుతున్నారు. 'నాల్గు టీ .... ఆ, నీకు, జిలేబి .... ఆరు టీ .... మొత్తం పన్నెండు టాంగ్ టియ్యలు కలుపు. అయిదు పేట్ల ఇడ్లీ .... రెండు పెసరట్లు .... ఆరేయి, మంచినీళ్ల గ్లాసులూ ..... గ్లాసులు తే .... ఆఁ—టీ రెడీ ......' సప్లయరు కేకలుకు, పాకలమీద తాటాకులు లేచిపోతున్నాయ్, గ్యాస్‌లైట్లు చుట్టూ ముసురుకుంటున్న పురుగులు భయంతో ఎగిరిపోతున్నాయి.

'టియ్యి తాగుతావే .... టియ్యే! మా బాగుంటదిలే .... రెండు టాంగు టియ్యలు—' వెంకటేశం టేబుకు ఆర్డరిచ్చి ఠీవిగా నిల్చున్నాడు. ఫలహారాలు తింటున్నవాళ్ళు లచ్చిమివంకే చూస్తున్నారు. నల్ల చీరమీద తెల్లటి చుక్కలు, ఎర్రటి రవిక, కొప్పులో రంగు కాగితాల పూలు, చిత్ర చూపులు చూచే కాటుక కళ్ళు, చూపర్ల హృదయాల్లో తంగేడుపూలను పూయింపజేస్తున్నాయి.

లచ్చిమి పమిటచెంగుతో టీగ్లాసు పట్టుకుని, ఉఫ్ ఉఫ్ అని వూదుకుంటూ టీ తాగుతుంది. ప్రతి గుటక్కి కళ్ళు మూస్తుంది. వెంకటేశం పెళ్లాన్ని చూచి నవ్వుతున్నాడు. ఇంతలో ఒకడు కాకీ బట్టలు వేసుకుని, ఇంతంత బుర్రమీసాలతో, చేతిలో లాఠీకర్ర పట్టుకుని, నోట్లో ఒక పొగ గొట్టం పెట్టుకుని అక్కడి కొచ్చాడు. వెంకటేశాన్ని చూచి వీపుమీద గట్టిగా చరుపేశాడు.

వెంకటేశం కంగారుపడి, కళ్లజోడు తీసి, ఆ వచ్చినాడొంక భయంగా చూస్తున్నాడు.

'హోరి వెంకటేశమా! నన్ను గుర్తు పట్టలేదురా, నేన్రా—మాణిక్యాన్రా!' అన్నాడు ఆ కాకీ బట్టలవాడు.

'ఆసిసీ, నీవట్రా మాణిక్యం! చిన్నవలు ఆనమాలు పట్టలేకపోయానోయ్.'

మాణిక్యం, వెంకటేశం వూరివాడే! అయిదారుసంవత్సరాల కితం మిల్ట్రీలోకి పోయాడు. చిన్నప్పుడిద్దరూ దోస్తుగా తిర్గేవాళ్ళు.

గొట్టంలోంచి పొగను ఫోకుగా వదులుతూ లచ్చిమిని చూచి 'ఆ ఆడమనిషి ఎవర్రా వెంకటేశమా!' అని అడిగాడు.

'మావాళ్ళేరా—నిరుడు పంటలకు పెళ్ళి చేసుకున్నారా!' వెంకటేశం సిగ్గుపడుతూ చెప్పాడు.

మాణిక్యం మళ్ళీ వెంకటేశం వీపుమీద గట్టిగా ఒకదెబ్బ కొట్టి, 'బలే ఛాన్సు కొట్టావులేరా! మంచి సూపర్నే పట్టావు.'—లచ్చిమివంకే చూస్తూ అన్నాడు.

వెంకటేశం వీపు తడుముకుంటూ మళ్ళీ కళ్ళజోడు పెట్టుకున్నాడు. ఆ నల్ల కళ్ళజోడు వెనకాల అతని కళ్ళు గర్వంతోనూ, భార్యమీద అంతులేని ప్రేమతోనూ మెరిశాయి. లచ్చిమి ఇందాక కొనుక్కుని బొడ్లో దాచుకున్న మిఠాయికిళ్ళీని తీసి వేసుకుంది. మాటిమాటికీ పండిందో లేదో అని నాలిక బయటపెట్టి చూసుకుంటుంది.

'పరేగాని, వెంకటేశూ, సర్కసు చూతావురా! బలేగుంటదిలే. అందులోనే నేను పని చేత్తన్నా. కంపినోడూ, నేనూ మిల్ట్రీలో పనిచేసేప్పుడు బలే ఇదిగా ఉండేవాళ్ళం. మిల్ట్రీ వదిలింతర్వాత, ఈడికి ఎట్ట తిర్గిందో టార్ తిర్గింది—సర్కసు కంపెనీ నడుపుతున్నాడు. నేనటు తిర్గి, ఇటుతిర్గి మళ్ళీ ఈమధ్యే ఈడి దగ్గరకొచ్చా. ఫ్రీగా పంపుతా—పది గంటల ఆటకి. మళ్ళా ఇక్కడే కలవండి, వత్తారో!' అని చెప్పి జనంలో కల్సిపోయాడు.

కాసేపు భజనపేట దగ్గర నిల్చున్నారు లచ్చిమి, వెంకటేశం. మొగుడ్ని ఆ మాణిక్యం తాగిన పొగ గొట్టం లాంటిది కొనుక్కోమంది లచ్చిమి. 'ఒపెందుకే, అసలే తెచ్చినడబ్బు అయిపోవస్తే' అన్నాడు వెంకటేశం. 'కే నిత్తా శే పా' అని కుంకుమోళ్ళ కొట్టులవయిపు తీసికెళ్ళింది. బొడ్లోంచి అణా బయటికి తీసి, ఒక మట్టి గొట్టం కొని వెంకటేశాని కిచ్చింది. దాంట్లో చుట్టపొగాకు దట్టించి, మాణిక్యంలాగా పొగ తాగుతున్న మొగుణ్ణి చూచి సంబరపడిపోయింది లచ్చిమి.

రామమందిరం దగ్గర హరికథ చెప్పుతుంటే వింటూ కూర్చున్నారు. రాత్రి పదిగంట అప్పుడు



మాణిక్యం వచ్చి సర్కసు చూపాడానికి పిల్చుకు పోయాడు. ఆట మొదలెట్టబోతున్నారట్టుంది, బయట డప్పులవాళ్లు జోరుగా వరసలు కొట్టుతున్నారు. డేరా ముందు ఒకడు నోట్లో కిర్సనాయిలు పోసుకొని, మండుతున్న కాగడామీద వూస్తోంటే, పెద్ద పెద్ద మంటలు పయికి లేస్తున్నాయి. గేటుదగ్గర ఒక పహిల్వాన్, నిలేసిన తుమ్మమొద్దులాగా నిల్చున్నాడు. బుర్రమీసాలు, జులపాల జుట్టు, తెల్లటి అల్లిక బనీనుమీదేసుకున్న నల్లరంగు లాల్చీ, చూచేవారి గుండెల్లోకి బాకుల్లాగా పొడిచే ఎర్రటి కళ్లు—మనిషి చూపానికే భయంకరంగా ఉన్నాడు. అతని పేరు జగ్గారావు ఆ సర్కసు కంపెనీని అతడే నడుపుతున్నాడు.

'మా వూరోళ్లురా జగ్గా—' అని చెప్పాడు మాణిక్యం.

జగ్గారావు లచ్చిమి వంక చూస్తూ, నోట్లో అప్పటిదాకా బిగపట్టి వుంచిన కారాకిళ్లీ బయటికి వూస్తూ 'ఆటకా—లోపల కూర్చోపెట్టరా '! అన్నాడు.

మూడో గంట మోగింది. లచ్చిమి, వెంకటేశాన్ని గేలరీలో కూర్చోపెట్టి మాణిక్యం బయటి కెళ్లాడు. ఒక అరగంట తర్వాత మళ్లీ వచ్చి, 'సింహం పిల్లల్ని చూపిస్తా రారా—' అని వెంకటేశాన్ని బయటికి పిల్చుకు పోయాడు. తీగమీద నదురూ—బెదురూ లేకుండా సైకిళ్లు తొక్కుతున్న అమ్మాయిని ఒళ్లంతా కళ్లు చేసుకుని చూస్తోన్న లచ్చిమి భుజంమీద ఎవరిదో చెయ్యి పడేసరికి ఉలిక్కిపడి పక్కకు చూచింది.

ఇందాక గేటుకాడ కనిపించిన జగ్గారావు నవ్వుతూ 'సర్కసు ఎలా ఉంది పిల్లా !' అని అడిగాడు

లచ్చిమి సిగ్గుతో తల వంచుకుంది.

'నీవుకూడా అట్టా తీగమీద నడుస్తావా ?' అంటూ పక్కకి జరిగి లచ్చిమిని ఆనుకుంటూ కూర్చున్నాడు.

వోలమ్మో, పడిపోనూ—వోశమ్మ, ఏంటది వయినట్టా వూగుతున్నారు ? అన్నుంచి కింద బడితే సావటానికా, బతకటానికా—అనలీళ్లు ఆడకూతుళ్లేనా ?' అని కళ్లు పెద్దవి చేసి అమాయకంగా అడిగింది. గ్యాసులైట్ల కాంతిలో లచ్చిమి కళ్లు అలిచిప్పల్లాగా తళతళలాడాయి.

',ఓ నీవు వూఁ అంటే వాళ్లకన్నా మా బాగా నిన్నాడిపించనూ ?' ఓరగా తొలిగిన లచ్చిమి పమిటవంక చూస్తూ అన్నాడు జగ్గు.

'వోలమ్మో—' అని సిగ్గుపడ్తూ గువ్వలాగా ముడ్చుకుపోయింది లచ్చిమి.

వెంకటేశం, మాణిక్యం తిర్గి వచ్చేసరికి ఆట అయిపోయింది. గంట గణగణమని మోగింది. లచ్చిమి, వెంకటేశం చెరుకుగడల కొట్టుకాడ చెరుకుముక్కలు కొనుక్కుని తింటూ కోమటోళ్ల అరుగుమీద కూర్చున్నారు. రథం రెండు గంటలకు బయలుదేరుతుందట. జనమంతా రథాన్ని చూపానికి కాసుక్కూర్చున్నారు. రథం వూరేగుతున్నప్పుడు జనం తోసుకోటమే తిరణాల! అదే సంబరం! కుర్రకారంతా ఆ సమయంకోసం

లచ్చిమి

ఎదురుచూస్తూ, టీలు తాగుతూ, సిగరెట్లు తగలేస్తూ రోడ్లమీద జట్లుజట్లుగా తిర్గుతున్నారు.

లచ్చిమి కీనీడలో స్తంభానికి అనుకు కూర్చుంది. లచ్చిమి వళ్లో తల పెట్టుకుని వెంకటేశం కునుకు తీస్తున్నాడు. జనాన్ని గజగజలాడించే చలిని మంటల్లో కాల్చి చంపటానికా అన్నట్టు కుర్రాళ్లంత నడిరోడ్డుమీద చెత్తా చెదారం పోగుచేసి చలిమంట వేస్తున్నారు. ఎర్రటి మంటల్ని చూస్తూ, ఏదో ఆలోచిస్తూ తనలో తాను నవ్వుకుంటుంది లచ్చిమి సర్కసు జగ్గు చలిమంట దగ్గర నిల్చుని లచ్చిమి వంక వూరికే చూస్తున్నాడు. లచ్చిమి కూడ చూస్తోంది.

ఉండీ ఉండీ జనమంతా రథం బయలుదేరుతుందీ అంటూ పెద్ద గందరగోళంగా లేచారు. లచ్చిమి మొగుడ్ని లేపింది. ఇద్దరూ రథం బయలుదేరే చోటి కెళ్లారు. రథంలో స్వామికి టెంకాయలు కొట్టుతున్నారు. హారతు లిస్తోన్నారు జనం అరటిపండ్లను రథంమీదికి విసురుతున్నారు. వెంకటేశం చెయ్యి పట్టుకుని లచ్చిమి ఎగిరెగిరి స్వామిని చూస్తోంది. రథం కదిలింది—శోభనాచల స్వామి కొండ వదిలి వస్తోందాన్నట్టు ఆ మహా రథం కదిలింది. జనంలో తొక్కిసులాట ఎక్కువయింది. పోలీసుల లాఠీ కర్రలు పయిన ఎగురుతున్నాయి. కేకలు, అరపులు, తిట్లు, ఏడ్పులు, ఈలలు, చప్పట్లు—సముద్ర ఘోషలాగా, ఒక మహా ప్రళయంలాగా ఉంది. స్వామి రథం ముందుకు సాగిపోతుంది.

వెంకటేశం ఆ జనంలోంచి ఎలాగో బయట పడ్డాడు. పక్కన లచ్చిమికోసం చూశాడు. లచ్చిమి కనిపించలేదు. 'లచ్చిమో' అని గట్టిగా పిల్చాడు. ఆ పిలుపు ఆ మహా సందడిలో ఎవరికి వినవస్తుంది ? ఎవరు పలుకుతారు ? మళ్లీ జనంలోకి జొరబడి లచ్చిమికోసం వెతికాడు. 'ఓసి లచ్చిమో!' అని పిల్చాడు. వలువులు విరిగి, తెలుపులు పెరిగేవర్కు లచ్చిమికోసం వెతుకుతానే ఉన్నాడు—లచ్చిమి కనిపించలేదు. 'ఓసి లచ్చిమో!' అని పిలుస్తానే ఉన్నాడు—లచ్చిమి పలకలేదు.

క్షణక్షణానికి తీక్షణ మవుతున్న సూర్య కిరణాలవేడిమికి తిరణాల జనప్రవాహమంతా ఇంకిపోయిందా అన్నట్టు జనమంతా పల్చబడ్డారు. వెంకటేశం బజార్లు, సందులు, గొందులు అన్నీ పిచ్చివాడులాగా తిర్గుతున్నాడు' లచ్చిమికోసం. లచ్చిమి జాడ ఎక్కడా కనిపించలేదు.

''చెరువుగట్టుకాడ, ఎవరో ఆడకూతుర్ని పదిమంది మొగాళ్లు బలవంతంగా చెరిచారంట, చచ్చిపడుంది—' అని ఎవరో చెప్పుకుంటూ అటు పోతున్నారు. అది విని వెంకటేశం చెర్వుకాడికి పరిగెత్తి కెళ్లాడు. కాని, ఆ అభాగ్యురాలు ఎవరో ! టీపాకల దగ్గర సద్ది ఇడ్డీనులు తింటున్న చంద్రాయి వాళ్లను, 'మీ వదినె కనిపించిందిరా' అని నీరసంగా అడిగాడు. 'లేదరన్నా—' అనే సమాధానం వినేసర్కి ఇంకా నీరసపడిపోయాడు. పోలీసుస్టేషను దగ్గర ఎవరో తప్పిపోయిన ఆడవాళ్లూ, పిల్లలూ ఉన్నారంటె అక్కడి కెళ్లాడు. అక్కడా నిరాశే ఎదురయింది ! మాణిక్యంగా డెక్కడన్నా కనిపిస్తాడేమో అని చూశాడు. వాడూ అజా పజా లేడు. 'ఇంటికాడ' అమ్మా, అయ్యా వద్దన్నందుకూ, తిరణాల కొచ్చినందుకూ—' .... అన్నట్లుగా డీలా పడిపోయి, మొగాలు వ్రేలాడేసుకుని ఇళ్లకుపోతూన్న వాళ్లూరి కన్నమ్మ, సావిత్రి వాళ్లను—'అమ్మాయి, మీ అక్క ఏడన్నా కనిపించిందే !' అని అడిగాడు. 'తెలియదు బావ !' అన్నారు.

ఉదయం పది గంటలు దాటింది. ఎక్కడి దుకాణాలు అక్కడే ఎత్తేస్తున్నారు. పొరుగూళ్ల జనమంతా వెళ్లిపోయారు. ఉన్న వూరివాళ్లు నిద్దర్లు పోతున్నారు రాత్రంతా జనంతో, సందడితో కళకళలాడిన వూరు, కళాకాంతులు లేక భావురుమంటుంది.

వెంకటేశం ఇక పెళ్లాం కనుపిస్తదన్న ఆశను నిరాశ చేసుకుని, ఉసూరుమంటూ వూరిదార్ని పట్టాడు జంటగా వచ్చిన వెంకటేశం, ఒంటిగా పోతున్నాడు. తన ప్రాణంలో ప్రాణంగా, తన బతుక్కి అర్థంగా, తనకు దేముడిచ్చిన వరంగా, తన మగసిరికి సిరిగా, తన ఆశలకు బరిగా చూసుకుంటున్న లచ్చిమిని ఆకిరిపిల్లి తిరణాలకు అర్పితం చేసి పోతున్నాడు.

* * *

నాల్గు సంవత్సరాల తర్వాత—

ప్రతి ఏడులాగే ఆకిరిపిల్లి తిరణాల వచ్చింది. తిరణాలకు పల్లెపల్లెలనుండి జనం వచ్చారు. పెళ్లాం పోరు పడలేక వెంకటేశం కూడ బయలుదేరాడు. ఈ నాల్గు సంవత్సరాల్లోనూ వెంకటేశం జీవితంలో చాల మార్పులు వచ్చాయి. చానాళ్లవరకు లచ్చిమిని మర్చిపోలేకపోయాడు. తిరణాల్లో లచ్చిమి బలవంతంచేసి కొనిపించిన నల్ల కళ్లజోడునూ, పొగగొట్టాన్నీ ఎప్పుడూ చూస్తూ కూర్చునేవాడు. ఆ నల్ల కళ్లజోడు పెట్టుకుంటే తన కళ్లకు ప్రపంచమంతా లచ్చిమే కనిపించేది. ఆ పొగ గొట్టంతో చుట్ట పొగ తాగుతుంటే, ఆ పొగలో కూడ లచ్చిమి చిరునవ్వు మొగమే కని

"ఇంతకుముందు నిన్ను చూసినట్టు జ్ఞాపకం" అన్నాడు జడ్జీ.

"అయితే అయి ఉండవచ్చునండి. నాకు డబ్బు బాకీపడ్డ వాళ్ళు చాలామంది ఉన్నారు. వారి ముఖాలన్నీ నాకు జ్ఞాపకం లేవండి" అన్నాడు దర్జీ పనివాడు.

కటంగూరు సురంజన్ రెడ్డి (శ్రీరాములపల్లె)

పించేది. ఎప్పుడూ ఆ రెండు వస్తువుల్నే చూస్తూ ఎక్కణ్ణుంచో, ఎలాగో లచ్చిమి మళ్లా వస్తదని ఎదురుచూస్తూ ఉండేవాడు. ఈ అంతులేని నిరీక్షణ మూడు దీర్ఘ సంవత్సరాలు సాగినా ఆ లచ్చిమి రాలేదు ఆసలు లచ్చిమి బతుకుందో, లేదో, ఏమయిందో! ఇలా వెంకటేశాన్ని వదిలేస్తే మనిషిక చేతికిరాడని అయినవాళ్లంతా బలవంతంచేసి, మేనత్త కూతురు సీతను యిచ్చి నిరుడు పెళ్లి చేశారు.

తిరణాలకు తీసుకెళ్లమని సీత అడిగింది. ఒకసారి ఈ తిరణాలవల్ల దెబ్బతిని ఉంటంవల్ల 'వద్దే, పాడు తిరణాల!' అన్నాడు. సీత కళ్లనిండా నీళ్లు నింపుకుంది. అది చూచి, 'పోన్లే పిల్లబొంద—సర్దా పడుతుంది' అనుకొని 'సరే, పాయే' అన్నాడు. సీత కళ్లలో నిండుగా నవ్వింది.

తిరణాల్లో సీతకు గాజు లేయించాడు. రిబ్బను ముక్కలు, తళుకేసిన రంగు కుంకుం, వంకాయి బుర్ర, తల్లోకి రంగు పూలు కొనిపెట్టాడు. టీ త్రాగారు. అణా పెట్టి జిలేబి కొనిపించుకుంది. కిళ్లీ కావాలంది. ఇప్పించాడు. రంకులరాట్నం ఎక్కారు. గిర్రు గిర్రున తిర్గుతుంటే—ప్రతి గుర్రంమీద, ప్రతి ఉయ్యాల తొట్లోను లచ్చిమే కనిపించింది. ఈసారి వెంకటేశానికి కళ్లు తిర్గాయి. 'ఏంది బావ!' అని సీత ఎగతాళి చేసింది. సర్కసు చూపించమని సీత అడిగింది. వద్దే అనేసరికి ఏడుపుమొగం పెట్టింది. 'సరే నీవు వెళ్లి సూడు, నేను ఈడే కూచుంటా' అని సీతను సర్కసు డేరాలోకి పంపి, తనొక కోమటోళ్ల అర్గుమీద కూర్చున్నాడు. లచ్చిమి వళ్లో తల పెట్టుకుని నిద్దరపోవటం గుర్తుకు వచ్చింది. వెంకటేశం పయిగుడ్డతో కళ్లు తుడ్చుకున్నాడు.

బఫూన్‌గాళ్లిద్దరు చేసే పనులకు సీత పొట్ట చేతో పట్టుకుని నవ్వింది. ఇంక ఆ టెర్రి వస్తోంది అన్నారు. గంట మోగింది. ఒక అందమయిన అమ్మాయి వయ్యారంగా నడ్చుకుంటూ వచ్చి అందరికీ వంగి నమస్కారాలు చేసింది తీగమీద నడిచింది సైకిలు తొక్కింది. ఉయ్యాలమీద ఫీట్సు చేసింది సీత వళ్లంతా కళ్లు చేసుకుని చూస్తోంది అందరూ చప్పట్లు కొట్టారు. మళ్లీ అందరికీ నమస్కారాలు చేసి, బఫూన్‌గాడి నడ్డిమీద ఒక దెబ్బ కొట్టి లోపలికెళ్లిపోయింది. సీత భుజంమీద ఎవరో చెయ్యి వేశారు. పక్కకు చూచింది. ఒక బుర్ర మీసాలవాడు, కోరచూపులు చూస్తూ నవ్వుతున్నాడు.

బఫూన్‌గాడు పాములాంటి దేదో తెచ్చి జనంమీదికి విసిరివేశాడు. అందరూ గల్లంతుగా లేచారు. ఆ గొడవలో గ్యాలరీ ఒకవయిపు విరిగింది. దాని మీద జనమంతా కింద పడ్డారు. అంతా గొడవ కేకలు, ఈలలు. గ్యాసులైట్లు డిమ్ము అయ్యాయి. కాసేపు డేరా అంతా చీకటి. ఆ చీకట్లో ఎవరో సీతను గట్టిగా పట్టుకున్నారు.

ఇంకో అయిదు నిమిషాలకు అంతా సర్దుబాటయింది. మళ్లీ ప్రదర్శనం జరుగుతుంది.

*   *   *

సీత ఒక రేకుల షెడ్డులో బస్తాలమీద పడి ఉంది. భయంతో గజగజ వణుకుతూ చుట్టూ చూచింది. ఒకమూల గుడ్డిదీపం వెలుగుతుంది. అక్కడో డబ్బామీద ఇందాక తీగమీద నడచిన అమ్మాయి కూర్చుని ఉంది. ఆ పక్కగా నిలేసిన తుమ్మమొద్దులాగా ఒక ఆకారం నిల్చుని ఉంది.

'జాగ్రత్త—తప్పించుకుపోకుండా చూడు!' ఆ మొద్దు ఆకారం అంటుంది.

'ఈయేడు దీనికి మూడిందా? ఎందుకు జగ్గు, ఇలాంటి పన్లు చేస్తావు? పాపం, ఆపిల్ల ఎవరో? ఆపిల్ల తాలూకువాళ్లు ఎంత వెదుకుతారో? నీవు చేసే ఈపని ఎంత పాపమో, ఎంత నేరమో ఆలోచించావా?' తీగమీద నడచిన అమ్మాయి గొంతుక పలికింది.

'...ఛా నోర్మూయ్! మన కంపెనీ ఎలా నడుస్తది? మనకి పైసలు ఎట్టా గిట్టుతాయి. ఈ పిల్లైనతో బాగుంది. బాగా ట్రైనింగు యిస్తే, మన కన్ని విధాల ఉపయోగపడ్తుంది. పిచ్చివేషా లెయ్యకే, పిట్టెగిరిపోకుండా చూడు. ఆటయిందట్టుంది. నేను వెళ్లుతున్నా—జాగ్రత్త!'

జగ్గు వెళ్లిపోయాడు. టెర్రి బరువుగా నిట్టూర్చింది. సీత భయంగా లేచి నిల్చుంది. టెర్రి దీపంబుడ్డి పట్టుకుని దగ్గరి కొచ్చింది. సీత అమాయక మొగం, భయంభయంగా చూచే కళ్లు, చూచేసరికి టెర్రి కడుపు తరుక్కుపోయింది

'జడుసుకున్నావా? భయం లేదులే—నీపేరేమిటి?'

'నాపేరా సీత! కొలమ్మో, సీకట్లో ఎవడో నానెయ్యట్టుకుని, ఒకసేత్తో నోరుమూసి బరబర ఈడ్చుకొచ్చి ఈడ పడేసిండు. ఈ తుమ్మమొద్దు! అమ్మో, ఆడి సూపులు సూత్తుంటె మా వూళ్లో ఏటలు తెగేసే వెట్టెంకడులా గున్నాడు.'

ఈ మాటలకు టెర్రికి నవ్వు వచ్చింది. ఏవో అనుబంధ భావాలు గుండెల్ని చుట్టేశాయి.


"మీ దేవూ రేమిటి? నీవు ఒక్కదానివే వచ్చావా?'

ఈ ప్రశ్నతో సీత ఏడుపు లంకించుకుంది. ఏడుస్తూ, వెక్కుతూ, 'మరే, మా అమ్మగారిదేమో నూజేడు దగ్గర సుంకోలు. మా బావదేమో, ఇక్కడే రాగిసెర్ల ...... వూ—వూ— బావ, వెంకటేశం బావ. అసల్కి మా బావ వద్దే పాడు తిరణాల అన్నాడు. నేనే నచ్చినదాన్ని తీసికెళ్లమని పోరెట్టి ఏడ్సి తీసికొచ్చా—ఈడగేమో ఇట్టగయింది—బావో, వో, వో—వెంకటేశం బావో—' అంది.

టెర్రి గుండెలు తరుక్కుపోయాయి. సీతకు ధైర్యంచెప్పి, సముదాయించి ఇలా అడిగింది:

'అయితే, మర్నీ బావ సర్కసుకు రాలేదే?'

'వద్దే పాడు సర్కస్సు అన్నాడు బావ. నేను దిక్కమొగ మెట్టితే, సరే నీవు సూడుమని పంపిండు బావ—వెంకటేశంబావా, వా, వా—నేను కనిపించ



లచ్చిమి

పోయేతలికి పిచ్చోడులాగా తిర్గుతాడు బావ—మా వెంకటేశంబావ అసలే పిచ్చిమారాజు! తొలి పెళ్లిది ఇట్టాగే ఈ సంబరంలోనే తప్పిపోయింది అంతకుముందు ఉసేరుగా ఉండే బావ ఆ విశారంతో పిచ్చోడయిపోయాడు మా వూళ్లోంత ఇక ఈడ్ని ఇట్టొదిలేత్తే సెతికి రాడని నన్ను కట్టారు బావ! మా వెంకటేసం నేను కూడ లేపోతే సచ్చిపోతాడు ఆ సచ్చిన ముండ—అసలు సచ్చిందో, ఎవడితోనన్నా పోయిందో—మూలానా సగం చచ్చాడు బావ—మా వెంకటేశంబావా, వా, వా'

షెర్రి చేతిలోని దీపంబుడ్డి జారి కింద పడింది ఆ షెడ్డంతా చీకటితో నిండిపోయింది సీత భయంతో షెర్రిని కౌగిలించుకుంది—సీతను గట్టిగా గుండెల కదుముకుంది షెర్రి సీత కన్నీరు షెర్రి సాటిన్ సిల్కు జాకెట్‌ను తడుపుతుంది

'అయితే సీతా, మీ బావ మొదటి పెళ్ళాం పేరేమిటి ?'

'ఏమో—లచ్చిమిలాగుంది మా బావ కళ్లజోడొకటి, ఏదో గొట్టం ఒకటి పెట్టుకుని, ఒక్కడే కూసోని, ఎప్పుడూ లచ్చిం, లచ్చిం అని గొణుక్కుంటుంటాడు'

సీత వీపుమీద షెర్రి చేతులు వణికాయి సీత ముతక జాకెట్టు షెర్రి వేడి కన్నీటితో తడుస్తుంది షెర్రి గొంతుకలో ఏడ్పు తొంగి చూసింది

'పాపిష్టిముండ, మీ బావ మొదటి పెళ్లాం నీ బావ ఉసురుకొట్టి ఎక్కడున్నా కుక్కచావు చస్తది—పద, నిన్ను నీ బావ కప్పగిస్తా, నేను ఏమయినా సరే, నిన్నొదిలేసినందుకు జగ్గా నన్ను చంపినా సరే పా మీ బావ ఏమి తెలియని ఎచ్చోడులాగున్నాడు—కనిపెట్టుకు సూసుకో—పద—'

షెర్రి కళ్ళు తుడ్చుకుని, సీతను వెంటబెట్టుకుని ఎవ్వరూ చూడకుండా కేసిజల్లో నడ్చుకుంటూ చెరుకుగడ కొట్టుల వెనకాల కొచ్చింది

'కాసేపు ఇక్కడే ఉండు, జనంలో మీబావ కనిపించనప్పుడు వెళుదువుగాని—' అని చెప్పి ఇద్దరూ చీకట్లో చెరుకుగడల వెనకాల నిల్చున్నారు

చలిమంటల్లోంచి అగ్నికీలలు పయిపయికి లేసొత్తాయి అవెంత లేచినా కాస్త ఎత్తే! అక్కడక్కడే!—అవి చీకట్లోకి సాగి, మూల మూలల్లో జరిగే పాపాల్ని కాల్చలేవుగా!

సీత, 'అడ్గో మా వెంకటేశు బావ' అంటూ పరుగెత్తుకుంటూ పోయి—సీతకోసం తిర్గి తిర్గి ఎక్కడా కనిపించక చలిమంట కాడికి ఉస్సూరుమంటూ వచ్చిన—వెంకటేశాన్ని గట్టిగా వాటేసుకుని బావురుమంది చలిమంట వెలుగుల్లో వెంకటేశం పళ్ళు, కళ్లజోడు తళతళ మెరిసింది

సీత బావ—నల్ల కళ్లజోడు పెట్టుకున్న వెంకటేశాన్ని చూచి, నిలేసిన ఆ చెరుకుగడల కానుకుని చీకట్లో ఎక్కి ఎక్కి ఏడ్చింది షెర్రి—ఒకప్పటి 'లచ్చిమి' !! ★

భూగర్భంలోనికి సాహసయాత్ర

24-వ పేజీ తరువాయి

ఆయనలోని శక్తినంతా ఒక్క విషయంపై కేంద్రీక రించివేశాడు. అది మరోక వ్యాపారంలేక ఏ ప్రమాదా నికి దారితీస్తుందోనని భయపడ్డాను.

ఒక్కముక్కలో ఆయనను పీడిస్తున్న సమస్య విడదీయగలను—ఒక్కటే ఒక్కమాట! కాని వూరు కున్నాను.

నాకు హృదయమనేదే ఉంటే ఎలాగ ఈవిధంగా మౌనంగా ఉండిపోయాను? అదీ మా పెదనాన్న కోసమే!

"ఎన్నటికీ పనికిరాదు! ఆయన కసలు చెప్ప కూడదు. చెప్తే తను వెళ్లాలంటాడు. ఆయన్నెవరూ ఆపలేరు. మరోక భూగర్భశాస్త్రజ్ఞుడు చెయ్యని పని చేసే అవకాశం దొరికినదనుకుంటే ప్రాణం కోసమయినా లెక్క చెయ్యడు. నోరు మూసు క్కూర్చుంటాను. కేవలం ప్రమాదవశాత్తు నాకు తెలిసిన ఈ రహస్యం మరెవరికీ తెలియకుండా కాపాడుతాను. ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌కి తెలిసిందా, ఆయన ప్రాణాలు ఆఖరే! చేతనయితే తనే తెలుసు కుంటాడు. ఆయనేగనక చచ్చిపోతే ఇక పశ్చాత్తాప పడి ఏం లాభం" అనుకున్నాను.

ఈ నిశ్చయంతో చేతులు కట్టుకుని కూర్చు న్నాను. కాని ఆ తర్వాత కొన్ని గంటలకు జరిగిన సంఘ టనలను నేను ఎదురుచూడలేదు.

అంగడికి వెళ్దామని బయలుదేరిన మార్తా తలుపు తాళంవేసిఉండటంతో ఆగిపోయింది తాళంచెవి తలు పుకులేదు. ఎవరు వేసిఉంటారు? ముందురోజు హడావుడిగా తిరిగి వచ్చిన మా పెదనాన్నేఅయి ఉండాలి.

కావాలనేనా? లేక అనాలోచితంగానా? మేమంతా నిజంగా ఆకలికిమాడి చనిపోవాలనుకుంటున్నాడా? మాకేమాత్రం సంబంధంలేని కారణంచేత నేనూ మార్తా బాధపడాలా? ఏమో, అది కూడా సంభ వమే! ఇదేవిధంగా కొన్ని సంవత్సరాల క్రితం ధాతువులు 'వర్గీకృతం' చేసినప్పుడు రెండురోజులు అసలేమీ తినలేదు. ఆయనతోబాటు ఇంటిల్లిపాదీ పస్తుపడు కున్నాము. ఆయనతో కలిసి పనిచేసినందుకు ప్రతి ఫలంగా నాకు కడుపునొప్పి వచ్చింది. నా వయసువారికి ఆకలి తీరకపోతే జరిగేది ఇదే!

రాత్రి భోజనం తప్పినట్లే మధ్యాహ్నం కూడా దొరికేట్లు లేదు. అయినాసరే, ఆకలిబాధను జయించి అయినాసరే, నా దృఢనిశ్చయం మార్చుకోనకుండా ఉండిపోదామనుకున్నాను. పాపం మార్తా దిగాలుపడి పోయింది. అసలు ఇల్లు కదలకుండా అక్కడే ఉండి పోవటానికి నాకు మరోక అభ్యంతరం ఉన్నది. అదే మిటో మీకూ తెలుసు!

మా పెదనాన్న పని చేసుకుంటూనే ఉన్నాడు, ఆయన చిత్తం ఇక్కడలేనేలేదు. ఏదో వూహా ప్రపం చంలోని 'సంధుల'తో కలిసిపోయింది. ఈలోకంతో గాని, దాని అవసరాలతోగాని ఆయనకు నిమిత్తమే లేదు.

మిట్టమధ్యాహ్న మయ్యేసరికి ఆకలిబాధ నన్ను పీడించటం ప్రారంభించింది. మార్తా ఆలోచించ కుండా ఇంట్లో మిగిలిన వంటకాలు తినివేసేసింది వంతంమీద ఓర్చుకుని కూర్చున్నాను

గడియారం రెండు కొట్టింది. పరిస్థితి మరీ హాస్యాస్పదంగా తయారవుతోంది. దుర్భరంగాఉన్నా, లేకపోయినా నాకు బుద్ధి వచ్చింది. ఆ పత్రం విష యమై లేనిపోని భయాలు తెచ్చిపెట్టుకున్నా ననిపిం చిందిం. మాపెదనాన్నదానినసలు నమ్ముతాడా! అంతా ఒక పెద్ద ఎత్తు, మోసం అనుకుంటాడు. మరీ అంతగా ఆయన ఆ సాహసయాత్రమీద బయలు దేరితే ఆపలేకపోతామా అనుకున్నాను. ఎలాగూ, ఆయనే ఆ రహస్యం ఛేదిస్తాడు. అప్పుడు నా ఉప వాసం దండుగేకదా!

ఈ వాదాలు—నిన్న నయితే వీటినే అసహ్యించు కుని త్రోసేసేవాడిని—ఆ క్షణంలో నాకు బాగా నచ్చాయి. నిజం చెప్పాలంటే, అసలు ఇంతసేపు ఎందు కూరుకున్నానా, అని ఆశ్చర్యపడిపోయాను.

ఈ విషయం ప్రస్తావించే మార్గంకోసం వెతుకుతూ ఉండగా ప్రొఫెసర్‌గారు లేచినుంచుని తలమీద టోపీ పెట్టుకున్నారు. బయటికి వెళ్ళటా నికి సిద్ధపడటం కాబోలు.

అంటే, మళ్ళీ మమ్మల్ని లోపలపెట్టి తాళంవేసే స్తాడేమో! ముమ్మాటికీ వీలులేదు!

"పెదనాన్నా!" అన్నాను.

"ఆ?" అప్పుడే మేలుకున్న మనిషిలాగ అన్నాడు.

"ఉండు! ఆ వ్రాతప్రతి రహస్యం నాకు తెలిసి పోయింది!"

ప్రొఫెసర్‌గారు కళ్ళజోడుమీదనుంచి నావంక తేరిపారచూశాడు, నా వైఖరి ఏదో వింతగా ఉండటం గమనించిఉంటాడు. రెక్క పుచ్చుకుని, ఒక్క మాట రాకపోయినా, ప్రశ్నార్థకంగా చూశాడు. ఆయన చూపులో ప్రశ్న స్పష్టంగా తెలుస్తోంది.

తల ఆడించాను

పేకాట

27-వ పేజీ తిరువాయి

కుంది. కాని నేను అడ్డుపడ్డాను. గంపెడు సంసారం. పైగా అప్పులు. వెనుక నిలవాలేదు. పొలాలా లేవు. కేవలం రెక్కలకష్టంమీద ఇంతమంది బ్రతకాలి. పైకి రావాలి. ప్రయోజకులు కావాలి. బ్రతకలేక బ్రతుకుతున్నాం. నేను లేకపోతే అమ్మ ఏంఅఘాయిత్యం చేసుకుంటుందో. . . ఇల్లు, సంసారం బాధ్య తలు పట్టని నాన్న, లోక మెరుగని పిల్లల అమాయ కత్వం ముందు దృష్టిగల అమ్మ అనుభవించే మాన సిక వ్యధ, ఈ నిత్యజీవిత సంఘర్షణలో. . . .నేను నలిగిపోతున్నాను. క్రమక్రమంగా. త్రాగుడూ అబ్బింది. నేను వెంటనే వెళ్ళిపోవాలి. అమ్మను. . . . పిల్లల్ని రక్షించుకోవాలి" ఇదీ పద్మ చెప్పిన గాథ సారాంశం.

మనస్సు ఆవేదనతో నిండిపోయింది. వాళ్ళ పరి స్థితి కళ్ళకు కట్టినట్టనిపించింది. సర్వమూ తెలిసి కూడ పసివాళ్ళ జీవితాలకు చుక్కానివంటి తండ్రే దుర్వ్యసనాలకు లొంగి, బాధ్యతలు మరచి, ముందు చూపులేక, భార్యాబిడ్డలను అలో లక్ష్మణా. . . అని విడిపిస్తున్నాడు. ఇల్లుగుల్ల చేస్తున్నాడు. పసివాళ్ళకు ముందు ముందు జీవనోపాధి లేకుండా వాళ్ళను దరిద్రుల్ని, బికారుల్ని, అసమర్థుల్ని చేస్తున్నాడు. అన్నీ తెలిసి కూడా, భర్తకు ఎదురు తిరిగి, అతని ఆగ్రహానికి గురై, బ్రతుకుమీద వేసారి, బిడ్డల పరి స్థితి చూడలేక, ఈ లోకాన్నించే నిష్క్రమించాలని చూస్తోంది తల్లి. జీవిత సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ, తండ్రి చర్యలను అరికట్టే శక్తిలేక, ధైర్యం చాలక, తల్లి దుఃఖాన్ని పంచు కుంటూ, వారి ధ్దరి మధ్య కలతలతో నలిగిపోతూ, మనశ్శాంతి లేక. . . .చిన్న వయస్సులోనే తీవ్ర మైన జీవిత పోరాటంలో నలిగిపోతూ, విరక్తి చెందింది పద్మ. ఇదీ ఈ ఇంటి పరిస్థితి.

ఒక్క ఈ సంసారమేకాదు. పేకాటనే అంటురోగా నికి ఆహుతి అయిన, అవబోతున్న, అవుతున్న కుటుం బాలు ఎన్నో వున్నాయి. మశూచి, కలరావంటి వ్యాధులకైనా నివారణ వుందేమోకాని, ఈ పేకాటనే అంటురోగాన్ని సమూలంగా నాశనంచేసే మార ణాయుధం లేదు.

పేకాట పూర్తిగా తప్పని నేననను. మితిగా ఆడితే అందం చందం. ఏదైనా మితితప్పితేనే అనర్థాలకు దారితీస్తుంది. అపహాస్యాలపాలవుతుంది. సరదాగా ఎప్పుడైనా ఫ్రండ్స్ వచ్చినప్పుడు, వినోదంగా ఆడితే ఉల్లాసంగా, చూడముచ్చటగా ఉంటుంది. అదే వృత్తిగా పెట్టుకుంటే శ్రుతిమించి అనర్థాలకు దారి తీసి అంటురోగంగా మారుతుంది.

మాకు తెలిసిన ఒకాయన ఉన్నాడు. అతని గురించి వ్రాయటమే నాకు పరమ అసహ్యమయినా తప్పదు. చేసేది మంచి ఉద్యోగమే. అతనికి లేని చెడ్డ గుణాలు, ఈకలియుగంలో ఉన్నాయంటే నమ్మటం కష్టం. తనకంటే ఎన్నో ఏళ్ళు పెద్దదయిన బాలా కుమారిని (గాంధర్వ విధిన) వివాహం చేసుకుని, ఆమె ఆస్తి నగలు పేకాటకు రుణంగాపెట్టి అడవి భాగోతంలేదు. వెనక పిల్లా జెల్లాలేని అతగాడు ఎట్లా అఘోరించినా నష్టంలేదు. కాని "తాడెక్కేలోడి తల మెల్ల చెరిచిం'దన్నట్లు ఎందరినో పేకాట వ్యసనం లోకి దింపి, లేనిపోని దుర్గుణాలను అంటగట్టి...... వారివారి సంసారాల్లో నిప్పులు కుమ్మరిస్తున్నాడు. ఇటువంటి చేరుపురుగులు సంఘానికే కాకుండా దేశానిక్కూడ చీడపురుగులు.

పేకాట మరిగినవాడు 'ఆటోమాటిక్'గా అన్ని వ్యసనాలకూ బానిసౌతాడన్నమాట సత్యదూరంకాదు. పరమ సత్యం కూడ. ఈ పేకాట జాడ్యం మూలంగా విలపించే గృహిణులు కో. . . .కొల్లలుగా వున్నారు. వారిని తలుచుకుంటేనే గుండె చెరువైపోతుంది. ఒకరోజు అమ్మ అంది. 'ఈ పిచ్చి పిచ్చి వ్రాతలు వ్రాసేబదులు ఈ పేకాట గురించి వ్రాయరాదు కొందరికైనా బుద్ధొస్తుంది" అని. పుట్టెడు పుట్టిన బుద్ధి పుడకలతోగాని పోదు. ఈ వ్రాతలకే మాన వులు మారుతారా......! ఏమో కొందరైనా మార గలిగితే! ★

భూగర్భంలోనికి సాహసయాత్ర

– జాలిగా ఆయన తన తల ఆడించాడు. నాకు మతి తప్పిందేమోనన్నట్లు.

మరొకసారి తల వూపాను. ఈ మాటు విశ్వయంతో.

ఆయన కళ్ళు మెరవటం ప్రారంభించాయి: పట్టుకి జబ్బు నొప్పి పుట్టింది. నిజం చెప్పాలంటే నాకు మాట్లాడటానికే భయం వేసింది. సంతోషం పట్టలేక మా పెదనాన్న నన్ను నలిపి చంపేస్తాడేమోనని. కాని ఆయన నన్ను గట్టిగా విదిలించటం మొదలు పెట్టేసరికి నోరు విప్పవలసి వచ్చింది.

"అవును! అదృష్ట వశాత్తు. . . ."

"ఏమిటి నువ్వనేది?" అని అరిచాడు ఆయన. ఆయన ఆవేశం వర్ణనాతీతం.

"ఇదిగో, ఇది చదువు!" అని నేను వ్రాసిన కాగితం ఆయన కిచ్చాను.

"అర్థం కాకుండాఉంది!" కాగితం నలిపివేస్తూ అరిచాడు.

"ముందునుంచి చదివితే లాభంలేదు. చివర ప్రారంభించావంటే. . . . ."

నన్ను వాక్యం పూర్తి చెయ్యనీకుండా మా పెదనాన్న ఒక కేక వేశాడు—దానిని కేక అనటంకన్నా, ఒక గర్జన అంటే సరిపోతుంది. ఆయనకుఅంతా అర్థమయింది. మనిషి వాలకమే మారిపోయింది.

"ఆహా!సాక్నుస్సెమ్, ఏమిటి నీ తెలివి! వెనుక నుంచి రాసుకొచ్చావన్నమాట!" అన్నాడు.

కాగితం ముఖం దగ్గర ఉంచుకుని చివరి అక్షరం నుంచి మొదటి అక్షరంవరకూ వణుకుతున్న గొంతుతో బయటికి చదివాడు. అదిలాటిన్ భాష. దాని నీ విధంగా తర్జుమా చేయవచ్చు—

"సాహసప్రయాణీకుడా! జూలై మొదటి దినానికి కొంచం ముందు స్కార్టారీ నీడపడే స్నాఫెల్స్ యూకుల్ అన్న పర్వతం ముఖద్వారంలోనికి దిగు; భూగోళకేంద్రం చేరుకుంటావు. నేను వెళ్ళ గలిగాను. "ఆర్నె సాక్ను స్సె మ్."

ఇది చదివిన మా పెదనాన్న 'లీడెన్'పాత్ర(ఒక విద్యుత్ యంత్రం) ముట్టుకుని 'షాక్' తిన్న వాడిలా ఎగిరిపడ్డాడు. ఆయన సంతోషాన్ని చూడలేకపోయానంటే నమ్మండి. ఇటూ అటూ నడిచాడు. చేతులతో తలమీద బాదుకున్నాడు. అమూల్యాలయిన తనధాతు విశేషాలను—ఇది నమ్మేట్లు ఉండకపోవచ్చు—పైకి ఎగురవేశాడు. ఒకచోట పిడికిలితో గుద్దాడు. మరొకచోట అరచేతితో చరిచాడు. కాని ఎట్లాగేలకు కుదుటబడ్డాడు. శక్తినంతా కోల్పోయినవాడివలె కుర్చీలో కూలబడిపోయాడు.

కొంతసేపు ఏమీ మాట్లాడలేదు. ఆ తర్వాత "గంటెంత?" అని అడిగాడు.

"మూడయింది" అన్నాను.

"ఏమిటీ! రాత్రి భోజనం అప్పుడే అరిగిపోయిందా ఆకలితో చచ్చిపోతున్నాను. ఏదైనా తిందాం రా! ఆపైన..."

"ఆపైన?"

"నా పెట్టె సర్దుదువుగాని"

"ఆ!" అని అరిచాను.

"నీది కూడా!" అంటూ ప్రొఫెసర్‌గారు నిర్దాక్షిణ్యంగా భోజనాల గదిలోకి నడిచి వెళ్ళిపోయాడు.

ఆమాటలకి నా ఒళ్ళు చల్లబడినట్లయింది. కాని తేరుకున్నా ధైర్యంగా ఉండకపోతే లాభం లేదనుకున్నాను. శాస్త్రయుక్తమైన వాదాలతో తప్పు ప్రొఫెసర్‌గారికి నచ్చచెప్పలేము. వీటికేమీ తక్కువ లేదుకదా! ఇటువంటి యాత్ర అసలు తలపెట్టకుండా ఉండటానికి ఎన్ని కారణాలైనా చూపించవచ్చు. భూగర్భంలోకి యాత్ర! ఏమిటీ పిచ్చి వూహా! కాని అవసరం వచ్చినప్పుడే తర్కించుకొనవచ్చుననుకుని భోజనం సంగతిని ఆలోచించడం మొదలుపెట్టాను.

ఇంట్లో వంటకాలు నిండుకున్నవని తెలిసిన తర్వాత మా పెదనాన్న తిట్లను ఇక్కడ ఉదహరించి లాభంలేదు. కాని పరిస్థితి అర్థం చేసుకుని మార్తాను 'మార్కెట్'కు పంపాడు. ఆమె పరిగెత్తుకుంటూ వెళ్ళింది. గంటలో నా ఆకలి తీరింది. మళ్ళీ నా అవస్థను గురించి ఆలోచించే అవకాశం దొరికింది.

భోజనాలు జరుగుతున్నంతసేపూ మా పెదనాన్న ఉల్లాసంగానే ఉన్నాడు: అప్పుడప్పుడు తన శాస్త్ర పరిజ్ఞానాన్ని పురస్కరించుకుని నామీద కొన్ని హాస్యోక్తులు విసరినా వాటిలో నేను తలచుకుని భయపడుతూ వచ్చిన అపాయం ప్రసక్తి లేనేలేదు! భోజనం ముగిసినప్పుడు తన గదిలోకి రమ్మన్నట్లు సంజ్ఞ చేశాడు.

వెంటనే వెళ్ళాను. ఆయన సాధారణంగా పని చేసుకునే బల్ల కిరువైపులా కూర్చున్నాము.

"ఆక్సెల్" అంటూ, తియ్యగా మొదలు పెట్టాడు. "నువ్వు చాలా గడుసు పిల్లవాడివి. ఈ సమస్య నిక లాభం లేదని వదిలెయ్యబోతూంటే నా కమూల్యమయిన సహాయం చేశావు. లేకపోతే సరియైన సమాధానాని కింకా ఎంత దూరమయి పోయేవాడినో చెప్పలేం! ఇది నే నెన్నటికీ మర్చిపోను. అబ్బాయ్, నా కీర్తిలో నీకూ భాగం దొరకక పోదు"

"ఇక ఫరవాలేదు!" అనుకున్నాను.

"అయినా రహస్యం చాలా అవసరం! వినిపించుకుంటున్నావా? నేనంటే గిట్టని శాస్త్రజ్ఞులు చాలా మంది ఉన్నారు. వీలైతే వాళ్ళే ఈ యాత్ర చేసేద్దామని చూస్తారు. మనం తిరిగి వచ్చేవరకూ ఈ విషయం (బయటికి) పొక్కనే కూడదు" అన్నాడు మా పెదనాన్న.

"అమాత్రం గుండె నిబ్బరం కలిగిన వాళ్ళింకెవరైనా ఉన్నారంటావా?" అని అడిగాను.

"ఎందుకుండరు! కీర్తి సంపాదించే అవకాశం ఇటువంటిదొకటి దొరికితే ఎవరు వదులుకుంటారు? ఈ వ్రాతప్రతి గనుక ప్రచురిస్తే ఆర్నె సాక్నుస్సెమ్ చేసిన యాత్ర చేద్దామని బయలుదేరే ఖనిజ శాస్త్రజ్ఞుల సంఖ్యకు అంతువుండదు!'

"ఈ యాత్ర నిజంగా సాధ్యమవా అని అనుమానం పెదనాన్నా! అసలీ 'పత్రం' నిజమైనదని నమ్మకమేమిటి?"

"ఓహో! అయితే అది దొరికిన పుస్తకం సంగతో?"

"సరే సాక్నుస్సెమ్ నిజంగానే ఇదంతా రాశాడనుకుందాం, కాని అతను ప్రయాణం చేశాడని నమ్మకమేమిటి? ఈ 'చర్మపత్రం' ఒక పెద్ద మోసం కాదనటానికి ఋజువేముంది?"

నా చివరి మాటలు కొంచెం 'ప్రమాదకరమైన'వని గ్రహించి ఎందుకన్నానా అని చింతించాను. ప్రొఫెసర్‌గారు బొమ్మలు ముడివేశారు. ఈ సంభాషణ ఎక్కడికి దారితీస్తుందోనని భయపడ్డాను. నా అదృష్టంకొద్దీ అదేమీ జరగలేదు. నా ప్రతివాది పెదవులమీద చిరునవ్వు మెదిలింది. "అదే ఇప్పుడు మనం కనిపెట్టాలి" అని జవాబిచ్చాడు.

నాకు చిరాకు వేసింది. "దయచేసి ఈ వ్రాతప్రతి విషయమై నా అభ్యంతరాలు చెప్పనియ్!" అన్నాను.

"అలాగే చెప్పవోయ్, సందేహించక! నీ అభిప్రాయాలు వెల్లడిచేసే హక్కు నీకుంది. నువ్వింక కేవలం మా తమ్ముడి కొడుకువి మాత్రమేకావు: నా సహాధ్యాయివి. కానీ!"

"అయితేసరే! మొదట ఈ యాకుల్, స్నెఫెల్స్ స్కార్టరిస్ సంగతి చెప్పు. ఇంతవరకూ వాటిపేరే వినలేదు!"

"దానికేముంది? ఈమధ్యే లైప్జిగ్‌లో నా స్నేహితుడు, పీటర్‌మాన్ ఒక 'మాప్' (Map) పంపాడు. పుస్తకాల అలమారాలో రెండవ అరలో మూడవ 'అట్లాస్' (Atlas)పట్టుకురా—జెడ్ (Z) వరుసలో నాల్గో బొమ్మ."

ఆయన చెప్పిన అట్లాస్ తీసుకువచ్చి ఇచ్చాను. దానిని తెరిచి, "మంచి 'ఐస్‌లాండ్' మాపులలో ఇదొకటి—హెండర్‌సన్‌ది. నీ ప్రశ్నకు సరియైన సమాధానం దానిలో దొరుకుతుందనుకుంటాను" అన్నాడు.

మాప్‌మీదకు వంగి చూశాను.

"ఈ ద్వీపంలో ఎన్నో అగ్ని పర్వతాలున్నాయి చూడు" అన్నాడు ప్రొఫెసర్‌గారు. "ఇదిగో దీన్నే 'యాకుల్' అంటారు. ఐస్‌లాండిక్ భాషలో 'మంచుగడ్డ' అన్నమాట. ఐస్‌లాండ్ మంచి ఎత్తుప ఉందేమో మంచులోంచి పొడుచుకు వస్తాయి ఈ అగ్నిగుండాలు వ్రద్దలయి! అందుకనే విస్ఫులుగ్గక్కే ప్రతి పర్వతాన్నీ, 'యూకుల్' అంటారు."

"ఇంతవరకూ స్పష్టంగానే ఉందికాని 'స్నాఫెల్స్' అంటే ఏమిటి?" అన్నాను. ఈ ప్రశ్నకి సమాధానం దొరకదని ఆశించాను. పొరబడ్డాను. మా పెదనాన్న చెప్పుకుంటూపోయాడు.

'ఐస్‌లాండ్ పడమటితీరం వెంబడే వెళ్ళు. ఈ దేశం రాజధాని 'రైక్‌యావిక్' కనిపిస్తోందా?

భార్య:- ఏమండీ! మీరు పోయినజన్మలో ఎంత మహా పుణ్యం చేసుకోబట్టో, ఈజన్మలో నాలాటి, ఉత్తమ ఇల్లాలు లభించింది. కదండీ!

భర్త:- మరే! ఇప్పుడు దానికితగ్గ ప్రతిఫలం అనుభవిస్తూనే వున్నాను కదా!

కె. బి. రావు

సరేనా? మంచిది. ఇంకా పైకి సముద్రతీరం వెంబడే, లెక్కలేకుండా ఉన్న ఈ 'ఫోర్ట్'లను (సముద్రం భూభాగంలోకి చొచ్చుకొనిపోగా ఏర్పడిన జల విశేషాలు) ఒక్కొక్కటిగా దాటుకుని అరవై అయిదవ అక్షాంశానికి కొంచెం క్రింద ఆగు. ఏం కనిపిస్తోంది?"

"మోకాలులోనుంచి పొడుచుకు వచ్చిన బొమిక లాగ ఉండే ఒక దీపకల్పం."

"సరియైన పోలికే అబ్బాయ్! మోకాలిమీద ఏమున్నా కనిపిస్తున్నదా?"

"ఆ! సముద్రంలోపలినుంచి పొడుచుకు వచ్చిందా అనిపించే ఒక పర్వతం."

"ఇదే స్నాఫెల్స్!"

"స్నాఫెల్స్ పర్వతమా?"

"అంతే — అయిదువేల అడుగుల ఎత్తున్నది. ఆ ద్వీపంలోనే విశేషమైన వాటిలో ఒకటి. దాని ముఖద్వారమే భూగోళ కేంద్రానికి దారి తీసిందంటే ప్రపంచంలోకల్లా ప్రసిద్ధమయిన పర్వతం అయిపూరుకుంటుంది."

"కాని అది ఎన్నటికీ వీల్లేదు!" అని అరిచాను కోపంగా, ఈ వూహాని ఎదిరిస్తూ.

"వీల్లేదా!" ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు కంగారుగానే అన్నారు. "ఎందుచేతనంటావు?"

"ఎందుచేతనా? ఆ అగ్నిపర్వతం ముఖద్వారం అతి వేడిగా ద్రవ్యరూపంలోఉన్న శిలలతో మూసుకు పోయిఉండాలి. కాబట్టి—"

"అగ్నిపర్వతముఖం ఆరిపోయినా సరేనా?"

"ఆరిపోవటమా?"

"అవును. ఈనాడు భూమిమీద మండుతున్న అగ్నిపర్వతాలు మూడువందలకు మించిలేవు. ఆరిపోయినవి వాటికి ఎన్నోరెట్లు ఉండి ఉంటాయి. స్నాఫెల్స్ ఇటువంటివాటిలో ఒకటి. చరిత్రలో తెలిసినంతవరకూ క్రీ. శ. 1219 సం. లో ఒక సారి బద్దలయింది. అప్పటినుంచి దానిలోనుంచి శబ్దాలేవీ వినిపించడంలేదు ఇప్పటికి దాన్నెవరూ మండుతున్న అగ్నిపర్వతం అనలేరు."

ఇలా నిశ్చయంగా చెప్పుకుపోతున్న ఆయనకు ఎదురు చెప్పలేక ఆ వ్రాతప్రతిలోని తక్కిన నిగూఢ విషయాల సంగతి ఎత్తాను.

"'స్కార్టారిస్' అనే మాటకు అర్థం ఏమిటి?" అని అడిగాను

"జూలై మొదటి దినాని కిక్కడేం పని?"

మా పెదనాన్న ఆలోచనలో పడ్డాడు. నాకొక 'ఆశాజ్యోతి'కిరణం కనిపించింది. కాని ఆయన తర్వాత చెప్పిన మాటలతో మాయమయింది.

"నీ కర్థంకానిది నాకు స్పష్టంగా ఉంది. తన వివరణ సూక్ష్మంగా ఉండటానికి సాక్నుస్సెమ్ ఎంత కష్టపడ్డాడో తెలుస్తోంది. స్నాఫెల్ పర్వతానికి ఎన్నో 'ముఖా'లు ఉంటాయి. ఏది భూగర్భంలోకి వెడుతుందో సూచించవలసి వచ్చింది. ఈ ఐస్‌లాండిక్ పండితుడేం చేశాడు? జూలై మొదటి తేదీలు వస్తున్నాయనగా—జూన్ ఆఖరివన్నమాట—స్కార్టారిస్ అనే కొండ శిఖరంనీడ కుడివైపు ముఖద్వారంమీద పడటంచూసి తన వ్రాతప్రతిలో వ్రాశాడు. ఇంతకన్నా స్పష్టమైన సూచన వూహించగలవా? ఒకసారి స్నాఫెల్స్‌శిఖరం చేరుకున్నామంటే ఏ దారి తీసుకోవాలనే అనుమానం కలుగుతుందా?"

ఇంతదాకా పెదనాన్న ఏదీ అడిగినా సమాధానం చెప్పేస్తున్నాడు. ఈ చర్మ పత్రానికి సంబంధించి సంతమట్టుకు ఆయననేమీ అనటానికి వీలులేదని గ్రహించాను. అందుచేత దాని ప్రసక్తి లేకుండా, ఎలాగో ఆయన నిశ్చయం సడలించాలి కనుక, శాస్త్రోక్తమైన అభ్యంతరాలు లేవదీశాను. ఇవే ఘనమైనవని నా అభిప్రాయం.

"సరే, సాక్నుస్సెమ్ మాటల అర్థం స్పష్టంగా ఉన్నదని ఒప్పుకుని తీరవలసివచ్చింది. ఆ వ్రాతప్రతి కూడా సత్యమైనదేననిపిస్తోంది. ఈ శాస్త్రజ్ఞుడు స్నాఫెల్స్ వెళ్లాడు. స్కార్టారిస్ నీడ పర్వత ముఖద్వారంమీద సరిగ్గా జూలై ప్రారంభం ముందు, పడటం చూశాడు. అతనికాలంలో చెప్పుకునే 'కథ' ప్రకారం ఆ పర్వతముఖం భూగోళం మధ్యకు దారి తీస్తుందని తెలుసుకున్నాడు.

ఒక పేదబాలిక 5 రూపాయలు పంపమని దేవునికొక ఉత్తరము వ్రాసింది. అది డెడ్ లెటర్ ఆఫీసు చేరింది. అక్కడున్న ఆసామి దయతలచి మూడు రూపాయలు చందా వసూలుచేసి ఆ అమ్మాయికి పంపించాడు.

కొన్ని నెలలు తరువాత ఆమె మునుపటి మాదిరిగానే మరొక లేఖ వ్రాసి "ఈసారి పోస్టుద్వారా పంపవద్దు. ఎందుకంటే పోయిన సారి వాళ్లు రెండు రూపాయలు కాజేశారు" అనికూడా చేర్చింది.

కాని తనే స్వయంగా భూగోళకేంద్రానికి వెళ్ళాడంటే—ఆ ప్రయత్నం అసలు చేస్తే!—నే నమ్మను. వందసార్లు నొక్కి చెప్పగలను" అన్నాను.

"అలా చెప్పటానికి కారణం ఏమిటంటావు?" అన్నాడు మా పెదనాన్న అవహేళనగా.

"శాస్త్రసిద్ధాంతాలన్నీ ఇది వీల్లేదని సూచిస్తున్నాయికదా!"

"సిద్ధాంతాలేనా?" ప్రొఫెసర్‌గారు అమాయకంగా అడిగారు. "ఛీ, ఏమిటీ దుర్మార్గపు సిద్ధాంతాలు! ఎంత అసౌకర్యంగా ఉన్నాయి! దౌర్భాగ్యపు సిద్ధాంతాలు!"

ఆయన వెక్కిరింతలకు లెక్కచెయ్యకుండా, "అవును! భూగోళంలోనికి వెళ్ళినకొద్దీ, ప్రతి నూరు అడుగులకూ ఒక డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణం ఎక్కువ అవుతుందని ఇంచుమించు అందరూ ఒప్పుకుంటున్నారు. ఈ లెక్క ప్రకారం భూగోళ కేంద్రంలో ఇరవై లక్షల డిగ్రీల వేడి ఉంటుందన్నమాట! లోహాలు కూడా ఈ ఉష్ణానికి వాయురూపం దాలుస్తాయి. ఎంత గట్టిరాళ్లైనా ఆగలేవు. ఇటువంటి వస్తువులను ఛేదించుకుని వెళ్ళగలమా అని అడిగే హక్కు నాకుంది!" అన్నాను.

"తెలిసిందిలే! ఆక్సెల్ నిన్ను బాధించేది ఈ ఉష్ణమేనా?'

"అంతేగామరి! ముప్పైమైళ్ళు వెళ్తేనే భూమి పైన 'పెచ్చు' అయిపోతుంది. అక్కడ వేడి పదమూడు వందల డిగ్రీలకుపైగా ఉంటుంది!"

"కరిగిపోతానేమోనని భయపడ్తున్నావా?"

"ఈ ప్రశ్నకు సమాధానం వేరే చెప్పాలా?"

"అయితే నా సమాధానం విను." అన్నాడు ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు దర్జాగా. "భూగోళాంతర్భాగంలో ఏం జరుగుతుందో నీకూ మరెవరికీ కూడా తెలీదు. శాస్త్రమే ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతూఉంటుంది. ప్రతి సిద్ధాంతాన్నీ మరొక కొత్త సిద్ధాంతం తోసి వేస్తుంది. 'ఫురియర్'కి (Fourier) మునుపు అంతరిక్షంలో ఉష్ణతామానం క్రమంగా పడిపోతూ ఉంటుందనుకునేవాళ్లా? అది శీతలమైన ప్రదేశాలలో కూడా సున్నాకి నలభై ఏభై డిగ్రీలకన్నా తక్కువ ఉండదని మన కిప్పుడు తెలుసుకదా! భూమిలోపల వేడి సంగతి కూడా ఇంతేనేమో? కొంచెంలోతు తర్వాత ఒక పరిమితినిమించి ఉండదేమో! ఎవరు చెప్పగలరు?"

మా పెదనాన్న ప్రశ్నలన్నీ కల్పితమైనవిగా ఉండటంచేత నేను ఏ విధమైన జవాబూ ఇవ్వలేక పోయాను.

"అయితే సరే! కొందరు ప్రసిద్ధ శాస్త్రజ్ఞులు—ప్వాసాన్ మొదలయినవారు — భూగోళంలో కనుక ఇరవై లక్షల డిగ్రీల వేడి ఉండినట్లయితే దానివల్ల ఏర్పడే వాయుపదార్థాల పీడనాశక్తికి భూగోళం బయటి 'కవచం', మరీ వేడిచేస్తే బద్దలయ్యే 'స్టీమ్ బాయిలర్' (Steam Boiler) లాగ పగిలి వూరుకుంటుందన్నారు."

"ప్వాసాన్ అభిప్రాయమేగా, పెదనాన్నా!"

"పోనీ అంతేననుకో. కాని ప్రసిద్ధులయిన ఇతర శాస్త్రజ్ఞులు మరికొందరు కూడా భూగర్భంలో వాయువుకాని, ద్రవపదార్థం కాని ఉండదని అనుకుంటున్నారు ఒకవేళ ఉంటే మన గోళం బరువు సగానికి తక్కువగా ఉండాలి,"

"ఆహా, లెక్కలతో మన కిష్టంవచ్చిన దానిని ఋజువు చెయ్యవచ్చు!"

"కాని అబ్బాయ్! నిజమైతేనో? ఈ గోళం ఏర్పడినప్పటికీ ఇప్పటికీ అగ్నిపర్వతాల సంఖ్య తగ్గిపోలేదంటావా? కేంద్ర ప్రదేశంలో అతి ఉష్ణంగా ఉన్నట్లయితే అది క్రమంగా తగ్గటం లేదా?"

"కేవలం వూహలతో వాదనకి దిగితే నేనేమీ చెప్పలేను."

"నేను—కొందరు నిపుణుల అభిప్రాయాలు నా అభిప్రాయాలను పోలిఉన్నాయని నేనంటాను! ప్రఖ్యాత ఆంగ్ల రసాయన శాస్త్రజ్ఞుడు హంఫ్రీ డేవీ 1825 లో నన్ను చూడటానికి వచ్చాడు జ్ఞాపకం ఉందా?"

"లేదు. నేను 1844 వరకూ పుట్టనేలేదు."

భూగర్భంలోనికి సాహసయాత్ర

"సరేలే! హంఫ్రీడేవీ హాంబుర్గ్ వచ్చినప్పుడు నన్ను చూసేందుకు వచ్చాడు. మేము చర్చించిన సమస్యలలో భూగోళ కేంద్రం ద్రవ స్థితిలో ఉందా లేదా అనేది ఒకటి. ద్రవ పదార్థం అయి ఉండదని ఇద్దరం ఒప్పుకున్నాం! శాస్త్రం ఇంత వరకూ మా అనుమానాన్ని స్థిరపరిచే కారణాన్ని ఖండించలేకపోయింది!"

"కారణం ఏమిటి?" అన్నాను కొంచెం ఆశ్చర్యంగా.

"ఈ ద్రవపదార్థం చంద్రమండలం ఆకర్షణ శక్తికిలోనై ఉండాలికదా! ఉంటే ఆటూ పోటూ ఏర్పడి భూగోళంపైన 'కవచం' కంపించి, భూకంపాలు వస్తూ ఉండాలికదా!"

"అలాగే అయినా, భూతలం కూడా ఒకప్పుడు వేడిగా ఉండేదని తెలుస్తూనేఉంది. అటువంటప్పుడు పైన 'పెచ్చు' ముందు చల్లబడిపోగా మధ్యభాగం ఇంకా వేడిగా ఉందని అనుకోవచ్చుగా!"

"అదే తప్పు!" అన్నాడు మా పెదనాన్న. "ఈ భూగోళంయొక్క పై భాగాల దహనంవల్ల లోపలి ప్రదేశాలు వేడిపడ్డాయికాని మరోవిధంగా కాదు. ఒకప్పుడు ఈ భూతలంనిండా 'సోడియం' (Sodium) 'పొటాసియం' (Potasiam) వంటి లోహాలు ఉండేవి. ఈ లోహాలకు గాలి, నీరు తగిలితే తగలబడిపోతాయి. వాతావరణంలో నీటి ఆవిరి వానగామారిపిటితో కలవగానే నిప్పంటుకుంటాయి. కొద్దికొద్దిగా ఈ నీరు చీలికల ద్వారా లోపలి భాగాలను కూడా చేరుకుని ఉండిఉండాలి. లోపలి స్ఫోటరాలు పైకి బద్దలు చేసుకునిరాగా అగ్ని పర్వతాలు ఏర్పడ్డాయన్నమాట!"

"బావుంది ఈ సిద్ధాంతం!" అనుకోకుండా బయటికి అనేశాను.

"దానిని హంఫ్రీడేవీ, ఇదే గదిలో నిరూపించాడు. సోడియం మొదలయిన లోహాలతో ఒక చిన్న ఉండ చేసి పైన నీరు తుంపరలుగా పడేట్లు చల్లాడు. ఒకచోట చిన్న 'కొండ' ఏర్పడింది. దాని శిఖరంలో ఒక ముఖద్వారం ఏర్పడి లోపలినుంచి అగ్ని పర్వతం వలె బ్రద్దలయింది!"

నిజానికి ప్రొఫెసర్‌గారి వాదాలు నన్ను కదిల్చివేస్తున్నాయి. ఆయన ఆవేశమూ, స్వాభావికమైన ఉత్సాహము వీటికి మరికొంత బలం చేకూర్చాయి.

"చూశావా, ఆక్సెల్" అన్నాడు ఆయన, "భూగోళ కేంద్రభాగం గురించి ఎన్నెన్నో సిద్ధాంతాలు ప్రతిపాదించారు శాస్త్రజ్ఞులు. కాని మధ్యభాగంలో వేడి ఉండితీరాలన్న విషయం ఇంతవరకూ నిర్ధారణ కాలేదు. అసలు కాదని, నా అభిప్రాయం. ఉండటానికి వీలులేదు' కాని చూద్దాం. సాక్నుస్సెమ్! ఈ మహత్తర సమస్యను గురించి ఏమనుకోవాలో తెలుస్తుంది!"

"అంతే!" అని అరిచాను. ఆయన ఉత్సాహం నాకు కూడా తగిలింది". అలాగే చూద్దాం — లోపల చూడగలిగితే."

"ఎందుకు చూడలేం? దారి తెలియటానికి కావలసిన విద్యుద్దీపాలు(Electric Torches) తీసుకెళ్ళలేమా? లోపలికి పోను పోను వాయుపీడనంవల్ల, వాతావరణమే కాంతివంతమవుతుందేమో!"

"అవును అదీ సాధ్యమే!" అన్నాను.

"నిశ్చయమే, అనుమానంలేదు. కాని ఒక్క మాట బయటికి పొక్కకూడదు! తెలిసిందా? ఎవరూ మనకన్నాముందు భూగర్భంలోనికి ఈ సాహసయాత్ర చెయ్యటానికి వీలులేదు!"

* * *

ఆసమావేశం అలా ముగిసింది. వాదించి, వాదించి నాకు జ్వరం వచ్చినట్లయింది. మా పెదనాన్న గది వదలిపోతూఉండగా తల తిరుగుతున్నట్లు అనిపించింది. హాంబుర్గ్ వీధులలో నాకు స్వస్థత చేకూర్చేటంత గాలిలేదు! ఎల్బ నదితీరం వైపు నడిచాను. నేను వెళ్ళేచోట ఒకబల్లకట్టు తిరుగుతూ పని చేస్తూ ఉంటుంది. హాంబుర్గ్ నగరంనుంచి రైలు మార్గం వద్దకు వెళ్ళాలంటే దీనిమీదనే ప్రయాణం చెయ్యాలి.

ఒక గంటలోనే ఆవేశం తగ్గిపోయింది. భూగర్భంలోని అగాధంలోనుంచి భూతలంమీదకు తిరిగి వచ్చేశాను.

"అర్థంలేదు! ఏమాత్రం తెలివి తేటలున్న కుర్రవాడికీ ఇటువంటి సూచనలు బుద్ధిపూర్వకంగా చెయ్యలేరు! ఇదంతా మిధ్య సరిగా నిద్రపట్టక పీడకలకనిఉంటాను" అని గట్టిగా బయటకు అనేశాను.

ఎల్బనది ఒడ్డునే నడుస్తూ వచ్చాను. 'నౌకాశ్రయం రోడ్డు' నన్ను ఆల్టోనా 'హైరోడ్డు' మీదకు తీసుకువచ్చింది. నాకు తెలియకుండానే అటువైపు ఆకర్షింపబడ్డాను. ఇంతలో అదేమిటో తెలిసింది. మా గ్రౌబెన్ చకచక నడిచి వస్తోంది.

"గ్రౌబెన్ !" అని పిలిచాను, ఆమె నన్ను సమీపించగానే.

నడివీధిలో తన నీవిధంగా పేరుపెట్టి పిలిచేది ఎవరా అని ఆ అమ్మాయి ఆశ్చర్యపడి ఉంటుంది. ఆగిపోయింది. పది అంగల్లో ఆమెను చేరుకున్నాను.

"ఆక్సెల్! నాకు స్వాగతమిద్దామని వచ్చినట్టున్నావే! చాలా శ్రమతీసుకున్నావు!" అన్నది ఆమె ఆమె ఆశ్చర్యంగా.

కాని నా ఆదుర్దా, కలవరం గమనించకపోలేదు.

"ఇప్పుడొచ్చిపడిన ఆపద ఏమిటో ?" నా చెయ్యి పట్టుకుని అన్నది.

"అయ్యో! నా కొచ్చిన ఆపత్తేనా!" అని అరిచాను.

రెండు సెకండ్లలో, మూడు వాక్యాలలో ఈ ఫిన్‌లాండ్ అమ్మాయికి విషయం తెలియజేశాను. ఆమె కొన్ని క్షణాలు మౌనంగా ఉండిపోయింది. ఆమె గుండెకూడా దడదడకొట్టుకుంటున్నదా? ఏమో, నాకు తెలియదుకాని ఆమె చెయ్యి మాత్రం వణక లేదు

ఎలాగయితేనేం, కొంత సేపటికి "ఆక్సెల్!" అన్నది.

"గ్రౌబెన్ !"

"యాత్ర అద్భుతంగా ఉంటుంది!"

ఆమె మాటలకు అదిరిపడ్డాను.

"అవును, ఆక్సెల్! ఒక శాస్త్రజ్ఞుడి తమ్ముడి కొడుకువైన నీకు తగిన యాత్రే! ఏదో ఒక మహా

ధ్యేయ కార్యం సాధించి కీర్తి గడించాలని ప్రతి పురుషుడూ ప్రయత్నించాలి."

"గ్రేబెన్ ఏమిటిది! ఈ యాత్రమీద బయలు దేరవద్దనవేం!"

"కాదు ఆక్సెల్, అబలనైన నేను మీ వెంటవస్తే భారమైపోతానని గాని, లేకపోతే నాకూ మీవెంట రావాలనిఉంది"

"నిజంగానే ఇది నీ ఉద్దేశమా ?"

"నిజంగానే!"

నేను చిన్న బుచ్చుకున్నాను. సిగ్గు పడ్డాను. "గ్రేబెన్ రేపిలా మాట్లాడ్తావేమోచూద్దాం!" అన్నాను.

"ఆక్సెల్ ఇప్పుడే మంటున్నానో మళ్ళీ అదే రేపు కూడా అంటాను."

"ఇంకేమీ మాట్లాడకుండా చేతులు పట్టుకుని నడుస్తూ వెళ్ళాము. మనస్సేమీ నిలకడగా లేదేమో చాలా అలిసిపోయాను.

"జూలై కి ఇంకా చాలా రోజులే ఉన్నాయి! ఈలోగా మా పెదనాన్న పాతాళలోకయాత్రాభిలాష తగ్గేందుకు ఏదైనా జరగొచ్చు!" అనుకున్నాను.

కీనిగ్‌స్ట్రిన్‌లో మా ఇల్లు చేరుకునేసరికి చీకటి పడింది. ఇల్లు సద్దుమణిగి ప్రశాంతంగా ఉంటుం దనుకున్నాను. సాధారణంగా ఈపాటికి మా పెద నాన్న పడుకునేవాడు. మార్తా భోజనాలగది శుభ్రం చేస్తూ ఉంటుందనుకున్నాను.

కాని ప్రొఫెసర్‌గారి అసహనం నేను జమకట్ట లేదు. కొందరు కూలీలు ప్రక్కసందులో ఏవేవో సామానులు దింపుతూఉంటే వాళ్ళమీద కేకలేస్తు న్నాడు. పాపం మార్తా ఏమి చెయ్యాలో తెలియక మంచుని చూస్తోంది.

"ఆక్సెల్ ఇటురా! తొందరగా! రాస్కెల్!" నన్ను చూడగానే మా పెదనాన్న అరవటం మొదలు పెట్టాడు. "నీ పెట్టె సద్దుకోలేదు. నీ కాగితాలు సద్దుకోలేదు! నా సంచీ తాళంచెవి కనిపించటం లేదు! నా కాలిజోళ్ళకు వాడే 'గెయిటర్స్' ఇంకా రాలేదు!"

నాతల దిమ్మెక్కింది. నోట మాటరాలేదు. కష్ట పడి ఇలా అనగలిగాను. "నిజంగా వెడుతున్నామన్న మాటేనా?"

"అవునురా అబ్బాయ్—సహాయపడకపోగా షికారు కెడ్తావా!"

"వెళ్తున్నామా?" అని మళ్ళీ అడిగాను బల హీనమైన కంఠస్వరంతో.

"అవును. ఎల్లుండి పొద్దున లేవగానే."

"నేనిక సహించలేక నా గదిలోకి పారిపోయాను.

ఇక అనుమానంలేదు. మా పెదనాన్న మధ్యా హ్నమంతా ఈ ప్రయాణానికి కావలసిన పరికరాలు కొనివేశాడు. సందునిండా నిచ్చెనలు, ముళ్ళు వేసిన తాడు, టార్చిలైట్లు, పారలు, కర్రలు—పదిమందికి సరిపోయేవి ఉన్నాయి.

రాత్రంతా భయంతో నిండిపోయింది. మర్నాడు తెల్లవారగానే నా పేరుపెట్టి ఎవరో పిలిచారు. తలుపు తెరవకూడదనుకున్నానుకాని ఒక తియ్యటి గొంతుక నన్ను "ప్రియమైన ఆక్సెల్" అని సంబోధిస్తూ ఉంటే ఎలా పూరుకోగలను?

నా అలసట, పాలిపోయిన రంగు, నిద్రలేక ఎఱ్ఱ బడిన కళ్ళు, ఇవన్నీచూసి గ్రేబెన్ తనధోరణి మార్చు కోదా, అనుకుంటూ గది బయటకు వచ్చాను.

"ఆక్సెల్, రాత్రి నీకు మంచి నిద్రపట్టి నట్లుందే!"అన్నది.

"మంచినిద్ర!" అని ఆశ్చర్యంగా అన్నాను.

నా అద్దం దగ్గరకు పరిగెత్తాను. నేననుకున్నంత వికారంగా లేను. నా కళ్ళు నేనే నమ్మలేకపోయాను.

"ఆక్సెల్, ప్రొఫెసర్‌గారితో చాలాసేపు మాట్లా డాను. ఆయన ఒక సాహసిక శాస్త్రజ్ఞుడు. ఆయన ధైర్యం సామాన్యమైనదికాదు—ఆయన రక్తం నీలో ప్రవహిస్తున్నదన్న సంగతి మర్చిపోకు. తన ఉద్దే శాలూ, ఆశయాలూ, విడమర్చి చెప్పాడు. తనే విధంగా ఈ లక్ష్యం సాధిద్దామనుకుంటున్నాడో చెప్పాడు. శాస్త్రమంటే అంత భక్తి ఉండటం చాలా అద్భుతంకదూ! లిడెన్‌బ్రోక్‌గారికి రాబోయే కీర్తి ఎటువంటిదో ఆలోచించిచూడు! ఆయన సహాధ్యాయివైన నీ మీద కూడా ప్రతిబింబిస్తుంది. నువ్వు తిరిగి వచ్చేసరికి ఆయనతో సమానుడవవు తావు. నీ ఇష్టం వచ్చినది చెప్పవచ్చు. చెయ్యవచ్చు. .

ఆ అమ్మాయి మాట పూర్తి చెయ్యలేకపోయింది. సిగ్గుతో ముఖం ఎఱ్ఱబడింది. ఆమె మాటలు నన్ను ఉత్తేజపరచాయి. కాని మా ప్రయాణం జరగ బోతున్నదనే విషయం ఇంకా నమ్మలేకపోయాను. గ్రాబెన్‌ని ప్రొఫెసర్ గారి గదికి తీసుకు వెళ్ళాను.

"పెదనాన్నా, మనం వెళ్ళటం తప్పదా?" అన్నాను.

"ఏమిటే! ఇంకా సందేహిస్తున్నావా?"

ఆయన్ని రెచ్చగొట్టడం ఇష్టంలేక, "అది కాదుగాని, ఒక సంగతి తెలుసుకోవాలని ఉంది. ఇంత తొందరపడవలసిన అవసరం ఏమిటి?"

"ఎందుకేమిటి? కాలం గడిచిపోతోంది ; ఒక సారి పోతే తిరిగిరాదుకదా!"

"ఇవాళ తేదీ మే 26 గా! జూన్ నెలాఖరికింకా"

"హోహో! ఐస్‌లాండ్‌కు వెళ్ళడమంటే అంత తేలిక పని అనుకున్నావా? అలా పిచ్చెక్కిన వాడిలాగ పరిగెత్తుకుపోకపోతే నిన్ను లిఫ్ఫెన్‌డర్ కంపెనీకి తీసుకెళ్ళేవాడిని. (అదొక కోపెన్‌హాగెన్ కంపెనీ) అప్పుడు తెలిసేది నీకు! కోపెన్ హాగెన్, రెయిక్ యావిక్‌ల మధ్య నెలకొకసారి మాత్రం—ప్రతి ఇరవై రెండవ తారీకూ—స్టీమర్ నడుస్తుందని!"

"అయితే?"

"అయితేనా! జూన్ ఇరవై రెండవ తారీకు వరకు ఆగితే "స్కార్టారిస్' నీడ స్నాఫెల్స్ పర్వతముల పై నపడే సమయానికి చేరుకోలేము! అందుకనే కోపెన్ హాగన్‌కు వీలైనంత త్వరగావెళ్ళి అక్క డ్నుంచి ప్రయాణ సౌకర్యం ఏర్పరచుకోవాలి. వెళ్ళి పెట్టె సద్దుకో!"

ఏమీ అనలేక నా గదికి తిరిగి వెళ్ళిపోయాను. గ్రేబెన్ నావెంటేవచ్చి ప్రయాణానికి కావలసిన సామానులన్నీ ఒక సంచీలో సర్దింది. లుబెక్‌కో, హెల్గోలాండ్‌కో సరదాగా వెళ్ళి వస్తున్నానా అనే ధోరణిలోఉంది ఆమె వాలకం. హడావుడి లేకుండా చకచకా సామానంతా సర్దేసింది. సర్దినంతసేపూ ఈ ప్రయాణం నేను ఎందుకు చేసితీరాలో చెప్పింది. నేను ముగ్ధుడినైపోతానని ఆమె అనుకున్నది కాని నాకు విపరీతంగా కోపం వచ్చింది. ఆమె మాటకు అడ్డం వచ్చినా లెక్క చెయ్యకుండా తన పనితో మునిగిపోయింది.

అంతా అయిన తర్వాత క్రిందకు వెళ్ళాను.

రోజంతా శాస్త్ర పరికరాలు, యంత్రాలు, అస్త్రాలు, అమ్మేవారువచ్చి వెళ్తూనే ఉన్నారు. మార్తాకి ఇదంతా ఏమిటో అర్థం కాలేదు.

"అయ్యగారికి పిచ్చిపట్టుకుందా?" అని నన్నడి గింది.

తల ఆడించాను.

"ఆయన నిన్ను తన వెంట తీసుకు వెళ్తున్నాడా?"

మళ్ళీ తల ఆడించాను.

"ఎక్కడికి?" అన్నది.

భూగోళ కేంద్రంవైపు వేలు చూపించాను.

"సెల్లార్. . . . లోకా?" అని అరిచింది.

"కాదు, ఇంకా కిందికి!" అన్నాను

సాయంత్రం అయింది. నేను కాలం గడిస్తున్న దన్న సంగతే గమనించటంలేదు.

"రేపు పొద్దున్న సరిగ్గా ఆరు గంటలకి బయలు దేరుతున్నాము" అన్నాడు మా పెదనాన్న.

పదిగంటలకు పక్కమీద పడిపోయాను

రాత్రి తిరిగి భయం పట్టుకుంది.

అయిదు గంటలకు మేలుకునేసరికి ఆవేశంతో అలిసిపోయి భోజనాల గదిలోకి వెళ్ళాను. మా పెద నాన్న అప్పుడే ఫలహారం కానిచ్చేస్తున్నాడు. ఆయన వైపు అసహ్యంగా చూశాను. కాని గ్రాబెన్ కూడా అక్కడ ఉండటంచేత ఏమీ అనలేదు. ఆకలిగా లేదని పూరుకున్నాను.

అయిదున్నరకు వీధిలో పెద్ద శబ్దం వినిపిం చింది. మమ్మల్ని ఆల్టోనా 'రైలురోడ్డు'వద్దకు తీసుకు వెళ్ళే గుర్రబ్బండి మా వాకిలిముందు ఆగింది. చూస్తూ ఉండగానే మా పెదనాన్న సామాన్ల దానినిండా సర్దేశారు.

"నీ సామాను?" అన్నాడు నాతో.

"సిద్ధంగాఉంది" అన్నాను. మైకం కమ్మి నట్లయి.

"త్వరగా కిందకు తీసుకురా, రైలుబండి తప్పి పోగలం!"

విధి నిర్ణయాన్ని ఎదిరించి లాభం లేదని పించింది. నా గదికిపోయి అవసరంగా సంచీ క్రిందకు తీసుకు వచ్చేశాను.

ఇంటితాళంచెవులు మా పెద్దనాన్న గ్రాబెన్ చేతిలో ఉంచే క్షణం అతి గంభీరంగా తోచింది నాకు. ఆ అమ్మాయి మామూలుగానే ఆయన దగ్గర పుచ్చుకున్నా, నా చెంప ముద్దు పెట్టుకునేప్పుడు మాత్రం కన్నీటిచుక్క ఆపుకోలేకపోయింది.

"గ్రాబెన్!" అన్నారు.

"ప్రియమైన ఆక్సెల్, వెళ్ళు. నువ్వు తిరిగి వచ్చిన తర్వాత నన్ను భార్యగా స్వీకరించు" 'అన్నది ఆమె.

త్వరగా ఆమె నొకసారి కౌగలించుకుని బండిలో ఎక్కి కూర్చున్నాను. వాకిలి దగ్గరనుంచున్న మార్తా, గ్రాబెన్‌లు ఇద్దరూ మమ్మల్ని సాగనంపారు. బండి వాడు ఈల వెయ్యటంతో గుర్రాలు ఆల్టోనా రోడ్డు మీద వేగంగా పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయాయి.

(సశేషం)

నీకోసమే—వెళ్ళు వెళ్ళు, మీ అమ్మ నిన్ను అర్జం టుగా రమ్మంది.....అమ్మయ్య" అంటూ హడా వుడిగా వెళ్ళిపోయారు.

సరస్వతి కూడా నవ్వకుండా ఉండలేకపోయింది. ఆన లాయన్ని చూస్తేనే ఎవరో ఆత్మీయుల్ని చూసినట్టుటుంది సరస్వతికి. చిన్న పిల్లాడిలాగా అనవసర విషయాల్లో మతిమరుపు, గలగల విస్ఫ ల్మషంగా మాట—ఒక్కొక్కసారి తన శిష్యుడు రాంబాబుకి ఆయనకి తేడా లేదనిపిస్తుంటుంది. సువర్చల అంతా సుశీలమ్మగారి పోలిక. వారికి కావల సింది కుటుంబ సౌఖ్యం. దాని కేమయినా అవాంత రాలొస్తే సహించలేరు.

"మావయ్యకి మతిమరుపుకి మంచి మందిప్పిం చాలి .... కొందరికి అందమయినవారు ఎదట ఉన్నప్పుడు మతిమరుపు వస్తుందిట. ఉదాహర ణకి మావయ్య రాని క్రితం నే నేదో చెబుదా మను కుంటూనే ఇప్పుడు మర్చిపోయాను" అని సిగ రెట్టు వెలిగించుకుంటూ ఆమెవంక చూసి నవ్వాడు రాజేంద్ర.

సరస్వతి దానికేమి సమాధానం చెప్పకుండా "లోపల పిన్నిగారు ఒక్కరూ బాధపడుతున్న ట్టున్నారు" అని జనాంతికంగా అని గబగబ లోప లికి వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళినవైపే చూస్తూ ఆమె రూపాన్ని నెమరు వేసుకుంటూ నిలబడ్డాడు రాజేంద్ర.

ఆర్థికంగానూ, విద్యలోనూ ఉన్న ప్రత్యేక కస్థానాన్ననుసరించి అభిరుచులు కూడా ఉండా లన్నది రాజేంద్ర ఆశయం. కనుకనే అతను సౌందర్యా రాధకుడయ్యాడు. ప్రకృతి కానీయండి, పడతి కానీయండి—అందాన్ని ఆస్వాదించాలని అతని ఉద్దేశం. లక్షాధికారులయిన హీరోలు పొడుగు పాటి గౌనులు వేసుకుని చిత్రలేఖనం బ్రష్‌లు పుచ్చు కుని తిరగడం సినిమాల్లో చూసిఉన్న వాడవటం వలన కొద్దో గొప్పో అది కూడా అభ్యసించాడు. అందుకే అతను 'చిత్రకారుడి దృష్టి'తో సరస్వతిని, సువర్చ లని తూచి చూసుకున్నాడు.

"అరవిచ్చిన పువ్వువంటిది సువర్చల. సువా సనలు వెదజల్లుతూ సౌందర్యాన్ని గుమ్మరించి చూచే వారిని ముగ్ధుల్నిచేసే అందం సరస్వతిది" అనుకున్నాడు రాజేంద్ర.

అక్కడి హడావుడి అంతా అయి సరస్వతి బయట పడేసరికి చీకటి పడిపోయింది. ఏదో నలుగురి మధ్య తిరుగుతూ, పనులు అందుకుంటూ గడి పేయటంవలన మరిచిపోయిన ఆలోచనలు మళ్ళీ ముసురుకున్నాయి. మధుమూర్తి మూర్తి కళ్ళ ఎదుట కట్టినట్లయింది.

అతని అదృశ్యానికి తనెంతవరకు బాధ్యురాలు? తను తనకి తెలియకుండానే అతన్ని ప్రోత్సహిం చిందా? అతనితో పరిచయమయినప్పటినుంచి విడిపోయేవరకు తన మాటల్లోగాని, చేతల్లోగాని అతనిలో ఆశలు రేకెత్తించేవిధంగాఉందా తన ప్రవ ర్తన? అని తన్ని తనే ప్రశ్నించుకుంది. గత సన్ని వేశాలన్నిటిని సింహావలోకనంచేసి చూసుకుంది

అతనితోగల పరిచయంవలన ఆమె గ్రహించి నది అతను పసిపిల్లాడంత అమాయకుడని, అలాగే ఉద్రేక స్వభావం కూడా కలవాడనీను. ప్రతి చిన్న

వివశువు

(23-వ పేజీ తరువాయి)

విషయానికి బాధపడటం, తనుపొందాలనుకున్న వస్తువు దూరమయితే భరించలేని మనస్తత్వ మని. అందుకనే ఆమె అంతగా భయపడేది— తనకి తెలియకుండానే అతన్ని తనవైపుకు తిప్పు కున్నానా అని.

ఆలోచనల్లో కొట్టుకుపోతున్న సరస్వతికి ఎదు రుగా వస్తున్న ప్రసాదరావు దగ్గరగా వచ్చేంతవరకు కనబడలేదు.

అయితే అతను తన్ని చూసి కూడా చూడనట్లు తలవంచుకునిపోతుంటే ఆశ్చర్యంవేసి, "ప్రసాదరావు గారు" అని తనే పిలిచింది

సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెం ట్లలో భర్త ఆఫీసరుగా, భార్య గుమాస్తాగా పని చేస్తున్నారు. ఒక రోజు భర్త బాల బాలికల వసతి గృహములకు మంజూరు చేసిన బిల్లులు, పంపిన రసీదులు చూస్తూ, తన పేర వంద రూపాయలు వ్రాసి వుండ డం చూశాడు.

ఆఫీ (భర్త):-అదేమిటి వంద రూపాయలు నా పేరిట ఖర్చు వేసి వుంది.

గుమాస్తా (భార్య):-అదేనండీ! మనపిల్లల చదువులకు మీ కేగా వంద రూపాయలు మంజూరు చేశారు.

జాపల్లి మల్లిఖార్జునరావు (తిరుపతి)

ఆగి ఆమె దగ్గరకు వచ్చాడు.

"ఈమధ్య మీరు కనబడి చాలా రోజులయింది" అంది అతనివంక పరిశీలనగా చూస్తూ.

అతనేమీ మాట్లాడలేదు. మనిషికి గడ్డం మాసి దిగులుగా ఉన్నట్టు కనబడ్డాడు ఆమె కంటికి.

"అలా ఉన్నారేం?" అంది.

అతను కొంచెం కలవరపడి, "ఏం ఎలాఉన్నా నంటారు?" అన్నాడు నిర్జీవంగా నవ్వేందుకు ప్రయత్నిస్తూ. . . .

"ఇవ్వాళ మీరు సుశీలమ్మగారింటికి కూడా రాలేదు!"

"అవును" అన్నాడు తలవంచుకునే.

"ఆవిడ ఎంత బాధపడ్డారో తెలుసా? మీ రింకా వస్తారు ఇంకా వస్తారని మేమంతా ఎదురుచూశాం"

తలెత్తి ఆమె వంక చూసి, "పనులుండటం వలన రాలేకపోయానండి. ఈమధ్య క్షణం తీరు బడి ఉండటంలేదు"

"ఆదాయం కూడా ఉన్నట్టులేదు మీ వాలకం చూస్తుంటే" అని నవ్వింది.

అతనూ నవ్వాడు. తరువాత కాసేపు ఇద్దరూ మాట్లాడలేదు. తన మనస్సులో నలుగుతున్న విషయం ఎలా చెప్పటమా అని కాసేపు తటపటా యించి చివరికి—

"మధుమూర్తిగారు వెళ్ళిపోయారు తెలుసా?" అంది మెల్లిగా.

ప్రసాదరావు కొద్దిగా ఆశ్చర్యపడి, "వెళ్ళిపోతా డనే అనుకున్నానులెండి" అన్నాడు బరువుగా.

అతనిమాటలోనిభావం గ్రహిద్దామని ప్రయ త్నించి చివరికి "అలాగన్నారేం?" అంది.

"నలుగురిలో తిరగ నేర్చి, నాలుగు దెబ్బలుతిని అనుభవంసంపాదించినవాళ్ళు వే య బో యే ప్రతి అడుగూ తూచివేస్తారు. ప్రతి విషయానికి పూర్వాపరాలు ఆలోచిస్తారు. కాని కొందరు ప్రపంచం అంతా వాళ్ళలాగాన్నే ఉంటుందనుకుంటారు. వాళ్ళు ఆవేశపరులు. మనస్సులోకి ఆలోచనవస్తే అది బయటపెట్టేదాకా నిద్రపోరు. దాన్ని గురిం చిన సమాధానం వచ్చేదాకా అవతలి వాళ్ళని నిద్ర పోనీయరు. ఒక్క ముక్కలో చెప్పాలంటే వాళ్ళు మానసికంగా పసిపిల్లలన్నమాట. ఇట్టే ఉద్రేక పడతారు. ఆశించినది అందకపోతే భరించలేరు. అంత సున్నితం వాళ్ళ హృదయం. సాధారణంగా రచయితలు, కళాకారులు ఈ కోవలోకి వస్తారు. కాని జీవితంలోమట్టుకు వీళ్ళు దెబ్బతినక తప్పదు. ఆ దెబ్బకి తట్టుకు నిలబడగలశక్తిలేక ఇదుగో ఇలాగే రాత్రికి రాత్రి పారిపోతారు. . . .చాలా చీకటి పడి నట్టుంది. నేను కాంపుకి పోతున్నాను మరి వస్తా" అని అంటూనే వెళ్ళిపోయాడు ప్రసాదరావు.

కుదుటపడుతున్న మనస్సు మళ్ళీ సంక్షుభిత మయింది సరస్వతికి. . . .

రాత్రి తొమ్మిది గంటలయినా సరస్వతి గదిలో దీపం వెలగకపోవడం చూసిన అన్నపూర్ణమ్మగారు, "ఇందాకనగా వచ్చింది—పిచ్చిపిల్ల, భోంచేయకుండానే పడుకుని నిద్రపోతున్నట్లుంది" అనుకుంటూ వోరగా వేసిన తలుపులు తోసుకుని లోపలికి వచ్చింది. కిటికీగుండా పడుతున్న వీధి దీపం గుడ్డి వెలుగు తప్పించి గదంతా చీకటిగా ఉంది.

కుర్చీమీద కూర్చుని డ్రాయరుమీద తలపెట్టు కుని చేతులతో తలని కప్పుకునిఉంది సరస్వతి. ఆవిడకి ఆశ్చర్యం కలిగి స్విచ్చివేసింది.

వెలుగుకి ఉలిక్కిపడి తలెత్తింది సరస్వతి. బుగ్గలమీద కట్టిన చారికల్లో దీపపుకాంతి ధళధళ లాడింది.

"అదేమిటి సరస్వతీ—ఏడుస్తున్నావా?" అంది ఆశ్చర్యంగా ఆవిడ.

ఖంగారుపడిపోయి, "ఎబ్బెబ్బె, లేదు పిన్నిగారూ" అని కళ్ళు తుడుచుకుంది సరస్వతి.

ఆ అమ్మాయి పరిస్థితిచూసి జాలేసింది అన్న పూర్ణమ్మగారికి. ఆమె దగ్గరిగావచ్చి, తలమీద చేయివేసి నిమురుతూ—"చూడు సరస్వతీ, నువ్వు

వచ్చినప్పటినుంచీ చూస్తున్నాను. మనస్సులో ఏదో బాధ పెట్టుకుని బయటికి ఆనందంగా కనుబడాలని ప్రయత్నిస్తున్నావు! అసలు ఏదో పెద్ద కారణం లేనిదే 'నా' అన్న వా రందరిని వదిలి ఈ వయస్సులో పిల్లలు, అందులోనూ నీలాంటివాళ్ళు రారు. నాకు 'చెప్పవూ ఆ బాధ ఏమిటో?'' అంది సానునయంగా.

ప్రేమగా, కన్నతల్లిలాగా అన్న ఆ మాటల్తో సరస్వతి దుఃఖం కట్టలు తెంచుకుంది. చెప్పేద్దా మని నోరు తెరిచి కూడా చెప్పలేక ఆవిడ చేతుల్లో తన ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడవ సాగింది.

అన్నపూర్ణమ్మగారికి కూడా కళ్ళు చెమ్మగిల్లాయి. "వెర్రితల్లీ, జీవితంలో ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా ధైర్యంగా నిలబడాలిగాని ఇలా బెంబేలు పడిపోతారా చదువుకున్నదానివి కూడా. లే, లే భోం చేద్దువుగాని అంటూ లేవదీసింది ఆమె.

* * *

"నిన్నటిపాఠం నీకు సరిగా రాలేదు బాబూ! కాబట్టి నిన్నటిది, ఇవ్వాల్టిది రేపు అడుగుతాను. లెక్కలు కూడా చేసి చూపించాలి'' అంది పాఠం చెప్పడం పూర్తిచేసిన సరస్వతి.

వాడు గబుక్కున, "మరేమోనండి మాస్టారూ, ఇవాళ మా అక్కయ్య, రాజేంద్రబావ సినిమాకి వెడతారుటండి'' అన్నాడు. పాఠం చెప్పించు కున్నంతసేపూ వాళ్ళతో, తనూ వెళ్ళటం ఎలాగా అన్నదే రాంబాబు ఆలోచన.

సరస్వతికి అతని మాటలకి నవ్వొచ్చింది. "ఈ పాఠాలన్నీ అప్పగించితే రేపు మనిద్దరం అదే సినిమాకి వెడదాం— సరేనా?'' అంది.

సరిగా అప్పుడే లోపలికి వస్తున్న రాజేంద్ర "రేపెందుకు. ఇవ్వాళే రండి మీరు కూడా—ఏరా టార్జాన్ సినిమాకి వస్తావా?'' అనడిగాడు.

"ఓ—మనం కూడా ఇవ్వాళే వెడదాం మాస్టారూ''

"నేను రానులే, నువ్వు వెళ్ళు'' అంది సరస్వతి లేచి నిలబడుతూ.

"అలాకాదు. మీరూ రావాలి—కంపెనీ సర దాగా ఉంటుంది'' అవకాశాన్ని జారవిడుచుకోవడం ఇష్టంలేదు రాజేంద్రకి.

సరస్వతికి ఈ సన్నివేశం వెగటు కలిగించింది. "నేను రాంబాబుని హోదార్చేందుకు మాత్రం అన్నాను ఆమాట!'' అంది.

"పోనీ, ఇప్పుడు మేమంతా అడుగుతున్నాంగా రాకూడదూ—మా అత్తయ్య కూడా వస్తుంది.''

మేకప్ పూర్తి చేసుకుని బయటపడిన సువర్చ లకి రాజేంద్ర మాటలు ఆశ్చర్యం కలిగించాయి. "అమ్మా! అమ్మ రావటం ఏమిటి బావా సినిమాకి. ..

రాజేంద్రలో సహనం నశించింది. "అదేనోయ్, అత్తయ్య వస్తేకాని సరస్వతిగారు రానన్నారు. అందుకని అత్తయ్య కూడా వస్తుంది.''

సరస్వతి తెల్లబోయింది.

సువర్చల మాత్రం "రండి సరస్వతీ—మీరూ వస్తారని అనుకోలేదు సుమీ! మా అమ్మని తయారు చేస్తాను'' అంటూ వెళ్ళిపోయింది లోపలికి.

కారు డ్రైవు చేస్తూ—

"స్టేట్సులో కార్ రేసెస్ జరుగుతాయత్తయ్యా చూచి తీరాలనుకో! అందులో కొంతమంది బొమి కెలు కూడా దొరక్కుండా పోతారు. అసలా రోడ్లే వేరు. ఆ ట్రాఫిక్కే వేరు'' అన్నాడు రాజేంద్ర.

బావ మాట్లాడుతున్న ప్రతిమాటని కళ్ళు ఇంతింత చేసుకుని వింటున్నారు సువర్చలా, రాంబాబు.

"... .సరస్వతిదేవిలాంటి తెలివి తేటలున్న వాళ్ళని, తప్పకుండా ఫారిన్ తీసుకుపోవాలత్తయ్యా— అప్పటికికాని వీరిలో మరుగుపడిన ప్రతిభ గుర్తిం చడం జరగదు.''

ఇలా హఠాత్తుగా తన ప్రసక్తి తెచ్చినందుకు బాధపడింది సరస్వతి. "ఏమిటి ఈయన ఉద్దేశం. వాళ్ళు ఏమయినా అనుకుంటారని కూడా ఆలో చించడేం?'' అని.

సుశీలమ్మగారు నవ్వేసి, "రేపు నీ పెళ్ళాన్ని తీసుకెళ్ళు— 'ఎలిజబెత్ టెయిలర్ని' చూస్తుందిట'' అంది

సినిమా హాల్లో సుశీలమ్మగారిపక్కన సరస్వతి కూర్చుంటే ఆమె పక్కన రాజేంద్రవచ్చి కూర్చుని తనకి రెండవ ప్రక్కన సువర్చలని కూర్చోమన్నాడు. సరస్వతికి ఏంచేయాలో తోచలేదు. లేచి సీటు మారుద్దామంటే అసభ్యంగా ఉంటుంది. పైగా అతనికి ఎటువంటి దురుద్దేశం లేదేమో? అని సమాధానపడి అలానే ముళ్ళమీద కూర్చున్నట్టు కూర్చుంది.

ఒకరు:—ఏమండీ! గతకొన్ని సంవత్సరాలనుండి బెంగచేత నా ఆరోగ్యం పాడైపోయిందండీ!

మరొకరు:—దేనికోసం బెం గండీ!

ఒకరు:—నా ఆరోగ్యంగురించే నండీ!

కె. రాధాకృష్ణమూర్తి (హైదరాబాదు)

సుశీలమ్మగారు కొడుకువేసే ప్రశ్నలతోటే, వాడు ఏడిచి మరాంచేసే చిరుతిండ్లు కొనటం తోటి సతమతమయిపోతోంది.

తన చేతిమీద రాజేంద్ర చేయివేసి మెల్లిగా నొక్క డంతో ఉలిక్కిపడి చేయి వెనక్కి తీసేసుకుంది సరస్వతి.

"ప్రతిదానికి మరీ అంత భయపడిపోతారేం'' అన్నాడు నవ్వుతూ రాజేంద్ర.

కొంచెం మందలిద్దామని అనుకుందిగాని అనవ సరంగా రభస చేసినట్లవుతుందని భయపడి వూరు కుంది సరస్వతి.

* * *

"ఇవ్వాళ తాడో పేడో తేల్చేయాలి'' అను కున్నాడు రాజేంద్ర రాంబాబు ప్రయివేటు చెప్పించు కునే గదిలో కూర్చుని.

పుస్తకాలు పుచ్చుకుని లోపలికి వచ్చిన రాంబాబు, "ఏంబావోయ్, నువ్వు మాస్టరమ్మగారిదగ్గర పాఠం చెప్పించుకుంటావా?'' అనడిగాడు ఆశ్చర్యంగా.

"అవునోయ్ టార్జాన్. ఇవ్వాళ నేను చెప్పించు కుంటానుగాని నువ్వు హాయిగా పడుకో. ఈ డబ్బు

పుచ్చుకుని మంచి మనుతార్గన్ కొనుక్కో'' అంటూ వాడినితోలేశాడు.

గదిలోకి అడుగుపెట్టిన సరస్వతి లోపలి రాజేం ద్రనిచూసి వెనకంజ వేయబోయింది.

"రండి. మీతో ఒక విషయం మాట్లాడాలి— అందుకే వెయిట్ చేస్తున్నాను. కూర్చోండి'' అన్నాడు రాజేంద్ర తాపీగా.

సరస్వతి వంగిటి పసిగట్టి బెరుగ్గా కూర్చుంది.

టేబుల్‌మీదఉన్న ట్రైన్‌పీస్‌వంక కాసేపు వింతంగాచూసి ప్రారంభించాడు రాజేంద్ర—

"నా కే విషయమయినాసరే— సూటిగా మాట్లా డటం అలవాటు. అలాగే ఇది కూడా చెపుతాను. మీరు మధ్యలో అడ్డు రావద్దని, నే చెప్పేదంతా పూర్తిగా విని మాట్లాడమని నా కోరిక'' అని కాసే పాగి, "నేను మిమ్మల్ని చూసిన రోజునుంచి మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మిమ్మల్ని మారేజి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాను'' అన్నాడు.

సరస్వతి కలవరపడిపోయింది. భయంగా చుట్టూ చూస్తూ, "క్షమించండి! నాకు అటువంటి.......'' మాట పూర్తి కానియ్యకుండానే అందుకున్నాడు రాజేంద్ర.

"మొదటే చెప్పాను మిమ్మల్ని పూర్తిగా విన మని. . . .ప్రేమించేందుకు నీకుగల అర్హత లేమిటి అని అడుగుతారేమో! చెబుతాను. 'ఫారిన్'లో 'డాక్టరేట్' తీసుకున్నాను. ఉద్యోగం తేలికగా వస్తుంది నాకు. స్థిర చరాస్తులన్నీ కలిపి పది, పది హేను లక్షలమధ్య ఉంటుంది మా ఆస్తి. నే నొక్కడినే సంతానం మా అమ్మకి. నాన్నగారు పోయారు. రూపం మీరు చూస్తున్నదే. ఇక నా అదృష్టాన్ని పరీక్షకి పెడుతున్నాను ఈ నిర్ణయం చెప్పండి'' అన్నాడు. . .

సరస్వతి మాట్లాడేలోగానే సువర్చల గబగబ వచ్చింది లోపలికి. "నిన్ను నాన్నగారు పిలుస్తున్నారు బావా'' అంది ఖంగారుగా.

ఒక సారి సరస్వతివంకచూసి అయిష్టంగానే బయ టికి వెళ్ళిపోయాడు రాజేంద్ర.

అతన్నలా పోనిచ్చి సువర్చల సరస్వతి చేతులు పుచ్చుకుని, "మా బావని నానుంచి వేరుచేయకు సరస్వతీ!'' అంది. సరస్వతి ఉలికిపడి సువర్చల ముఖంలోకి చూసింది.

ఆమె కండ్లు నీళ్ళతో నిండి ఉన్నాయి!

ఆ అమాయకురాలికి ఏం చెప్పాలో, ఏం చెబితే తన మనస్సు ఆ అమ్మాయికి తెలుస్తుందో అర్థం కాలేదు సరస్వతికి. "నీ కొచ్చిన భయమేమీలేదు సువర్చలా. మీ బావ అక్షరాలా నీవాడే!'' అని, ఇక నక్కడ ఉండలేక లేచి ఇవతలికి వచ్చేసింది.

ఎందుకింత అపార్థం చేసుకుంది సువర్చల తన్ని—అన్న ప్రశ్న ఆమెను వేధిస్తోంది. గబగబ అడుగులు వేసుకుంటూ వీధిలోకి రాబోయిన సరస్వ తిని గుమ్మంలో సుశీలమ్మగారు ఆపి, "నువ్వీఇంటికి ప్రయివేటు చెప్పేందుకు మాత్రం వస్తున్నావని గుర్తుంచుకో. ఈ ఇంటికి ఎంతో ఋణపడి ఉన్నా వని మర్చిపోకు'' అంది కటువుగా.

తల్లిలా భావించిన సుశీలమ్మగారి నోట ఇటు వంటి మాటలువిని ఒణికిపోయింది సరస్వతి—"మర్చి పోను పిన్నిగారూ, నా జీవితం ఒక దారిన నడిచేట్టు చేశారు—అందుకు సర్వదా కృతజ్ఞురాలిని. ఇక నుంచి మీకే భారం ఇవ్వను. మీరు అంగీకరిస్తే



పూవు మీ అదృష్టం చెప్పగలదు.

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదీన్నీ, మీ పరిష్కార దర్శనముగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ పరిపూర్ణ సిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా ఖర్చుపైన పంపబడును. మేము పంపిన ఫోకటు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP 13) Jullundur City.

స్థాపితం 1920

రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)

గోపాలపురం. తూ గో. జిల్లా

కుష్ఠు బొల్లి మేహవాద వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.

శాస్త్రీయము

ఆయుర్వేద ఔషధములు లభించును

→ కేటలాగు సలహా ఉచితము.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విశ్రాంతిగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా. హోమియోపతి చదువుకొని, గవర్న మెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APW) Jullundhar City.

కల్ కెమికోవారి

కాస్టొరాల్

ముచ్చటగా జుట్టు ముడుచుకోడానికి



కల్ కెమికోవారి కాస్టొరాల్‌ను రాసుకొని ఆమె జుట్టును ముడుచుకుంటే. ఎంత అందంగా కనుపిస్తున్నదో చూడండి.

కాస్టొరాల్ అనన్య సామాన్యమైన గుణాలు ఆమెకు తెలుసు. ప్రకృతి సహజమైన సువాసనలీనే నూనెలు ఇందులో వున్నందున జుట్టు ఒత్తుగా ఏపుగా పెరగడానికి ఇది దోహద మివ్వగలదు.




CAS 1/61-42 TE

ది కలకత్తా కెమికల్ కంపెని లిమిటెడ్, కలకత్తా - 29

సౌత్ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు - 1.

గృహములో వాడదగు సినిమా ప్రొజెక్టరుకు ఆర్డరు యివ్వండి



ఆనందదాయకమైన వినోద కాలక్షేపం, అద్భుతములు, సాహసములు సినిటోనే మా ప్రొజెక్టర్‌తో చూడవచ్చును. ఖర్చుతో గాని లేక ఏ.సి/డి.సి ఎలెక్ట్రిసిటీతో పని చేయించవచ్చును. 35 ఎం. ఎం. ఫిలింవాడవచ్చు. సినిమాహాలలో చిత్రములు తమంతటతామే వివిధ రంగులలో కదలుచుండును. ఖరీదు రు 15/-; 40' ఫిలిం & 4'×3' స్క్రీను & ఇన్ స్ట్రక్షన్ పుస్తకం ఉచితం పోస్టేజిరు 4-50 డీలక్స్ స్పెషల్ రు 25; 60' ఫిలిం, స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకము ఉచితం పోస్టేజి రు. 5/—పూర్తి తృప్తి లేనిచో డబ్బు వాపసు. కొద్దిస్టాకు వున్నది. నేడే ఆర్డరు పంపండి.

HollywoodCinemaCorpn(Regd) (WAM), 2194, Kalyanpura. Delhi-6.

వివశంవ

శలవు తీసుకుంటాను" అనేసి, తూలిపోతూ వెళ్ళి ఇంటికి కనబడిన రిక్షాలో కూలబడింది.

ఆమె హృదయంలో అగ్ని పర్వతాలు బగులుకుంటున్నాయి. మస్తిష్కంలో అణు బాంబులు పగులుతున్నాయి. . . .తల్లిలా ఆదరించిన సుశీలమ్మ గారు కూడా తన్ని అపార్థం చేసుకుంది. అసలీ ప్రపంచమే అంతా? ఒంటరిగాఉండే ఆడదానికి రక్షణ లేదా? . . . .అంతులేని గొలుసులా ఆలోచనలు, "ఇప్పుడు తనేం చేయాలి" అన్న దరిలేని సముద్రం వంటి ప్రశ్న ఆమెను ఎదుర్కొన్నాయి.

"ఎక్కడికి పోనీయమంటారమ్మా ?" అడిగాడు రిక్షావాడు.

"పబ్లిక్ గార్డెన్‌కి" అనాలోచితంగానే అనేసింది

వేళకానివేళ కావడాన గార్డెన్ పల్చగా దిగులుగా ఉన్నవాడి మనస్సులా ఉంది. అంతక్రితం ఒక తడవ కురిసిన వర్షానికి తడిసిన చెట్లు మధ్య మధ్య కన్నీరు కారుస్తున్నాయి.

వాటిమధ్య ఎంతసేపు కూర్చుందో ఆమెకే తెలియదు "క్షమించండి" అన్న మాటతో తలెత్తి చూసింది

రాజేంద్ర.

"మీరు నానుంచి అక్కడపడ్డ ఘర్షణ అంతా విన్నాను. నా లెవరో ఏదో అనుకుంటారని జీవితాన్ని పాడు చేసుకోవడం నాకు నచ్చదు. ఇందాక మీ సమాధానం వినలేకపోయాను. ఇప్పుడు చెవుతారా?" అనడిగాడు.

ఔను తనింక దాచి ప్రయోజనం లేకపోగా, అనవసరమయిన చిక్కులు ఉత్పన్న మవుతున్నాయి. ఒక దృఢ నిశ్చయానికి వచ్చిన దానిలా అంది—

"చూడండి రాజేంద్రగారూ, ఈ విషయంలో నా నిర్ణయం ఎటువంటిది అన్న విషయంకన్న ముఖ్యమయినది మరొకటుంది. నే నెవరినో ఈ ఊరురాని క్రితం నా చరిత్ర ఎటువంటిదో మీ కెవరికీ తెలియదు. తెలిసిననాడు నన్ను హీనంగా చూడవలసినంతటి తప్పు పనులు నే నేమీ చేయలేదు గాని "ఇటువంటి" కోరిక మాత్రం కోరరు."

రాజేంద్ర ఏమీ మాట్లాడలేదు.

"కొందరి జీవితాలు పడ్డించిన విస్తరిలా, పూలబాటమీదుగా సాగిపోతాయి. కాని మరికొందరు అందుకు భిన్నంగా పుడతారు. భగవంతుడి సృష్టిలోని వైవిధ్యం అదే! అలా ఉండకపోతే 'అదృష్టం' అన్న మాటకి అర్థం ఉండకపోయేది. నేను రెండవ కోవకి చెందిన దాన్ని.

పుట్టగానే తలితండ్రుల్ని పోగొట్టుకున్న నన్ను మామయ్య చేరదీశాడు. ఆయనకి చాలామంది పిల్లలు—ఉద్యోగం చిన్నగుమాస్తా. ఇక నే నెలా పెరిగానో ఊహించుకొండి. అలాగే వీలు చేసుకుని చదువుకున్నాను సాధారణంగా ఆస్థితిలోఉండే కుటుంబాల్లో లాగా నా వివాహం మావయ్యకి పెద్ద సమస్యేమీ కాకపోగా, ఆయనకున్న సమస్యల్ని కూడా తీర్చేదిగా పరిణమించింది.

వయస్సు మళ్ళిన ఒక లక్షాధికారిని స్థిరపరిచాడు మావయ్య. ఎవరితో చెప్పుకోను? నా జీవితం నాశనం చేయవద్దని ఏడుస్తే వినేదెవరు? . . . అంతా సక్రమంగా జరిగి నేనొక ఇంటిదాన్నయాను. నిజం చెప్పాలంటే నేను అంతవరకు సుఖపడిన రోజులవే. ఆయన లక్షాధికారి. సుఖమంటే ఎరగనిదాన్ని, డబ్బుని చూడనిదాన్ని నేను. అటువంటి దాన్ని నేను కొన్నాళ్ళు డబ్బు కొనిచ్చే సుఖాల్ని మాత్రం పుష్కలంగా అనుభవించాననే చెప్పాలి.

మావయ్య కుటుంబం కూడా రెండు పూటలా భోజనంచేసే వసతి ఏర్పరుచుకుంది. ఇలా ఉండగా హఠాత్తుగా గుండె జబ్బువలన ఆయన పోయారు. నాకు సంతానం లేకపోవటాన, ఆస్తి సంతటినీ దాయాదులు వశపరుచుకుని సంవత్సరానికి నాకు తిండికి, బట్టకి భరణం ఏర్పాటు చేశారు.

నేను మళ్ళీ మావయ్యగారింటికి చేరుకున్నాను. కాని ఆ వాతావరణం భరించలేకపోయాను. కొన్నాళ్ళపాటు సుఖం అనుభవించడం వలసిన నాకు అప్పటి పరిస్థితుల్లో వ్యత్యాసం కొట్టవచ్చినట్టు కనబడేది. ఇంట్లో ఆదరణ లేకపోవడం—ఒకవిధంగా, ఇవన్నీ నాలో తెగింపు నిచ్చాయి. చదువుకున్నదాన్ని—నా కాళ్ళమీద నేను బ్రతకలేనా? అనిపించింది. పైగా, పెళ్ళి ముచ్చట కూడా తీరిపోయింది.

అంతే—హైదరాబాదు వచ్చేశాను. ఇంతకీ నేను చెప్పవచ్చేది నేను వివాహితని—విధవను ఇంకా మీకు నన్ను చేసుకోవాలనే ఉందా?" సూటిగా అడిగింది.

మాట్లాడలేదు రాజేంద్ర.

పేలవంగా నవ్వింది సరస్వతి. "ఒద్దు రాజేంద్ర గారూ, అటువంటి నిర్ణయానికి రావద్దు మీరు. సువర్చల నాకు చెల్లెలు లాంటిది అమాయకురాలు. మిమ్మల్ని మనస్సులో దాచుకుని ఆరాధిస్తోంది. స్త్రీ ఆరాధించటం మొదలెడితే ఆ మగాడు ఎంతటి అదృష్టవంతుడో చెప్పలేం. మీరు నన్ను నిజంగా ప్రేమించినట్లయితే నాకోసమయినా సువర్చలని చేసుకోండి—మీరు కాదంటే సువర్చల బతకలేదు!" అంది ఆవేశంగా

ఆమె మాటలు రాజేంద్రని కదిలించేశాయి. విస్మరించిన కర్తవ్యం గుర్తుకు వచ్చిన వాడిలా, "మీ మాట తప్పక నెరవేరుస్తాను సరస్వతీ— మరి గుడ్‌బై" అంటూ గబగబ వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళినవైపుచూసి నిట్టూర్చి తేచి నిలబడింది—సరస్వతి తనీఊరువచ్చి సాధించిందేమిటి? మానవత్వంకల మనుష్యులతో పరిచయం ఏర్పరుచుకుని వారికి ఆత్మీయురాలినయానని తృప్తిపడింది ఇన్నాళ్ళు! కాని ఆమె కట్టుకున్న బంగారుమేడ కూలిపోయింది. తన విషయం పూర్తిగా తెలిసుండి కూడా తన కూతురు సుఖానికి అడ్డు రాబోతున్నదన్న తొందరలో సుశీలమ్మగారు తన్ని అపార్థం చేసుకుంది. సువర్చల తన బావని తననుంచి వేరు చేసేందుకు ప్రయత్నించిందని భ్రమసడింది. రాజేంద్ర తొందరపాటువలన ఆ ఇంటికీ తనకీ ఋణం తీరిపోయింది

మధుమూర్తి తన జీవితంలోంచి నిష్క్రమించాడు. ఇక మిగిలింది ప్రసాదరావు. అతని క్కూడా తన గతం తెలుస్తే అతనూ తన ముఖం చూడడు. మళ్ళీ తను ఏకాకి. 'నా' అన్నవాళ్ళులేని ఈ ఊళ్ళో, సహృదయంతో ప్రేమగా పలకరించే వారిని గోల్పోయిన తను ఉండి ప్రయోజనం ఏమిటి? ఏ లక్ష్యం సాధిద్దామని? గత జ్ఞాపకాల శృంఖలాలు అడుగడుగునా తన్ని, కృంగదీయవూ?

ఒక నిర్ణయానికివచ్చి గబగబ గదికి వెళ్ళింది. బట్టలుతీసి హోల్డాల్‌లో సర్దింది. కనబడిందల్లా పెట్టెలో కుక్కిపారేసింది. చివరికి పెట్టె తాళంవేసి బెడ్డింగుదాని మీద పెట్టింది.

అయిపోయింది. తనకీ ఈ గదికీ—ఈ ఊరికీ ఋణం తీరిపోయింది— ఎన్ని మధుర క్షణాలు గడిపింది ఇక్కడ. తన గత జీవితం, పడిన కష్టాలు అన్నీ మరిచిపోయేలా చేసింది ఈ వాతావరణం కొన్నాళ్ళపాటు. అయిపోయింది. మళ్ళీ జీవితంలో అంధకారం ఆరంభమయింది తనకిది. ఆత్మహత్య చేసుకునేపాటి ధైర్యం, శక్తి తనకిలేవు. ఈ విశాల విశ్వంలో ఎక్కడో—ఏ మూలో తన జీవితం ఇలా నిర్జీవంగా సాగిస్తూ ఉండాలిసిందే ఈ ఊరునుంచి మాత్రం తన పాత్రని నిష్క్రమింపజేస్తుంది!

ఇంటావిడ దగ్గర శలవు తీసుకుందామని బయటికి రాబోయింది సరస్వతి

గుమ్మంలో ప్రసాదరావు నిలబడి ఉన్నాడు!

"రాజేంద్ర ద్వారా కొంత విన్నాను. . . నేను అనుకున్నంతా చేస్తున్నారన్నమాట" అన్నాడు నిండుగా నవ్వుతూ.

తెల్లబోయింది సరస్వతి.

"ఎందాకా ప్రయాణం?" అడిగాడు.

"నిర్ణయించుకోలేదింకా" ముభావంగా అంది.

"అంతకాడికి బయలుదేరడం దేనికో?" నవ్వాడు.

ఇక లాభంలేదు—ఆయనకి కూడా తన గత చరిత్ర తెలియపర్చి మరీ పోవాలి. అప్పటికిగాని తన మనస్సుకి శాంతి ఉండదు.

"ప్రసాదరావుగారూ, ఇన్నాళ్ళు మిమ్మల్ని మోసం చేశాను. నా గత చరిత్ర మీకు చెప్పకుండా దాచాను..."

"నే నెప్పుడూ అడగలేదే!"

"అందుకేఇప్పుడు చెప్పవలసిన సమయంవచ్చింది!"

"చెప్పక్కర్లేదు—నాకంతా తెలుసు!" అన్నాడు తాపీగా ప్రసాదరావు. . . . "మీది గుంటూరు కదూ!"

అదిరిపోయింది సరస్వతి.

"మీకు ఇదివరకే పెండ్లయిందని!"

ఒకడుగు వెనక్కి వేసింది.

"ఆయన పోయాడు కూడా!"

ముఖాన్ని చేతులతో కప్పుకుని, "అవును—నేను విధవని. నన్ను పోనీయండి" అంటూ అతని పక్కనుంచి బయటకు పోబోయింది.

ఆమె భుజాలు రెండు చేతులతో పట్టుకుని ఆపి, ఆమె ముఖంలోకి చూసి నవ్వుతూ, "నీ ముఖాన 'విధవ' అని రాసిలేదే" అన్నాడు

"అంటే!" తెల్లబోతూ అడిగింది.


"నే నున్నంతకాలం నువ్వు సుమంగళివే సరస్వతీ—నీకు అభ్యంతరం లేకపోతే నువ్వు నా దానివి కావడం కన్న ఈ జన్మకి నేను కోరే దింకేమీలేదు" అన్నాడు ఆవేశంగా.

ఆశ్చర్యంతో అతని ముఖంలోకి చూసింది సరస్వతి

"అవును సరస్వతీ, అన్నీ తెలుసుకున్నాకే ఈ నిర్ణయానికి వచ్చాను నాతో అదృష్టం కలిగిస్తావా?"

★





కవిసార్వభౌముడు

17–వ పేజీ తరువాయి

చంద్రభూషక్రియాశక్తి ప్రమథ గణాధిపుడగు శ్రీ మహాగణాధిపతివలె ప్రకాశించెను. పూజ చేయుచున్న శ్రీ దేవి శ్రీనాథులు శ్రద్ధాభక్తులు రూపు దాల్చినట్లును, లక్ష్మీనారాయణులే అక్కడ కూర్చుండి మహేశ్వరపూజ కావించుచున్నట్లును పొడగట్టిరి. బ్రహ్మస్థాన మలంకరించిన సుబ్రహ్మణ్యశ్రౌతి సమస్త వైదిక కర్మ కలాపము జిహ్వాగ్రమందున్న కేవల చతుర్ముఖుడుగా భాసించెను వేలజనము కూడియున్న యీ మహాసభ నిశ్చల నీరవముగానుండి సర్వాత్మనా పూజలో నిల్గొనుచుండెను మంత్రపుష్పసమయమునగాని, అందరికిని ఈ లోకములోనున్న భావము రాలేదు.

ఆ మహాజన మంతటికి పుష్పాక్షతలు పంచిపెట్టిరి. వేదవిదులు ఏకకంఠముతో మంత్రపుష్ప మంత్రములు పఠించుచుండగా, ఈ నగరమునకు శ్రీవిద్యానగరమని శ్రీవిద్యారణ్యగురుస్వాములు కావించిన నామకరణము సార్థకమను నిశ్చయభావము కలిగినది.

శ్రీపాద పూజావసానమున తీర్థరాజపూజ జరిగినది. శ్రీపాదతీర్థమును శ్రీ గురువులు ముందు శ్రీనాథునకును, పిమ్మట శ్రీ దేవికిని ఇచ్చి తర్వాత సుబ్రహ్మణ్యశ్రౌతికిని చంద్రభూషక్రియాశక్తికిని ప్రసాదించిరి. అప్పుడు శ్రీ గురువుల అనుగ్రహదృష్టి పోతన దుగ్గనలపై ప్రసరించినది వారు ముందు పోతనకును, తర్వాత దుగ్గనకును ఆజ్ఞ చేసి పాదోదక మొసంగిరి. అప్పుడా యిద్దరు బ్రహ్మచారుల ముఖములు ఆనందముతో వికసించి బాలసూర్యప్రభలను తలపింపగా చూపరులు ముగ్ధులైరి. భక్తుల కందరకు శ్రీ గురుపాదోదకము ప్రసాదించిరి.

భిక్షాసమయమున శ్రీ గురువులకు శ్రీదేవి వడ్డన చేసెను. శ్రీనాథుడు హస్తోదక మొసంగెను. భిక్షాంతమున శ్రీ పీఠాధిపతులు తాంబూలము సేవించుచుండ, నా దంపతులు వందన మాచరించిరి. శ్రీ గురువులు నారాయణస్మరణ చేయుచు "మేము ఆశ్రమస్వీకారము చేసిన తర్వాత ఇంత ఆప్యాయముగా భిక్ష చేసినది అరుదు శ్రీనాథభట్టా, నీవాంఛ సిద్ధింపగలదు!" అని తమపైనున్న పట్టుశాటిని శ్రీనాథుని కంఠసీమ నలంకరించిరి అంతటవారు శ్రీదేవివంక తిరిగి "అమ్మాయీ, నీ పేరు శ్రీదేవికాదూ, మీకు శీఘ్రముగా మన్మథమూర్తి ఉదయింపగలడు. ఈ ఫలము గ్రహింపుము" అని పచ్చగా పండిన చూతఫలమును గ్రహింపగా, నామె మహాప్రసాదమని లజ్జావనతవదనయై స్వీకరించెను.

ఆ పిమ్మట మహావైభవముగా వనసమారాధన నియమముతో బ్రాహ్మణ సంతర్పణమును చాతుర్వర్ణ్య భక్తజన సంతర్పణమును జరిగినవి. ఆనాటి పూజావైభవము భోజనసంతర్పణము నభూతో నభవిష్యతి యని శ్రీ విద్యానగరమం దంతటను మారుమ్రోగెను.

తర్వాత రెండురోజులకే లింగన సోమయాజి అతిరాత్రసంకల్పము జరుగనున్నదని శ్రీనాథాదులకు తెలియవచ్చినది. అంతవరకు వారి కెవ్వరికీ లింగన సోమయాజిని చూచివచ్చుటకు తీరిక కాలేదు. శ్రీనాథాదులకు యజ్ఞమునకు రమ్మని యాహ్వానము రాలేదు. యజ్ఞశాలకు వెళ్ళుటా, మానుటా యను మీమాంసలోపడి శ్రీనాథుడు మిత్రులతో నాలోచించెను.

"మనకు లింగనసోమయాజులతో పరిచయము లేదు నూతనాగంతుకులము. ఆహ్వానములు పంపినను మన కందజేయుటలో పొరపాటు జరిగియుండవచ్చును. వెళ్ళుదమా, వద్దా?" అని యాత డడిగెను.

"మన మిప్పుడు క్రొత్తవారమా? పిలువని పేరంటమునకు పోరాదు" అని సుబ్రహ్మణ్య శ్రౌతి నిర్ధారించెను. దానిని నృసింహభట్టు అనుమోదించెను. "మహా ప్రఖ్యాతిగల ఈ సోమయాజి అతిరాత్రవైభవము చూడవలెనని ఉత్కంఠ కలదు. అయినను పిలువనిది వెళ్ళుట మనబోంట్లకు గౌరవముకాదు" అని తక్కిన విద్వాంసులనిరి.

విద్యానగరము వచ్చినప్పటినుండి ఈ యజ్ఞమునుగూర్చి అందరు గొప్పగా జెప్పుకొనుచుండుట పోతన చెవుల బడినది. ఆతనికి వెళ్ళిచూడవలెనని ఉబలాటముగా నున్నది. పెద్దల యాలోచన విని తన వేడుక భంగముకానున్నదను నైరాశ్యముచే కలిగిన సాహసముతో నాత డిట్లనెను.

"అనాహూతులైనను, యజ్ఞము చూచిరావలెనని పెద్దలందురుగదా! పిలుపు రాలేదని సంకోచమేల? అక్కడ మన విశిష్టత ప్రదర్శించు నవకాశము కలుగవచ్చును."

సాధారణముగా వినయము వదలని పోతన పలికిన ఈ సాహసవచనముల కందరు విస్మితులైరి. వారందరికి వెళ్ళవలెనను ఉబలాట ముండనేయున్నది. అందుచే "బాలాదపి సుభాషితమ్"అనుచు ఒకరొకరే వెళ్ళుటకే మొగ్గుచూపిరి. శ్రీనాథుడు ప్రీతితో పోతనను తన బాహువులతో పొదివి, శిరస్సు, కపోలములు, గడ్డమును దువ్వి పుణుకుచు, "నీది సహజ పాండిత్యమురా, అవతారమూర్తివి" అనెను.

అప్పటినుండి పోతనకు సహజపాండిత్యనామము నిలిచిపోయినది. ముఖ్యముగా దుగ్గన పరిహాసమునకేమి, ప్రేమతోనేమి, యాతని తరచుగా సహజ పాండిత్యా అని సంబోధింప నారంభించెను.

*   *   *

లింగన సోమయాజి యజ్ఞవాటిక వారి విడిదికి సమీపముననే తుంగభద్రాతీరమున గలదు. శ్రీనాథబృంద మాయుదయమున సంధ్యోపాసనాది నిత్యకర్మ కలాపము శీఘ్రముగా ముగించుకొని సిద్ధమయ్యెను. వారందరు వేదవిదుల శుద్ధ శ్రోత్రియ వేషములతో ఎట్టి పటాటోపము లేకుండ యజ్ఞవాటము చేరిరి.

ఆ అతిరాత్రమునకు ప్రాగ్వంశమును యజ్ఞాయతనమును బహు విశాలముగా నిర్మించిరి. ప్రాగ్వంశములో యజమాని లింగన సోమయాజియు సోమిదేవియు ఋత్విక్కులును గాక, కొలదిమంది శ్రోత్రియులే ఉపవిష్టులైయుండిరి. ప్రాగ్వంశమునకు ఒక ప్రక్కనున్న పెద్దపందిరిలో శ్రీ విద్యానగరములోని మహామాత్యులు సామంత దండనాథులు కూర్చుండిరి. క్రొత్తవారింకను వచ్చుచుండిరి. రెండవప్రక్కనున్న పందిరిలోనికి వేదవిదులు పండితులు చేరుచుండిరి. సుబ్రహ్మణ్యశ్రౌతిని అగ్రభాగమున నుంచుకొని శ్రీనాథాదులు ఆ పందిరిలో నొకచో గూర్చుండిరి. ఋత్విక్కులలో సదస్యుడుగా నుండుటకు నిర్దిష్టుడైన శ్రౌతి సుబ్రహ్మణ్యశ్రౌతిని గుర్తించి ఆదరముతో ప్రాగ్వంశములోనికి రమ్మని యాహ్వానించెను. పందిళ్ళు వచ్చుచున్న జనములతో సందడిగా నుండెను.

ఇంతలో అరుణగిరినాథుడు డిండిమాడంబరముతో యథాప్రకారముగావచ్చి రాజోద్యోగులున్న పందిరిలో నాసన మలంకరించెను. ఆతనికి శ్రీనాథు డెట్లుండునో చూడవలెనను కోరిక కలిగినది. ఆతడుద్యోగి వేషముతో నగర సంచారము చేసియుండెనని విన్నందున, ఉద్యోగులతో తానున్న పందిరిలో క్రొత్తవారి ముఖములకై కలయజూచెను. అక్కడ నందరు నతనికి పరిచితులే కనబడిరి. ఇతరులను అడుగుట తన బెట్టుసరికి లోపమనిపించినది.

ఆవల శ్రీనాథుడు డిండిమునివైఖరి తీక్ష్ణముగా క్రీగంట పరీక్షించుచు, ప్రక్కనున్న దుగ్గన, పోతనలకు యజ్ఞశాలా విశేషములు వర్ణించుచుండెను.

సంకల్ప ముహూర్తమునకు ఐదుగడియల వ్యవధానమున్నందున నందరు ఇష్టాగోష్ఠులు సలుపుచుండిరి. శ్రీనాథుని వివరణము వినుచున్నపోతన ఆకస్మికముగా పరధ్యానములోపడి, "ఇప్పుడు యజ్ఞశాలాప్రదక్షిణము చేయించినచో అరుణగిరినాథులు డిండిమనాదముతోడనే ఊరేగుదురు కాబోలు" అనెను. శ్రీనాథునకు మెరపు మెరసినట్లు ఊహ స్ఫురించి సుబ్రహ్మణ్యశ్రౌతిని రమ్మని కనుసన్న చేసెను. ఆతనితో రహస్యముగా, ఈ వ్యవధానములో యజ్ఞపురుషస్వరూపమైన యజ్ఞశాలకు ప్రదక్షిణము చేయింపుమని సూచనచేసి ప్రాగ్వంశములోనికి పంపెను.

ఆ శ్రౌతి సదస్యునితో, "సంకల్పము చేయుటకు చాల వ్యవధి యున్నదిగదా! వృధాగా ఇట్లు లోకాభి రామాయణముతో కాలక్షేపము చేయుటకంటె యజ్ఞపురుషుని ప్రత్యక్ష స్వరూపమగు ఈ యజ్ఞశాలకు స్వస్తివాచన పురస్సరముగా మనమందరము ప్రదక్షిణించుట బాగుండదా? మా ఆంధ్రదేశములో నిట్లు చేయుట ఆచారము" అనెను. ఆ మాటలు సదస్యునికి ప్రక్కనేయుండి విన్న ఉపద్రష్టకు నచ్చినవి. వా రిద్దరిని ఋత్విక్కులలో విశేష గౌరవ స్థానములు. వారు లింగన సోమయాజికి చెప్పిరి. పూజ్యుడగు సోమయాజి బాగున్నదనెను. యజమానియు సదస్యుడును ఉపద్రష్టయు అధ్వర్యుడు హోతలు ఉద్గాతలు ఉపగాతలుస్వస్తివాచనపురస్సరముగా యజ్ఞశాలా ప్రదక్షిణమునకు బయలుదేరిరి. సుబ్రహ్మణ్యశ్రౌతియు కొందరితర శ్రౌతులును వెంట నడిచిరి. అది చూచి ప్రక్కపందిరిలోని ప్రధాని మొదలగు గొప్ప యుద్యోగులందరు చేతులు జోడించి, తమ తమ గౌరవ లాంఛనములన్నియు వదలి, వినీతులై అనుగమించుచుండిరి. "ఎక్కడను చూడని ఈ క్రొత్త ఆచారమేమిటి!" అని చిరాకుతో పలుకుచునే, అరుణగిరినాథుడును బయలుదేరక తప్పలేదు.

ఆత డిట్లు లేచి అడుగువేయుటయే వ్యవధానముగా అనుచరులు డిండిమతాండవ మారంభించి బయలుదేరుచుండిరి. అది చూచి కరసంజ్ఞతో డిండిమతాండవ మాపించి ముకుళితహస్తుడై మహామంత్రుల ననుసరించి యజ్ఞశాలాప్రదక్షిణము సాగించెను.

పోతన పొంగిపోవుచు, "డిండిమ తాండవ మాగిపోయినది" అని శ్రీనాథుని చెవిలో నూదెను. శ్రీనాథుడు చిరునవ్వుతో యథాపూర్వముగా యజ్ఞశాలావర్ణనము చేయసాగెను.

ప్రదక్షిణము చేసివచ్చి అందరు యథాస్థానములలో నుపవిష్టులైరి. ఆవల కాలజ్ఞుడు ఘటికాయంత్రమువంకను, ఎండలో పాతినకఱ్ఱ ఛాయ వంకను చూచుచుండెను

లింగనసోమయాజి కర్ణాటకుడగుటచే, నిర్ణీతులైన ఋత్విక్కులు ముప్పాతిక మువ్వీసము కర్ణాటదేశీయులే యైయుండిరి. ఆ నగరములో గొప్ప ద్రావిడశ్రౌతులు కలరు. వారు తమకు ఋత్విగ్గౌరవము నొసంగలేదను నసూయతో, యజ్ఞములో ఎక్కడ ఏలోపము జరుగునా, ఎప్పుడు దోషోద్ఘాటనము చేయుదుమా యని వేయి కన్నులతో కనిపెట్టి కాచుకొని శ్రోత్రియులున్న పందిరిలో ముందుభాగమున నొకచో చేరియుండిరి. చూచుటకు వచ్చిన కర్ణాటశ్రౌతు లింకొకచోటను, మహారాష్ట్ర లింకొకయెడను గూర్చుండిరి. స్థానికు

తండ్రి :- (కొడుకును మందలిస్తూ) ఒరే అబ్బాయీ! ఆరోజుకారోజు చెడిపోతున్నావ్. ఇక్కడనుంచి నీవు సినిమాలు చూడడం మానేస్తేనే బాగుపడతావ్.

కొడుకు.-నాన్నా! నా బాగు కోరే వాడవయితే నన్ను సినిమాలు చూడనియ్యి.

తండ్రి:-ఓరి బ్రహ్మచారి పీనుగా! సినిమాలుచూస్తే బాగుపడతార్రా?

కొడుకు:-అవున్నాన్నా బ్రహ్మచారి పీనుగులకు సినిమాలు చూస్తేనేగాని మనశ్శాంతి ఉండదు. మనశ్శాంతి లేకపోతే అనేక చెడుమార్గాలు అవలంబిస్తారు. అందుకని నన్ను ఈలాగే చూడనియ్యి అన్నాడు.

వై. సూరిబాబు.

కైన యాంధ్రశ్రోతలు ప్రాముఖ్యములేక కర్ణాటులలో గలసియుండిరి.

అవల కాలజ్ఞుడు సంకల్పసమయమైనదని సూచించు ఘంటానాదము చేసెను. ప్రాగ్వంశములో లింగనసోమయాజి ఋత్విక్సహాయముతో సంకల్ప మారంభించెను. సంకల్పము సాగుచున్నది. అందులో 'షోడశిగ్రహ (ఒకానొక యజ్ఞ పాత్ర పేరు.) అనుమాట యజమాని ఉచ్చరించెను.

వెంటనే ఒక్కపెట్టున ద్రావిడశ్రోతలలో నుండి 'ఆగండి, ఆగండి!' అను కేకలు వినవచ్చెను. సంకల్ప మాగినది. "మే మందరమూ చూస్తూ ఉండగానే సంకల్పములోనే లోపము చేస్తారా! 'నాతిరాత్రే షోడశినం గృహ్ణాతి' అని ప్రత్యక్షముగా శ్రుతినిషేధ ముండగా, షోడశిని గ్రహిస్తారా!" అనుచు, కోపముతో ఎఱ్ఱవడిన ముఖములతో పెద్దగా కేకలు వేయసాగిరి.

ఆ సమీపముననేయున్న కర్ణాటశ్రోతలు కల్పించుకొని పెద్దగొంతులతో, "ఏమి టీయాగడము! 'అతిరాత్రే షోడశినం గృహ్ణాతి' అని ప్రత్యక్షశ్రుతి విధించుచుండగా, ఏమి టీయజ్ఞభంగము చేయుట, శాస్త్రములవలె, తెలియనివాళ్ళు పూరుకోక" అని కేకలువేసిరి.

మరల ద్రావిడులు "ఆగడము మీదా, మాదా? లోపము ఆ లింగనసోమయాజి శ్రద్ధగా అతిరాత్ర క్రతువు సంకల్పిస్తూఉంటే అడుగులోనే హంస పాదు పెట్టిస్తారా? మేము చూస్తూ, చూస్తూ సహించగలమా! విధివాక్యముకంటె నిషేధ వచనము బలవత్తరమని తెలియని మూర్ఖులతో పని ఏమిటి! కావేరీతీరములో తామ్రపర్ణీ తీరములో ఎన్నెన్ని అతిరాత్రములు చూచాము, ఎన్ని చేయించాము! భగవత్స్వరూపులగు శ్రీ విద్యారణ్యపూజ్యపాదులు మెట్టిన ఈ పావన తుంగాతీరములో ఇంత ఉద్వృత్తికి సాహసింతురా?" అని గర్జించిరి.

కర్ణాట శ్రోతలు "మేమును పరశ్శతముగా అతిరాత్రములు చేయించినవాళ్ళమూ, చూచినవాళ్ళమే. అన్నింట షోడశిగ్రహము గ్రహించియే చేసినారు. కావలెనంటే ఈ మహారాష్ట్రుల నడగండి" అని అరచిరి.

మహారాష్ట్రశ్రోతలు జంకుచు, "కొన్ని యెడల మాదేశములో గ్రహిస్తున్నారు. కొన్ని యెడల గ్రహించుటలేదు" అని తప్పించుకొన జూచిరి.

ద్రావిడశ్రోతలు 'నిషేధవచనములను ధిక్కరించు నాచారము నిషిద్ధాచారము' అని హుంకరించిరి.

లింగనసోమయాజి సంకల్పమాపి పెద్దల నిర్ణయమున కెదురుచూచుచుండెను.

ఋత్విక్కులిద్దరు తత్తరముతో పరువున కరుణగిరినాథులకడ కరిగి, తమరు నిర్ణయమేదో సెలవిత్తురా?' అని వేడుకొనిరి.

"మేము పంచగౌడులలోనివారము గదా! ద్రావిడులు చేయుచున్న ఈ యజ్ఞములో మా గౌడాచారములు ఎట్లు అన్వయింపగలము!" అని ఆయన బిగ్గరగా పలికి తప్పించుకొనెను.

సదస్యునికేమియు తోపక సుబ్రహ్మణ్యశ్రోతి వంక జూచెను. "ఇట్టి చిక్కులు వచ్చినప్పుడు సరి

కవిసార్వభౌముడు

యైన దారిచూపగలవాడు, నే నెరిగినంతవరకు శ్రీనాథభట్టు ఒక్కడే! దైవవశాత్తుగా వాత డిక్కడే యున్నాడు" అని యాతడు శ్రీనాథుని జూపెను. శ్రీనాథుడు ఈ వివాదమేమియు పట్టనివానివలె పరధ్యానముగా నేదో యాలోచించుచుండెను.

సదస్యుడును, సోమయాజియు తలలెత్తి శ్రీనాథునివంక జూచిరి. నీరుకావి వస్త్రములు ధరించి యాతడు సామాన్యుడుగా కనిపించెను. వలుబడి యైదేండ్లయిన నిండినట్లు లేవు. ఇంత చిన్నవాడు వృద్ధవిద్వాంసులకు కలిగిన చిక్కుమీర్పగలడని వారికి తోచినది. వారిద్దరు మూతి విరిచి యేమియు పలుకకుండిరి.

పందిటిలో విద్వద్వివాదము కోలాహలమై చెవులు దిబ్బెళ్ళకట్టించుచుండెను. మరి మరి సుబ్రహ్మణ్యశ్రోతి శ్రీనాథుని యతిశయము చెప్పు

ఉద్యోగి:--(మరొకనితో) ఏమండీ! మీకు ఈ సారి కుమారుడా లేక కూతురా!

రెండవ ఉద్యోగి:-అదేమిటండోయి! అసలు నా భార్య గర్భిణితో వుండందే? అయినా మీకెవరు చెప్పారంటి!

మొదటి ఉద్యోగి:-అదే! మీ అప్లికేషను ఆఫీసులో చూచానులే! భార్య ప్రసవించేరోజులు టి. ఏ. బిల్లులు త్వరగా ప్యాస్ చేయమని కోరారుగా.!

కొల్లా వెంకటేశ్వరరావు (పెదకూరపాడు)

చుండుటచే, విధిలేక సదస్యుడు లేచివచ్చి శ్రీనాథుని ప్రాగ్వంశములోనికి గొంపోయి యజమానియెదుట నిలిపెను. సోమయాజిపక్షమున ఋత్విక్కు లాతని ఈ చిక్కు తీర్పుమని యర్థించిరి.

శ్రీనాథుడు నిలువున నిలుచుండి తన పై యుత్తరీయము నడుముకు చుట్టెను. వెలుతురులో నిప్పు డాతడు కట్టియున్న నీరుకావి పట్టు పుట్టములు ఆతని దేహచ్ఛాయలో కలసిపోయి అపూర్వ శోభ చేకూర్చెను. ఆతడు యజమానికిని ఋత్విక్కులకును, సభ్యులకును నమస్కరించి గొంతు సవరించుకొనుచు సకిలించెను. ఆతని ధీర వైఖరికి విస్మితమై యజ్ఞశాల నిశ్శబ్దమయ్యెను. ఆత డిట్లు నిర్ణయమొనరించెను.

"ఇందరు మహాశ్రోతలున్న ఈ యతిరాత్రము దర్శించు భాగ్యముచే నేను ధన్యుడనైతిని! ఇందరు పెద్దలును యజ్ఞపురుషునియందలి భక్తిచేతను శ్రుతివాక్యములయందుగల ప్రమాణబుద్ధిచేతనే పలుకుచున్నారు. ఈ ద్రావిడశ్రోతలు చెప్పునది యదార్థము. కర్ణాటశ్రోతలదియు యథార్థమే. రెండుశ్రుతులును ఉన్నవి. ఇట్టి పెద్దల వివాదము తీర్పుటకే భగవాన్ గౌతములు 'తుల్యబల విరోధే వికల్పః' అని సూత్రించియున్నారు. ఇక్కడ సమానబలముగల రెండు శ్రుతివాక్యములకు విరోధము వచ్చినందున వైకల్పికమైనది. అందువలననే ద్రవిడదేశములో షోడశిని గ్రహించుట లేదు. కర్ణాటులు గ్రహించుచున్నారు. మహారాష్ట్రులు మా ఆంధ్రులవలెనే కొన్నిచోట్ల గ్రహించుట, కొన్నిచోట్ల గ్రహింపకుండుట ఆచారముగా నున్నది. అన్నియు సదాచారములే. నిషేధవాక్యములు వ్యాకరణశాస్త్రములో బలవత్తరములుగాని, అది ధర్మశాస్త్రమునకు అన్వయింపదు—షోడశిని గ్రహించుటయు ఒప్పే! గ్రహింపకుండుటయు ఒప్పే!—"

అంతవరకు వివదించుచున్న శ్రోతలందరికి కన్నులు విప్పినట్లయినది. అందరు తృప్తిపడిరి. వివాద మడగినది. శ్రీనాథు డింకను ఇట్లనెను.

"ఇందుచే ఏమి చేసినను ఒప్పే. ఐనను కర్ణాటులైన వీరు కర్ణాటదేశాచార మవలంబించుట యుక్తము. అంతేకాక, యజమాని షోడశీ నామోచ్చారణము చేసినాడు. గ్రహింపనిపక్షమువారు ఆనామ ముచ్చరింపరుగదా! యజమానినోట ఆ శబ్దము వచ్చినందున ఈ అతిరాత్రములో విధిగా షోడశిగ్రహగ్రహణము చేయవలెను."


ఇట్లు ముగించి మరల సందరకు నమస్కరించి ఆతడు పందిరిలో స్వస్థానమునకుబోయి కూర్చుండెను. సంకల్పము నిర్విఘ్నముగా పరిసమాప్తి నొందినది. అపైన కర్మ కలాపము లారంభింప బోవుచు సోమయాజి శ్రీనాథుని సాదరముతో ప్రాగ్వంశములోనికి బిలిచి, "నాయనా, యజ్ఞపురుషుడు నీకు కామితార్థములు ప్రసాదింపగలడు. ఈ క్రతువు పూర్తియగునంతవరకు ఈశాల విడిచి పోవ వీలులేదు. సదస్యులు ఉపద్రష్టతోపాటు నీవును సర్వద్రష్టవైయుండి నన్ను ధన్యుని జేయవలె" ననెను. శ్రీనాథుడు సమ్మతి సూచకముగా నోంకార మొనర్చెను.

ఆవల డిండిమభట్టుకు ఇప్పుడు శ్రీనాథు డెవరో తెలిసినది. విద్వత్తు ఎట్లున్నను యుక్తిశాలిగా నున్నాడనుకొనుచు, కొంత సేపటికి డిండిమ తాండవపురస్సరముగా నిజ గృహోన్ముఖుడయ్యెను.

ఆ యతిరాత్రము జరిగిన పండ్రెండు రోజులును శ్రీనాథుడు సుబ్రహ్మణ్యశ్రోతితో ఎక్కువ భాగము ప్రాగ్వంశములోనే గడపెను. ఎవరికి ఎప్పుడు ఎట్టి సందేహము కలిగినను శ్రీనాథు నడిగి యాతడు చెప్పినట్లు నడచుకొనుచుండిరి. అతిరాత్రప్రయోగ మాతనికి కరతలామలకముగా నున్నదని విద్వాంసులు గ్రహించిరి.

అవభృథస్నానానంతరమున లింగనచయనులు శ్రీనాథుని కౌగిలించుకొని దుశ్శాలువలుకప్పి నిర్ణీత దక్షిణ యొసగెను. శ్రీనాథుడది యలవోకగా గ్రహించి దానికి చతుర్గుణితముగా సువర్ణములు యజ్ఞభిక్షగా — ఇప్పుడు ఈ క్రతువు చేయుటచే చయనులైన—లింగనచయనుల కర్పించెను.

(సశేషం)



జగపతి వారి 'ఆరాధన'లో సావిత్రి.

కలల అలలపై తేలెను
మనసు మల్లెపూవులే !
ఎగిరిపోదునో తెలియా
దివే ఇక నేనై

అవధులుదాటిన ఆనందంతో భూలోకపు పరిధులు దాటి బకావళి తన ప్రియుని ఎక్కడెక్కడో కలుసుకుంది అతడు కనుపించగానే ఆమె



సినీ విహారం

10-వ పేజీ తరువాయి

ఆటపాటలతో అతనిని గిలిగింతలుపెట్టి అతని నుంచి చక్కిలిగింతలు పుచ్చుకుంది.

ఆమె :
బింకమాడు జవరాలిని
చిలిపిగ చూసే వెందుకు ?

అతడు :
తలపే తెలియని కొంగున
ఒడలు దాచుకున్నందుకు.

ఆమె :
చూపుతోనే హృదయమిలా
ఝుమ్మనిపించే వెందుకు ?

అతడు :
విరిసీ విరియని పరువము
మరులు గొలుపుతున్నందుకు.

ఆమె :
సడిసవ్వడి వినిపించని
నడిరాతిరి ఏమన్నది ?

అతడు :
జవరాలిని చెలికానిని
జంటగూడి రమ్మన్నది.

ఆమె :
విరజాజులు పరిమళించు
విరులపాన్పు ఏమన్నది ?

అతడు :
అగుపించని ఆనందం
బిగికౌగిట కలదన్నది.

చిత్రోత్సవ సందర్భంలో వచ్చిన విదేశీ ప్రతినిధులకు విమానాశ్రయంలో శ్రీ నాగిరెడ్డి స్వాగతం.

కన్నెవలపుల కోలరూపం సి. నారాయణరెడ్డి రాజాలుగా ఈ పాటలో అందించినట్లే నిర్మాతలు స్వరంతో, బొమ్మల ఆధారంతో మనోజ్ఞమైన రూపాన్ని తెరకు అందించారు. ఈ పాటలోని ప్రేయసీ ప్రియులుగా ఎన్. టి. రామారావు, నూతన నటి నాగరత్నం ఆ పాత్రల భావాలతో తాదాత్మ్యం పొంది నటించారు. ప్లేబాక్‌తార జానకి తన ఉచ్ఛైస్వరంలోని మాధుర్యాన్ని, ఘంటసాల తన మృదువైన కంఠస్వరాన్ని ఈ పాటకు అందించి జీవంపోశారు. ఈచిత్రానికి నిర్మాత త్రివిక్రమ రావు; కామెరా రవికాంత్ నగాయిచ్, అసోసియేట్ డైరెక్టర్ : జయరావు.

రాజాపై సరోజ మోహం

ఆరోజు సరోజ తన స్నేహితురాలు పద్మ ఇంటికి చిన్నపనిమీద వెళ్ళి సంబరంగా ఇంటికి చక్కావచ్చింది. ఆమె ఆనందానికి కారకుడు పద్మ అన్నయ్య రాజా. రాజా ఆరోజున సరోజఎదుట తలనొప్పి నటించి, ఆమెచే సేవ చేయించుకుని సరస మాడాడు. మరి సరోజలో మోహం చిగురించ కుండా ఉంటుందా ?

పెదవులమీద పాటతోనే ఆమె ఇంటికి వచ్చింది చక్కని, చల్లని చంద్రబింబం చూసింది, దాగిన అనురాగాలు రాగంలో పడ్డాయి. మెల్లగా, మెత్తగా పాడుకొని అనిర్వచనీయమైన ఆనందం అనుభవిస్తోంది.

పన్నగ వీచే చల్లగాలికి
కనులుమూసినా కలలాయె
తెల్లని వెన్నెల పానుపుపై ఆ
కలలో వింతలు కననాయె
అవి తలచిన ఏమో సిగ్గాయె

సినీ విహారం

కనులు తెరచినా నీవాయె
కనులు మూసినా నీవాయె
నిదురించిన నా హృదయము నెవరో
కదిలించినసడి వినాయె !

ప్రబంధకన్యల విరహాన్ని ఒక్కొక్క కవి ఒక్కొక్క విధంగా వ్యక్తంచేస్తూంటాడు ఇది పింగళి నాగేంద్రరావుగారి మధురగీతం. ఈ పాటకు ఘంటసాల సన్నగ వీచే చల్లగాలిలాగ బాణీకట్టి సుశీల చేత తియ్యగా పాడించాడు. ఈ రచన రాగభావాలకి సరోజపాత్రలో జమున మంచి నటనను అందించింది. ఇది విజయావారి కొత్తచిత్రం "గుండమ్మ కథ" కు చెందిన సన్నివేశం, కథకుడు . చక్రపాణి, దర్శకుడు కె. కామేశ్వరరావు, కామెరా మార్కస్ బార్‌ట్లే, నిర్మాతలు . నాగిరెడ్డి, చక్రపాణి.

మారువేషంనుంచి మామూలు మనిషి

అంతవరకూ ఆత్మారామ్‌గా వ్యవహరింపబడుతున్నవ్యక్తి చటుక్కున అందరికీ బంధువైన ప్రసాద్‌గా అందరిసమక్షంలో మారిపోయాడు. ఆతని తల్లి, మేనమామ, అతని కూతుళ్ళ అంతా విస్తుపోయారు చిన్నారి చిన్నమరదలు రమ సంభ్రమాన్ని సర్దుకోలేక "బావ ! బావ ! నాన్నా! బావ !" అని పలికేసింది.

"అమ్మా ! నీమాట దక్కింది మనం వచ్చిన పని అయింది ఇంక వెళదాం" అని ప్రసాద్ తల్లితో చెప్పి మేనమామవైపు "తిరిగి మామయ్యా! రావద్దన్న మీ ఇంటికి వచ్చినందుకు క్షమించండి. సెలవు" అనగానే అప్పటికిగాని ప్రసాద్ ఎవరో జగపతినాయుడికి తెలిసిరాలేదు.

"నేను చక్రధరంగారి కుమారుణ్ణి" అని ప్రసాద్ స్పష్టంగా చెప్పినమీదట జగపతిహృదయం ద్రవించి పోయింది పశ్చాత్తాపం ఆ గుండెలోదూసుకువెళ్ళింది.

"ఔను. అతణ్ణి నీలో చూస్తున్నాను దేవుడులాంటి బావను, దేవతలాంటి చెల్లెలును అకారణంగా కక్షకట్టి సాధించి బాధించాను ఆపాపం నన్ను విడిచిపెట్టలేదు" అని జగపతి కంట తడి పెడుతూ సోదరిని ఉద్దేశించి ఇలా అన్నాడు .

"అమ్మా ! పార్వతీ ! మంచి చచ్చినా మానవత్వంలో మంచిని ఉద్ధరించాడు నీ కుమారుడు. ఆనాడు నీ కొడుకును అల్లుడుగా చేసుకునే యోగ్యత అదృష్టవంతులకిగాని రాదన్నావు. అప్పుడు నిరాకరించాను ఇప్పుడు అర్థిస్తున్నాను. ఆ అదృష్టాన్ని మీ అన్నయ్యకు కలిగించమ్మా !"

"వద్దన్నయ్యా ! ఆ ప్రాప్తం లేదు. ప్రసాద్ చేత ఒట్టుపెట్టించాను మళ్ళా వద్దన్నయ్యా, వద్దు" అని పార్వతికూడా కన్నీరు మున్నీరుగా విలపించింది

ఈ కరుణరసంతోబాటు పతాకస్థాయిని సూచించే సన్నివేశం పద్మశ్రీచిత్రం "సిరి సంపదలు" కు చెందినది, ప్రసాద్‌గా నాగేశ్వరరావు, జగపతిగా గుమ్మడి, పార్వతిగా శాంతకుమారి చక్కగా నటించారు. ఈ సన్నివేశంలో సావిత్రి, గిరిజ, వాసంతి బి. ఏ, రమణారెడ్డి నటించారు. చలం, రాజనాల, సూర్యకాంతం, చదలవాడ మరొక సన్నివేశానికై వేషధారులై సెట్‌పై కూర్చున్నారు ఈ చిత్రానికి దర్శకుడు పి పుల్లయ్య; నిర్మాత వెంకటేశ్వర్లు, కథ, మాటలు పిని శెట్టి, కామెరా మాధవ్ బుల్‌బులే ★

మనమూ- మనరాష్ట్రం

13-వ పేజీ తరువాయి

దంపై ఆంధ్ర ప్రజావాణిని ప్రతిధ్వనించడం కర్తవ్యంగా ఎంచి ఈ చర్చ లేవదీశారు.

చర్చకు ఉపక్రమిస్తూ ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్య గుల్హాతీ సంఘం నివేదికను త్రోసి రాజనాలన్నారు. నివేదిక మనకు అన్యాయంగా ఉంటే ప్రభుత్వం చేసేది అదే. కాకపోయినా, అదేమీ అవార్డులాంటిది కాదు. మనం విధిగా అంగీకరించాలని లేదు. శ్రీ వావిలాల కేంద్రప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని, అధికారం నుండి దింపేసేయాలని ఆవేశం వెళ్ళగ్రక్కారు. అసలు కమ్యూనిస్టులు కూడా అనడానికి సాహసించలేని ఈ మాటలు, అర్ధ కమ్యూనిస్టులు అనడం ఆశ్చర్యంగా ఉంది. కేంద్రంలో ఉన్నది నియంతృత్వమా ? ప్రజా ప్రభుత్వం కాదా; తిరుగుబాటు ఎవరిమీద? దాని ఫలితాలేమిటి ? ఇవేమీ ఆలోచించకుండా, తాహత్తు తెలియకుండా మాట్లాడి ప్రయోజనమేమిటి? మరొకరు కేంద్రం అన్యాయం చేస్తే మంత్రులు రాజీనామా ఇవ్వాలని శ్రీ విశ్వనాధంగారి సూచన పునశ్చరణచేశారు. రాజ్యాంగ ప్రతిష్టంభన తెచ్చిపెట్టడం తమఅభిమతం కాదని, అయినా ఎన్నికలముందు రాజీనామా ఇవ్వడం ఏమంత త్యాగమనిపించుకోదని శ్రీ అల్లూరి చక్కగా జవాబిచ్చారు. ప్రజా ప్రతినిధులైనవారికి ఆవేశంకన్నా, ఆలోచన ప్రధానం కావాలి. నిర్మాణాత్మకంగా తగు సూచనలు చేయగల స్థితిలోఉండాలి.

1951 ఒప్పందం మారరాదన్నదే ప్రభుత్వ విధానమని మరోమారు స్పష్టంచేస్తూ, ఈ ఒప్పందానికి విరుద్ధంగా మనకు అన్యాయం చేయాలని యత్నిస్తే, ఎదిరించి ఆ అవసరానికి తగ్గ చర్య తీసుకుంటామని శ్రీ అల్లూరి హామీ యిచ్చారు. ఏమి చర్య తీసుకుంటారు; ఎట్లా ఎదిరిస్తారు ? అని మన మిప్పుడు ప్రశ్నించి లాభంలేదు. గుల్హాతీ సంఘ నివేదికను తిరస్కరించడం మినహా ఏమి చర్య తీసుకోవాలో వారింకా ఒక నిర్ణయానికి వచ్చివుండరు. అయినా 'సత్యమేవజయతి'; భగవంతుడు ఉన్నాడు; నెహ్రూ అబ్రహాంలింకన్ కోవలో మహాపురుషుడు;మనకు అన్యాయం చేయడు అని ఈ రకంగా ఆలోచించే శ్రీ అల్లూరి ఎటువంటి చర్యతీసుకోగలరో ఊహించడం ఎవరికైన సాధ్యమా! ★

హరివంశం

12–వ పేజీ తరువాయి

అంత దుఃఖముతోనను, అతని ఆ మందహాసము చేయుట చూడగా, కోపమును వచ్చినది.

"ఏమితా ! జడుడా ! దుఃఖపడవలసినవేళలో నవ్వెదవు. అవును. నావంటి తల్లిని చూచి ఎవరు నవ్వరు. ఎందరుతల్లులు నామీద విశ్వాసముంచి తమపిల్లలకు విద్యలను కరచుట కిచ్చుటకి పంపి నారో ! వారికి నేనేమని ప్రత్యుత్తరింతును."

"ఆచార్యాణి ! నీ దుఃఖము నీదికాని, వారికి కేడో ప్రమాదము వచ్చునన్న దిగు లనలు ఎందుకు! భగిని ! శ్రీకృష్ణు డుండగా నెవ్వరికి ఏమిప్రమా దము వచ్చునమ్మా ! గోవర్ధనగిర్యుద్ధరణ వృత్తాం తము వినియు నీ విట్లు అటమట లేల పొందెదవు!" అనినాడు మహానందుడు.

ఆచార్యాణికి వానిమాట ఊర్పును తెచ్చి పెట్టలేదు. ఆమె ఊరడిల్లలేదు. వామాక్షియు దుఃఖించుచు నామెచెంత కూర్చున్నది. మహానందుని భార్యయు దుఃఖించుచున్నది. ఎవ్వరికిని ఏమియు తోచుటలేదు. మహానందు డొక్కడును ఏమియు పట్టనట్లు కూర్చుండినాడు. మహానందుని భార్య యున్నది :

"చూడుడు ! మీరు అట్లా కూర్చుండక, అన్నగా రెచ్చటనున్నారో వెదికి తీసుకొని రారాదా! ఆయన అన్నియు చక్కగా ఆలోచించగలరు ?"

"చూడవమ్మా ! దీక్షితాయణి ! నీవేమో పిల్ల లనుగూర్చి బెంగపెట్టుకొనినావు. సాందీపని తన అన్నగారుగదా అని ఇది బెంగపెట్టుకొనుచున్నది. నేను ఏదియు పట్టక కూరుచుండినాను. ఏమి చేయమందురు నన్ను. నా కీ దినమున పాశములు కూడ లేవు. ఉన్నచో మా వాసుదేవుడు గోవర్ధనో ద్ధరణముచేసి చూపించెడివాడు" అని మహా నందుడు గల్లున నవ్వినాడు.

అంతలో వాకిటిలో చప్పుడైనది. గుమ్మములో నున్న లేడి కుంటుచు లోపలకు పరుగుపెట్టు కొని వచ్చినది. దానివెనుక "ఏమి వర్షము, ఏమి వర్షము" అనుచు సాందీపనియు లోనికి వచ్చెను. వచ్చుచు మహానందునిమాటలను వినెను. 'ఏమిరా! మహానంద ! పౌండ్రకుని లీలలనుగురించి చెప్పు చున్నావు వలె ఉన్నది. నేనును విన్నాను. శ్రీకృష్ణుడు గోకులములో చేసిన లీలలన్నియు వాడును ఇచ్చట చేయుచున్నాడటకదా ! బాగున్నది. బాగున్నది. అదియు ఒక్క సాధనయే !" అనినాడు.

"ఏమి సాధనయో ! చూడలేక నేను చనిపోవు చున్నాను. నవ్వలేక అతని కాబోవుభార్య చనిపోవు చున్నది. కోపమును పట్టలేక మా వాసుదేవుడును చనిపోవుచున్నాడు. నీవు అచ్చటకు రావుగాని, వచ్చి నచో ఆ సాధనను చూచి స్వయముగా ఆనం దించెడివాడవు."

సాందీపని బట్టలన్నియు తడిసియున్నవి. మరి ఇంకొక్కప్పుడైనచో దీక్షితాయణి పొడి బట్టలు తెచ్చుటయు, ఆయన వాటిని ధరించి తడి బట్టలను విప్పుటయు జరిగెడిది. ఇప్పుడు అది జరుగలేదు. ఆయన ఇది యేమా ? అనుకొనెను. అప్పుడు మహానందుడు హాస్యముగ మాటలాడుట యాయనజ్ఞాపకమునకు వచ్చెను. దీపపు వెలు గులో నందరి ముఖములను పరిశీలించెను. దీక్షి తాయణి ఇక ఉండబట్టలేకపోయినది. ఆగుబ్బుగా నేడ్చినది.

"దీక్షితాయణి ! ఏమి అయినది ? శిష్యు లేరి ! కనుపించరు. ఇట్టివేళలలో శ్రీకృష్ణుడు నిన్ను విడిచియుండువాడుకాదే ! ఏడే అతడు! వామాక్షి ! నీవుగూడ నేడ్చుచుంటి వేలనే ! భగినీ! నీవుగూడనా ! ఏమి అయినది ! మహానంద ! మహానంద !"

"సాందీపని ! అంతయు బాగుగనే యున్నది. నేను దుఃఖములేనివాడను కనుక సరిపోయినది. నీరేమో స్త్రీలు. వారివలె నన్నును దుఃఖించ మందువా ?"

"జడుడా ! నీ మాటలు ఆపుమురా ! దీక్షితా యణి ! బిడ్డ లేమైనారే !"

"స్వామి ! తప్పుచేసినాను !" అని ఆమె ఇక మాటాడలేకపోయినది.

సాందీపనియు అంతయు గ్రహించెను. "ఓసి! నేను అనుకొనుచునే యున్నాను. నీవు అను కొన్నంతయు చేసితివి. ఈ అపరాత్రములో వారిని సమిధలకు పంపితివి. నేను ఎక్కడికి పోయినా నను కొన్నావు. ఊరిలో యాయజకుల యిండ్లకు పోయి అడిగివచ్చుటకు పోయినాను. నీకు జ్ఞాన ముండవలదా ! నేనును అజ్ఞానినైతిని. నీకు చెప్పి పోయిన బాగుండెడిది. అయినదేమో యయినది. మహానంద ! బయలుదేరుమురా ! వద్దులే ! నేనే పోయి వచ్చెదను. పిల్లలను వెంట తెచ్చెదను" అనెను.

మహానందుడు నవ్వెను. "సాందీపని ! ఎచ్చటి కని పోదువు. కాశికి నన్నివైపుల నరణ్యము లున్నవి. వారేవైపు అరణ్యములకు పోయిరో ఎవ్వరి కెరుక. నీవును వారికివలె భయపడుట తగిన పనియా! నన్ను చూడుము. హాయిగా కూర్చున్నాను."

"అందుకే నిన్ను వద్దన్నాను."

"నీవు వద్దన్నచో నే నూరుకొందునా ! నేనును వత్తును."

సాందీపని బయలుదేరినాడు. మహానందుడు ఆయనవెంట బయలుదేరినాడు. వర్షమింకను బాగుగ పడుచునే యున్నది. అప్పుడు రాత్రి ఎంత యయినదో ఎవ్వరికిని తెలియదు. సాందీపని పోవుట దీక్షితాయణికి కష్టముగ నుండెను. పోక పోవుటయు కష్టముగానుండెను. పరమశివుడు హాలాహలమును మ్రింగిన నాటి లోకముల అవ స్థనుపోలిన స్థితిలో ఆమె పడిపోయినది. ఆమె ఏమియు ననలేకపోయినది. అనకుండ ఊరకుండ లేకను పోయినది.

"స్వామి ! నేనును వత్తును."

"చేసినది చాలకనా !"

సాందీపనికి ఎప్పుడు రాని కోపముయొక్క లక్షణ మట్టులున్నది. ఆయన శ్రీ కృష్ణాది శిష్య గవేషణార్థము బయలుదేరినాడు. ★

మనమూ మనదేహస్థితీ

14–వ పేజీ తరువాయి

జన కణం ఆసవెస్తె కొవ్వు కణం అవుతుంది. జీర్ణ ఫలితంగా తయారైన గ్లూకోజు శరీరంలోపూర్తిగా దహించబడనప్పుడు కొవ్వుగా మారిపోతుంది. కొందరు అనుకోకుండా అకారణంగా లావెక్కపోవ డానికి గ్లూకోజు శరీరంలో సక్రమంగా వినియోగం కాకపోవడం ఒక ప్రధాన కారణం. వారు ఎంత తక్కువ తిన్నా ఆ కాస్త కొవ్వయి లావెక్కడం తగ్గదు.

పేంక్రియస్ రసంలో ఉన్న సోడియం బైకార్బ నేట్ అనే క్షార గుణం గల వస్తువులవల్ల జఠరా శయంలో నుంచి వచ్చిన ఆహారంలో ఉన్న హైడ్రో క్లోరిక్ ఏసిడ్ అంతా క్షారంగా మారిపోతుంది. పేంక్రియస్ రసం క్షార గుణం ఉన్న వస్తువులలో గాని పనిచేయదు.

పేంక్రియస్ రసం ప్రభావం వల్ల ఆహార వస్తువులు నూటికి 90 పాళ్ల మార్పు చెందుతవి. మిగిలిపోయిన 10 పాళ్లు డువోడినమును కలిసి ఉన్న 'జెజునం' అనే చిన్న పేగు పైభాగంలో తయారయ్యే ఆంత్రరసం ప్రభావంతో పూర్తిగా మారిపోతవి.

ఆంత్రము అంటే పేగు. మనవారు చిన్న ప్రేగును ఆంత్రమనీ, పెద్ద పేగును స్థూలాంత్ర మనీ వరించారు ఆంత్రములో ఉన్న భాగములకు విడివిడిగా పేర్లు కనుపించవు. కాని ఆధునిక వైద్య విజ్ఞానానుసారం చిన్న పేగులో (1) డువోడినము (2) జెజునము (3) ఇలియము అని మూడు ముఖ్య భాగములు. అక్కడ జరిగే కార్యక్రమమును బట్టే ఆ కార్య నిర్వహణకు అనుకూలంగా ఏర్పడిన వాటి నిర్మితి విశేషమును బట్టి విభజింపబడ్డది. ఇందులో జెజునం పై భాగంలో ఆంత్రరసం తయారవుతుంది. జెజునం క్రిందిభాగంలోనూ ఇలి యంలోనూ, జీర మై వచ్చిన ఆహార పదార్థ ములు శరీరానికి ఆహరించడం జరుగుతుంది.

డువోడినం నుంచి జీర్ణమయిన ఆహారద్రవం జెజునంలో ప్రవేశించగానే దాని వొత్తిడివల్ల అక్కడ ఉన్న గ్రంధులు ఉద్రిక్తములై ఆంత్ర రసమును స్యందిస్తవి. 24 గంటల కాలంలో సుమారు రెండు మీటర్ల (66 ఔన్సులు) ఆంత్ర రసం తయారవుతుంది. ఈ ఆంత్ర రసంలో చాలా రకములయిన ఎంజయములు క్రిందివి. కాని అవి అన్నీ మూడు రకముల ఆహార వస్తువులను మార్చి శరీరానికి కావలసిన పదార్థములుగా తయారు చేసేవే. వీటిలో పేంక్రియస్ రసంలో ట్రెప్సిన్ యొక్క మాతృ ద్రవ్యమును ట్రెప్సిన్‌గా మార్చే 'ఎంటిరో కైనేజ్' అన్న వస్తువు ఒకటి. ఇది లేక పోతే పేంక్రియస్ రసం జీర్ణానికే పనికిరాదు. ఈవిధంగా పైనుంచి వచ్చే జఠరరస ప్రభా వమూ లేకుండా డువోడినంలో జరిగే జీర్ణ క్రమం సంపూర్ణం కాలేదు. ఈవిధంగానే పసరు రసం లేకుండా జీర్ణక్రమం పూర్తి కాదు. 'పసరు' రసమును గురించి వచ్చేవారం చర్చిస్తాను. ★



'గంగా జమునా'లో దిలీప్‌కుమార్, వైజయంతీమాల

చిత్రసమీక్ష:

భారీ (రం) హంగులలో వినవిందు కనవిందు: సరిపాతకొత్త బాణీలో 'గంగా-జమునా'

నిర్మాతలు సిటిజన్ ఫిలిమ్స్ కథ నిర్మాత దిలీప్‌కుమార్ సంగీతం నౌషద్ దర్శకత్వం: నితిన్‌బోస్ ఛాయా దర్శకత్వం వాబా సిహెచ్ నటీనటులు దిలీప్ కుమార్, వైజయంతిమాల, నసీర్‌ఖాన్, అజ్రా, లీలాచిట్నిస్, అన్వర్ హుస్సయిన్ హెలెన్ మొ॥

కొత్త కథకి పాతపేరు పెట్టడం ఒక సంగతి కని పాత కథకి సరికొత్త పేరు పెట్టడం ఒక పద్ధతి "గంగానది ప్రవహించే దేశంలో" ఏమైనా జరగొచ్చు అలా జరిగే వాటిలో జమునా నది ప్రవహించడం ఒకటి ఎందుకు కాకూడదు? అంటే కాకూడదు ఎందుకంటే "గంగా" యిప్పుడు నది కూడా కాదుగనుక! గంగా అంటే అన్న పేరు జమునా అనేది తమ్ముడిపేరు అదీ కథ అదీ గంగా జమునా సినిమావైనం మంచితనం బహు చెడ్డది మనుష్యుల్ని యిబ్బందులు పెడు తుంది ఇక్కట్ల పాలు జేస్తుంది ఒక్కోసారి బహు చెడ్డవాణ్ణి చేసి మాకాని పనులు చేస్తుంది చేయిస్తుంది అందుకే మంచికి కాలం కాదన్నారు పెద్దలు విన్నారు సినీ పెద్దమనుషులు లోకం వ్యక్తిని చెడ్డవాణ్ణి చేస్తున్నది ఇదీ లోకం పోకడ అని సినిమాతెర రక రకాలుగా చెప్పుకువస్తున్న పాత కొత్త కథ గంగా అనే అన్నయ్య జమునా అనే తమ్ముణ్ణి చదివిస్తూ వాళ్ల అమ్మకు ఆవిడ ఆవూరి జమీందార్ యింట్లో పనిచేస్తూ వుండే సాయం చేస్తూ వుంటాడు జమీందారు బావమరిది హరిబాబు చాల అయిష్టంగాను 'ధన్నో' అనే "ఘాటు" చిన్నదాని చాల యిష్టంగాను దెబ్బలు కూడా తింటాడు గంగా తల్లి మీద హరిబాబు చేసిన చౌర్యం మోపబడటంతో ఆవిడ అవమానంతో గంగా చేత జమునా మంచి, ఈ సంసార సాగరాన్ని యీదమని ప్రాణాలను వదిలేస్తుంది గంగా పెరిగి గట్టివాడై తమ్ముణ్ణి బస్తీకి పంపి చదువు చెప్పిస్తూ ధన్నో నోటలిట్ను చేత దెబ్బలు అడపాతడపా తింటూ ఆడుతూ పాడుతూ గడుపుతూ వుంటే "హరిబాబు" యిక ఉపేక్ష చేయకూడదని 'విలన్' గా పూర్తిగా మూర్తీభవించి, గంగా అంటే కనులు కుట్టుకుని, 'ధన్నో' లావణ్యం మీద కన్ను వేస్తాడు దాంతో గంగా అతనికి ప్రేక్షకుల కసి తీరేటంతగా అతనికి దేహశుద్ధి చేసి, కావల్సినన్ని కష్టాలు కొని తెచ్చుకుంటాడు వాటితోనే జెయిలుకు వెళ్తాడు "హరిదాస్" కుట్రకారణంగా తన అన్న జైల్లో ఉన్నాడని ఎరుగని తమ్ముడు, పరిస్థితులు తన్నుకు రాగా పోలీసు ఇన్స్‌పెక్టర్ అవుతాడు అయితే జైలు నించి రాగానే యీసంగతి యెరుగని అన్న గంగా జైలునించి వస్తూనే తమ్ముడు దరిద్రం అనుభవిస్తూ రాసిన ఉత్తరం ఆవేశంగా తీసుకుని హరిబాబును నిలదీసి ఆనక నిలబెట్టి, గుప్పెడు డబ్బూ, ఒక తుపాకీ పట్టుకుని అడవుల్లోకి పారిపోయి బంది పోట్ల నాయకుడైపోయి, ధన్నోను పెళ్ళాడి తాస్పెప్పు ప్రేక్ష

చిత్ర సమీక్ష

కులను సంతోష పెడుతాడు. కాని "రీళ్ళు" మారతాయి కదా "ధన్నో" ఒరేయ్! మొగుడూ నువ్వు బాబు వవుతున్నావ్ అంటుంది ఓ వెన్నెల రాత్రిపూట. అదేవేళ "నేను దొంగతనం మానేస్తా" నంటాడు 'గంగా'. కాని తమ్ముడు "మున్నా" అన్నను "జైలుకు తీసు కెడతారా" అంటూ 'కర్తవ్య' సందేశం పట్టుకుని వస్తాడు. అదే క్లయిమాక్స్. 'మున్నా' అనగా "జమునా" "కమల అనే అమ్మాయి. ప్రేమిస్తాడు గాని అదంతా "అమలిని శృంగారమే". ఐతేనేం ఆపిల్లకు మరో పెళ్లి పందిరివేసే సరికి, "గంగా" "దాడి చేసి ఆ పిల్లను ఎత్తుకుపోయి సరాసరి పోలీసుఠానాకు వెళ్లి "తమ్ముడూ కమలనీదే తీసుకో" అంటాడు. తమ్ముడు ఉద్యోగ ధర్మంతో అన్నకు బేడీలు వేసి జెయిల్లో వేస్తాడు. కాని బందిపోటు దొంగలు స్నేహ ధర్మంగా గంగాను విడుపించుకుపోయే ప్రయత్నం తుపాకులతో చేస్తారు. ఆసంఘర్షణలో ధన్నో మరణిస్తుంది. దాంతో 'గంగా' మళ్లీ విజృంభించి ప్రపంచాన్ని కాల్చేస్తానని వెళ్లి 'హరిబాబు' ను చంపేస్తాడు. అతని కొంప కాల్చేస్తాడు. తమ్ముడు అన్నను వెంటాడి తన కర్తవ్య నిర్వహణకు భంగం రాకుండా అన్నను కాల్చేస్తాడు (తుపాకీతో.)

కథకు నీతి వుండాలా? ఎందుకూ? అసలు ముంతకు నోరు ముక్కూ చెవులూ వుంటాయా? (సినీ) కథకీ అంతే: పాటలు ఆటలూ వుంటే చాలదా? "చాలును" అనుకుంటే 8 పాటలు బోలెడుబృంద నృత్యాలు 'ఓహూ' అనిపించే భారీరంగుల ఛాయ, 'ఆహా' అనిపించే ఘాటు శృంగారం "కాబోలు" అనిపించే సినీకష్టాలు గల గంగా—జమునా చూడొచ్చును. ఐతే 'కథకు' పరిణతి, పరాకాష్ట "అదీ" "యిదీ' చాదస్తంగా కావాలనుకున్న వాళ్లకీ, పల్లెటూరైతేనేం హాలివుడ్ ఐతేనేం ఆడపిల్ల అందంగా వుండాలంటే పొట్టి పరికిణీలు (లోగుల్లైతే మనసంగతి ఏమోగాని సెన్సార్ అడ్డు పడవచ్చు) తొడుక్కోవాలనీ, అనుకోలేని వాళ్లకీ యీచిత్రం సరియైన కాలక్షేపం కాదు. తతిమ్మా వాళ్లకి హాయిగా 'గ్రామ్యంగా' (హిందీ గ్రామ్యంలోనే సంభాషణలు సాగాయి') హుషారుగా రంగుగా సాగుతుంది (చిత్రం నిడివి రెండు ముప్పావు గంటలు మరి) అందాల చిన్నదిగా వైజయంతీమాల, అంత మొరటుగాను నోరుతిరగని గ్రామ్య "యాస" వుచ్చారణలతోసహా నృత్యం చేస్తూ సునాయాసంగా నటించేసింది. అమాయకం అంటే మొరటుతనం అని నిజాయితీ అంటే ఘాటుశృంగారమని పల్లెటూరు అర్థాలుగా చెప్పాలని అడపా, తడపా ప్రయత్నం చేస్తూ 'గంగా' దిలీప్ కుమార్ మరపురాని నటన ప్రదర్శించాడు. ముఖ్యంగా కథ 'సినీమలుపులు' తిరుగుతూవున్నప్పటికీ ప్రేక్షకులను తలుపుల కేసి చూడకుండా నిలబెట్టేది (అంటే ఉత్కంఠ పోషించేది అని తెనుగు అర్థం) యితని నటన, నితిన్ బోస్ దర్శకత్వం, యీరెండేను. చిత్రంలోని బృందనృత్యాలు కావల్సిన ఉత్తేజాన్ని యిస్తాయి. వాటిని చక్కగా శ్రమతో చిత్రీకరించి కృత కృత్యులయ్యారు నిర్మాతలు.

పాటలు వెంటనే పాడుకుందికి నోటపట్టకపోయినా వినడానికి ఎంతోహాయిగా వున్నాయి. విలన్ గా, అన్వర్ హుస్సైన్ నటనా, తమ్ముడు జమునాగా, నసీర్ ఖాన్ నటనాకూడా 'హీరోగంగా' పాత్రకు ప్రేక్షకుల నుంచి సానుభూతిని పిండి పెట్టేయి. "ఫొటోగ్రఫీ" లో నిర్దుష్టత విశిష్టత, కూడా గోచరిస్తుంది. ఐతే చిత్రంలో "అనేకం" యిదివరకు కొట్టినపిండి అయినందున ఈ చిత్రంలోని ఆయాకళాకారుల "శ్రమ" చాలినంత మేరకు రాణించ లేదని చెప్పాలి. సంభాషణలు గ్రామ్యంలో రాయడం, ఉచ్చారణ యాసతో సాగడం మినహా ప్రత్యేకత ఏమీ లేదు. పాటల సాహిత్యం మేలు. మొత్తం మీద భారీ రంగుల యీ "గంగా — జమునా" భారీ కాలక్షేపం ఇవ్వగలదు.

"సినీనాథుడు" ★

తెర వెనుక తారలు

11–వ పేజీ తరువాయి

శాఖలో అడుగుపెట్టాడు. తండ్రితో బాట కొడుకు "టింగురంగా" "దొంగరాముడు" "పెంపుడు కొడుకు" చిత్రాలకు కామెరామన్ గా పని చేశారు. ఆ చిత్రాల అనంతరం అదీ ఇరానీని రాయల్ స్టూడియో అధిపతి "దేవసుందరి"—పంచ భాషల చిత్రానికి కామరామెన్ గా బుక్ చేయుటంవల్ల ఆయన వాహిని స్టూడియో ఉద్యోగం వదలిపెట్టారు. అప్పటినుంచీ ఆయన "భట్టి విక్రమార్క", "ఋష్యశృంగ" చిత్రాలకు కామెరా మన్ గా కూడా పని చేశారు. ప్రస్తుతం అంజలీ పిక్చర్స్ తెలుగు—తమిళ చిత్రానికి, అసోసియేట్ ప్రొడక్షన్స్ మలయాళ చిత్రానికి ఆయన, కొడుకు మళ్లీ కామెరామెన్ లుగా పని చేస్తున్నారు.

నిరాడంబరానికి, సాధుప్రవర్తనకు పెట్టినది పేరు ఆది ఇరానీ. నేటి కామెరామెన్ ల పటాటోపం ఆయనలో కనుపించదు. కనీసం లైట్ మీటర్ ని కూడా ఉపయోగించకుండా సెట్ మీద పడే కాంతిని కొలవటానికి ఆయన కన్నే మీటరు. చల్లగా, మెత్తగా, అందంగా కనుపించే బొమ్మలను తీయటం ఆది, ఇరానీలసొత్తు. తండ్రివల్ల కొడుకు ప్రజ్ఞావంతు డయ్యాడు. మళ్లీ ఇరానీ నేటి యువ ఛాయా చిత్రగ్రాహకులలోకూడా ప్రజ్ఞను సంపాదించాడు.

—మధుమూర్తి. ★

ప్రపంచ ప్రఖ్యాతినొందిన ఆస్ప్రో మాత్రలు ఇకపైన చక్కని ఎరుపురంగు కల సెల్లోఫేన్ కాగితాలలో వస్తాయి. భారతదేశంలో నికోలస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు ఆస్ప్రోతయారు చేస్తారు.



‘విరిసిన వెన్నెల’లో వైజయంతీమాల

కుమ్మరి పురుగు

9వ పేజీ తరువాయి

తీస్తున్నది. అది మరుక్షణంలో ఎగిరిపోయింది. అయినా అతని చూపు అక్కడి నుంచి మరలలేదు. ఆ పిట్ట వ్రాలిన చోటనే అతని దృష్టి నిలిచిపోయింది. అక్కడ 'కుమ్మరి మల్లన్న' అని ఒక పేరు చెక్కబడి ఉంది. ఆ వ్యక్తికి ఆ పేరు ఎప్పుడో విన్నట్టే తోచింది. అతడు అనిమిష నయనాలతో ఆపేరు వంకనే చూస్తూ కూర్చున్నాడు. తర్వాత కొన్ని నిముషాలకే దిగంతాల నుంచి అలలు అలలుగా వీస్తున్న గాలికి చోకొట్టినట్టు కాగా అతని కళ్ళు మూతలు పడ్డాయి.

* * *

ఎన్నోయేళ్ల క్రిందట, ఒకనాడు ....

కుమ్మరి మల్లన్న, గుమ్మంలో కూర్చుని కళ్ల నీళ్లు పెట్టుకుంటున్న భార్య నుద్దేశించి "నిన్న పట ఇవాళ సోది యెవరు చెప్పించుకోమన్నారు? చేరెడు బియ్యమూ పోసి సోది చెప్పించుకుని ఏడుస్తూ కూర్చుంటే యిపూట తిండిమాటేమిటి? లేచి నాలుగు గింజలు పొయ్యిమీద పెట్టు. అయినవాటన్నిటికీ, ఏడుస్తూ కూర్చుంటే కావలసిన పనులన్నీ ఏం కావాలి? లేలే. ఏది ఏమయినా మనం యింకా బ్రతికిఉన్నాం కనక తినక తప్పదు" అన్నాడు. అతని మాటలు విని ఆమె గాజుబిళ్లల వంటి కళ్లను తుడుచుకుని లేచి లోపలికి వెళ్లింది. మల్లన్న పంచె ఎగగట్టి సారె ముందు కూర్చుని "ఏమిటో వెధవ బ్రతుకులు" అని సణుగుతూ పని ప్రారంభించాడు.

ఇంతకూ ఆనాడు జరిగిన విషయం చాలా సామాన్యమైనది. పొద్దున్నే కరణంగారు పిలువ నంపితే మల్లన్న పది నిముషాలపాటు యిల్లు విడిచి వెళ్లవలసి వచ్చింది. అత డింటికి వచ్చేసరికి అతని భార్య సోది చెప్పించుకుంటున్నది. అందులో అంతా, రెండేళ్లక్రితం చచ్చిపోయిన తమ కొడుకును గురించిన వివరమే వచ్చింది. మల్లన్న భార్య వింటూ దుఃఖం ఆపుకోలేక పోయింది. మాటిమాటికీ కళ్లు తుడుచుకుంటున్నది. అంతా అయిన తర్వాత ఆమె దుఃఖం కట్టలు త్రెంచుకుని ప్రవహించింది. "నన్నిలా అన్యాయం చేసి పోయావా, నాయనా?" అంటూ ఏడుస్తూ కూర్చున్నది. మల్లన్న చలించి పోయాడు. అతన్ని కూడా ఆ దుఃఖం అప్పుడప్పుడు తలక్రిందులు చేస్తూనే ఉంది. చేతికంది వచ్చిన కొడుకు హఠాత్తుగా అకాలమృత్యువు పాలబడ్డాడు. అలా చెట్టంత కొడుకును పోగొట్టుకున్న మల్లన్న నడుం విరిగిపోయినట్లయింది. అయినా కాలంకన్నా బాధల గాయాలను మాన్ప గలిగిన మందు సృష్టిలోనే లేదు. ఆ దుఃఖం, ఉండి ఉండి పడే వానజల్లు వలె, పూర్తిగా వదలిపెట్టిపోకపోయినా అతడు క్రమంగా తేరుకున్నట్టే. కాని అతని భార్య అసలే బలహీనురాలు. ఆమెను కొడుకు చావు పూర్తిగా క్రుంగదీసింది. ఇప్పటికీ అతడు కలలో కనుపించాడనో, ఎవరిలోనైనా అతని పోలికలు కనుపించాయనో అతన్ని జ్ఞాపకం చేసుకుని దాదాపు రోజూ దుఃఖిస్తూనే ఉంటుంది.

మల్లన్న వేగంగా తిరుగుతున్న సారె ముందు కూర్చుని పని ప్రారంభించాడు. అది ఊరికి చివరి యిల్లు. ఆ యింటి ఉత్తరంవైపు ఒక మామిడి తోట ఉంది. మల్లన్న పని చేసుకుంటూ కూర్చునే చోటి నుంచి చూస్తే ఎదురుగా ఆ మామిడి తోటా, కుడిప్రక్కగా వెదురు పొదలూ, వాటి మధ్య ఒక కాలిబాటా కనిపిస్తాయి. పంచలో నుంచి చేరెడు ఆకాశం కనిపిస్తుంది. అతనికి పూళ్లో పంటల సమయంలో 'ఇంటి కింత' అని గింజలు కొలుస్తారు. పనిఉన్న రోజులలో అతడు తిండీ, తిప్పలూ కూడా మాని ఒళ్లు వంచి పని చేస్తాడు. లేని సమయాలలో 'గిరగిర' తిరిగే ఆ సారె పక్కనే కూర్చుని సోమరిగా మామిడి తోట వంకా, వెదురుపొదల మధ్య కొంతదూరం వంకరగా సాగి తర్వాత కనిపించని కాలిబాట వంకా చూస్తూ ఉండేవాడు. ఏవేవో పక్షులు చిత్రంగా

> మొదటివాడు:-ఏమండీ, నేను ఒక పెద్ద మనిషికి అప్పు ఇచ్చానను కోండి. అతను నాకు ఎన్నాళ్లైకి తిరిగి ఇవ్వలేదను కోండి. అతగాడిని ఏమనుకోవాలండీ?
>
> రెండవవాడు:- ఏముందండీ, క్రితం జన్మలో మీరు అతనికి బాకీ అనుకోవాలి. లేదా వచ్చే జన్మలో మీరు అతనిదగ్గర అప్పు తీసుకొని ఎగవేయాలి; అంతే!
>
> కొల్లా సాంబశివరావు (గుంటూరు)

అరుస్తూ అతన్ని ఆకర్షించేవి. పంచలో కూర్చుంటే అతనికి కనుపించే ఆకాశ భాగంలో ఒక్కొక్క డేగ నెమ్మదిగా ఎగురుతూ ఉండేది. రంగు రంగుల మబ్బులతో ఆకాశం పసిపిల్లవాడు రంగులు పులిమిన కాగితం వలె ఉండేది.

దీక్షగా పనిలో నిమగ్నుడై ఉన్న మల్లన్న చూపు అతని ప్రక్కనే ఉన్న బురదమీద పడింది. అతడు ఒక్క నిముషంసేపు పని మాని అటే చూస్తూ కూర్చున్నాడు. తాను కుండలకుగాను కలుపుకున్న మట్టి పక్కనే, ఎందుకూ పనికిరాని బురదమట్టి కొంత మిగిలిపోయింది. ఆ బురదలో ఒక కుమ్మరి పురుగు తిరుగుతున్నది. అది మట్టిని తొలుచుకుని లోపలికి పోతూ మళ్లీ పైకి వస్తూ హడావిడిగా తిరుగుతున్నది. మల్లన్నకు చిత్ర మనిపించింది. ఆ కుమ్మరిపురుగు బురదలోనే తిరుగుతూ ఉంటుంది కాని దాని వొంటికి రవ్వంత అయినా ఆ పంకం అంటుకోదు. ఎన్నోసార్లు మల్లన్న యిలా కుమ్మరి పురుగులను బురదలో తిరుగుతూ ఉండగా చూశాడు కాని యీ విషయం ఎప్పుడూ గమనించలేదు.

అతడు మళ్లీ పని ప్రారంభించాడు. అతడు ఎన్నో యేళ్ళగా ఆపనికి అలవాటు పడినందువల్ల అతని చేతులు యాంత్రికంగా పనిచేసుకుపోయేవి. అతని మనను మాత్రం గతాన్ని నెమరు వేసుకుంటూ, ఏవేవో విషయాలను జ్ఞాపకం చేసుకొంటూ తన పనిమీద తాను ఉండేది. ఇంత జీవితంలోనూ అతడు మాటిమాటికీ జ్ఞాపకం చేసుకొనగోరే మనోహరమైన సంఘటనలు కొన్ని మాత్రమే ఉన్నాయి. అతడు వీలుచిక్కినప్పుడల్లా వాటినే జ్ఞాపకం చేసుకుని ఆనందిస్తూ ఉంటాడు. ప్రశాంత ప్రవాహంవంటి అతని జీవితంలో రెండు మూడు సంఘటనలు మరువు రానివి, జ్ఞాపకం చేసుకున్నప్పుడల్లా ఆనందం కలిగించేవీనూ.

అత డప్పటికి యిరవై రెండేండ్లవాడు. తనకు పిత్రార్జితంగా సంక్రమించిన కుమ్మరి సారె ముందు కూర్చుని మట్టితో పని చేయటంలో అప్పటికే నిష్ణాతుడైనాడు. అత డొకనాడు తన పూరికి పదిమైళ్ల దూరంలో ఉన్న రైలు స్టేషనుకు వెళ్లవలసి వచ్చింది. ఆ స్టేషను చాలా చిన్నది. చుట్టూ చాలా గ్రామా లున్నాయి కాని స్టేషనుకు దగ్గరలో ఏ పూరూ లేదు. అత డక్కడికి వెళ్లేసరికి చీకటి పడుతున్నది. స్టేషను వెనుకవైపు చిన్న హాలులో దీపం వెలుగుతున్నది. సాయంకాలంనుంచి మబ్బులు క్రమ్మిఉండి అప్పుడప్పుడు, విరబూచిఉన్న మల్లె పొదను దులిపినట్టు, సన్నని జల్లు పడుతున్నది. ప్రయాణీకులు కూర్చునే హాలులో బల్లమీద ఒక యువకుడు కూర్చుని ఉన్నాడు. క్రింద ఒక పెట్టెమీద పదహారుఏళ్ల యీడుగల పిల్ల కూర్చుని ఉంది. ఆ యువకుడు దబ్బపండు చాయలో ఉన్నాడు. ఆపిల్ల ఒంటిమీద బంగారాన్ని కూడా గుర్తుపట్టడం కష్టం. ఆ యువకుడు తెల్లని పంచె కట్టుకుని సిల్కు లాల్చీ తొడుక్కుని ఉన్నాడు. ఆమె చింతచిగురురంగులో ఉన్న పట్టు చీరె కట్టుకుని ఉంది. ఆమె జడ బలమైన నల్ల త్రాచువలె ఉంది. తలలో సన్నజాజుల చెండు వుంది. ఆమె కాళ్లకు పసుపు ఉంది. వా రిద్దరూ ఉండి ఉండి బెరుకు బెరుగ్గా ఒకరి వైపు మరొకరు చూసుకుంటున్నారు. ఒకరికి తెలియకుండా మరొకరు పరస్పరం చూసుకోవాలని ప్రయత్నంచేసి చూపులు కలుసుకోగానే కళ్ళు తిప్పుకుంటున్నారు. మల్లన్న అచేతనంగా హాలు మెట్లమీద నిలబడి చూశాడు. అతడు కనురెప్ప వెయ్యకుండా అలా ఎంతసేపు నుంచున్నాడో తెలియదు. మరొక వ్యక్తి చేతిలో టిక్కెట్లతో లోపలికి వచ్చేదాకా అతనిలో కదలిక లేదు. ఆ సవ్వడి విని అతడీ లోకంలోకి వచ్చాడు. తర్వాత అతడు కొన్ని విషయాలు తెలుసుకున్నాడు. టిక్కెట్లు కొనుక్కుని వచ్చిన వ్యక్తి ఆ పిల్ల తండ్రి. ఆ యువకుడికి మామగారు. ఆయన ఆ స్టేషనుకు ఆరుమైళ్ల దూరంలో ఉండే పూళ్లో

ఐదివంటలు. ఆయన భార్య ఆపిల్ల చిన్నతనంలోనే చనిపోయింది. ఆయన ఎంతో శ్రమపడి తనే తల్లీ తండ్రీ అయి, ఆ పిల్లమీదనే పంచప్రాణాలూ పెట్టుకుని, పెంచి పెద్దదాన్ని చేసి ఒక అయ్య చేతిలో పెట్టాడు. ఇప్పుడామెను అత్తవారి యింటికి పంపిస్తున్నాడు. ఆయన ప్రతి కదలికలోనూ, మాటలోనూ, కూతురిని ఎడబాయవలసి వచ్చిందనే దిగులూ, వారి అన్యోన్యతను చూసి పొందే సంతోషమూ కనిపిస్తున్నాయి. మల్లన్న అప్పుడప్పుడు తన ఊళ్లో విన్న హరికథలలో విష్ణుమూర్తీ, లక్ష్మీ, శివుడూ, పార్వతీ మొదలైన పురాణ దంపతులను గురించి విని ఉన్నాడు. అతనికి యీ దంపతు లిద్దరూ కూడా అటువంటి పురాణదంపతులనే భావం ఎందుకో కలిగింది. వారిలో ఒకరికి మరొకరిమీద తప్ప దేని మీదా ధ్యాస లేదు. వారు ఒకరికోసమే మరొకరు పుట్టినట్టున్నారు. ఇద్దరూ దేవతలవలె ఉన్నారు. స్వచ్ఛంగా, నిర్మలంగా ఉన్నారు. అటువంటి జంటను మల్లన్న ఎన్నడూ చూడలేదు. తనూ ఉన్నాడు. క్షుద్రుడు. మట్టిలో బ్రతికేవాడు.

ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు అతనికి తన పనిమీద విసుగు పుట్టింది. 'ఎంతసేపటికీ యీ చిన్నవూరూ, తోటలూ, గుడీ, తప్ప తనకు మరేమీ తెలియదు. ఇంకా ఎంతో ప్రపంచం ఉంది. ఎన్నో ప్రదేశాలు చూడాలి. ఎన్నో పనులు చెయ్యాలి. ఈ బురదపని చేస్తే తనకు ఒరిగేదేమీ లేదు' అనుకున్నాడు. తన కెవరూ లేరు కాబట్టి తనెలా చేసినా ఎవరికీ ఏమీ నష్టంలేదు. అందువల్ల అతడు ఒకనాటి రాత్రి తన దగ్గర ఉన్న డబ్బు తీసుకుని చిన్న చేతి సంచితో రైలెక్కాడు. రైలు వెళ్లినంత దూరమూ వెళ్లాడు. అక్కడ దిగితే అతని కంతా అయోమయంగా తోచింది. ఆ భాష అతనికి తెలియదు. తన భాష అక్కడివారికి తెలియదు. అతడు అనిశ్చితంగా కొన్నాళ్లు తిరిగాడు. చేసేందుకు పనేమీ కనిపించలేదు. చేతిలో ఉన్న డబ్బేమో హారతి కర్పూరం వలె హరించుకుపోయింది. ఒకనాడు ఆకలితో తిరుగుతూ ఉండగా ఒక తెల్ల దొర అతన్ని 'ఎవరో కూలీ' అనుకుని, పిలిచి 'సూట్‌కేసు' తీసుకురమ్మన్నాడు. మల్లన్నకు అతని మాటలు అర్థం కాకపోయినా, సూట్‌కేసును తీసుకు రమ్మన్నంత వరకు అర్థమయింది. ముట్టుకుంటే మాసిపోయేట్టు తళతళ మెరుస్తున్న ఆ తోలు పెట్టెను, చేతులు తుడుచుకుని భద్రంగా భుజంమీద ఉంచుకుని ఆ దొర వెంట నడిచాడు. అక్కడికి చేరుకుని ఆ దొర ఒక బేడ బిళ్ల యివ్వబోగా అతడు తల త్రిప్పి "నా కేదైనా పని యిప్పించండి. మీకు దణ్ణం పెడతాను" అన్నాడు, చేతులు జోడించి. ఆ దొరకు ఏమీ అర్థంకాలేదు. కాస్సేపు ప్రయాసపడి చివరకు ఒక తెలుగు సిపాయి ద్వారా మల్లన్న చెప్పే విషయం అర్థం చేసుకున్నాడు. తర్వాత ఒక్క క్షణం ఆలోచించి మల్లన్న వంక నిశ్చలంగా చూసి తనవెంట రమ్మని సైగ చేసి లోపలికి నడిచాడు. ఆ దొర జైళ్ల అధికారి. మల్లన్నకు అపూటే ఉద్యోగం దొరికింది. నేరస్థులను బంధించి ఉంచిన గదుల ముందు పహరా వెయ్యటం అతని పని. ముందు కొన్నాళ్లపాటు ట్రెయినింగ్ అయితే కాని. మల్లన్న ఉప్పొంగిపోయాడు. అతనికి 'తళతళ' మెరిసే గుండీలు గల 'డ్రస్సు' యిచ్చారు. తర్వాత కొద్ది రోజులకే అతని చేతికి తుపాకీ వచ్చింది. అతని ఉద్యోగం ప్రారంభమైన కొద్ది నెలలకు ఒక విశేషం జరిగింది. ఒకనాడు తెల్ల అధికారులు ఒక ముప్పయి యేళ్ల యువకుణ్ణి పట్టి తెచ్చారు. అతన్ని గురించి అక్కడి వారందరూ చెప్పుకోవటం విన్నాడు మల్లన్న. అప్పటికి శ్వేతప్రభుత్వానికి వ్యతిరేకత దేశంలో బాగా పెరిగిపోయింది. ఈ పరాయి ప్రభుత్వాన్ని గద్దె దింపితే తప్ప దేశానికి క్షేమం లేదని భారతీయు లందరూ గుర్తించారు. ఆ యువకుడు తనవంటి కొంత మందిని చేరదీసి వారిని ప్రబోధించి, తన స్వల్ప బలంతోనే తన కందుబాటులో ఉన్న శ్వేత అధికారులను హడలగొట్టాడు. కాని విధి ప్రతికూలంగా వ్యవహరించినందువల్ల అతని ప్రయత్నాలు

వచ్చేవారం

ముఖచిత్రం

వ్యాసం!

ఫలించలేదు. పైగా కొత్త నాయకులలో చాలా మందికి హింసాయుతపద్ధతులలో ఉద్యమం సాగించటం యిష్టంలేదు. జనతలో అటువంటి వారికే పలుకుబడి ఎక్కువగా ఉంది కూడా. అతని తోటి యువకులలో చాలామంది చిన్న చిన్న పోరాటాలలో మరణించారు. మరికొంతమందికి బలమైన గాయాలు తగిలాయి. అతడు నిస్సహాయుడైనాడు. అంగబలమూ, అర్థబలమూ, తనతోటి వారల సానుభూతీ కూడా కరువైపోగా కోరలు పీకిన సింహం వలె అతడు కూడా పట్టుబడిపోయాడు. ఆ చివరి పోరాటంలో అతని చేతికి గాయం అయింది. తెల్లవారితే ఆ యువకుణ్ణి కాల్చివేయమని ఉత్తరువులు వచ్చాయి. ఆనాటి రాత్రి మల్లన్న అతడున్న గదిముందు పహరా కాయవలసి వచ్చింది. చేతిలో తుపాకీతో మల్లన్న అటూ యిటూ తిరగటం ప్రారంభించాడు. కటకటాల కవతల గదిలో ఆ యువకుడు దేవుని ప్రార్థన చేసుకుంటున్నాడు. అది బహుశా దేవభాష అయి ఉంటుంది. ప్రార్థన కాగానే అతడు గడ్డిమీద పడుకున్నాడు. సన్నని దీపపు వెలుగు అతని ముఖం మీద పడుతున్నది. అతడు పచ్చనివాడు. ఆజానుబాహువు. నిరంతర వ్యాయామంవలన కండలు తిరిగిన శరీరం కలవాడు. అతని గడ్డం పెరిగి ఉంది. అయినా ముఖంలో అసామాన్యమైన తేజస్సు ఉట్టిపడుతున్నది. మల్లన్న కూర్చుని మళ్లీ అటే చూశాడు. తర్వాత చూపులను మరల్చుకోలేకపోయాడు.

ఆ యువకుణ్ణి తెల్లవారిన వెంటనే తెల్లవారు నిర్దాక్షిణ్యంగా కాల్చివేస్తారు. నిండైన జీవితం గడపవలసిన ఆ యువకుడు మరికొన్ని గంటలలో యిక ఉండడు. మల్లన్న అనుకున్నాడు: 'ఆ యువకుడూ, తనూ, ఒకే దేశానికి చెందినవారు. పరాయి ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి అతడు ఉద్యమం లేవదీశాడు. కాలం కలిసిరాక పట్టుబడిపోయాడు. అతన్ని ప్రభుత్వం అంతం చేస్తున్నది. తనేమో అతనికి కావలా! తెల్లవారగానే తానే తలుపులు తీసి, అతన్ని వెంటబెట్టుకుని వెళ్లి, కాల్చివేసే వారికి అప్పజెప్పాలి. వారు కాల్చివేయగానే శవాన్ని యిద్దరు మనుష్యుల సహాయంతో తీసుకుపోయి జైలు బయట కావలసినవా రెవరైనా ఉంటే అప్పగించవచ్చు. ఎవరూ లేకపోతే పూడ్చించివేయాలి ...' ఆలోచిస్తున్నకొద్దీ మల్లన్న ముఖం అవమానంతో కందగడ్డ అయిపోయింది. అతడు తెల్లవార్లూ అలాగే కన్ను రెప్ప వెయ్యకుండా ఆ యువకుడి ముఖం వంకనే చూస్తూ లోలోపలే క్షోభించిపోయాడు. తెల్లవారి తాళం తీయగానే ఆ యువకుడు లేచి మోకాళ్లమీద కూర్చుని ఒక్క నిముషంసేపు ప్రార్థన చేశాడు. తర్వాత లేచి నిలబడి మల్లన్న వంక నవ్వుతూ చూసి 'పద' మని సంజ్ఞ చేశాడు. మల్లన్నకు కళ్లనీళ్ల పర్యంతమైంది. అతడు నిశ్శబ్దంగా వెలుపలికి నడిచాడు. బయట మరొక 'సెంట్రీ' ఉన్నాడు. ఇద్దరూ ఆ యువకుణ్ణి తమ మధ్య నడిపిస్తూ 'బలిపీఠం' దగ్గరికి తీసుకువెళ్లారు. అక్కడ అంతా సిద్ధంగా ఉన్నారు. తర్వాత కొద్ది క్షణాలకే అతడు తుపాకీ కాల్పులకు గురియై ఒరిగిపోతూ, 'ఇంక్విలాబ్ జిందాబాద్, వందే మాతరమ్' అని అరవటం, కళ్లు మూసుకుని నిలబడిఉన్న మల్లన్నకు వినిపించింది. అతడు ఆ యువకుడి శవాన్ని యిద్దరు మనుష్యులు మోసుకుపోతూ ఉండగా, వెంబడి నడిచాడు. అతనికి తన చిన్నతనంలో తన వూళ్లో ఒకాయన చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది. 'గొప్పవాళ్లూ గొప్పపనులకోసం ప్రాణత్యాగం చేసినవాళ్లూ నక్షత్రా లవుతారు' అని చెప్పాడాయన. మల్లన్న తల పంకించి 'అవును. ఇతడు కూడా నక్షత్రం అవుతాడు' అనుకున్నాడు. ఆ రాత్రి ఆరుబయట మంచుని ఆకాశంలోకి చూస్తున్న మల్లన్న కళ్లకు ఉత్తరదిశగా ఒక కొత్త నక్షత్రం కనుపించింది. అది మిగిలిన మామూలు నక్షత్రాల వలె మిలమిల మెరవటం లేదు అది ఎర్రగా కెంపు వలె, ఆ యువకుడి చేతి గాయం నుంచి స్రవించిన నెత్తురు రంగులో

కుమ్మరిపురుగు

ఉంది. మల్లన్న 'నేను క్షుద్రుణ్ణి. మట్టిలో బ్రతకవలసిన వాణ్ణి' అనుకున్నాడు.

తర్వాత రెండు మూడు రోజులకే అతడు తనకు ఉద్యోగం యిప్పించిన దొర దగ్గరకు వెళ్ళి సలాంచేసి "నే నింక యీపని చెయ్యను మా ఊరికి వెళ్ళిపోతాను" అన్నాడు. దొర ముందు ఆశ్చర్యపోయి తర్వాత "సరే" అని అతని రాజీనామాను అంగీకరించాడు. మల్లన్న పెట్టె బేడా సర్దుకుని ఉద్యోగాన్నీ, ఆ ప్రాంతాలనూ ఒదిలి తన స్వగ్రామం వచ్చేశాడు. వూళ్ళో తన పెద్దలు కట్టించిన యిల్లు కూలిపోబోతూ ఉంటే, తన దగ్గర ఉన్న డబ్బులో కొంత ఖర్చుచేసి దాన్ని బాగు చేయించాడు. తర్వాత మళ్ళీ గిరగిర తిరిగే కుమ్మరిసారె ముందు అతని జీవితం ప్రారంభమైంది. అతని దూరపు బంధువు లెవరో శ్రద్ధ తీసుకొని అతడు మళ్ళీ ఎటూ దేశంమీదికి పోయేందుకు వీలు లేకుండా పెళ్ళిచేసి ఒక యింటివాణ్ణి చేశారు.

అతనికి పెళ్ళి అయిన రెండేళ్ళకు దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఎన్నో వందల యేళ్ళుగా దేశసంపద నంతటినీ కొల్లగొట్టిన పరాయి ప్రభుత్వం 'ఈ జాతి జాగరితమైంది. ఇక మన ఆట లిక్కడ సాగవు' అనుకుని చల్లగా తప్పుకున్నది. మల్లన్న ఒకనాడు గుడికి వెళ్ళి తిరిగి వస్తుండగా కరణంగారి పాలేరు శేషు అతణ్ణి పలకరించి "రేపు రైల్లో గాంధిగా రొస్తున్నారంట! కరణంగారి యింటిల్లిపాదీ ఎద్దులబండ్లో 'టేషను' కాడి కెళ్తారు. నువ్వో రారాదూ, సూద్దువుగాని?" అన్నాడు. మల్లన్న ఆ పేరు వింతకుముందు విని ఉన్నాడు. మనిషి ఎంత బక్కవాడో ఆయన సంకల్పం అంత వజ్ర సన్నిభమైనదనీ, అటువంటి సంకల్పబలంతోనే నిద్రాణమైవున్న జాతిలోని స్వాతంత్ర్యకాంక్షను ఉద్దీపింపజేసి ప్రభుత్వంవారి తుపాకి గుండ కెదురు నడచిన మహా ధైర్యశాలి అని కూడా విని ఉన్నాడు. అతడు శేషుతో "నేనూ వస్తానురా. బండ్లో నీతో బాటు బల్లలో కూర్చుంటాను" అన్నాడు. శేషు తల వూపి 'సరే' నన్నాడు. మర్నాడు స్టేషను దగ్గర చుట్టుపక్కల వూళ్ళనుంచి చాలామంది జనం చేరారు. జాతి పితకు స్వాగతం చెప్పేందుకు ఖద్దరునూలు దండలూ, వూలమాలలూ సిద్ధం చేసుకుని ఉన్నారు. దాదాపు పదకొండు గంటల వేళకు బండి వచ్చి ఆగింది. జనంలో త్రొక్కిడి ఎక్కువైంది. అందరూ కేకలు వేస్తున్నారు. ఆయన ఏ పెట్టెలో ఉన్నాడో తెలియక జనం తికమకపడి అటూ యిటూ పరుగులెత్తారు. మల్లన్న ఎటూ కదలకుండా నిలబడి ఒక పెట్టె కమ్ములు పట్టుకుని జనం తనను తొక్కివెయ్యకుండా తప్పుకున్నాడు. అకస్మాత్తుగా అతడు ఉన్న చోటనే తలుపు తెరుచుకుంది. చేతిలో కర్రతో మోకాళ్ళ వరకూ ఉన్న అంగవస్త్రంతో, మెడలో ఆ క్రింద స్టేషనులో వేయబడిన పూలమాలలతో, అన్నిటినీ మించి ఎదుటివారిని పరవశులను చేసే బోసి నవ్వుతో, నిలబడ్డాడు బాపూజీ జనం

గుంపుగా కూడి జయజయధ్వానాలు చేశారు. కొందరు మెట్లెక్కి పూలమాలలు వేశారు. కొందరు దూరంనుంచి పూలదండలను విసిరివేశారు. ఆయన అలాగే చిరునవ్వు నవ్వుతూ చేతులను జోడించి జనానికి నమస్కరించాడు. మల్లన్న తల ఆయన పాదాల దగ్గర ఉన్నది. అతడు రైలుపెట్టె కమ్ములను రెంటినీ పట్టుకొని ఉండి, తన చోటు నెవరూ ఆక్రమించు కొనేందుకు వీలులేకుండా నిలబడి, ఆయన వంక కన్నార్పకుండా చూశాడు. ఇంత సన్నని మనిషిలో యింత శక్తి ఎక్కడి నుంచి వచ్చింది ? శరీరంలో పిడికెడు మాంసం కూడా లేని యీ మనిషి తుపాకీ గుండ్లకు కూడా వెరవకుండా ఇంత మహత్కార్యాన్ని ఎలా సాధించాడు ? చేతిలో ఏ ఆయుధమూ లేకుండా కేవలం తన సంకల్పబలంతోనే అంతటి మహా సామ్రాజ్యాధినేతలను నీరుకారిపోయేట్టు ఎలా చెయ్యగలిగాడు ? ఆయనలో దైవాంశ ఉండి ఉండాలి. 'అవును. ఆయన దైవాంశ సంభూతుడు. నేను క్షుద్రుణ్ణి. మట్టిలో బ్రతకవలసిన వాణ్ణి' అనుకున్నాడు మల్లన్న. అతడు తన కుడిచేతితో ఆయన పాదాన్ని తాకి కళ్ళ కద్దుకున్నాడు. ఆయన ఆ స్పర్శకు తల వంచి, అతని ముఖంలోకి చూసి నవ్వి తన మెడలోని గులాబీ దండ నొకదాన్ని అతని మీదికి విసిరివేశాడు. మల్లన్న శరీరం పులకరించిపోయింది. అతడు పరవశుడై ఆ గులాబీల మాలను అతి జాగ్రత్తగా ఒక రెక్క అయినా రాలిపోకుండా దాచుకుని ఆ జనంలో నుంచి యివతలికి వచ్చాడు. తర్వాత కొద్ది నిముషాలకు జయ జయ నినాదాల మధ్య రైలు కదలిపోయింది. మల్లన్న ఆ దండను యింటికి తెచ్చి తన యింట్లో మట్టి గోడకు వ్రేలాడుతున్న రాములవారి పటానికి దాన్ని వేసి, తన భార్యతో ఆ వృత్తాంతమంతా గర్వంతో పొంగిపోతూ చెప్పాడు. అది యిప్పటికీ వాడిన రేకులతో అలాగే ఉంది.

మల్లన్న చేస్తున్న పని పూర్తి అయింది. అతడు ఆలోచించవలసిన విషయాలు కూడా పూర్తి అయినయ్. ఆ తర్వాత అతని జీవితం చాలా మామూలుగా గడిచిపోయింది. జ్ఞాపకం చేసుకుని ఆనందించవలసిన సంఘటన లేవీ తర్వాత జరగనేలేదు. అతడు చేతులు కడుక్కుని ఇంట్లోకి వెళ్ళి భోజనం చేసి వాకిట్లోకి వచ్చేసరికి శేషు అరుగుమీద చుట్ట కాల్చుకుంటూ కూర్చుని ఉన్నాడు. మల్లన్న "ఏమిరా శేషూ ? ఏమిటి సంగతులు ?" అని అడుగుతూ అతని ప్రక్కనే కూర్చున్నాడు. శేషు నిట్టూర్చి 'రోజూ ఏముంటయ్‌రా సంగతులు ?' అని, మళ్ళీ అంతలోనే "అన్నట్టు, ఇది విన్నావా ? కరణంగారు గుడికి మెట్లు కొట్టిస్తారట" అన్నాడు.

మల్లన్న ఉత్సాహంతో అన్ని వివరాలూ అడిగి తెలుసుకున్నాడు. ఆవూరి కరణంగారు కొండమీద ఉన్న గుడికి మెట్లు చెక్కించటంవల్ల అందరికీ గుడి అందుబాటులో ఉంటుందని భావించి, అవసరమైన వారితో సంప్రదించి చందాలు పోగు చేస్తున్నాడట. అయిదు రూపాయలకు తక్కువ కాకుండా ఎవరికి తోచినంత వారు ఈ ధర్మకార్యానికి విరాళా లివ్వాలి. ఆ డబ్బు పెట్టి కొండ మీదికి మెట్లు చెక్కిస్తే తమకే గాక ముందు తరాల వారికి గూడా దైవదర్శనం తేలికయిపోతుంది. అలా ధనసహాయం చేసిన వదాన్యుల పేర్లు మెట్లమీద చెక్కిస్తారు.

ఈ విషయం చెప్పి శేషు వెళ్ళిపోయాడు. మల్లన్న అలాగే కూర్చుని ఆలోచిస్తూ ఉండిపోయాడు. అతనికి అంతవరకూ ఎన్నడూ డబ్బుతో అవసరం రాలేదు. పంటల సమయంలో తమ కిద్దరికి సరిపడ గింజలు వస్తాయి. ఇంటి ప్రక్కన ఆవరణలో కొన్ని కూరపాదు లున్నాయి. ఎప్పుడయినా యితర వస్తువు లేవయినా కావలసి వస్తే గింజలు వేసికోవటం మామూలు. ఇప్పుడు ఎలాగయినా సరే అయిదు రూపాయలు సంపాయించాలి.

క్లాసులో పిల్లలంతా, మాష్టారు తన పిలకను మాటిమాటికి సవరించు కొంటుంటే, తెగనవ్వుతున్నారు. అది విన్న మాష్టారు మహాగర్వంగా పిల్లలతో: ఒరేయ్ వెధవల్లారా, నా పిలకనే చూసి నవ్వుతారట్రా, నా పిలకసంగతి మీకు తెలియదు. అందులో కర్రెంటు ఉందిరా కర్రెంటు, ఆ!

ఆ క్లాసులోనే ఉన్న మాష్టారు కుమార్డు లేచి (అమాయకంగా) "నాన్నా మరి ఆ కర్రెంటు పెట్టి మనింటికి లైట్లు పెట్టించకూడదు? రోజూ ఇల్లుగలవారితో పోట్లాడక పోతే!"

కొల్లా సాంబశివరావు (గుంటూరు)

అతడా మరునాటి నుంచి నాలుగు రోజులు విర్విరామంగా పొంచిన నడుం ఎత్తకుండా పనిచేసి కుండలు తయారుచేశాడు. అన్నీ మామూలు కుండలే కాకుండా కొన్నింటికి చిత్రమైన నగిషీ చెక్కాడు. ఇన్ని యేళ్ళ నుంచి ఆ పనిలో అతనికి లభించిన నైపుణ్యమూ, చేతులలోని పనివాడితనమూ .... అంతా ఉపయోగించి కొన్ని కుండల మీద అద్భుతమైన నగిషీ చెక్కాడు. ఇరవై రోజుల తర్వాత ఆవంలోంచి ఒక్కొక్క కుండనే బయటికి తీస్తూ, జాగ్రత్తగా చూస్తూ, సంతృప్తితో తల పంకిస్తూ, 'బస్తీవాళ్ళు చూస్తే నిముషంలో అమ్ముడుపోవూ' అనుకున్నాడు. అతని నానాడు తన కృషివల్ల కలిగే ఆనందం మాటికి నూరు పాళ్ళూ కలిగింది.

తర్వాత అతడు శేషు దగ్గరికి వెళ్ళి 'ఒరే శేషూ ! మనం ఒకసారి బస్తీకి వెళ్ళి రావాలి. మీ అయ్యగార్ని అడిగి బండీ, ఎడ్లూ వొచ్చేట్టు చూడరా !' అని అడిగాడు. శేషు తాడుపేను కుంటున్న వాడల్లా, తల పైకెత్తి చూసి, నవ్వి "బస్తీలో నీకేం పని తగిలిందిరా ? ఏదో విశేషం ఉన్నట్టుందే. ఎన్నడూ తిరునాళ్ళకైనా రానివాడివి, నీకు పట్నంలో పనేంటబ్బా ?" అన్నాడు.

మల్లన్న విషయమంతా వివరించి చెప్పి "ఇవి చేతులు కావు కాళ్ళనుకోరా బాబూ ! కాస్త సాయం చెయ్యరా" అన్నాడు. శేషు చుట్టముక్క అవతల పారేసి "అయితే, నాకు తెలియక అడుగుతాను .... నీకు డబ్బెందుకురా ?" అని ప్రశ్నించాడు. మల్లన్న "ఎందుకో ఒకందుకు. ఆ ఆరా లన్నీ నీ కెందుకు ? నాకు కావలసింది అయిదు రూపాయలే. తతిమ్మాదంతా నీకే యిచ్చేస్తాను" అన్నాడు. శేషు ఒక్క క్షణం ఆలోచించి 'సరే' అన్నాడు.

మర్నాడు రాత్రి శేషు యజమాని అనుజ్ఞ తీసుకుని, బండి తోలుకొని మల్లన్న యింటికి వచ్చి కేక వేశాడు. మల్లన్న ఎప్పటిదో పాత చొక్కా ఒకటి తొడుక్కుని సిద్ధంగా ఉన్నాడు. ఇద్దరూ నెమ్మదిగా ఆ కుండలను బండిలో చేర్చి పదిలంగా అమర్చి త్రాళ్ళు వేసి బిగించారు. బండి కుదుపుకు కుండలు దెబ్బతినకుండా జాగ్రత్తగా త్రాళ్ళు కట్టిన తర్వాత శేషు "మనం చాలా జాగ్రత్తగా ఉండాలిరా. ఇవి ఏనుగుల్లాగా ఉన్నాయే గాని వొట్టి బెదురు గొడ్లు. లారీ చప్పుడు వింటే చాలు బెదిరిపోతాయి" అన్నాడు. మల్లన్న తల వూపి, భార్యను కేకవేసి "తలుపు వేసుకో" అన్నాడు. ఆమె తలుపువేసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

ఇద్దరూ ప్రయాణం సాగించారు. బస్తీ దాదాపు పన్నెండు మైళ్ళు ఉంది. అక్కడక్కడ రోడ్డుమీద లారీ వొస్తున్న సవ్వడి వినిపించగానే బండిని పక్కగా ఆపి పగ్గాలు గట్టిగా పట్టుకుని ఆగిపోయేవారు. కళ్ళు మిరుమిట్లు గొలిపే కాంతితో లారీలు తమను దాటిపోగానే అప్పుడు 'అమ్మయ్య' అనుకుని మళ్ళీ బయలుదేరేవారు. ఈవిధంగా ప్రయాణం సాగించి బస్తీ శివార్లలోకి వచ్చేసరికి తూర్పు తెల్లబడుతున్నది. రకరకాల పక్షులు తమ తమ గూళ్ళను వదలి ఆహారంకోసం గుంపులు గుంపులుగా ఎగిరి పోతున్నాయి.

బస్తీ శివార్లలో యిద్దరు వ్యక్తులు పళ్ళ సందున పేవపుల్లలతో, నిలబడిఉండి వూళ్ళోకి వచ్చే బండ్లవారి దగ్గర పన్ను వసూలు చేస్తున్నారు. వారు మామూలుగానే కుండలతో నిండి ఉన్న యీ బండిని కూడా ఆపి ఒక చిన్న చీటీ యిచ్చి "మూడణా లివ్వవయ్యా" అన్నారు. మల్లన్న బండి వెనకనుంచి ముందుకు వొచ్చి "ఎందుకూ ? ఇవేం అద్దె బండ్లు కావుగా. బండి మాది. ఎద్దులు మావి. కుండలు మావి. మేము డబ్బెందుకు కట్టాలి ?" అని వాళ్ళతో వాదన వేసుకున్నాడు. "కుండలు అమ్ముకొనేందుకు వొచ్చిన మాట నిజమే. అందుకైతే పన్ను మీరు అడగటమూ, మేము కట్టటమూ సబబుగా ఉంటుంది. అంతేగాని వూరికే బండి లోపలికి వస్తే పన్నం

కుతూ ?" అని నిగ్గదీశాడు. చుట్టూ చేరిన పది మందీ తలా ఒకమాటా అని అతన్ని హేళన చేశారు. ఒకడు "ఆ పన్ను అంతే. నువ్వు కట్టక తప్పదు." అన్నాడు. మల్లన్న చిన్నబుచ్చుకున్నాడు. దీనికి తోడు అతని దగ్గర కాని డబ్బు కూడా లేదు. అతడు ఆ వ్యక్తి చేతులు పట్టుకుని "బాబ్బాబు ! కాస్త కనికరించు. కుండ లమ్ము కునేందుకు పోతున్నాంగా. సాయంకాలం తిరిగి వచ్చేటప్పుడు తప్పకుండా యిస్తాన్లే. నా దగ్గ రిప్పుడేమీ డబ్బులేదు" అన్నాడు. ఆ వ్యక్తి వికటంగా నవ్వి "మంచివాడివే. నేను పది గంటల కల్లా ఆఫీసులో డబ్బు కట్టాలి. నేను 'తర్వాత యిస్తానంటే' అక్కడ వూరుకోరు" అన్నాడు. శేషు బండిమీద కూర్చుని చేతుల్లో పగ్గాలు గట్టిగా పట్టుకుని ఉండి యిదంతా విని మల్లన్నను పిలిచి "వాళ్లతో వాద నెందుకురా ? ఈ పావలా తీసుకుని ముందా ముడుపు చెల్లించుకో, తర్వాత చూసుకోవచ్చు" అన్నాడు ఒక పావలా బిళ్ల తీసి యిస్తూ. మల్లన్న దాన్ని అందుకుని "రక్షించావు" అనుకుని పన్ను కట్టి రశీదు తీసుకున్నాడు.

శేషు పగ్గాలు ఒదిలిపెట్టకుండా చాలా జాగ్రత్తగా నడుపుతున్నాడు బండి. అతనికి మార్కెట్టుకు దారి తెలుసు. ఎద్దులు తెల్లని ఏనుగుల వలె ఠీవిగా నడుస్తున్నాయి. మరి కొద్ది దూరం గడిస్తే మార్కెట్టు చేరుకోగల రనగా పెద్ద దారుణం జరిగిపోయింది. ప్రక్క వీధిలో నుంచి వొస్తున్న లారీ హారను శబ్దం విని ఎడ్లు బెదిరిపోయి, శేషు చేతిలో పగ్గాలు గట్టిగా పట్టుకుని కూర్చుని ఉండటంవల్ల, ఎటూ పరుగెత్తలేక వెనక్కు వెనక్కు నడుస్తూ పోయి బండి వొక పెద్ద ప్రహరీ గోడకు తాకించాయి. వీధిలో జనం వింతగా చూశారు. మల్లన్న పరుగెత్తుకుపోయి చూశాడు. అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. ఎర్రనిరంగు వేసి వింత వింత నగిషీలతో తన కున్న నైపుణ్యం అంతా వినియోగించి రాత్రింబగళ్లు శ్రమపడి తయారుచేసిన కుండలన్నీ తప్పు పప్పయి పోయాయి. శేషు పగ్గాలు చక్రానికి వేసి కట్టి వెనక్కు వచ్చి చూశాడు. అతనికి కూడా చాలా మనస్తాపం కలిగింది.

తర్వాత యిద్దరూ అక్కడే కాస్సేపు కూర్చున్నారు. మల్లన్న మోకాళ్ల చుట్టూ చేతులు కట్టుకుని దిగులుగా కూర్చుండిపోయాడు. శేషు కొద్ది సేపు తనలో తనే బాధపడి తర్వాత హఠాత్తుగా శివమెత్తిన వాడివలె లేచి వెళ్లి ఎడ్లను బాదటం ప్రారంభించాడు. మల్లన్న లేచి వెళ్లి అతన్ని ఆపి యివతలికి లాగి, "నోరులేని జంతువులను బాదు కుంటే ఏం లాభం ? పాపం ! అవేం చేశాయి ? మన రాత అలా ఉంది" అన్నాడు.

తర్వాత యిద్దరూ యింటిదోవ పట్టారు. మల్లన్న యింటిముందు ఆగి శేషు "మల్లన్నా! మళ్లీ నెలరోజా లాగిపోదాం లేరా" అన్నాడు. మల్లన్న నిరుత్సాహంగా 'సరే' అన్నాడు. ఆ రాత్రీ, మర్నాడు కూడా అతడు నిరుత్సాహంగా గడిపాడు. కాని రెండు రోజులు గడిచేసరికి అతనిలో మళ్లి పట్టుదల వచ్చింది. అనుకున్న పని అనుకున్న

ట్టుగా జరిగితే తప్ప తనకు మనశ్శాంతి లేదు. ఇలా ఎన్ని అవాంతరాలూ, అడ్డంకులూ వొచ్చినా సరే తాను అనుకున్న పనిని సాధించి తీరాలి. అప్పు అప్పుడు కాని ప్రశాంతంగా నిద్ర అయినా పట్టదు.

అతడు మళ్లీ పని ప్రారంభించి మునుపటి కన్నా రెండింతలు పట్టుదలతో, దీక్షతో పని చేశాడు. మరొక యిరవై రోజుల తర్వాత మళ్లీ బస్తీకి ప్రయాణ మైనారు. ఈసారి వారి ప్రయాణం సజావుగానే సాగిపోయింది. బస్తీ మార్కెట్టులో మల్లన్న అనుకున్నట్టు నిముషాల మీద అమ్ముడుపోక పోయినా, సాయంకాలం వేళకు

ఒక ఎలిమెంటరీ స్కూల్‌లో బలిచక్రవర్తి నాటకం జరుగుతోంది.

వామనుడు:-"దానవరాజా! ఓ, బలిచక్రవర్తీ! ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని అందుకొన్నా, ఇక మూడవ అడుగు ఎక్కడ వుంచేది?"

బలి:-(తన ప్రేలితో శుక్రుని తలను చూపి) "అక్కడ యుంచండి..."

వామనుడు:-"ఛీ, ఛీ! వాసూ! వానితలపై గాదురా! నీ తలపై నేరా! కావలనంటే మన పిలక టీచర్ను అడుగు.

టి. హరనాథ్ (పుంగనూరు)

కుండలలో సగానికి పైగా చెల్లిపోయాయి. అప్పటికే ఎనిమిది రూపాయల అమ్మకం కనిపించింది. ఇక ఆట్టేసేపు ఉండలేక మిగిలిన కుండలను అక్కడి వారికి టోకుగా యిచ్చి తిరుగు ముఖం పట్టారు. డబ్బు అంతా లెక్క పెట్టుకుంటే మొత్తం పదకొండు రూపాయల చిల్లర ఉంది.

మల్లన్న అందులో అయిదు రూపాయలు ఉంచుకుని మిగిలినదంతా శేషు చేతికిచ్చి "ఇదుగో! ఇది నువ్వుంచుకో" అన్నాడు. శేషు "అదేమిట్రా! నా కెందుకూ ?" అని అడిగాడు. మల్లన్న "నా కీ అయిదు రూపాయలూ చాలు. నువ్వు నాతో బాటు కష్టపడ్డావుగా. నువ్వు నీ యజమానిని ఒప్పించి బండి తీసుకు రాకపోతే నా పని అయ్యేది కాదుగా. ఎందుకయినా ఉంటుంది. దగ్గర ఉంచుకో" అన్నాడు. శేషు నవ్వి 'సరే' అంటూ ఆ చిల్లరను తలగుడ్డలో దాచుకున్నాడు.

మల్లన్న ఆ రాత్రి భోజనంచేసి కరణంగారి యింటికి వెళ్లాడు. ఆయన యాభై యేళ్లవాడు. పంచలో కూర్చుని ఉండి పిల్లలచేత ఎక్కాలు వల్లె వేయిస్తున్నాడు. దణ్ణంపెట్టి నుంచున్న మల్లన్నను చూసి గుర్తించి "నువ్వా ? ఇలా వొచ్చావేం మల్లన్నా. కూర్చో. ఏమిటి సంగతులు ?" అని అడిగాడు. మల్లన్న పంచలో వొదిగి కూర్చుంటూ "బాబుగారూ ! మీరు గుడికి మెట్లు చెక్కిస్తున్నారటగా ?" అని అడిగాడు. కరణంగారు నవ్వి "అవునోయ్ ! ఆ ఆలోచన రాగానే నలుగురికీ చెబితే 'సరే' నన్నారు. ఎవరికి తోచిన సహాయము వారు చేస్తున్నారు. ఇప్పటికి కొంత డబ్బు ప్రోగయింది కూడా. రేపు దశమినుంచి పని మొదలుపెట్టాలని అనుకుంటున్నాము" అన్నాడు.

మల్లన్న తలగుడ్డలో నుంచి అయిదు రూపాయల చిల్లర తీసి ఆయన ముందుంచి భయ భక్తులతో "ఇవి అయిదు రూపాయలు బాబుగారూ ! కుండలు కొన్ని పట్నానికి తీసుకుపోయి అమ్మితే వచ్చింది. దీన్ని ఆ డబ్బుతో కలిపి మీకు తోచినట్టు వినియోగం చెయ్యండి." అన్నాడు. కరణంగారు ముగ్ధుడై కాస్సేపు అతని వంక చూసి తర్వాత "అలాగే, చేస్తాను" అంటూ ఆ డబ్బును తీసుకున్నాడు.


మల్లన్న మరేమీ మాటాడలేకపోయాడు. అనుకున్న పని చెయ్యగలిగాననే సంతృప్తితోనూ, సంతోషంతోనూ, అతడు ఉక్కిరిబిక్కిరవుతూ "వొస్తాను బాబుగారూ !" అంటూ మెట్లుదిగి త్వరత్వరగా యింటివైపు నడిచిపోయాడు. కరణంగారు అతడు కనిపించినంతసేపు చూసి తర్వాత యింట్లోకి వెళ్లాడు.

* * *

ప్రక్కనే ఒక కాకి 'కావు కావు' మని వేసిన కేకకు. మెట్టుమీద కూర్చుని మగతగా నిద్ర పోతున్న ఆ వ్యక్తి ఉలికిపడి లేచాడు. ప్రకృతి బాగా చల్లబడిపోయింది. సూర్యబింబం నిప్పు ముద్దవలె పశ్చిమాద్రిని చేరబోతున్నది. పక్షులు గుంపులు గుంపులుగా ఎగిరిపోతూ రొద చేస్తున్నాయి. పశ్చిమదిశ ఎర్రని కాంతితో శోభ యమానంగా ఉంది.

అతడు మళ్లీ ఆ పేరువంకనే చూశాడు. క్రింద మెట్టుమీద 'సుంకాశేషు' అని మరొక పేరు ఉంది. అతడు లేచి దిగివొస్తూ "ఈ మెట్లు చెక్కించినవారు భక్తులను అంచె లంచెలుగా భగవంతుడికి దగ్గరగా చేస్తున్నారు. అందువల్ల వారికి సంక్రమించే పుణ్యలేశం వారిని యీ జనన మరణ క్లేశాలనుంచి యీపాటికి తప్పించే ఉంటుంది. వారిని ఎవరూ గుర్తించకపోయినా వారు ధన్యులే" అనుకున్నాడు. ★

గళ్లనుడికట్టు - 83



అడ్డం


1. కావాలి వరే ! ఊరా, రథ్సగా ?
3. జగతి దేనికి ?
5. గొల్లభామ !
7. వేగిరపాటు, అని విఘంటువు
9. వాడుకలో తప్పుచేసి కోరుకునేదా ?
12. బీద భటుడా ?
13. పిధి చివర అం.
15. యాతన, చేయుట. మోటారుకారికచివర పరీక్షించవచ్చు.
17. కలువలజనములో వెతికితే సమూనా దొరుకుతుంది.
19. ధర.
20. చిందరవందర అయిన స్థానాలు.
21. అటునుంచి వెలుగు.
23. చేతిగుడ్డ.
25. చక్కని పలువరున కల స్త్రీ.
28. అటునుంచి నీటిలో తేలే విద్య !
30. వర్షం.
31. చలనము.
34 నవమాలిక.
38. డబ్బు.
39. ఆజ్ఞ.
40. వర సమూహములో దాక్కున్న నాలుక.

నిలువు

1. మోటారు బండిలో ఎంత పొగరు !
2. క్రింద నుంచి జడ.
3. 3 అడ్డంలో ఉండేవారు.
4. ప్రతిపక్షము తిరుగుడులో ఓర్పు ఉంది !
5. కారం కల ఒక వృక్ష విశేషం !
6. తరగతి మధ్య తగ్గిస్తే సమూహం.
7. ఆదరణ తగ్గిపోతే విచారం రాక ఏంచేస్తుంది ?
8. వళ్ళు కొరికిన ఒక స్త్రీ.
10. మాకసిలో చిక్కు చాలా ఉంది జాగ్రత్త !
11. తలక్రిందులయిన వాద్య విశేషం.
12. పెట్టె.
14. చివ్వరలోపిస్తే కలహం.
15. మెడపట్టీ.
16. రచయితలు ఒడంబడికను పోలిఉంటారు !
17. రేణువు.
18 తలక్రిందులయిన వేదికలు.
22. వేడివల్ల ఏర్పడేది !
24 ఇంద్రుని సారధి.
26. వరదల సర్దుబాటులో కప్ప, మబ్బు!
27. పండులోని ఖండము.
29. ఎరక !
30. గన్రరం, బాణం !
32. ఇవ్వబడినది.
33. క్రిందనుంచి ఆ చిలుకల మధ్య గిండిచెంబు.
34. వినయం వంటి నమస్కారం.
35. శక్తి ఉత్సవము.
36. నొప్పి !
37. వసంతసేనలో దండు ఎక్కడ ?

★

82-వ గళ్ళనుడికట్టుకు జవాబు



జడ్జి:-ఏయ్, నువ్వు మహా పెద్ద పేరుమోసిన దొంగలా గున్నావు; లేకపోతే, మా అబ్బాయి జేబులో డబ్బేకొట్టేస్తావటరా? నీకు ఆరేళ్ళ జైలు శిక్ష 'పో!'

దొంగ:-దండాలండి అయ్యగారు, మళ్ళీ ఎప్పుడు కనిపించమంటారు?

కొల్లా సాంబశివరావు (గుంటూరు)

న్యూఢిల్లీ లేఖ

7వ పేజీ తరువాయి

కృత్రిమంగా అవసర వస్తువుల ధరలు తగ్గించే సదుపాయం ఉండేది. తిండి గింజలు పండించే రైతుకే కానివ్వండి, వస్త్రం నేసి ఇచ్చే నేత పని శ్రామికునకే కానివ్వండి, ఇళ్ళు కట్టే తాపీ పని వారికే కానివ్వండి, పాదరక్షలు కుట్టిఇచ్చే చర్మపారి శ్రామికునకేకానివ్వండి ఖర్చులు గిట్టాయా అన్న ఆలోచనే ఉండేది కాదు. ప్రభుత్వ విధానాలవల్ల వీరు ఎంతగా కృంగి పోయారంటే, తమ సరకులను దళారులకు అందజేసి వారు ఇచ్చిన ధరలు పుచ్చు కోవలసి వచ్చేది. ఆ దళారులను తప్పించుకుని నిలవ గలిగిన స్తోమతు వీరికి లేక పోయేది.

ఇక మూడవ కారణం. సాధారణంగా మధ్య తరగతి కుటుంబంలో సంపాదించేవారు ఒక రుంటే అనుభ వించేవారు నలుగురుంటారు. అందువల్ల అంత కంటే తక్కువ ఆదాయం వచ్చే కార్మికుల కుటుం బాలే హాయిగా జీవిస్తున్నాయి. కార్మికుల కుటుం బాలలో స్త్రీలు, పురుషులు, పిల్లలు అనే వివక్షత లేకుండా అంతా పని చేస్తారు.

మధ్యతరగతి ప్రజలు సమస్యలనుచర్చిస్తున్నప్పుడు పై మూడు అంశాలు పరిశీలించటం ముఖ్యం.

పైకి వీరి పరిస్థితులు ఇంత దారుణంగా కని పిస్తున్నా, ప్రభుత్వం చూస్తూ ఊరుకున్నదని అనుకోటం పొరపాటు. మధ్యతరగతివారికీ, నిర్ణీత ఆదాయాలువచ్చే వారికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, కూడా తోడ్పడి వారి సంక్షేమం కోసం ప్రభుత్వ శాయశక్తులా కృషి చేస్తోంది."

మధ్యతరగతి ప్రజలను మెప్పించడానికి రచయిత సుదీర్ఘమైన సంజాయిషీ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంలో వారొక బ్రహ్మాండమైన సత్యాన్ని ఆవిష్కరించారు. ఇవి వారి మాటలు: తిండి గింజల ధరవరలు గిరాకీ, సరఫరా సిద్ధాంతాన్ని అనుసరించి నిర్ణయ మవుతాయి. పంటలు బాగా పండితే అమ్మ కానికి సరకు ఎక్కువగా వచ్చి ధరలు నిలకడగా ఉంటాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇప్పుడు బాగా పెరిగింది. 1950—51 లో 5 కోట్ల 30 లక్షలటన్నుల తిండిగింజలు పండితే 1960-61లో 7 కోట్ల 89 లక్షల టన్నులు పండాయి. తృతీయ ప్రణాళిక అంతానికి వీటి ఉత్పత్తి 10 కోట్ల టన్నులకు పెరుగ వచ్చునని అంచనా. ఈ కారణంగా ఒక వైపు జనాభా పెరుగుతున్నా ఇబ్బంది అని పించలేదు. 1950—51 లో సగటున తలకు 14. 5 ఔన్సుల తిండి గింజలు లభిస్తే ఈనాడు 16. 5 ఔన్సులు లభిస్తున్నాయి. మూడవ ప్రణాళిక అంతానికి పంటలు అధికమై తలకు17.5 ఔన్సులు లభించ వచ్చునని అంచనా. ఈప్రణాళిక ప్రారంభంలో ప్రభుత్వం వద్ద 25 లక్షల టన్నుల తిండి గింజలు నిల్వఉన్నాయి. వీటికి తోడు దిగుమతి చేసుకో దలచిన 1 కోటి 44 లక్షల టన్నుల గోధుమలు దిగుమతి అవుతే, తిండి గింజల ధర వరలు నిలకడగా ఉంటాయని నిర్భయంగా చెప్ప వచ్చు. వస్త్రం: ద్వితీయ ప్రణాళిక కాలంలో వస్త్రోత్పత్తి కూడా బాగా పెరిగింది. అంతకు మునుపు మిల్లులు 377 కోట్ల గజాల వస్త్రం, మర మగ్గాలు 14 కోట్ల గజాల వస్త్రం ఉత్పత్తి చేయగా, ఈ ప్రణాళిక క్రింద మిల్లులు 517 కోట్ల 70 లక్షల గజాలు, మరమగ్గాలు 37 కోట్ల 50 లక్షల గజాల వస్త్రం తయారు చేశాయి. ఖాదీ ఉత్పత్తి పది రెట్లు పెరిగింది. చేనేత పరిశ్రమ ఉత్పత్తి 74 కోట్ల గజాల నుంచి 190 కోట్ల గజాలకు పెరిగింది. తృతీయ ప్రణాళికా కాలంలో మిల్లులు 580 కోట్ల గజాల వస్త్రం, చేనేత పరిశ్రమ 350 కోట్ల గజాల వస్త్రం తయారు చేయగలవని అంచనా. దీనివల్ల కూడా మధ్యతరగతి వారికి కొంతలో కొంత మేలు కలుగుతుంది.

తృతీయ ప్రణాళిక ప్రారంభంలో, పారిశ్రామిక ప్రదర్శనం ఏర్పాటైన ఈ సమయంలో అసలీ గొడవ అంతా ఎందుకు వచ్చినట్లు? త్వరలో జరుగ నున్న ఎన్నికలే ఇందుకు సమాధానం.

ఇంత వరకూ బాగానే ఉన్నది. కాని ధరవరల పెరుగుదలకు కారణం ఏమిటో ఈ సమాధానంవల్ల తెలియుటం లేదు. గిరాకీ, సరఫరాల సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు బాగానే ఉన్నది కాని, ధరవరల విషయంలో మౌనం వహించారు. జీవన వ్యయం పెరుగుతున్నంతగా ఆదాయాలు పెరగటం లేదనేకదా మధ్య తరగతి వారు గొడవ పెడుతున్నారు. అధికో త్పత్తి వల్ల వారికి ఏ విధమైన ప్రయోజనం కనిపించ లేదు. చక్కెర ఉదంతమే ఇందుకు ఉదా హరణగా తీసుకోవచ్చు. గిరాకీ, సరఫరాల సిద్ధాంతాన్ని బట్టిచూస్తే చక్కెర ధరలు బాగా పడి పోవలసింది. మనకు ఓట్లు కావాలి కాబట్టి రైతును సంతృప్తి పరచక తప్పదు. అందుకు చెరుకు ధర తగ్గించరాదు. కాంగ్రెసు ఎన్నికల ఉద్యమానికి ధనం అవసరంకనుక చక్కెర పరిశ్రమను కూడ గట్టుకోవాలి. అందువల్ల చక్కెరధర తగ్గించే వీలులేదు. మరోవిధంగా చెప్ప వలసివస్తే స్వేచ్ఛావ్యాపారంలో ప్రధానమైన గిరాకీ, సరఫరాల సూత్రం పార్టీ అవసరాల దృష్ట్యా ఇక్కడ పనిచెయ్యకుండా ఉన్న దనాలి.

మధ్యతరగతి ప్రజల దౌర్భాగ్య మేమంటే,తమ వర్గానికి చెందిన వారి వల్లనే వారు సర్వనాశనం అవుతున్నారు. కార్మికులలోంచి మంత్రిగా వచ్చిన వ్యక్తి, ఆ వర్గం సంక్షేమాన్ని కాపాడేందుకు సదా ప్రయత్నిస్తాడు. శ్రీ జగ్జీవన్‌రామ్ షెడ్యూల్డ్ కులాల వారి నందరినీ కలిపి ఒక ఉపజాతిని సృష్టించారు! అదే మధ్య తరగతికి చెందిన వ్యక్తి అవుతే, తన వర్గాన్ని నాశనం చేసేందుకు శాయశక్తుల పని చేస్తాడు. మధ్యతరగతి వారిలో ఐకమత్యం లేనందువల్లనే అతడు ఆ పని చేయ గలుగు తున్నాడు. వారు తమలో తాము ఎప్పుడూ కీచు లాడు కుంటూనే ఉంటారు. తమకంటే ఉన్న వారిని అనుకరిస్తూ, హోదా కోసం తాపత్రయ పడుతూనో, ఇస్త్రీ మడతలు నలగ కుండా జాగ్రత్త పడుతూనో కాలక్షేపం చేస్తారు. వారికి లాబీ అంటూ లేదు. ఆర్భాటం చేసే శక్తి అంతకు మునుపేలేదు. ★

యువ ప్రపంచం

మన విశ్వవిద్యాలయాలు: కొన్ని సమస్యలు

విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోరాదని, స్వేచ్ఛాపూరిత వాతావరణంలోనే అవి సక్రమంగా పనిచేయ గలుగుతాయనీ విద్యావేత్తలు తరచు ఉద్ఘాటిస్తూఉంటారు. విద్యకు సంబంధించిన సమస్యలలో అర్హత లేనివారు కలుగజేసుకుంటే మేలుజరగటం మాట దేవుడెరుగు కీడు జరగటం మాత్రం ఖాయం! అయితే ఈనాటి మన విశ్వవిద్యాలయాలకు సంబంధించిన కొన్ని ఇతర సమస్యలు ఉన్నాయి. వాటిని ప్రజల ముందు, ప్రభుత్వం ముందు ఉంచటం ఎంతైనా అవసరంగా కనిపిస్తోంది. ఇవి ప్రధానంగా విద్యార్థుల సమస్యలు.

ఇటీవల అలీఘర్ విశ్వవిద్యాలయంలోను, అంతకుముందు అలహాబాదు, కాశీ విశ్వవిద్యాలయాలలోను జరిగిన అల్లర్లవల్ల అంతవరకు గుట్టుగాఉన్న ఈసంస్థల వ్యవహారాలు రచ్చకెక్కాయి. విద్యార్థులలో క్రమశిక్షణ లోపించిందని, ఏవో రాజకీయపక్షాలు స్వప్రయోజనాలు సాధించుకునేందుకు ఈ అల్లర్లను రెచ్చగొట్టాయని సరిపెట్టుకుంటే అసలు విషయాలను విస్మరించే ప్రమాదం ఉన్నది.

ఈనాడు మన విశ్వవిద్యాలయాలు, ముఖ్యంగా కొన్ని కళాశాలలను స్వయంగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలు (Residential) సర్వ అవలక్షణాలకు నిలయాలుగా పనిచేస్తున్నాయంటే అతిశయోక్తిలేదు. ఇక్కడ రాజకీయాలు, మతతత్వాలు, కులతత్వాలు, అసమర్థత, దురభిమానాలు స్వేచ్ఛగా ఏలుబడి సాగిస్తున్నాయి. విద్యార్థులకు, విద్యకంటే ముఖ్యంగా సత్ప్రవర్తన, క్రమశిక్షణ గరపవలసిన అధ్యాపకులకు, అధికారులకు ఈ అవలక్షణాలు పట్టినప్పుడు విద్యార్థులనుగాని, రాజకీయ పక్షాలనుగాని నిందించి ప్రయోజనమేమిటి?

విశ్వవిద్యాలయ కళాశాలలో ఆయాశాఖల అధిపతులు, అధ్యాపకులు బ్రహ్మిని తిమ్మిని, తిమ్మిని బ్రహ్మిని చేయగల సమర్థులుగా ఉన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు వారి అడుగులకు మడుగులొత్తక తప్పటంలేదు. విద్యార్థి తెలివితేటలతోగాని, పరిశ్రమతోగాని ఇక్కడ నిమిత్తంలేదు. అధ్యాపకుల కరుణ ప్రసరిస్తేనే అతనికి ముక్తి. వారికి దయకలుగుతేనే అతనికి క్లాసు. దయ కలగటానికి కారణం ఏదైనా కావచ్చు. అలాగే ఆగ్రహం కలగటానికికూడా. మార్కులు తగ్గించడానికి, వెయ్యడానికి అధ్యాపకుల ఆగ్రహానుగ్రహాలే ప్రధానంగా పనిచేస్తున్నాయి. విశ్వవిద్యాలయాలకు స్వేచ్ఛ వున్నదికనుక వీరి నిర్ణయాలను సవాలుచేసే అవకాశం లేకపోతోంది.

అధ్యాపకులలో సాధారణంగా రెండువర్గాలు ఉంటున్నాయి. వీరిలో వీరికి బద్ధవైరం. పైకి ఒకరితో ఒకరు మర్యాదగానే ప్రవర్తించినా లోలోపల పొగలు కక్కుతూ వుంటారు. వీరి శగలు, పొగల ఫలితం కూడా విద్యార్థులకే దక్కుతుంది! ఫలానా విద్యార్థి ఒక వర్గానికి అనుకూలుడని రెండవ వర్గంవారికి అనుమానం కలిగిందా ఇక అతని భవిష్యత్తు తేలిపోయిందనే అనుకోవచ్చు! ఇలా ఎంతమంది విద్యార్థులు నలిగిపోయారో అంచనా వేయటం కష్టం. అలాగే ప్రతిభ, పరిశ్రమతో అట్టే అవసరం లేకుండానే ఎంతమంది విద్యార్థులను అదృష్టం వరించిందో కూడా చెప్పడానికి వీలుకాదు.

అధ్యాపక వృత్తికి ప్రతిభావంతులను ఆకర్షించేందుకు మంచి జీతాలు ఇవ్వాలని విశ్వవిద్యాలయాల ధన సహాయ సంఘం భావించి అందుకు తగిన వసతులుకల్పించడం సంతోషదాయకమే. కాని మన విశ్వవిద్యాలయాలు ఈవసతులు ఎలా వినియోగిస్తున్నదీ పరిశీలించడం అవసరం. విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడంలో కూడా యోగ్యత మరుగున పడిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

ఈ విషయాలేవీ బయటపడే అవకాశం లేదు కనుక, విద్యావేత్తలు, ప్రభుత్వం జోక్యం కలిగించుకొని సరిదిద్దటం అవసరం. ఆ పని జరగనప్పుడు అలీఘర్ అల్లర్లు మరొకచోట తలఎత్తితే ఆశ్చర్యపడవలసిన అవసరం ఉండదు. విద్యార్థులను రాజకీయ పక్షాలను నిందించి ప్రయోజనమూ ఉండదు.

—వి. ఆర్. (మద్రాసు)

పొట్టి కథలు

బికారి ఎవరు?

ఒక ఫకీరు, భార్య పత్తిడి చేసి బ్రతిమాలగా, బ్రతిమాలగా అక్బరు చక్రవర్తిని యాచించడానికి వచ్చాడు.

అదే సమయంలో అక్బరు పాదుషా నమాజు చేస్తున్నాడు. ఫకీరు ఆయన ప్రార్థించడం ముగిసేవరకు అక్కడే నిలబడి పాదుషా ప్రార్థనలో నుంచి లేచి వస్తారు అనగా ఫకీరు తిరిగి తను వచ్చినదారినే వెళ్ళిపోతున్నాడు.

అక్బరు వెళ్లిపోతున్న ఫకీరుని వెనుకకు పిలిచి అడిగాడు.

"మహాత్మా! ఏదో పనిమీద నా దగ్గరకు వచ్చినవారు నాతో మాట్లాడకుండా తిరిగి వెళ్లిపోతున్నారు కారణం !"

ఫకీరు:- "మొదట నేను అక్బరు పాదుషాని ఏదైనా యాచించుదామని వచ్చాను. కాని పాదుషా వారే యాచకులని తెలుసుకున్నాను. నేను ఒక బికారిని యాచిద్దామని రాలేదు. నేనూ ఆ భగవంతునే యాచిస్తాను.

కె. సత్యనారాయణమూర్తి

* * *

తెలివిగలవాళ్ళు

ఒక ఉపన్యాసకుడు ఉపన్యాస వేదికపై ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు.

"మీ దేశంలో 50 శాతం మనుష్యులు తెలివితక్కువవాళ్ళే."

ఇది విన్న ఆ దేశవాసులకు కోపం వచ్చి వెంటనే వాళ్ళంతా కర్రలూ, బడితెలూ తీసుకొని అతనిని తన్నటానికి సిద్ధమైనారు.

ఇది చూచిన ఆ ఉపన్యాసకుడి గుండెలు దిగజారిపోయి, వెంటనే తమాయించుకొని మళ్ళీ ఇలా చెప్పాడు.

"అహాఁహాఁ! మాట జారింది. మీ దేశంలోని ప్రజల్లో 50 శాతం తెలివిగలవాళ్ళే సుమా!"


వెంటనే ఆ దేశవాసులంతా వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు. అప్పుడు ఆ ఉపన్యాసకుడు లోలోపల "100 శాతం బుద్ధి తక్కువ వెధవలే" అనుకుంటూ ఉపన్యాస వేదిక దిగాడు.

దివాకర్ (సీతాఫల్ మండి)

రైల్వే పోర్టర్
వ్యాసం
20 వ పేజీలో

బొంబాయి ఆంధ్రమహాసభ వారు జరిపిన పోటీలో బహుమతి పొందిన రెండు కథలు ఇదివరకే ప్రచురించాము. శ్రీ ఆర్. ఎం. చిదంబరంగారి 'వెలుగు' అన్న కథ వచ్చే సంచికలో ప్రచురిస్తున్నాము. ఈ కథకు కూడా రెండవ బహుమతి లభించింది.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.




గోండ్ రాజు

ఫోటో జై సావిత్రి, (హనుమకొండ).

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

దగ్గు మరియు రొంపనుండి
నిజమైన స్వస్థత పొందుటకు



సిరోలిన్ వాడండి

దగ్గు లేక రొంపను అశ్రద్ధచేయకండి. సిరోలిన్ వాడి నిరపాయముగా, శీఘ్రముగా నిజమైన స్వస్థత పొందండి. సిరోలిన్ దగ్గును ఆపుటయేకాదు. అది మీ దగ్గుకు మూలకారణమైన హానికరమగు సూక్ష్మ క్రిములను నశింపచేయును; కఫమును నుసను పోగొట్టును. సిరోలిన్ ఎంత కష్టమైన దగ్గునైనను శీఘ్రముగా పోగొట్టి స్వస్థత చేకూర్చును. దాని పనితనమును బట్టియు రుచిని బట్టియు సిరోలిన్ కుటుంబములోని వారి అందరి అభిమాన పాత్రమై యున్నది. పిల్లలకు సిరోలిన్ అంటే ఎంతో ప్రీతి.



మీ యింట్లో సిరోలిన్ తప్పక ఉంచండి

'రోష్' తయారు సోల్ డిస్ట్రిబ్యూటర్సు: వాల్టాస్ లిమిటెడ్

JWT VT 2397